# శాసనమండలి ప్రసంగాలు

## మార్చి 2016 - మార్చి 2019 (Part - 2)



Senior Congress Leader and Ex-Governor K. Rosaiah releasing a book of Leader of Opposition in Telangana Legislative Council Mohammed Ali Shabbir (consisting of his speeches in Council) at Jublee Hall in Hyderabad on Monday, 19-12-2016.
***In picture:*** *Council Chairman - Sri K. Swamy Goud, TS Irrigation Minister T. Harish Rao, Deputy CM Mohammed Mahmood Ali and PCC President N. Uttam Kumar Reddy*




"శాసనసభ ప్రధాన కర్తవ్యం చట్టాలు చేయడం,
ముఖ్యమైన అంశాలకు పరిష్కారవేదిక కావడం.
శాసనసభ ద్వారా ప్రభుత్వానికి ప్రజా సమస్యల్ని
నివేదించడం ప్రతిపక్షాల బాధ్యత, వాటిని పరిగణనలోకి తీసుకోవడం
ప్రభుత్వ విజ్ఞత. అంతిమంగా సమసమాజ నిర్మాణానికి కృషి జరగాలి."



**మహమ్మద్ అలీ షబ్బీర్**
మాజీ ప్రతిపక్ష నాయకులు, తెలంగాణ శాసన మండలి

# శాసన మండలి ప్రసంగాలు

## (2వ భాగం)

# 2016-2019


## మహమ్మద్ అలీ షబ్బీర్

మాజీ ప్రతిపక్ష నాయకులు, శాసన మండలి

Speeches at
Telangana Legislative Council of

**Sri Mohammed Ali Shabbir,** MLC
2016-2019

**First Edition**
May 2019

**Published by:**
**Sri Mohammed Ali Shabbir,** MLC
H.No. 8-2-293/82/J-III/211,
Plot No.21, Road No.76,
Jubilee Hills, Hyderabad - 96
Website: www.shabbirali.in
Email: mohammed.alishabbir@gmail.com
Ph: +91-40-2332 4202, Fax: +91-40-2331 1519

**Design, Layout & Printed at:**
Varadhi Advertisers Pvt. Ltd.,

# కృతజ్ఞతలు

“ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటి శాసనమండలిలో ప్రతిపక్ష నాయకునిగా 23.09.2015 నుండి 21.12.2018 వరకు మరియు శాసనమండలి సభ్యునిగా మార్చి, 2019 వరకు పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ప్రతిపక్ష నాయకునిగా కాంగ్రెస్ పార్టీ తరపున జూన్, 2014 నుండి 2016 వరకు చేసిన ప్రసంగాలను మొదటి భాగంలో ప్రచురించడం జరిగింది. ఈ పుస్తకాన్ని గౌరవనీయులైన శ్రీ రోశయ్యగారు మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ 19.12. 2016 రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ శ్రీ స్వామిగౌడ్, మాజీ కేంద్రమంత్రి శ్రీ జైపాల్‌రెడ్డి గారు, శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ జానారెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, రాష్ట్ర మంత్రులు శ్రీ హరీష్‌రావు, శ్రీ మహమ్మద్ అలీ మరియు శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు. ప్రచురించిన పుస్తకానికి మంచి ఆదరణ లభించినందుకు 2వ భాగాన్ని ఈ పుస్తకం ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ ప్రచురణలో మార్చి 2016 నుండి మార్చి 2019 వరకు మండలిలో చేసిన ప్రసంగాలను యధావిధంగా ప్రచురించడం జరిగింది. ప్రసంగాల సమయంలో సందర్భాన్ని బట్టి, తెలిసిన విషయాలను వ్యక్తిగతంగా కాకుండా, అందులో ఉన్న సారాంశాన్ని అర్థం చేసుకోవాలని నేను ఆశిస్తున్నాను. ఇందులో పొందుపరచిన అంశాలలో ఎవరి భావాలైనా నొప్పించినట్లయితే మన్నించవలసిందిగా కోరుతున్నాను.

శాసనమండలిలో నేను నిర్వహించిన పాత్రను సమర్థవంతంగా నిర్వహించుటకు సహకరించిన మండలి ఛైర్మన్ శ్రీస్వామిగౌడ్ గారికి, మండలి కార్యదర్శి శ్రీ నరసింహాచారి గారికి మరియు వారి సిబ్బందికి, నా సహచర శాసనమండలి సభ్యులకు, రాష్ట్ర మంత్రులకు, అన్ని పార్టీల సభ్యులకు నా కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలుపుతున్నాను. ఈ పుస్తకంలో పొందుపరచిన అంశాలు భావితరాలకు ఉపయోగపడతాయని ఆశిస్తూ... ”

**మీ మహమ్మద్ అలీ షబ్బీర్**

మాజీ ప్రతిపక్ష నాయకులు, శాసన మండలి

# పరిచయం

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ జిల్లా, మాచారెడ్డి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. ఎన్నో ఒడిదుడుగులు అదిగమించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా స్వశక్తితో అంచె అంచెలుగా ఎదిగి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా, శాసనసభ సభ్యునిగా రాష్ట్ర కేబినేట్ మంత్రిగా సుమారు 7 సం॥లు పనిచేసిన అనుభవం గల వ్యక్తి. ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా ఎప్పుడు చిరునవ్వుతో ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందు నిలబడే వ్యక్తి, ప్రజల పక్షాన అనేక ఉధ్యమాలు నిర్వహించి అనతికాలంలోనే ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన నాయకుడు.

ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు, నూతన కార్యక్రమాలకు నాంది పలికిన వ్యక్తి. గతంలో మైనారిటీ సంక్షేమ మంత్రిగా మొట్టమొదటి అల్పసంఖ్యాక సంక్షేమ శాఖను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచారు. ఈ రోజు ఆ శాఖ ప్రభుత్వంలో అతి కాలక శాఖగా రూపుదిద్దుకుంది. ఈ శాఖలో షాదీముభారక్ ఫర్ పూర్ గర్ల్స్ పథకాన్ని, మైనారిటీలకు ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత విద్య అభ్యసించుటకు ఫీజ్‌రియంబర్స్‌మెంట్ పథకం, ప్రిమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను లక్షలాది మంది విద్యార్థులకు అందించటం జరిగిం. ఆర్థికంగా వెనుకబడిన ముస్లీంలను బిసీ (ఈ) ద్వారా విద్యా, ఉద్యోగాలను 5 శాతం, ఆ తరువాత 4 శాతం రిజర్వేషన్లను మొట్టమొదటిసారిగా అందించడానికి విశేష కృషి చేసిన వ్యక్తి, ఈ రిజర్వేషన్ ద్వారా వేలాది ముస్లీం యువతీ యువకులకు ఉద్యోగావకాశం పొందారు.

విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయానికి 7 గం॥ల నిరంతరంగా ఉచిత విద్యుత్తును అందించి, అదేవిధంగా కొత్తగా జనరేషన్ కేంద్రాల ఏర్పాటుకు కృషిచేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా పని చేసిన వ్యక్తి.

సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వం ప్రచురించే సంచిక ద్వారా ప్రతి నెల ప్రభుత్వ ఆలోచన విధానాలను తెలియజేసి, ప్రభుత్వ విధానాలపై ఆర్టికల్‌ను పాఠకులకు అందించారు. వార్తా పత్రికలలో వాగ్దానం అమలు దిశలో అనే శీర్షికతో ప్రచురించడం జరిగింది. అనంతరం అన్ని శీర్షికలు కలిపి పుస్తకాన్ని ప్రచురించడం జరిగింది. ఈ శాఖలో అనేక సమస్యలు పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధిగా ఆశాఖను తీర్చిదిద్దారు.

ప్రవాస భారతీయుల స్థితిగతులను అవగాహన చేసుకుని ప్రభుత్వ పరంగా అందించవలసిన సౌకర్యాలపై సమగ్ర నివేధికను అందజేసారు. ఈ రోజు జిఏడిలో ఎన్ఆర్ఐసెల్ ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. సర్టిఫికేట్ అటస్టేషన్‌ను జీఏడిలో ప్రారంభించడం జరిగింది. గతంలో గల్ఫ్ దేశంలో అనుమతి లేకుండా ఉండే వ్యక్తుల ఆయా ప్రభుత్వాలతో మాట్లాడి ఎటువంటి ఖర్చు లేకుండా రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రముఖపాత్ర పోషించడం జరిగింది.

ఎవరిని నొప్పించకుండా తమ పని తాను చేసుకుంటూ ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ తన జీవితాన్ని నిరాడంభరంగా సాగిస్తున్న ప్రజానాయకుడు.

ప్రతిపక్ష నాయకునిగా ప్రభుత్వానికి అనేక అంశాలపై తమ అభిప్రాయాలను చట్టసభలో వినిపిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతిపక్ష నాయకుని హోదాకే వన్నె తెచ్చిన వ్యక్తి.

**మిత్రులు, శ్రేయోభిలాషులు**

గౌరవనీయ శాసనమండలి సభ్యులు, తెలంగాణ శాసన మండలి మాజీ ప్రతిపక్షనేత (పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధనం, బొగ్గు, మైనార్టీల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడెమీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖల మాజీ మంత్రివర్యులు)

## శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారి

# సంక్షిప్త వివరాలు

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు బాగా వెనుకబడ్డ ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డిలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. వీరు బికాం పట్టభద్రులు విద్యార్థి దశలోనే యువజన కాంగ్రెస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సాధారణ కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా వివిధ పదవులనలంకరించారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి సాధారణ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు నియమితులయ్యారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా 5 సంవత్సరాలపాటు సేవలనందించారు. 2004లో ఆయన అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ మానిఫెస్టో కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా 1989 శాసన సభ ఎన్నికలలో కామారెడ్డి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం లభించింది. ఆ ఎన్నికల్లో శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అద్భుతమైన ఆధిక్యంతో గెలుపొందారు. మైనారిటీ సంక్షేమం, వక్ఫ్ శాఖ తొలి మంత్రిగా ఆయన రాష్ట్ర మంత్రివర్గంలో అడుగుపెట్టారు. ఆ శాఖలకు అదనంగా చక్కెర, మత్స్య, ఖాదీ గ్రామోద్యోగ, హస్త కళల శాఖల్ని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు సమర్థంగా నిర్వహించారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం భారతదేశంలోనే తొలిసారిగా మైనారిటీ సంక్షేమ శాఖ అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో 1983లో స్థాపితమయింది.

ప్రముఖంగా పేర్కొనాలంటే – శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కామారెడ్డి నియోజకవర్గంలో మాచారెడ్డి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో 1997 జులై ఒకటో తేదీన దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. నక్సలైట్లు పేల్చిన క్లామోర్ బాంబ్ దుర్ఘటన నుంచి శ్రీ బాగారెడ్డి గారితో

పాటు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అదృష్టవశాత్తు బయటపడ్డారు. ఆ విస్ఫోటనలో 5 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మరణించగా, మరో తొమ్మిదిమంది తీవ్రంగా గాయపడి, అంగవైకల్యానికి గురయ్యారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు 2004, ఏప్రిల్‌లో శాసన సభ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీచేసి, బీజేపీ అభ్యర్థిపై 52,600 ఓట్ల ఆధిక్యంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సాధించిన మెజారిటీల్లో కెల్లా ఇదే అత్యధికం! ఈ విజయంతో వారు డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర క్యాబినెట్‌లో మరోసారి మంత్రి పదవి చేపట్టారు. సమాచార, ఇంధన, బొగ్గు, ఎన్ఆర్ఐ వ్యవహారాలశాఖలను నిర్వహించారు. 26.04.2007లో జరిగిన క్యాబినెట్ విస్తరణ తర్వాత శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు గ్రేటర్ హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే కడప జిల్లా అభివృద్ధికార్యక్రమాలను 2 సంవత్సరాల పాటు ఆయన పర్యవేక్షించారు. సాంఘికంగా, వెనుకబడిన ముస్లింలకు రాష్ట్రస్థాయిలో చదువుల్లోను, ఉద్యోగాలలోనూ 4శాతం రిజర్వేషన్లు కల్పించడంలో శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రముఖ పాత్ర వహించారు. ఆయన సారథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ 1.81 లక్షల మంది ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీలతో సరిసమానంగా ఫీజుల రీ-ఇంబర్స్‌మెంట్ కల్పించడం విశేషం. దీనికి అదనంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 12 ప్రీ-మెట్రిక్ హాస్టల్స్‌ను, 12 ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలను మైనారిటీల కోసం మంజూరు చేసింది.

వీటికి అదనంగా ప్రభుత్వం - 12 ప్రీ-మెట్రిక్, 16 పోస్ట్-మెట్రిక్ హాస్టళ్ళను మంజూరు చేసింది. మైనారిటీల సంక్షేమం నిమిత్తం బడ్జెట్‌ను రూ.123 కోట్ల నుంచి రూ.181 కోట్లకు పెంచడం ద్వారా అప్పటి ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతి పట్ల తన అంకిత భావాన్నీ, చిత్తశుద్ధినీ చాటి చెప్పింది. రాజీవ్ విద్యా మిషన్ పాఠ్య ప్రణాళికను అనుసరించడానికి 864 మదర్సాలుముందుకు వచ్చాయి. అదేవిధంగా అత్యున్నత స్థాయి ధార్మిక బోధనతో పాటు మదర్సా విద్యార్థులకు ఆధునిక విద్యనూ సైతం బోధించేందుకు వీలుగా ఉర్దూ అకాడెమీ 400 కంప్యూటర్లను మదర్సాలకు సరఫరా చేసింది. ఐటీ పరిశ్రమలో వృత్తి నిపుణులైన ఇంజినీర్లకు రాజీవ్ ఉద్యోగ శ్రీ కార్యక్రమం కింద విప్రో సంస్థ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ గవర్నెన్స్‌చె ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో రెండు విడతల వారికి శిక్షణ పూర్తికాగా మరో విడత మైనారిటీలు హజ్ హౌస్‌లో శిక్షణ పొందారు.

అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 7 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేసింది. 4 సంవత్సరాల వ్యవధిలో 26 లక్షల పైచిలుకు వ్యవసాయ మోటార్ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్తును అందించారు. విద్యుత్ వినియోగంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానాన్ని పొందింది. క్రిసిల్ రేటింగ్‌తో పాటు నాటి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను కూడా పొందింది. విద్యుత్తు ట్రాన్స్మిషన్ మరియు వినియోగంలో నష్టాలను కూడా 37.10% నుంచి 18.42%కి గణనీయంగా నియంత్రించడం చెప్పుకోదగ్గ విశేషం. ఇది దేశంలోనే అతితక్కువ అని అప్పటి ప్రణాళికా సంఘం కూడా ప్రశంసించడం గమనించదగ్గ అంశం. ఆ సంవత్సరం సింగరేణి కాలరీస్ కంపెనీ గౌరవనీయ మంత్రివర్యుల మార్గదర్శకత్వంలో, నిపుణులైన అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది నిరంతర కృషి ద్వారా అప్పటి వరకు పోగైన నష్టాలను పూర్తిగా తుడిచివేసి, లాభాల బాటలో ప్రయాణం సాగించడం మరో ప్రముఖమైన అంశం. ఇంధన రంగంలో ఇదో అపూర్వ విజయం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారి నేతృత్వంలో ఎన్ఆర్ఐల సమస్యలపై దృష్టి సారించడం జరిగింది. యుఏ అమ్నెస్టీ ప్రకటించింది. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 35,000 మందిని ఇక్కడికి తీసుకు రావడం జరిగింది. వారిలో 1256 మందికి ఉచిత విమాన టిక్కెట్లు ఇవ్వడం జరిగింది. గల్ఫ్‌లోని ఎన్ఆర్ఐల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు 2013 మార్చిలో శాసనమండలిలో సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ పదవిలో వారు ఆరు సంవత్సరాల పాటు అంటే 2019 మార్చి వరకు కొనసాగుతారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా కూడా ఆయన నియమితులయ్యారు. 2014లో పంచాయితీ స్థానిక సంస్థల మరియు సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌సిసి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. చైతన్యవంతమైన, స్ఫూర్తిదాయక నేతృత్వపటిమను దృష్టిలో ఉంచుకుని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు 04.04.2015 నాడు తెలంగాణ శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ ఉప నాయక పదవి నుంచి ప్రతిపక్ష నేతగా పదోన్నతిని పొందారు. శాసన మండలిలో కీలక ప్రతిపక్ష నేతగా ఆయన గురుతర బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారు.

# విషయసూచిక


| క్ర. సంఖ్య | ప్రసంగాలు | పేజి నెం. |
|---|---|---|
| 1. | 2016-17వ సంవత్సరపు బడ్జెట్‌పై చర్చ | 15-30 |
| 2. | జీఎస్టీ, ఇతర బిల్లులపై చర్చ | 31-32 |
| 3. | విద్యుత్తుపై చర్చ | 33-39 |
| 4. | పెద్దనోట్ల రద్దు - రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం | 40-43 |
| 5. | టియస్ ఐ-పాస్‌లో ప్రగతి ఎక్కడ? | 44-45 |
| 6. | వ్యవసాయ ఆధునికీకరణ పై చర్చ | 46-53 |
| 7. | హరితహారంపై లఘు చర్చ | 54-56 |
| 8. | కళ్యాణలక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై స్వల్ప వ్యవధి చర్చ | 57-60 |
| 9. | పేదల గృహనిర్మాణంపై చర్చ | 61-66 |
| 10. | గృహనిర్మాణాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం | 67-69 |
| 11. | కొత్త జిల్లాల ఏర్పాటు | 70 |
| 12. | బీసీ కమిషన్ వలన ప్రయోజనం ఏమిటి? | 71-72 |
| 13. | రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం | 73-74 |
| 14. | 2013 భూసేకరణ చట్టం సవరణపై చర్చ | 75-79 |
| 15. | చేపపిల్లల పెంపకంపై చర్చ | 80-84 |
| 16. | ట్యూషన్ ఫీజ్ రీఎంబర్స్‌మెంట్, మెస్‌ఛార్జీల చెల్లింపులో జాప్యం | 85-96 |
| 17. | ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి ఎక్కడ? | 97-102 |
| 18. | ఎస్సీ వ్యవసాయదారులకు మూడు ఎకరాల భూమి ఏమైంది? | 103-106 |
| 19. | తండాలను గ్రామపంచాయతీలుగా చేయండి | 107 |
| 20. | చట్టం ప్రకారం మీ కమిటీలు వేయాలి - కమిటీలకు చట్టబద్ధత అవసరం | 108-110 |
| 21. | కౌన్సిల్ డిబేట్‌కు ప్రచారం కల్పించాలి | 111 |
| 22. | మైనారిటీ సంక్షేమం, రిజర్వేషన్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం | 112-117 |

| క్ర. సంఖ్య | ప్రసంగాలు | పేజి నెం. |
|---|---|---|
| 23. | ప్రతి ఒక్కరి హక్కులను కాపాడండి | 118 |
| 24. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు | 119–121 |
| 25. | సామాజిక న్యాయం ఎక్కడ? | 122–132 |
| 26. | 2017–18 బడ్జెట్‌పై ప్రసంగం | 133–144 |
| 27. | ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమంపై పట్టించుకోని ప్రభుత్వం | 145–149 |
| 28. | అప్రాప్రియేషన్ (ద్రవ్య వినియోగ) బిల్లుపై చర్చ | 150–161 |
| 29. | ముస్లింలకు 12%, ట్రైబల్స్‌కు 10% బిల్లుపై చర్చ | 162–168 |
| 30. | హరితహారం పై చర్చ | 169–171 |
| 31. | సభలో చర్చ సజావుగా సాగేలా చర్య తీసుకోవాలి | 172–173 |
| 32. | గుడుంబా నిర్మూలనపై చర్చ | 174–175 |
| 33. | వ్యవసాయంపై చర్చ | 176–178 |
| 34. | ప్రభుత్వం మైండ్‌గేమ్ ఆడుతోంది | 179–180 |
| 35. | విద్యుత్తు ఉత్పత్తి కాంగ్రెస్ ముందుచూపే | 181 |
| 36. | రైతుల ఆత్మహత్యలు ఆపాలి | 182–184 |
| 37. | విద్యుత్‌పై చర్చ | 185–191 |
| 38. | వైద్యఆరోగ్య సేవలు మరియు కెసీఆర్ కిట్‌పై చర్చ | 192–194 |
| 39. | మండలి ఛైర్మన్‌కు అభినందనలు | 195 |
| 40. | ముస్లింలకు విద్య, ఉద్యోగ అవకాశాలు | 196–216 |
| 41. | 12 బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్లను ఆదుకోవాలి | 217–218 |
| 42. | రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు మరియు కళాశాలలపై లఘు చర్చ | 219–224 |
| 43. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు | 225–232 |
| 44. | ఉగ్రవాద దాడికి తీవ్ర ఖండన | 233 |
| 45. | 2019–2020 బడ్జెట్‌పై ప్రసంగం | 234–252 |

తేది: 16.03.2016

# 2016-17వ సంవత్సరపు బడ్జెట్‌పై చర్చ

అధ్యక్షా, 2016-17వ సంవత్సరపు బడ్జెట్‌పై చర్చలో మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మొన్న సోమవారం నాడు శాసనసభలో ఆర్థికశాఖా మంత్రి శ్రీ ఈటెల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన 2016-17 బడ్జెట్‌ను రూ. 1,30,000 కోట్లతో రూపొందించడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రణాళికా వ్యయం మొత్తం బడ్జెట్‌లో 51%గా అంచనా వేశారు. గతంలో ఎప్పుడైనా దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ బడ్జెట్‌లో 35-40% వరకే చూపడం జరుగుతూ ఉంటుంది. కాని ఇక్కడ రూ. 67,630 కోట్లు ప్లాన్ బడ్జెట్ ఉంటే, నాన్-ప్లాన్‌లో రూ. 62,785 కోట్లు చూపించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కూడా 2004-09 మధ్యకాలంలో ఇంత భారీ స్థాయిలో ప్లాన్ బడ్జెట్ కేటాయించలేదు. ఎప్పుడూ కూడా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 35-40%కి మించలేదు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్లాన్ వ్యయాన్ని ఇంత భారీ మొత్తంగా, అంటే 51%గా అంచనా వేయడం అనేది చాలా సాహసోపేతంగా ఉందని నేను భావిస్తున్నాను. ఇందుకు మిమ్మల్ని అభినందించాలో, లేక మీపట్ల జాలిపడాలో నాకు అర్థంకావడం లేదు.

ఎందుకంటే ఒకసారి గతాన్ని గుర్తుచేసుకుంటే 2014-15వ సంవత్సరానికి సంబంధించి, పదినెలల కొరకు లక్ష కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అందులో గ్రాంట్-ఇన్-ఎయిడ్ క్రింద రూ. 21,721 కోట్లు వస్తాయని అంచనా వేశారు. అప్పుడు మేము చెప్పాము 2012-13వ సంవత్సరానికి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు

కేవలం రూ.7,500 కోట్లు మాత్రమే వచ్చింది. 2013–14లో రూ.8,990 కోట్లు మాత్రమే గ్రాంట్–ఇన్–ఎయిడ్‌గా వచ్చింది. మరి ప్రస్తుతం రూ.21,000 కోట్ల రూపాయలు పెట్టారు. ఇది కరెక్టు కాదు అని మేము చెబితే, ఇది కొత్త రాష్ట్రం, మాకు అవకాశం ఉన్నదని మీరు చెప్పినారు. అయితే ఇప్పుడు మేము చెప్పిందే జరిగింది. మీరు రూ.21,721 కోట్లు అంచనా వేశారు కాని, వాస్తవంగా మనకు వచ్చింది రూ.8,000 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దాదాపు రూ.14,000 కోట్ల వరకు మనకు రాలేదు.

ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి బడ్జెట్ సమావేశంలోనే మేము చాలా క్లియర్‌గా ఈ గ్రాంట్ మీకు రాదు అని చెప్పడం జరిగింది. ఆనాడు మేము చెప్పిందే ఇప్పుడు వాస్తవంగా జరిగింది. చివరికి మీ అంచనాలు తప్పాయి. అదేవిధంగా నాన్–టాక్స్ రెవెన్యూ అకౌంట్‌లో భూములను అమ్మడం ద్వారా రూ.13,240 కోట్ల ఆదాయం సమకూరుతుందని మీరు అంచనా వేశారు. ఆఖరికి ఇది కూడా వాస్తవం కాకుండా పోయింది. నిజానికి భూములు అమ్మగా మనకు వచ్చింది రూ.6,446 కోట్లు మాత్రమే. ఇక్కడ కూడా మీ అంచనాలు నిజం కాలేదు. మీరు అంచనా వేసిన ఆదాయంలో దాదాపు రూ.7,000 కోట్లు తగ్గిపోయింది.

అదేవిధంగా 2014–15వ సంవత్సరానికి వస్తే మీరు రూ.35,000 కోట్లు అంచనా వేస్తే, వాస్తవంగా వచ్చింది మాత్రం రూ.29,000 కోట్లు. మొత్తం మీద మీరు వేసిన రూ.80,000 కోట్ల అంచనాలకుగాను రూ.51,000 కోట్లు మాత్రమే వచ్చింది. దాదాపు రూ.30,000 కోట్లు మీరు అంచనా వేసిన దానికంటే తక్కువగా వచ్చింది. రూ.10,000 కోట్లకు మించి అప్పులు తేవడం సాధ్యంకాదని ఆనాడే చెప్పాము. వాస్తవానికి మీరు అప్పులు సేకరించింది రూ.9,410 కోట్లు మాత్రమే. మొత్తం కలిపి చూసినట్లయితే 2014–15వ సంవత్సరానకి రూ.1,00,000 కోట్లకి బదులు, రూ.62,000 కోట్లు మాత్రమే మీరు ఖర్చు పెట్టగలిగినారు. మేము చెబుతున్నా మీరు వినకుండా బడ్జెట్‌ను పెద్దపెద్ద అంచనాలతో రూపొందించినారు. వాస్తవంగా సాధ్యపడని భారీ అంచనాలు వేసి మీరు ప్రజలను మభ్యపెడుతున్నారు.

2015–16వ సంవత్సరంలో కూడా రూ.1,16,000 కోట్లతో మీరు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు కూడా మేము ఇదే హౌజ్‌లో ఎక్కువలో ఎక్కువ రూ.90,000 కోట్లకు మించి మీరు సాధించగలిగేది ఏమీ ఉండదని చెప్పాము, కాని మీరు వినలేదు.

మాది ధనిక రాష్ట్రం, మాది పెద్ద బడ్జెట్ అంటే నష్టం తప్ప లాభం లేదు. కేంద్రం నుండి డబ్బు రావడంలేదు, దీనివల్ల నష్టం అవుతుంది. అందుకని మేము చెప్పింది నిజమైనది కాబట్టే ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 14% వరకు బడ్జెట్ అంచనాలు తగ్గించగలిగారు. ఈ 14% తగ్గించడంలో విచిత్రం ఏమిటంటే రూ. 1.15 లక్షల కోట్లు. ఇది చాలా ఆలోచించ వలసిన విషయం. మనకు దారిద్రరేఖకు దిగువన ఉన్న 70-80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీ వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలలో రూ. 15,000 కోట్ల నుండి రూ. 6,800 కోట్లు సంక్షేమ రంగంలో తగ్గించారు. వేరేదానిలో తగ్గించినా సరే చూద్దాంలే అనేవాడిని కాని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో కేటాయించిన డబ్బులో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, బీసీలు, ఉమెన్, మైనారిటీ వెల్ఫేర్, సంక్షేమ పథకాలు వంటి వాటినుండి రూ. 6,800 కోట్లు తగ్గించారు. దానిల్ల ఈ రాష్ట్ర ప్రజలకు తీవ్రంగా నష్టం జరిగింది.

2016-17లో రూ. 1.30 లక్ష కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. మరి ఈ బడ్జెట్‌లో కూడా ఈ ప్రభుత్వం ప్రణాళికా వ్యయానికి సంబంధించి రూ. 68,000 కోట్లు అంచనా వేశారు. దీనిమీద వచ్చే సంవత్సరం లోతుగా చర్చించవచ్చు. ఇప్పుడు 68 శాతానికి పోలేము. ప్లాన్‌లో అంత డబ్బు రాదు. రూ. 1.15 లక్ష కోట్ల కంటే ఎక్కువ పోలేము ఆన్ రికార్డు ద్వారా తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వ అంచనా తప్పు అవుతుంది. దీనిలో కూడా మనం 1.05 శాతం కంటే ఎక్కువ పోలేము.

మరొక ముఖ్యమైన విషయం జి.ఎస్.డి.పిలో 11.77 శాతం గ్రోత్ రేటుగా చూపించారు. దీని గురించి గొప్పలుగా చెప్పారు. ఇది ఎంత వరకు వాస్తవం. ఎందుకంటే ఫైనల్ అసెస్‌మెంట్ వచ్చిన తరువాత దాని గురంచి రెండు సంవత్సరాల తరువాత మాట్లాడుకుందాం. కాని కేంద్ర ప్రభుత్వానిది నేషనల్ యావరేజ్ 7.6 శాతంగా ఉంది. ఇది 2015-16 నాటికి 7.5 శాతం ప్రకటించారు. కాని మనం మాత్రం 11.77 శాతం పెట్టుకున్నారు. ఇది కూడా వాస్తవాలకు భిన్నంగా ఉంది. 5.6 శాతం కంటే కూడా ఈ జి.ఎస్.డి.పి ఎక్కువ రాదని మా అంచనా ప్రకారం తెలియజేస్తున్నాము. మా అనుభవం ద్వారా చెబుతున్నాము ఇది కరెక్ట్ కాదు.

**ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్:** దీనికి రూ. 25,000 కోట్లు కేటాయించారు. దీనిని ఎలా ఖర్చుపెడతారు? గత సంవత్సరం రూ. 6,000 కోట్లు ఖర్చుపెట్టారు. ఇప్పుడు రూ. 25,000 కోట్ల కేటాయింపులో చాలా అనుమానాలు ఉన్నాయి. దీనిని హెడ్స్‌లో పెట్టి గత సంవత్సరం

దానిలో తగ్గించుకుంటారా? అలాగే ప్రాణహిత, చేవెళ్ల విషయానికి వస్తే మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందాలు లేవని, మ్యాండేటరీ మాత్రమే ఉందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వేరే రాష్ట్రం అయ్యింది, మాది కొత్త రాష్ట్రం కాబట్టి మహారాష్ట్రతో ఒప్పందం చాలా అవసరం. దీనిని అగ్రిమెంట్ చేస్తున్నారు. దీనికి నేను కూడా సంతోషిస్తున్నాను. గతంలో చెప్పారు అగ్రిమెంటు అయ్యిందని. తుమ్మడిహట్టీ గానీ మేడిగడ్డ గానీ వీటి మీద చర్చిస్తామన్నారు కాబట్టి వీటి గురించి ఎక్కువ మాట్లాడను. ప్రాణహిత – చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లాలో 3 లక్షల ఎకరాలకు కొత్త ప్లాన్‌లో లేదని, తుమ్మడిహట్టీలో 148' – 150' మీటర్ల ఎత్తు వరకు అవి ఏపీ ప్లాన్‌లో లేవని, ముఖ్యమంత్రిగారు చర్చకు పెట్టారు. దానిని పరిష్కరిస్తున్నామని గతంలో చర్చలు చేపడతామన్నారు, చేపట్టడం లేదు. చివరలో హౌజ్ అడ్జర్న్ అవుతుంది. ఈసారి 29వ తారీకున చేపట్టాలని కోరుకుంటున్నాను.

**మిషన్ భగీరథ:** త్రాగునీరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో ప్రవేశపెట్టలేదు. కాని రూ. 40,000 కోట్లు నాబార్డ్, హడ్‌కో, ఏ బ్యాంక్ నుండి అయినా తీసుకొస్తామని చెప్పారు. ఎఫ్.ఆర్.బి.ఎమ్ ప్రకారం మనకు రూ. 3,000 కోట్ల వరకే వస్తాయి. మనం రూ. 24,000 కోట్లు లోన్ తీసుకొస్తున్నాం అన్నారు. మరి వీటిని ఏవిధంగా తీర్చగలుగుతారు? ఎందుకంటే వాటర్‌గ్రిడ్‌లో రెవెన్యూ నామినల్‌గా ఉంటుంది. మనం పెట్టుబడి పెట్టాలి, జనాలకు వాటర్ సప్లై చేయాలి, కాని పెట్టిన దానిలో నుండి దాదాపు 5 శాతం కూడా ట్యాక్స్ రాదు ఇది అందరికీ తెలిసినదే, మనం లోను మీద తీసుకొచ్చిన తరువాత దీనిని ఏ విధంగా తీర్చగలుగుతారు.

**హౌసింగ్:** మార్చి నుండి మార్చి నాటికి ఒక లక్షల ఇండ్లు అర్బన్‌లో, మరొక ఒక లక్ష ఇండ్లు రూరల్ కట్టిస్తామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మరి వీటికి రూ. 12,000 కోట్లు, మరియు రూ. 3,000 కోట్లు లైన్స్‌కు మొత్తం రూ. 15,000 కోట్లు. ఈ రూ. 15,000 కోట్లు మరియు వాటర్‌గ్రిడ్‌కు రూ. 35,000 కోట్లు మొత్తం రూ. 55,000 కోట్ల అప్పు తీసుకొస్తామంటున్నారు ఒక్క సంవత్సరంలో. రీపేమెంట్ ఎట్లా? మనం అందరం బాధితులం అవుతాము. ఎందుకంటే హౌజింగ్‌లో కూడా మీకు రెవెన్యూ వసూలు లేదు. మీరు వీటిని ఫ్రీగా ఇస్తున్నారు. ఫ్రీగా ఇస్తున్నప్పుడు రెండు సంవత్సరాలు మారిటోరియమ్ ఉంటుంది. రెండు సంవత్సరాలు మారిటోరియమ్ పోయిన తరువాత మొత్తం 7వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి ఇంట్రస్ట్‌తో కట్టాలి. 2018 తరువాత ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎలా కడతారు? రెవెన్యూ లేదు, రీపేమెంట్ లేదు. మొత్తంగా బీదవాళ్ళకు ఇచ్చే కార్యక్రమం

ఉంది. ఇది మంచిదే కాని రూ.55,000 కోట్ల ఒక్క సంవత్సరానికి, వచ్చే సంవత్సరం 15వేల కోట్లు ఎందుకంటే ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రతి సంవత్సరం 2 లక్షలు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు కట్టాలంటున్నారు. అదేవిధంగా అప్పులు చేసుకుంటూపోతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ లేకుండా స్టేట్ గవర్నమెంట్ గ్యారంటీతో డబ్బు తీసుకుంటున్నారు. మరి ఈ విషయంలో ఈటెల రాజేందర్ గారు మంత్రిగారిని మీద్వారా అడుగుతునానను. వీటిని ఎలా తీసుకుంటున్నారు? ఏ బ్యాంక్‌లో ఎంత ఇంటరెస్ట్‌తో తెస్తారు? దీనికి రీపేమెంట్ ఎలా తీరుస్తారు? దీనిని ప్రజల మీద ట్యాక్స్ వేసి వసూలు చేస్తారా? మరి ఎవరి మీద వేస్తారు? ఈ ట్యాక్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి గ్రాంటుగా ఎక్కువ తీసుకొస్తారా?

రెవెన్యూ రాదు, రీపేమెంటు ఉండదు. పేదవాళ్ళకి సంబంధించి ఇదొక బ్రహ్మాండమైన కార్యక్రమం. ఇంత ధైర్యం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరానికే రూ.55,000 కోట్ల అప్పు చేస్తోంది. మళ్లీ ఇచ్చే సంవత్సరం రూ.15,000 కోట్లు కావాలి. 2016-17లో రెండు లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కడతామంటున్నారు. ఈ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌కి ప్రతి సంవత్సరమూ రూ.15,000 కోట్ల అప్పులు చేసుకుంటూపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేవు. ఇంత పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీతో ఇంత పెద్ద ఎత్తున మీరు అప్పులు తీసుకుంటున్నారు. నేను ఈ సందర్భంగా ఫైనాన్స్ మినిస్టర్‌గారిని డిమాండ్ చేస్తున్నాను. ఈ అప్పులను ఎలా తీసుకొస్తున్నారు? ఏ ఏ బ్యాంకులలో ఎంతెంత ఇంటరెస్ట్‌కి తీసుకొస్తున్నారు? తిరిగి ఎలా రీపేమెంట్ చేయబోతున్నారు? ప్రజల మీద ట్యాక్సులు వసూలు చేస్తారా? ప్రతి సంవత్సరమూ రూ.7,000 కోట్లు పేమెంటు చేయాలంటే ఎవరి మీద భారం వేస్తారు? గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎక్కువ తీసుకుంటారా? అప్పుల భారం ఎవరి మీద వేస్తారు? ఈ బడ్జెట్‌లో చర్చించవలసిన పాయింట్స్ ఎక్కువగా ఇవే ఉన్నాయి.

**విద్యుత్:** ఇకబోతే ఎనర్జీ గురించి అందరూ చెబుతున్నారు. గత ఒకటిన్నర సంవత్సరం నుంచీ ముఖ్యమంత్రిగారు అటు వ్యవసాయానికి, కమర్షియల్ పర్పస్‌కి, పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా చేశారని చెబుతున్నారు. ఎస్, చేశారు. దాన్ని ఎవ్వరూ కాదనలేరు, సూర్యుడిని సూర్యుడు కాదు అని చెప్పలేము. కానీ ఒకసారి హిస్టరీ ఆలోచన చేయాలి. యుపిఎ-1 మరియు 2 ప్రభుత్వ హయాంలో దేశం మొత్తంలో పవర్ 30% డెఫిసిట్ ఉండేది. యు.పి.లో 12 గంటలు, ఢిల్లీలో 6 గంటలు పవర్‌కట్ ఉండేది. అలాంటిది యుపిఏ అధికారంలో ఉన్న 2014 నాటికి, 8 సంవత్సరాలలో 45వేల మెగావాట్లు అదనంగా

కరెంటు భారతదేశంలో వచ్చింది. ఆరోజు మహారాష్ట్రలో మనకంటే ఎక్కువ పవర్‌కట్ ఉండేది. ఈరోజు వాళ్లు మేము 24 గంటలూ ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆనాడు మనకంటే ఎక్కువగా తమిళనాడులో పవర్‌కట్ ఉండేది. ఇప్పుడు నూరుశాతం పవర్ ఇస్తున్నామని వాళ్లంటున్నారు. కర్ణాటక, కేరళలో కూడా అలాగే అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ వాళ్లయితే – మాదగ్గర సర్‌ప్లస్ ఉంది, కొనే వాళ్లుంటే అమ్మడానికి సిద్ధంగా ఉన్నామంటున్నారు. యుపిఏ–1 మరియు 2 హయాంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఇవన్నీ ఎలా సాధ్యమయ్యాయంటే, కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను పవర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు 2007లో కొత్తగూడెంలో 500 మెగావాట్ల ప్రాజెక్టుకి 600 మెగావాట్ల ప్రాజెక్టుకి ఫౌండేషన్ వేశాం. దానినుంచి గత సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమైంది. 2008లో భూపాలపల్లిలో 600 మెగావాట్ల ప్రాజెక్టుకి ఫౌండేషన్ వేశాం, మూడుమాసాల క్రితం అది కమిషన్ అయింది. అలాగే 2009లో మన సింగరేణి కాలరీస్‌లో 600 మెగావాట్ల కెపాసిటీ గల రెండు యూనిట్లకు (1200 మెగావాట్లు) మేము ఫౌండేషన్ వేశాం. అందులో ఒక యూనిట్ కమిషన్ అయిందనే శుభవార్తను పేపర్లలో చూశాం. మొత్తం 2200 మెగావాట్లకు మేము చర్యలు తీసుకున్నాం. ఇది సైకిల్ సార్, ఒక ప్రభుత్వం తరువాత ఇంకొక ప్రభుత్వం వస్తుంది. మేము గతంలో తీసుకున్న నిర్ణయాల ఫలితాలు ఇప్పుడు వచ్చాయి. మీరన్నారు, రెండు సంవత్సరాలలో బిహెచ్ఇఎల్ నుంచి రెడీగా ఉన్న ప్లాంటును తీసుకొస్తామన్నారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే – మనమీద చాలా భారం పడబోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి కొన్ని పద్ధతులు మార్చుకుంటే బాగుంటుంది, లేకపోతే రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలకి నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

యాదాద్రిలో నాలుగువేల మెగావాట్లు తీసుకొస్తామన్నారు. దానికి రూ.91,000 కోట్లు బాండ్స్ లేకపోతే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ద్వారా లోన్ తీసుకోవడానికి ఎంఓయు చేసుకోవడం జరిగింది. ఇప్పటికే రూ.53,000 కోట్లు వాటర్ గ్రిడ్‌కి అవుతోంది. మళ్లీ పవర్‌కి రూ.91,000 కోట్లు అప్పు తెచ్చుకోవడానికి ఎంఓయు చేసుకున్నాం. యాదాద్రిలో రెండు టెక్నికల్ సమస్యలున్నాయి. ఒకటి – ఎనిమిది సంవత్సరాల క్రితం అంటే 2008లో మేము భూపాల్‌పల్లిలో 600 మెగావాట్ల టర్బైన్‌కి వెళ్లాం. సోనియాగాంధీ గారి నేతృత్వంలో కృష్ణపట్నంలో 800 మెగావాట్లతో రెండు యూనిట్లకు (1600 మెగావాట్లు) ఫౌండేషన్ వేశాం. అది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కమిషన్ అయింది. 800 మెగావాట్ల టర్బైన్‌కి పోవడం వల్ల ల్యాండ్, ఫీల్డ్ కాస్ట్, రికరింగ్ ఛార్జెస్ మిగులుతాయి.

గౌరవ సీనియర్ సభ్యులు యాదవరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. అధ్యక్షా, నేను చెప్పేది కాదు, మీ బడ్జెట్‌లో రూ. 15,000 కోట్లు ప్రభుత్వం తగ్గించుకుంది. మీరు వేసిన అంచనాలు తప్పని సవరించిన అంచనాల ద్వారా స్పష్టమవుతోంది.

రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఎప్పుడైనా ఒక హెడ్‌కి తక్కువైతే ఇంకొక హెడ్‌కి పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోగానీ, ఇతర రాష్ట్రాలలో గానీ బడ్జెట్ వివరాలు చూడండి. సాధారణంగా రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో కేటాయింపు పెరుగుతుంది. ఎందుకంటే కొన్ని డిపార్ట్‌మెంట్లలో మంచి పనులు జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు అదనంగా నిధులు కేటాయిస్తారు. కాబట్టి పెరుగుతుంది. తగ్గించుకోవడం అన్నది very rare case. కాని తెలంగాణ నూతన ప్రభుత్వం తగ్గించుకుంది.

సేల్స్ ట్యాక్స్‌కి సంబంధించిన 18 శాతం పెరిగిందని యాదవరెడ్డిగారు చెప్పారు, 18 శాతం కాదు 29 శాతం పెరిగింది. కొత్త టెక్నాలజీ ప్రకారం 800 మెగావాట్ల టర్బైన్ పెడితే 4,000 మెగావాట్లకు ఐదు టర్బైన్లు పెట్టవచ్చు. కానీ పాత టెక్నాలజీ ప్రకారం 270 మెగావాట్ల టర్బైన్ తీసుకొచ్చి అక్కడ పెట్టడం వల్ల మనకి 30 సంవత్సరాల వరకు లాస్ ఉంటుంది. రికరింగ్ ఛార్జెస్‌కి, మాన్యపవర్‌కి ఎక్కువ ఖర్చు అవుతుంది. తొమ్మిది సంవత్సరాల క్రితం మేము 800 మెగావాట్ల టర్బైన్‌కి వెళ్లాం, ఇప్పుడు మీరు పది సంవత్సరాల తర్వాత back to pavilion అన్నట్లుగా 270 మెగావాట్ల టర్బైన్లకి పోవడం వల్ల మనకి నష్టం జరుగుతుంది. కనీసం ఇప్పుడైనా ఆలోచన చేయండి.

రాష్ట్ర పునర్ విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం మనకి రెండే రెండు హామీలు ఇచ్చింది, మనకి పెద్దగా వాళ్ల హామీలేవీ లేవు. ఆ రెండింటిలో ఒకటి – ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పించడం, రెండు – రామగుండం ఎన్‌టిపిసి ద్వారా నాలుగువేల మెగావాట్ల విద్యుత్, అది పూర్తిగా నూటికి నూరు శాతం తెలంగాణాకే. కేంద్ర ప్రభుత్వం రూ. 24,000 కోట్లు పెట్టి, మనకి నాలుగు వేల మెగావాట్ల విద్యుత్‌ని మనకి ఇవ్వాలి. యూనిట్ ధర రూ. 2.50 పైసల కంటే తక్కువగా వచ్చే అవకాశం ఉంది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో ఇంపోర్టెడ్ కోల్ వాడుతారు కాబట్టి యూనిట్ రూ. 5.75 పైసల కంటే తక్కువ రాదు. ఎంత తక్కువకి వచ్చినా యూనిట్ రూ. 5 కన్నా తక్కువకి రాదు. అటువంటప్పుడు విద్యుత్ సెక్టార్‌కి రూ. 91,000 కోట్లు ఎందుకు? జనరేషన్ కాస్ట్ యూనిట్‌కి రూ. 5లు ఎందుకు? కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి

ఈ ఎన్‌టిపిసిని తొందరగా ప్రారంభిస్తే ఒక్క రూపాయి కూడా అవసరం లేదు. నాలుగువేల మెగావాట్ల కరెంటు వస్తుంది. అది కూడా తక్కువ రేటులో, యూనిట్ రెండు రూపాయలు లేదా మూడు రూపాయలలోపు మనకి వస్తుంది. దీన్ని మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

కేంద్రంలో 50,000 మెగావాట్ల విద్యుత్ ప్రొడక్షన్ ఎందుకు వచ్చిందంటే దానికి రెండు కారణాలున్నాయి. అదృష్టవశాత్తు కేంద్రంలో మోదీగారికి గానీ, ఇటు మన ముఖ్యమంత్రిగారికి గానీ కలిగిన బెనిఫిట్ ఏమంటే, బొగ్గు ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 40 శాతం పడిపోయింది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంపోర్టెడ్ కోల్ తెచ్చుకుంటున్నారు. పవర్ జనరేషన్‌లో 30 శాతం, 40 శాతం ఉండే కంపెనీలు కూడా నేడు నూరు శాతం కెపాసిటీతో జనరేషన్ చేస్తున్నారు, ఎందుకంటే కోల్ రేటు తగ్గిపోయింది. అదేవిధంగా క్రూడ్ ఆయిల్ రేటు కూడా అంతర్జాతీయ మార్కెట్లో బాగా పడిపోయింది. 2014లో యూపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు క్రూడ్ ఆయిల్ బ్యారెల్ 138 డాలర్లు ఉండేది. కానీ నేడు బ్యారల్ ధర 27 డాలర్లకు పడిపోయింది. ఎంత తేడా ఉందో చూడండి. అయినా పెట్రోలు ధరలు దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ తగ్గలేదు. ట్యాక్సులు పెంచి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. బాగా డబ్బులు మిగులుతున్నాయి, దాంతో ట్యాక్స్ రెవెన్యూ బాగా ఉందని చెబుతున్నారు. తగ్గించడానికి బదులు పెట్రోలు మీద ట్యాక్సులు బాగా వేస్తున్నారు. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ 138 డాలర్ల నుంచి 27 డాలర్లకి పడిపోయినా ఎక్కువ ట్యాక్సులు వసూలు చేసి వినియోగదారుల మీద భారం వేస్తున్నారు.

ఒకప్పుడు నాఫ్తారేటు చాలా హెచ్చు స్థాయిలో ఉండేది. నేడు నాఫ్తా తక్కువ రేటుకి లభ్యం అవుతున్నందున గ్యాస్ బేస్డ్ పవర్ జనరేషన్ కంపెనీలన్నీ కూడా నాఫ్తాను వాడుతున్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ 27 డాలర్లకు పడిపోవడం వల్ల ఈరోజు నాఫ్తాతో 900 మెగావాట్ల వరకు వాళ్లు ప్రొడక్షన్ తీసుకొచ్చారు. గవర్నమెంటులో లేను కాబట్టి ఎగ్జాక్ట్ ఫిగర్ చెప్పలేను, ఒక వంద అటూ ఇటూగా ఉండవచ్చు. నాకున్న అంచనాల ప్రకారం ప్రతిరోజు 1500 మెగావాట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ని కొనుగోలు చేస్తోంది. మేము అధికారంలో ఉన్నప్పుడు యూనిట్‌కు రూ.14 పెట్టి కొందామన్నా కరెంటు మార్కెట్లో లభ్యంగా లేదు. కానీ ఈరోజు విద్యుత్ మార్కెట్లో పుష్కలంగా లభ్యమవుతోంది. రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో ఇంకా చౌకగా కరెంటు దొరుకుతుంది. యూనిట్ రూ.3లు, రూ.4లకు ఇచ్చే వాళ్లు కూడా ఉంటారు. ఎందుకంటే తొందరగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు వస్తున్నాయి. చత్తీస్‌ఘడ్‌లో, నార్త్ ఈస్ట్‌లో వేల సంఖ్యలో హైడల్ పవర్ జనరేషన్

ప్రాజెక్టులు వస్తున్నాయి. వాళ్లకి యూనిట్ యాభై పైసలు, అరవై పైసలకి తయారవుతుంది. నార్త్ ఈస్ట్ నుంచి పవర్ కారిడార్ తయారవుతోంది. అప్పుడు కరెంటు అధికంగా లభ్యమవుతుంది.

యాదాద్రిలో 270 మెగావాట్ల టర్బైన్లు కాకుండా 800 మెగావాట్లకు పెంచే ప్రయత్నం చేయండి. ఎన్‌టిపిసి థర్మల్ ప్రాజెక్టుకు సంబంధించి మేము కూడా మీతోపాటు కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వస్తాం, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఆ ప్రాజెక్టుని పూర్తి చేయడానికి మా సహకారం పూర్తిగా ఉంటుందని తెలియజేస్తున్నాం.

**వ్యవసాయం:** అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఫిగర్స్ ఇచ్చింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం ప్రింట్ చేసిన బుక్ (తన చేతిలో ఉన్న Socio Economic Outlook 2016-17 ని చూపిస్తూ). 2014–15లో ప్యాడీ 45 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ ఉంటే ఈ సంవత్సరం 29.79 లక్షల మెట్రిక్ టన్నులుంది, అంటే 34 శాతం ప్రొడక్షన్ ప్యాడీలో తగ్గిపోయింది. అలాగే మెయిజ్ 2014–15లో 23 లక్షల మెట్రిక్ టన్నులుంటే ఈ సంవత్సరం 16 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ వచ్చింది, అంటే 30 శాతం మైనస్ అయింది. అలాగే పల్సెస్‌లో 5 శాతం, ఫుడ్ గ్రెయిన్స్‌లో 32 శాతం, గ్రౌండ్‌నట్‌లో 38 శాతం, సోయాబీన్‌లో 3 శాతం, ఆయిల్ సీడ్స్‌లో 34 శాతం, షుగర్‌కేన్‌లో 16 శాతం ప్రొడక్షన్ తగ్గిపోయింది. ఈ సమాచారం మీరు ప్రింట్ చేసిన Socio Economic Outlook 2016-17 బుక్‌లో ఉంది. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి ప్యాడీలో 33 శాతం ప్రొడక్షన్ పడిపోవడమన్నది not a joke. 70 శాతం మంది ప్రజలు మన రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులలో 90 శాతం మంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే. మన పేరెంట్స్ అందరూ రైతులే. ఇంత పెద్ద ఎత్తున వ్యవసాయంలో దిగుబడి పడిపోవడం చాలా ప్రమాదకరంగా ఉంది. ఈరోజు మన ఫుడ్ షార్టేజి వస్తుంది. ఈ విషయంపై ప్రభుత్వం ఒకసారి బాగా ఆలోచన చేయాలి. ఇరిగేషన్ విషయాలతో సహా పడిపోయిన వ్యవసాయ దిగుబడుల మీద అధ్యయనం చేసి, అదనంగా ప్రొడక్షన్ పెంచుకోవడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో ఈ బడ్జెట్‌లో మాత్రం ఎక్కడా కూడా ఇండికేషన్ లేదు.

రెండు సంవత్సరాల నుండి వ్యవసాయ శాఖని చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. పవర్ సెక్టార్‌లో ప్రభుత్వం ట్యాక్స్‌లు వేయమని చెప్పింది. కానీ, 100 యూనిట్లపై ఉపయోగించుకునే

వారిపై అదనంగా రూ.2000 కోట్ల భారం వేశారు. ఇప్పుడు మళ్లీ ఫ్యూయల్ సర్‌ఛార్జ్ మామూలుగా విద్యుత్ బిల్లులో వేస్తారు. దాని రూపంలో దాదాపు రూ.3000 కోట్లు భారం వేస్తున్నట్లు తెలిసింది. ఎందుకంటే డిస్కం వారికి రెవెన్యూ, ఎక్స్‌పెండిచర్‌లో తేడా ఉంది. కాబట్టి డిస్కంలు సరిగ్గా నడవాలంటే వారు ఫ్యూయల్ సర్‌ఛార్జ్ రూపంలో నిధుల భారం వినియోగదారులపైనా అయినా వేయాలి, లేదంటే ఆ భారాన్ని ప్రభుత్వమైనా మోయాలి. అందుకని ఈ భారం ఎవరిపై పడుతుందనే విషయంలో ప్రభుత్వం నుండి క్లారిటీ లేదు. ఈ వివరాలు తెలపాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా వ్యవసాయదారులకు ఉచితంగా సరఫరా చేసేటువంటి ఏడు గంటల విద్యుత్తు ద్వారా ప్రభుత్వంపై రూ.4,400 కోట్ల భారం పడుతుందని అంటున్నారు. కానీ, ప్రభుత్వం ఇప్పుడు ఉచిత విద్యుత్తు సరఫరాని 7 నుండి 9 గంటలకు పెంచుతున్నామని చెబుతున్నారు. చాలా సంతోషం. అయితే ఈ 7 నుండి 9 గంటలకు పెరుగుతున్న విద్యుత్తు, అంటే 2 గంటల అదనపు విద్యుత్తు సరఫరాకి అయ్యే నిధులు ఎక్కడి నుండి ఖర్చు పెడుతున్నామనేది బడ్జెట్‌లో ఎక్కడా చూపించలేదు. వాటిని ఎలా పూరిస్తారనేది వివరణ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రతి సంవత్సరం రబీలో 10 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంట పండేది. కానీ ఈ సీజన్‌లో మాత్రం 5,32,000 హెక్టార్లు మాత్రమే పంట పండింది. దాంతో దాదాపు 49 శాతం పంట తగ్గిపోయింది. 231 మండలాల్లో కరువు ఉందని ప్రభుత్వం వెల్లడించింది. దాని రూపంలో రూ.2,515 కోట్ల నిధులు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే, మన రాష్ట్రానికి మంజూరు చేసిన నిధులు మాత్రం రూ.791 కోట్లు మాత్రమే. దాంతో దాదాపుగా రూ.1,724 కోట్లు వస్తున్న తేడాని రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ఇస్తారా? రాష్ట్రం ఎక్కడినుండైనా లోన్ తీసుకువస్తుందా అనేది బడ్జెట్‌లో ఎక్కడా చూపించలేదు. ఎందుకంటే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో రైతుల పిల్లలంతా గల్ఫ్ దేశాలకు, తదితర విదేశాలకు వలసలు వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి 70 శాతం ఉన్నటువంటి వ్యవసాయదారులను ఈ కరవు నుండి ఎలా కాపాడుతారో తెలియజేయాల్సిందిగా ఆర్థికమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను చెబుతున్న ఫిగర్ నేను వేసింది కాదు. ప్రభుత్వం ఇచ్చిందే చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి డ్రౌట్ కమిటీ వచ్చినప్పుడు వారికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించినటువంటి నివేదికలోని ఫిగర్సే ఇవి. నావి కావు...

నేను ఫిర్యాదు చేయడం లేదు. ప్రభుత్వంతో చెబుతున్నదేమిటంటే ఏడు గంటలు మరియు extra తొమ్మిది గంటలు ఇస్తామంటున్నారు. దీనికి డబ్బులు ఎక్కడి నుంచి ఇస్తారు? మరియు ఎప్పుడు ఇస్తారు? ఇందుచేతనే మీరు దీనిని positive గా తీసుకోండి. negative గా తీసుకోకండి. నేను మీకు శుభాకాంక్షలు చెప్పాను, నేను మీకు welcome ఇస్తున్నాను. నేను ఏమీ చెప్పలేదు. నేను తొమ్మిది గంటలను welcome చేస్తున్నాను. నేను ఇది చెబుతున్నానంటే, ఇందులో రెండు గంటల పైసలు కలపాల్సి ఉండే. ఏవిధంగానైతే 4,000 కోట్లు, మేము ఏవిధంగానైతే సబ్సిడీ ఇస్తున్నామో. ఇందులో తొమ్మిది గంటలది కూడ కలుపుకుని ఇచ్చేందుకు చెబుతున్నాం, ఇవ్వకూడదని చెప్పడం లేదు. నేను మొదటనే welcome చేసేశాను. పేదవాళ్లకు మీరు ఇల్లు కట్టించి ఇస్తున్నారు. మేము welcome చేస్తున్నాం. అందుకని వ్యవసాయం మీద ఇంకా శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, కరీంనగర్, నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాలకు సంబంధించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్ముతారా? రివైవ్ చేసి నడిపిస్తారా? అనే విషయాలు ప్రస్తుత బడ్జెట్‌లోను, గత బడ్జెట్‌లోనూ ఎక్కడా ప్రస్తావించలేదు. ప్రతిపక్షాల సభ్యులు, మిత్రపక్షాల సభ్యులు రైతు సంఘాల వారు అందరూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి పోరాడిన వారే.

తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీని మొదటి ఎజెండాగా తీసుకున్నాము. నిజాం షుగర్ ఫ్యాక్టరీని మూసివేస్తే జిల్లాల్లోని రైతులకు ఎవరు ఆదుకుంటారు. తెలంగాణలో ఉన్న నిజాం నిర్మించినటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి పోతూ ఉంటే ఏమి చేస్తున్నారని ఆంధ్ర పాలకుల మీద రోజు దుమ్మెత్తిపోస్తుండే వారిమి. ఇప్పుడు ఈ ఇరవై ఒక్క నెలల నుండి మన ప్రభుత్వం ఏమి చేస్తుందనేది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. అలాగే మన రాష్ట్రంలో మూతపడుతున్నటువంటి మిగతా పరిశ్రమల గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

### NRI Issues:-

ప్రవాస భారతీయులు ముఖ్యంగా రెండు రకాలుగా ఉన్నారు. యూరప్ దేశాల్లో ఉన్నటువంటి ఎన్ఆర్ఐలకు సమస్యల కొద్దిగా తక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా మన రాష్ట్రం నుండి నైపుణ్యత గల కార్మికులు కాకుండా ఎవరంటే వారు గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు. ప్రతిరోజు దాదాపు 500 నుండి 1000 మంది వరకు యువకులు విదేశాలకు వలస వెళ్తున్నారు. ఇప్పుడే వెళ్తున్నారని చెప్పడం లేదు. గతంలో కూడా ఇలానే వెళ్లేవారు.

అక్కడ ఎవరెవరు అక్రమంగా ఉన్నారో వారు రెండు నెలల్లో తిరిగి తమ, తమ దేశాలకు వెళ్లాలని, క్రిమినల్ కేసులు ఏమీ పెట్టమని 2006లో యుఏఈ ప్రభుత్వం అమ్నెస్టీ డిక్లేర్ చేసింది. అప్పుడు నేను ఎన్ఆర్ఐ మంత్రిగా ఉన్నాను. దాదాపు 1258 మందికి టికెట్ డబ్బులు ప్రభుత్వం ద్వారా చెల్లించి, వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీ సర్టిఫికెట్స్ ఇచ్చి వారిని స్వయంగా ఫ్లైట్‌లో తీసుకురావడం జరిగింది.

టిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా ఎన్ఆర్ఐల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని చెప్పారు. కానీ, గత సంవత్సరం బడ్జెట్‌లో చూసినా, ఈ సంవత్సరం బడ్జెట్‌లో చూసినా దానికి భిన్నంగా ఉంది. ఎన్ఆర్ఐలకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు, విదేశాల్లో ఎవరైనా చనిపోతే వారి శవాలను తీసుకురావడానికి, ఏదైనా లీగల్ అసిస్టెన్స్ గురించి 2013-14లో రూ.3 కోట్ల బడ్జెట్ పెట్టాము. ఇప్పుడా బడ్జెట్ గురించి ప్రస్తావన లేదు.

## NAC Centers:-

National Academy of Construction (NAC) ద్వారా మన రాష్ట్రం నుండి విదేశాలకు వెళ్ళే కార్మికులకి రెండు నెలల ముందే Electrician, Glass Cutter, Steel Molder, మేషన్లకి న్యాక్ ద్వారా శిక్షణను ఇప్పించేవారిమి. ఇప్పుడా న్యాక్ సెంటర్లని పూర్తిగా మూసివేయడం జరిగింది. ఏ పనిలోనైనా half per cent income న్యాక్ సెంటర్లకి పంపించేవారు. కాంట్రాక్టర్లు ఏమన్నారంటే, మా ఎస్టిమేట్స్‌లో పెట్టకుండా half per cent కలెక్ట్ చేస్తున్నారని కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్త ఎస్టిమేట్‌లో అదే half per cent న్యాక్‌కి వెళ్లే విధంగా గానీ, లేదంటే ప్రభుత్వం వద్ద దీనికంటే ఇంకేమైనా మంచి పద్ధతి ఉంటే దానిని చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. నిజామాబాద్‌లో మూడు సెంటర్లు ఉన్నాయి. అంకపల్లి, కామారెడ్డిలో ఒక్కొక్క సెంటరు ఉంది. వాటిద్వారా ప్రతి నెలలో దాదాపుగా రెండువేల మంది శిక్షణను తీసుకొని విదేశాలకు వెళ్లేవారు. కొన్ని సెంటర్లు కరీంనగర్‌లో, జగిత్యాలలో ఉన్నాయి. అలాంటి న్యాక్ సెంటర్లు అన్నీ మూతపడిపోయాయి. ఎందుకంటే నిధులు లేవు. దానివల్ల విదేశాలకి వెళ్లేటువంటి యువకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎన్ఆర్ఐల కొరకు బడ్జెట్‌లో తక్షణమే నిధులు కేటాయించి వారిని ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**సంక్షేమం:** సంక్షేమ రంగానికి కేటాయిస్తున్న బడ్జెట్‌లో గత రెండు సంవత్సరాల నుండి యాభై శాతం ఖర్చు చేసింది ఎప్పుడూ దాటలేదు. ఎస్సీ / ఎస్టీ సబ్‌ప్లాన్, వారి సంక్షేమం,

బిసి సంక్షేమం, మైనారిటీ సంక్షేమంలో ఖర్చు చేసింది ఎప్పుడూ కూడా యాభై శాతం దాటలేదు. సంక్షేమానికి రూ. 15,000 కోట్లకు రివైజ్ చేసినప్పటికీ అందులోనుంచి దాదాపు రూ. 6,000 కోట్లు కట్ చేశారు. కాబట్టి సంక్షేమం నుండి నిధుల కోతలు కోతలు కోయకుండా సంక్షేమ రంగానికే వెచ్చించాలని కోరుతున్నాను.

**మైనారిటీల సంక్షేమానికి గత బడ్జెట్**లో రూ. 1,030 కోట్లు కేటాయించారు. ఖర్చు మాత్రం రూ. 449 కోట్లు ఖర్చు చేశారు. కానీ, మిగతా దాదాపు రూ. 600 కోట్లు ఖర్చు కాలేదని, వాటిని వచ్చే బడ్జెట్‌కి carry forward చేస్తామని గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ మహమూద్ అలీ గారు హామీ ఇచ్చారు. అలాగే మా దగ్గర స్టాఫ్‌లేని విషయం వాస్తవం, ఆ పథకాలు అమలు కాని విషయం వాస్తవమని కూడా అన్నారు. ఆ నిధులు క్యారీ ఫార్‌వర్డ్ అవుతాయా అనే విషయాన్ని ఆలోచన చేసి చెప్పండని అడిగితే, అవును క్యారీ ఫార్‌వర్డ్ చేస్తామని చెబుతున్నారు. అంటే ఈ హౌజ్ మీద రోజురోజుకి భయం, భక్తీ పోతుంది. నేను 1989లో మంత్రిగా ఉన్నప్పుడు హౌజ్‌లోకి పోయి తెలియకుండా ఏదైనా హామీ ఇస్తానని లోనికి వెళ్లే ముందు రెండు, మూడు సార్లు అల్లాను గుర్తుచేసుకొని లోనికి వెళ్లేది. ఎందుకంటే మళ్లీ హామీల కమిటీ ఎక్కడ పట్టుకుంటుందో అనే భయం ఉండేది. ఇప్పుడేమో మాటకు చెప్పేస్తున్నారు. 1,07,000 ఉద్యోగాలన్నారు. అది ఇప్పుడొచ్చి 56 వేలకు అయింది. సభలో హామీ ఇచ్చేటప్పుడు అధికారులతో సంప్రదించండి. ఇప్పుడు ఎవరైతే రూ. 600 కోట్లు క్యారీ ఫార్‌వర్డ్ చేయవచ్చని ఏ అధికారి మీకు సలహా ఇచ్చారో వారిని సస్పెండ్ చేయండి, వారి మీద చర్యలు తీసుకోండి.

**హౌజ్‌లకి ఒక గౌరవం ఉంటుంది**. శాసనసభకు, శాసనపరిషత్తుకు, పార్లమెంటు వ్యవస్థలకు కూడా గౌరవం పడిపోతే ఎలా అధ్యక్షా. దీనివల్ల డెమోక్రసీకి ప్రమాదం ఉంటుంది. మైనారిటీలకు గత బడ్జెట్ కంటే అదనంగా రూ. 74 కోట్లు కేటాయించారు. 70 Minority English Medium Residential Schools ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆ నిర్ణయాన్ని హర్షిస్తున్నాము. దానికి స్వాగతం చెబుతున్నాను. కొత్తగా తెస్తున్న 70 Minority English Medium Residential Schools కి రూ. 350 కోట్లు అన్నారు. వాటికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించలేదు. గతంలో కేటాయించిన రూ. 1130 కోట్లకు అదనంగా ఇప్పుడు రూ. 74 కోట్లను కేటాయించి మైనారిటీలకు ఏర్పాటు చేస్తున్న 70 Minority English Medium Residential Schools కి రూ. 350 కోట్లు ఇందులోంచే కేటాయిస్తున్నామని అంటున్నారు.

మాకు నివేదికలో ఏమిచ్చారంటే, మేము ఇది అడిషనల్‌గా 350 Crores for the seventy new residential school establish కొరకు ఇస్తున్నామని అంటున్నారు.

2014లో నేను డిప్యూటీ లీడర్‌గా ఉన్నప్పుడు ప్రశ్నిస్తే, ఇదే సభలో, అదే చెయిర్ మీద ఉపముఖ్యమంత్రిగారు జవాబు తెలియజేస్తూ, యస్, అవసరమనుకుంటే ఎస్సీ / ఎస్టీ సబ్‌ప్లాన్ లేనటువంటి బిసి మరియు మైనారిటీలది క్యారీ ఫార్‌వర్డ్ చేస్తామని ఆన్ రికార్డు చెప్పినారు. ఒకవేళ చెప్పలేదని రికార్డులో లేదంటే ఈరోజు ఏ శిక్షకైనా నేను రెడీ. శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డిగారు మీరు దానికి ఒప్పుకుంటారా? గౌరవ ముఖ్యమంత్రిగారు 2014-15లో...

అధ్యక్షా, నేను ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చుకుంటూ పోతున్నాను. మంత్రులేమో మంచిగా వినుకుంటూ కూర్చున్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అని అన్నారు. 12 శాతం రిజర్వేషన్ మీద గౌరవ ముఖ్యమంత్రిగారు కొద్దిగా క్లారిటీ ఇచ్చారు. పి.సుధీర్ కమిటీ వచ్చిన తరువాత మొదటిసారి సభలో క్లారిటీ వచ్చింది. ముందుగా ఎలా ఇవ్వగలుగుతారని మేము అడిగాము. ఎలా ఇవ్వగలుగుతారనే దానిమీద మీరు ముందుగా రోడ్‌మ్యాప్ తయారు చేయండని చెప్పాము. ఏ రిజర్వేషన్ అయినా 50 శాతానికి మించరాదని అర్చనారెడ్డి కేసులో 11 మందితో కూడిన జీవన్‌రెడ్డి గారి బెంచ్, సుప్రీంకోర్టులో తీర్పును వెలువరించింది. ఆ తీర్పు తరువాత ఏ రాష్ట్రంలో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ రాలేదు. జాట్ వాళ్లు అడిగారు, కానీ అదీ పోయింది. హర్యానా వాళ్లు వెళ్లారు, అది కూడా సుప్రీంకోర్టు కొట్టివేసింది. కాబట్టి దీనికి ప్రమాదం ఉందని చెప్పాము. కానీ, నేను చేస్తానని, అవసరముంటే డిలెగేషన్‌కి ఢిల్లీకి తీసుకుపోతామని గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. Ok left you.

కానీ, ఇప్పుడు 4 శాతం రిజర్వేషన్ మీద సుప్రీంకోర్టులో చర్చించడానికై five judges constitutional bench is constituted by the Chief Justice of India. అందులో భాగంగా 4 శాతం రిజర్వేషన్ మీద సుప్రీంకోర్టులో చర్చించడానికై 29, ఫిబ్రవరి రోజున తెలంగాణ ప్రభుత్వం తరపున ఎవరూ రాలేదు. అడ్వకేట్ జనరల్ లేరు, అడిషనల్ అడ్వకేట్ జనరల్ లేరు. ప్రకాష్ త్రివేది అన్నారు. అతను లేరు. నేను ఇప్పుడు 12 శాతం రిజర్వేషన్ మీద అడగడం లేదు. నాలుగు శాతం రిజర్వేషన్ మీద మాట్లాడుతున్నాను.

నేను ఈ విషయమై చెప్పడం లేదు. 12% రిజర్వేషన్ల గురించి చెప్పారేమంటే నేను

ఇలా చేస్తాను. ఎందుకంటే, దీని assurance మీరే ఇచ్చారు. దీనికి జవాబుదారి ఇవ్వకపోతే మీరే బాధ్యులు.

**వైద్య, ఆరోగ్యం:** ఇకపోతే హెల్త్ విషయంలో increase in Budget for the Health Sector is not satisfactory. ప్రభుత్వం రూ. 5,967 కోట్లు propose చేసింది. పోయిన సంవత్సరం నుండి చూస్తే రూ. 4,900 కోట్లు ఉంటే, ఇప్పుడు రూ. 1,000 కోట్లు ఈ బడ్జెట్‌లో పెంచారు కానీ, మనందరికి తెలుసు, ఇవ్వాళ ఆరోగ్య రంగం నిర్లక్ష్యానికి గురవుతోంది. కామారెడ్డి, నిజామాబాద్ దవాఖానాలలో డాక్టర్లు పూర్తిగా లేరు. ఎక్కడ X-Ray Machines సరిగా లేవు. Blood Testing Machines పనిచేయడం లేదు. స్కానింగ్ ఉన్నచోట ఆపరేటర్ ఉంటే, మిషన్ పాడైపోయింది అంటున్నారు. మిషన్ మంచిగా ఉంటే వేరే కారణాలు చెప్పుకొస్తున్నారు. మన కార్పొరేట్ హాస్పిటల్ అంతగాలేకున్నా, కొద్దిగా తక్కువైనా చేస్తామంటున్నారు. కాబట్టి, ఈ హాస్పిటల్‌లో పోయినసారి బడ్జెట్‌లో కేవలం 11 శాతం వరకే ఖర్చయింది. ఒకసారి ఈ బడ్జెట్‌లో కేటాయించిన amount ను హాస్పిటల్స్ మీద చాలా interest తీసుకొని, పెద్ద ఎత్తున దీనిపై బాధ్యత వహించాలని కోరుతున్నాను. ఇంకొక విషయమేమిటంటే ఉస్మానియా హాస్పిటల్ ఉన్నట్లా? లేనట్లా? ఎందుకంటే, రకరకాల statement వస్తున్నాయి. ఉస్మానియా జనరల్ హాస్పిటల్, heritage building కూలగొట్టడానికి వీలులేదని, ఒకవైపేమో దీనిని ఇక్కడి నుండి shift చేసి బ్రహ్మాండంగా కడతామంటున్నారు. ప్రభుత్వం ఒకసారి హాస్పిటల్ కడుతున్నామని, కట్టడం లేదని clarity గా చెప్పడం లేదు. దయచేసి ఈ ఉస్మానియా హాస్పిటల్‌కు మరమ్మత్తులు చేసి, ఎన్ని పడకల హాస్పిటల్స్ కట్టబోతున్నారు? ఎన్ని వేలకోట్లు దీనిమీద ఖర్చుపెడుతున్నారు. దానిని గురించి clarity గా సమాధానం కావాలి. అలాగే చెస్ట్ హాస్పిటల్ ఉందా? లేదా? చెస్ట్ హాస్పిటల్‌లో కొత్త సచివాలయం, కొత్త అసెంబ్లీ కడుతున్నారని వార్త వచ్చింది. పేపర్‌లో చదివాం. కానీ మీరే పేపర్‌లో వచ్చే వార్తలన్నీ నిజం కావని అంటారు. అందువల్ల హౌజ్‌లో మీరే clarity ఇచ్చి, ఈ చెస్ట్ హాస్పిటల్ ఉన్నదా? లేదా? లేకుంటే, రెండు ప్రమాదాలుంటాయి.

అధ్యక్షా, ఈ కేసు విషయానికి సంబంధించి మొత్తం ఇంటర్‌నెట్‌లో, పేపర్‌లో కూడా వచ్చింది. ఎవరో చెప్పింది. కాదు.

11 యూనివర్శిటీలు తెలంగాణాలో ఉన్నాయి. 11కు 11 ఖాళీగా ఉన్నాయి. మన ప్రభుత్వం ఏర్పాటై 21 నెలలు గడిచిపోయాయి. అయితే మేము ఇది కోరుకుంటున్నాం,

ఏమంటే ఈ యూనివర్శిటీలకు, అంటే మనుషులున్నారు. దాని తల తీసేసి మొండెం పెట్టేశారు. Vice Chancellor దీనికి తల అవుతాడు. ఒకవేళ తల లేకపోతే ఈ body ఏ పనికి, అయితే ఈ యూనివర్శిటీల్లో Vice Chancellors లేరు. Vice Chancellor లేకుండా ఎవరు రిజిస్ట్రార్ కూడా లేరు. ఏదైనా dashing, dynamic steps తీసుకోడానికి ఏ competent authority లేదు. ఇందుకోసం మేమిది చెప్పడం లేదు. ఎందుకంటే మీరు ఐదేళ్ళు, పదేళ్ళు ఏది వీలైదే అది చేయండి. కాని Vice Chancellors నియామకాలు చేయండి. కోర్టు యొక్క observation కోర్టు పనే. నేను చెప్పాను గదా, ఇది కొత్త State ఉంది. కొత్త Country కాదు. ఇందుకోసం మీ యొక్క ఎన్నో జీవోలకు కొత్త నెంబర్లు ప్రారంభమైంది. first నుంచి new numbers విషయమై, Fast scheme విషయమై మీ యొక్క, పార్లమెంట్ యొక్క ఇలాంటి సెక్రటరీ గురించి, హైకోర్టు యొక్క 10 జడ్జిమెంట్లను, ఈ విషయమై నా వద్ద ప్రింట్ ఉంది. మీ యొక్క ఈ విధమైన జీవోలకు challenge చేయబడింది. మరియు హైకోర్టులో step down చేయబడితే, ఈ అన్ని విషయాలను నేను మీకు ఇందుకోసం చూపిస్తున్నానంటే స్టడీ చేసుకుని పోవాలి.

ఇప్పుడు చాలా సమయం అయిపోయిందని ఛైర్మన్‌గారు చెబుతున్నారు. కాబట్టి, మేము మాట్లాడిన విషయాలకు స్పష్టత ఇవ్వండి. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూం పథకం, వాటర్ గ్రిడ్ పథకం మీద 53వేల కోట్ల రూపాయలు మీరు ఎలా తీసుకొస్తున్నారు. ఎలా RE-improvement చేస్తున్నారు, ఎలా tax వేయకుండా చేయబోతున్నారు. అవన్నీ ప్రజల దృష్టికి తీసుకొచ్చి, దీనిని ఎక్కువ barrow చేసి, richest state ని bankrupt state గా చేయకుండా చూడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మన బడ్జెట్ 1లక్ష 5వేల కోట్ల కంటే ఎక్కువ రాదని 2014లో చెప్పాం, ఇప్పుడు 2016లో కూడా చెబుతున్నాం. కానీ మీరు 1 లక్ష 30వేల కోట్లు ప్రతిపాదించారు. చెప్పడానికి బాగుంది. కానీ, మనం మరీ ఎక్కువగా చెప్పుకుని, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాకుండా, ఉండేటట్లు చేయొద్దని చెబుతూ, ఈ బడ్జెట్ 1 లక్ష 5వేల కోట్ల కంటే ఎక్కువగా రాదు. ఇది కేవలం ప్రజలకు ఇంత బడ్జెట్ చూపించడానికే బాగుంది తప్ప, ఇది వాస్తవానికి భిన్నంగా ఉందని చెబుతూ, కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ బడ్జెట్ వాస్తవానికి చాలా భిన్నంగా ఉందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

తేది: 30.08.2016

# జీఎస్టీ, ఇతర బిల్లులపై చర్చ

**జీఎస్టీ బిల్లుకు మద్దతు:** ఈరోజు గౌరవ ఉపముఖ్యమంత్రి గారు ఈ జీఎస్టీకి సంబంధించి 122వ రాజ్యాంగ సవరణపై ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. ఎందుకంటే ఈ బిల్లును మొదటగా 2006-07లో యుపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి విషయం అందరికీ తెలిసిందే. తరువాత పార్లమెంటులో, సెలెక్ట్ కమిటీలో చర్చించిన పిదప చివరికి ఆగస్ట్, 2016లో బిల్లు ఆమోదింపబడిన విషయం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మీ పార్టీ తరఫున గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి గారు మాట్లాడతారు.

**సైబరాబాద్ కమీషనరేట్ బిల్లు:** అధ్యక్షా, ఈ బిల్లులో భువనగిరి సబ్జెక్టు వచ్చింది కాబట్టి మా సభ్యులు మాట్లాడుతున్నారు. సైబరాబాద్ కమీషనరేట్ (ఈస్ట్)లో నలగొండ మండలం, భువనగిరి చుట్టుప్రక్కల మొత్తం వంద గ్రామాలను కలపడం మూలంగా ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందిపడతారనే విషయాన్ని ప్రస్తావించారు. ఆయన ఎంపీగా పనిచేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్నారు కాబట్టి వారి ప్రాంత ప్రజల ఇబ్బందులు చెప్పారు. ఆ ఏరియాకి సంబంధించిన వ్యక్తి కాబట్టి నయీం ఎన్‌కౌంటర్ గురించి ఆ సందర్భంలో చెప్పి ఉండవచ్చు. మీరు సభాధ్యక్షులుగా ఉన్నారు కాబట్టి మీరు ఏ డైరెక్షన్ ఇస్తే దాన్ని మేము ఫాలో అవుతాం. మంత్రి హరీష్‌రావు గారు మాట్లాడుతూ... మా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను అందరూ హర్షిస్తున్నారని చెప్పారు. అంటే ఎన్‌కౌంటర్ చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారా? అందరూ హర్షిస్తున్నారు. వాస్తవమే. కానీ...

మీరు రికార్డ్ స్ట్రెయిట్ చేయండి. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి ప్రజలందరూ హర్షిస్తున్నారంటే ముఖ్యమంత్రిగారు వెళ్ళి ఫైరింగ్‌కి ఆర్డర్ ఇచ్చారా? ఆయన ఎన్‌కౌంటర్ చేశారా? రికార్డు స్ట్రెయిట్ చేయండి.

**ఎండోమెంట్ బిల్లుపై చర్చ:** అధ్యక్షా, హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ ఛారిటబుల్ ట్రస్టులకు సంబంధించిన బిల్లును మంత్రిగారు ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సంబంధించి salient features చెప్పేటప్పుడు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం వచ్చేవి. ప్రభుత్వ అధీనంలో ఉన్న దేవాలయాల్లో ట్రస్టు సభ్యుల సంఖ్యను 9 నుంచి 14కి పెంచడం జరిగిందన్నారు. ఈ 9 మందికి ఏదైనా సదుపాయాలు hanarorium లేదా గతంలో ఉండేదా? కమీషనర్లకు జీతాలు ఎవరు ఇవ్వాలి? మీరు కమీషనర్ల సంఖ్యను పెంచారు. గుళ్ళకి ఆదాయం లేదు, వాళ్ళేమో మాకు 5 నుండి 7కి పెంచడానికి ఏవైనా రాజకీయపరమైన ఉద్దేశ్యాలున్నాయా? దీనివల్ల ఆర్థికభారం ఏమైనా ఉందా? లేదా? ఈ వివరాలు చెప్పిన తర్వాత మా పార్టీ తరపున ఆకుల లలితగారు మాట్లాడుతారు.

గౌరవ సభ్యులు ప్రభాకర్‌రావు గారు చెప్పిన విషయంపై ఆలోచన చేయండి. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎక్కడెక్కడ అధికంగా ఉందో అక్కడ రిజర్వేషన్ పెంచండి. మంత్రి హరీష్‌రావు గారు ఇక్కడే ఉన్నారు. సభ్యుని కాల పరిమితి ఒక సంవత్సరం పెట్టడం కరెక్ట్ కాదు. మీరు అతనికి ఆర్డర్ ఇచ్చిన తర్వాత వచ్చి ఛార్జ్ తీసుకునేసరికి ఒక సంవత్సరం అయిపోతుంది. కనీసం మూడు సంవత్సరాలు పెట్టండి. ఆవిధంగా చేస్తే అతనికి కొంత పాలనాపరమైన అనుభవం వస్తుంది. కాబట్టి మరొకసారి ఆలోచించి ట్రస్టు బోర్డు సభ్యుల కాలపరిమితిని మూడు సంవత్సరాలు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

తేది: 16.12.2016

# విద్యుత్తుపై చర్చ

పవర్‌పై డిస్కషన్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పవర్‌కి సంబంధించిన ఈ షార్ట్ డిస్కషన్‌లో ఇప్పటికే మంత్రివర్యులు హౌస్‌లో అన్ని అంశాలను వివరంగా తెలియజేశారు. మొదట మాట్లాడిన విషయాలపై నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా జెన్కో, ట్రాన్స్‌కో అండ్ డిస్కమ్స్‌కి చెందిన అధికారులు కానీ, టెక్నికల్ ఇంజినీర్స్ కానీ, అందరూ కూడా యూనిటీగా ఉండి, నూతనంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో పవర్ పరిస్థితిని బాగు చేయడానికి కృషి చేశారని మంత్రిగారు చెప్పారు. ఆవిషయంలో మేము కూడా వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాం. మాకు కూడా ఆ వ్యవస్థ మీద నమ్మకం ఉంది. గత చరిత్ర మీకు తెలియంది కాదు. అధికారులకు కూడా తెలుసు.

ఇప్పుడున్నటువంటి అధికారులు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పనిచేసిన వారే. కాబట్టిల ఆ అధికారులు బాగా పని చేస్తారనే నమ్మకం మాకు కూడా ఉంది. అందుకని ఆ విషయంలో మాకు ఎలాంటి విభేదాలు లేవు. కానీ, ఒక మాట తెలియజేసేదేమంటే, 2004వ సంవత్సరపు చరిత్ర చూసినప్పుడు జెన్‌కో, ట్రాన్స్‌కో మూసేసే సమయం వచ్చింది. అంతకుముందు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నటువంటి తొమ్మిది సంవత్సరాల కాలంలో విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అన్ని ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరం నుండి అప్పుడున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు మరియు

విద్యుత్ మంత్రిగా నేను కలసి ఏ ఒక్క ప్లాంటును కూడా ప్రైవేటుకి ఇవ్వకుండా ఈరోజు 6000 మెగావాట్ల పవర్ ఉండేట్లు చేశామంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలనే చెప్పుకోవచ్చు. అప్పుడు విద్యుత్ కొరత ఉందని తెలిసి కూడా ప్రైవేటు రంగానికి అప్పగించకూడదని జెన్‌కో ద్వారానే విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో రామగుండంలో గానీ, కొత్తగూడెంలో గానీ, ఉమ్మడి రాష్ట్రంలోని కడప జిల్లాలో, నెల్లూరులో గానీ ఎన్ని ప్లాంట్లు ఉన్నాయో దాదాపు వాటన్నింటినీ జెన్‌కో ద్వారానే మొదలు పెట్టడం జరిగింది. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీదే.

అలాగే గౌరవ మంత్రివర్యులు వ్యవసాయ విషయం, పంపుసెట్ల విషయం గురించి చెప్పారు. మేము విద్యుత్ కొరత ఉందని డిస్‌ప్యూట్ చేయడం లేదు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, దానికి మేము అభినందిస్తున్నాము. మంచిపని చేస్తే, మంచిపని చేశారని చెప్పాలి, చేయలేకపోతే చేయలేదని చెప్పాలి. ఎందుకంటే దేశాన్ని దాదాపు 60 సం॥లు పాలించిన వారిమి కాబట్టి, ఏదీకూడా గాలికి మాట్లాడం. మాట్లాడకూడదు కూడా.

2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు అన్ని జెన్‌కో ద్వారానే చేయాలని ఇక్కడ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడు దేశ వ్యాప్తంగా 55,000 మెగావాట్ల విద్యుత్ కొరత ఉన్నప్పుడు యుపిఏ-1 హయాంలో ఒక హైపవర్ కమిటీ వేశారు. ఆ కమిటీలో సభ్యుడిగా మన రాష్ట్రం తరపున విద్యుత్ మంత్రిగా నేను ఉన్నాను. ఆ హైపర్ కమిటీ 1,55,000 మెగావాట్ల విద్యుత్‌కి సంబంధించిన ప్రాజెక్టులకి క్లియరెన్స్ ఇచ్చింది. దాని వలన ఇప్పుడు దాదాపు 1,11,000 మెగావాట్ల విద్యుత్ దేశ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. అప్పుడున్న 55,000 మెగావాట్ల కొరత ఉన్నప్పటికీ ఇప్పుడు 1,11,000 మెగావాట్ల విద్యుత్ రావడంతో మిగులు విద్యుత్ చాలా ఉంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా విద్యుత్ ఎక్కడ కావాలంటే అక్కడ అందుబాటులో ఉంది. 2004వ సంవత్సరం కాలంలో ఒక యూనిట్‌కి రూ.14/- పెడదామన్నా కూడా ఎక్కడా విద్యుత్ అందుబాటులో లేదు. ఆ విషయం ఇప్పుడున్న అధికారి శ్రీ డి.ప్రభాకర్ రావు గారికి తెలుసు. ఎందుకంటే అప్పుడు దేశ వ్యాప్తంగా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల్లో విద్యుత్ కొరత ఉండేది. మహారాష్ట్రలో 5వేల మెగావాట్ల విద్యుత్ కొరత ఉండేది. యూపిఏ-1 & 2 కాంగ్రెస్ హయాంలో 1,55,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి డిజైన్ చేస్తే, ఈరోజు దేశ వ్యాప్తంగా 1,11,000 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది.

ఇప్పుడు మంత్రిగారు చెప్పినటువంటి కాకతీయ విద్యుత్ ప్లాంట్‌కి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఫౌండేషన్ వేయడం జరిగింది. కాకతీయ-2లో 600 మెగావాట్ల ప్లాంటుకి మేమే ఫౌండేషన్ వేయడం జరిగింది. అది 2016లో కమీషన్ అయింది, అది మాదే. అయితే ప్రభుత్వాలు వస్తూనే ఉంటాయి, పోతూనే ఉంటాయి. నిన్న మేము ఉన్నాము, ఈరోజు మీరున్నారు, రేపు ఇంకొకరు కావచ్చు. కాబట్టి, గతంలో పని చేసిన వారిని కూడా అప్పుడప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. ఇది ఎవరి వ్యూహం, అప్పుడు ఎంత బాగా డిజైన్ చేశారనేది చూడాలి.

మంచిర్యాలలో చేపడుతున్న రెండు 600మెగావాట్ల ప్లాంట్లని మేమే ప్రారంభించాము. అవి 2014 వరకు పూర్తి కావల్సి ఉంది. కానీ, కొద్దిగా ఆలస్యం అయింది. 2016లో ఈ 1200 మెగావాట్లు వచ్చాయి. కాకతీయ 600 మెగావాట్లు ఈ 1200మెగావాట్లు కలుపుకుంటే, 1800 మెగావాట్లు అయింది. 240మెగావాట్ల జూరాల ప్లాంటు ఇప్పుడు 330మెగావాట్లు చేశారు. అదీ మా హయాంలోనే ప్రారంభించడం జరిగింది. ఈరోజు 21,000మెగావాట్ల విద్యుత్ మీకు అందుబాటులోకి వచ్చిందంటే అప్పుడు యూపిఏ ప్రభుత్వం చేసిన వ్యూహంలో భాగమే.

అప్పుడు చెట్టు పెట్టారు. ఇప్పుడు మామిడిపండు తినడానికి వచ్చేశారు. అయితే, చెట్టు పెట్టేటప్పుడు ఎక్కువగా ప్లానింగ్ చేయాల్సి ఉంటుంది. అయితే మేము ఈ చెట్టు పెట్టాం. నేడు మీకు మామిడి పండు దొరుకుతుంది.

అందుకని మేము ప్రభుత్వాన్ని అడగదలచుకుంది ఏమంటే, భద్రాద్రి ప్రాజెక్టుని 25 మాసాల్లో తీసుకువస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ 30 మాసాలు అయింది. ఎక్కడి గొంగళి అక్కడనే ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి వస్తుందా, రాదా తెలియదు. దానిమీద ఇప్పటికే 1100 కోట్లు ఖర్చు చేసి ఉన్నారు.

మీరు ఎంత స్పీడ్ చేసినా కూడా, టర్బైన్ సిద్ధంగా ఉన్నా కూడా ఒక్క విద్యుత్ కేంద్రం పూర్తి కావాలంటే కనీసం నాలుగు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు పడుతోంది. తొందరగా కావాలని పాత టెక్నాలజీ తీసుకొచ్చారు. ప్రభుత్వానికి తెలుసు మంచిరాల్యల జైపూర్‌లో 600, 600మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను తీసుకువచ్చాం, కృష్ణపట్నంలో 800×2=1600మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ని తీసుకువచ్చాం. అప్పటికే 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు తీసుకువచ్చాం. తెలంగాణలో 600మెగావాట్ల ప్లాంట్‌ని తీసుకువచ్చినప్పటికీ,

ఇప్పుడు 270 మెగావాట్ల ప్లాంట్‌కి ప్రభుత్వం ఎందుకు పోయిందో అర్థం కావడం లేదు. 270మెగావాట్ల ప్లాంట్ మనకి వయబుల్ కాదు. సూపర్ క్రిటికల్ కాకుండా సబ్ సూపర్ క్రిటికల్‌కి పోవడం వల్ల లాంగ్‌రన్‌లో మీకు లాసెస్ వస్తాయి. ఎందుకంటే, ఫ్యూయల్‌లో గానీ, రికరింగ్ ఛార్జెస్‌లో గానీ ఇబ్బందులు వస్తాయి.

మొన్ననే డిప్యూటీ సీఎల్‌పి లీడర్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు భద్రాద్రి వెళ్లి వచ్చారు. కానీ, అక్కడా ఏమీ పని జరగడం లేదు. 25 మాసాల్లో వస్తుందని చెప్పినప్పటికీ, ఇప్పటికే 30 మాసాలు అయిపోయింది. కానీ, ఇంకా ప్రభుత్వం 2018 మొదట్లో పూర్తి అవుతుందని చెబుతున్నారు. కనీసం 36 మాసాల నుండి 40 మాసాల్లో ఏ విద్యుత్ ప్లాంటు కూడా పూర్తి కాలేదు. కాదు కూడా. సాంకేతికంగా అది సాధ్యం కాదు. కాబట్టి వాస్తవాలు గమనించండి.

రాబోయే రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టుకి దాదాపు 6వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. హైదరాబాద్ మెట్రో రైలు వస్తుంది, దానికి 6వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. అలాగే మన రాష్ట్రంలో ఎత్తి పోతల పథకాలు వస్తున్నాయి, వాటికి దాదాపు రెండు నుండి మూడు వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. వీటన్నింటికీ కలిపి అదనంగా దాదాపు 14వేల నుండి 15వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన 30 మాసాల కాలంలో మీరు వేసిన ఫౌండేషన్‌లో సింగిల్ మెగావాట్ విద్యుత్ కూడా థర్మల్ గానీ, హైడ్రోలో గానీ పెరగలేదు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు వస్తుంటాయి. మీరు వేసిన ఫౌండేషన్‌లో తదుపరి ఇంకో ప్రభుత్వం వచ్చి వారు అది మేమే చేశామంటే కాదు.

మేము ఫౌండేషన్ చేశాం, మేం ఇనాగరేట్ చేశాం, అది వచ్చింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఫౌండేషన్ వేసిన 1800మెగావాట్ల భద్రాద్రి ప్లాంట్‌లో ఎక్కడి గొంగళి అక్కడనే ఉంది. యాదాద్రి ప్లాంట్‌కి మొన్ననే పబ్లిక్ హియరంగ్ జరిగింది. ఇంకా అనుమతులు ఏమీ రాలేదు. అది కూడా ఎలాగూ నాలుగైదు సంవత్సరాల్లో రాదు. ఐదు సంవత్సరాలంటే దాదాపు 60 మాసాలు కావాలి.

అలాగే చత్తీస్‌ఘడ్ నుండి 1000 మెగావాట్ల విద్యుత్ తీసుకువస్తామని చెప్పింది ప్రభుత్వం. దానికి సంబంధించిన గ్రిడ్ పనులు కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి అది త్వరలో రావచ్చు. కానీ చత్తీస్‌ఘడ్‌తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాల పత్రాలు సమర్పించలేదు.

చతీస్‌ఘడ్‌తో విద్యుత్ కొనుగోలు ఏ రేటుతో ఎన్ని సంవత్సరాలు ఒప్పందం చేసుకున్నారో తెలియదు. ఎందుకంటే చతీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఈపిఆర్‌సి సమర్పించిన రేటు ఒకటుంది. మన ప్రభుత్వం చెబుతున్న రేటు ఇంకొకటుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో మన రాష్ట్రం చేసుకున్న ఒప్పంద పత్రాలు ఏమైనా ఉంటే వాటిని మాకు అందజేయండి. ఎందుకంటే దేశంలో మిగులు విద్యుత్ ఉంది. ఎక్కడి నుండి తీసుకోవాలంటే అక్కడి నుండి తీసుకోవచ్చు. 2014-15లో చాలా ఎక్కువ రేటుతో కొనుగోలు చేయడం జరిగింది. అప్పుడది చాలా రీజనేబుల్ రేటు. కానీ ఇప్పుడు దేశంలో మిగులు విద్యుత్ ఉంది. ఇప్పుడు ప్రభుత్వం ఫౌండేషన్ వేసిన భద్రాద్రి రాలేదు, యాదాద్రి రాలేదు. దాని తరువాత ఇంకా కొత్తగా ఏ ప్రాజెక్టులు తీసుకోబోతున్నారు. మెట్రో రైలుకి, కాళేశ్వరం ప్రాజెక్టుకి, ఎత్తిపోతల పథకాలకి ఎలా విద్యుత్ ఎలా కేటాయించబోతున్నారనే భవిష్యత్తు ప్రణాళిక ఏమిటి? భవిష్యత్తు అవసరాలు ఎలా ఎదుర్కొంటారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయడం లేదు.

హైదరాబాద్ పట్టణం చుట్ట ప్రక్కల 400 మెగావాట్ల ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అది ఈరోజు కాకున్నా రేపైనా ఏ ప్రభుత్వం వచ్చినా చేయాల్సిందే. రాష్ట్రం విడిపోయినప్పుడు అన్ని విషయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకి 54:46 శాతంగా ఇస్తే, విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణకి విద్యుత్ కొరత ఉందని 54:46 శాతంగా ఇవ్వాలని విభజన యాక్టులోనే పొందుపరచడం జరిగింది.

అలాగే శ్రీమతి సోనియా గాంధీ గారు కరీంనగర్ జిల్లాకి వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేకుఎండా ఎన్.టి.పి.సి. నుండి తెలంగాణకి 4000 మెగావాట్ల విద్యుత్‌ని ఉచితంగా సరఫరా చేస్తామని తెలియజేయడం జరిగింది. ఎన్.టి.పి.సి.లో ప్రారంభిం చిన 800×2 = 1600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల విషయాన్ని తెలియజేయలేదు. మిగిలిన 800×3 = 2400 మెగావాట్ల కేంద్ర ప్రభుత్వం ఎప్పుడిస్తామందో తెలియజేయలేదు. 1600 మెగావాట్లకి కూడా 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లలోనే పనులు జరుగుతున్నాయి. ఎప్పటివరకు పూర్తిగా 4000 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లలోనే పనులు జరుగుతున్నాయి. ఎప్పటివరకు పూర్తిగా 400 మెగావాట్ల విద్యుత్ మనకు అందుబాటులోకి వస్తుంది.

మనం అప్పుల రూపంలో ఏమి తీసుకున్నామనే విషయం కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు రూపంలో ఏమి తీసుకున్నామనే విషయం మనకు అవసరం కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు పొందడంలో విఫలమయ్యాము.

గతంలో రాజీవ్ గాంధీ విద్యుదీకరణ యోజన పథకం నుండి రూ.800కోట్లు గ్రాంటుగా పొందడం జరిగింది. దానివలన రైతులు చాలా లాభం పొందారు. ప్రభుత్వం అప్పులు తీసుకువచ్చి ఆర్.ఇ.సి. ఇంట్రెస్ట్ రేటు తగ్గించిందని చెప్పడం గొప్ప పని కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉన్నప్పుడు నెల్లూరులో ప్రాజెక్టుని నిర్మించే సమయంలో జపాన్ నుండి మూడు శాతం ఇంట్రెస్‌కే అప్పు తీసుకురావడం జరిగింది. కానీ ఇప్పుడు ప్రభుత్వం తొమ్మిది శాతానికి తీసుకువచ్చిన దానికి సంతోషపడుతోంది. అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి మనం గ్రాంటు రూపంలో నిధులు పొందాలి. అలా గ్రాంటు పొంది మిగులు విద్యుత్ రాష్ట్రంగా అవతరించాలి. కానీ ఇతర రాష్ట్రాల నుండి మనం కొనుగోలు చేసుకొని మాదే గొప్పతనమని చెప్పుకోవడం మంచిది కాదని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

కొనుగోలు చేయడం వల్ల మీరు పైన ఒక కొండ నిర్మించేశారు. డిస్కంలు ఆర్థిక భారాన్ని మోసే పరిస్థితిలో లేవు. ప్రభుత్వమే గ్రాంటు ఇవ్వాలి. లేకుంటే, రేట్లు పెంచి ప్రజల మీద భారం వేయాలి. ఇప్పటికే రెండుసార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. మళ్లీ ఇప్పుడు ఇ.ఆర్.సి దగ్గర విద్యుత్ సర్ ఛార్జీలు, ఫ్యూయల్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వం పెట్టుకొంది. దయచేసి యూనిట్‌పైనా ఒక్క నయా పైసా కూడా పెంచాల్సిన అవసరం లేదు. గతంలో రైతులకి ఏడు గంటల ఉచిత విద్యుత్‌ని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. ఐదు సంవత్సరాల వరకు యూనిట్‌పై ఒక్క రూపాయి కూడా పెంచమని చెప్పాం. చెప్పిన ప్రకారం ఒక్క రూపాయి కాడా పెంచలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వ ఖాజానా నుండి డిస్కంలకి నిధులు ఇచ్చాము తప్ప, ప్రజల మీద భారం వేయలేదు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రెండుసారు ప్రజలమీద సర్‌ఛార్జీ భారం వేశారు. దయచేసి ఇప్పటికైనా విద్యుత్ విషయంలో పరిశ్రమలకు గానీ, ఎవరికీ భారం వేయకూడదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హై ఓల్టేజీ సిస్టమ్‌తో కూడా ఐనా ట్రాన్స్‌ఫారమ్స్ ద్వారా రైతులకి విద్యుత్ అంతరాయం లేనటువంటి విద్యుత్‌ని అందజేశాము. అప్పుడు నా నియోజకవర్గంలోని మాచెర్ల గ్రామంలో 25కిలోవాట్ల హై ఓల్టేజీ సిస్టమ్‌తో కూడిన ట్రాన్స్‌ఫారమ్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అప్పటి ముఖ్యమంత్రి గారు శ్రీ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి పులివెందుల నియోజకవర్గంలో ఇంకొకటి ఇరవై ఐదు కోట్ల రూపాయలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాంటివి ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో 21 లక్షల పంపుసెట్లు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ, 69శాతం అగ్రికల్చర్ డౌన్ ఫాల్ అయింది. విద్యుత్ వినియోగం తగ్గిపోయింది. కానీ, ఇప్పుడు అధిక వర్షాలు రావడం వల్ల 21 లక్షల్లో దాదాపు 17 నుండి 18 లక్షల పంపుసెట్లు నడుస్తాయి. దానికి కూడా సిద్ధం కావాలి. గతంలో 2015, 2016లో 6 లక్షల పంపుసెట్లు మాత్రమే నడిచాయి. కానీ ఇప్పుడు 21 లక్షల పంపుసెట్లలో నీళ్లు ఉన్నాయి. రైతులు కూడా ఖరీఫ్ పంట వేసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. దానికి విద్యుత్ సరఫరా చేసి, రైతులను ఆదుకోండి.

ప్రభుత్వం తీసుకున్న లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ పాలసీల్లో షార్ట్‌టర్మ్ పాలసీలో భాగంగా ప్రభుత్వం విద్యుత్‌ని కొనుగోలు చేస్తోంది. లాంగ్‌టర్మ్ పాలసీలో ఎలా చేస్తారు. ప్రభుత్వం సమర్పించిన నోట్‌లో భవిష్యత్తులో విద్యుత్ విషయంలో ఎలా చర్యలు చేపడుతారనే విషయాన్ని తెలియజేయలేరు. ఆలాగే విద్యుత్ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే భవిష్యత్తు చర్యల విషయంలో సవివరమైన వివరాలు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను మాట్లాడిన విషయాలను ప్రభుత్వం పాజిటీవ్‌గా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి విషయంలో ముందుండాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయంగా మేము బలహీనపడినా 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కోరికను కమిట్‌మెంట్‌తో పూర్తి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

తేది: 17.12.2016

# పెద్దనోట్ల రద్దు - రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

గౌరవ ముఖ్యంత్రి గారు పెద్ద నోట్ల రద్దు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం గురించి మాకు నోట్ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌కి వచ్చినందుకు, మా కౌన్సిల్ తరపున మరియు అపోజిషన్ తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, దాని కంటే ముందు కొన్ని వివరాలు చెబుతాను. దయచేసి మీరు కొంచెం ఓపికతో మా సభ్యులు చెప్పే కొన్ని మంచి సలహాలు విని, ప్రధానమంత్రి గారికి తెలియజేస్తే బాగుంటుంది. 8th Nov., 2016 is the dark day of the India. ఎవరు ఊహించలేని విధాంగా రాత్రికి రాత్రే భారతదేశానికి ఒక సునామి వచ్చినట్లుగా పెద్ద నోట్లను రద్దు చేయడం జరిగింది.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు గురించి మాట్లాడడానికే కదా ఈ చర్చకు వచ్చింది. పెద్ద నోట్ల రద్దు వల్ల ప్రజలు పడే ఇబ్బందుల గురించి ఒక రెండు మూడు నిమిషాలు మాట్లాడి, మన రాష్ట్ర విషయమై తమరు నోట్ ఇచ్చిన దాని గురించి మాట్లాడతాను. బ్లాక్‌డే అని ఎందుకన్నానంటే నవంబర్ 8వ తేదీన వెయ్యి, ఐదు వందల నోట్లను గౌరవ ప్రధానమంత్రి గారు సడన్‌గా రద్దు చేశారు. దాని తరువాత మూడు అంశాల గురించి వివరించారు.

ఒకటి – నల్ల ధనం లేకుండా చేసి, వచ్చిన ఆ డబ్బులను మన భారతదేశంలో సంక్షేమ పథకం కొరకు ఉపయోగిస్తామని అన్నారు. అందుకు అందరితోపాటు, నేను సమర్థించాను.

రెండు – ఈ నల్ల ధనం టెర్రరిస్టులకు దిగుమతి అవుతుందని, దాని వల్ల టెర్రరిజం బాగా పెరిగిపోతుందని, అలాగే నక్సలైట్లకు కూడా ఈ నల్లధనం చేరుతుందని, అందువల్ల ఈ రెండింటిని ఆపేందుకు అని చెప్పారు.

మూడు – అలాగే దొంగ నోట్లు కూడా ముద్రిస్తున్నారని.

ఈ మూడు కారణాల వల్ల పెద్ద నోట్లను రద్దు చేయడం జరిగిందన్నారు. కానీ సడన్‌గా రద్దు చేసి చిన్న నోట్లను కాకుండా రేండు వేల నోట్లను విడుదల చేశారు. దాని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తమరు కూడా ప్రజల ఇబ్బందుల గురించి ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకుకెళ్లారని పేపర్లో చూశాం. ఇప్పటికీ 38 రోజులు గడుస్తున్నా ప్రధానమంత్రిగారు చెప్పిన విషయాలలో ఏ ఒక్కటి పూర్తి కాలేదు. అందులో

మొదటిది – రూ.15.40 కోట్లు ముద్రించామని చెప్పారు. దాంట్లో 95 శాతం అన్ని బ్యాంకులకు వచ్చేసింది. అయితే, చలామణి అవుతున్న దాంట్లో నల్లధనం వచ్చినట్లే, దొంగ నోట్లు వచ్చినట్లే.

రెండవది – నవంబర్ 8వ తేదీన పెద్దనోట్లను రద్దు చేయడం జరిగింది. 11వ తేదీన కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరిగిన చోట కొత్త రెండు వేల నోట్లు దొరికాయి. కొత్త ఐదు వందల నోట్లు ఇంకా బయటికే రాలేదు ఇక్కడ పట్టుకోవడం జరిగింది.

మూడవది – రాష్ట్ర ప్రభుత్వం దొంగనోట్లు 13–14 లక్షల కోట్లు వస్తాయని అన్నారు. ఇప్పటికే 15 లక్షల కోట్లు వచ్చేసింది. అంటే ప్రధానమంత్రి గారు అనుకున్న ఈ మూడు అంశాలన్నింటిలో విఫలమయ్యారు. భారతదేశం మొత్తం 10,025 కోట్లమంది ప్రజలలో 400 కోట్ల మంది ప్రజలు ఎక్కడ ఉన్నారు సార్.... బ్యాంకుల ముందు, ఎటియమ్‌ల ముందు, పోస్ట్ ఆఫీస్ ముందు లైన్‌లో డబ్బులు జమ చేసేందుకు, తీసుకునేందుకు ఉన్నారు. లేదా టి.వి.ల ముందు కూర్చున్నారు. ఎందుకు టి.వి.ల ముందు కుర్చున్నారంటే... మీకు ఒక ఉదాహరణ చెబుతాను. ఏదైన విఐపి ఆసుపత్రిలో బులెటిన్ ఇస్తారు. కుమారి జయలలిత గారు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నప్పుడు ప్రతి నాలుగు, ఐదు గంటలకు ఒకసారి ఆసుపత్రి వారు ఒక బులెటిన్ ఇచ్చారు. పేషెంట్ వెంటిలేటర్ నుండి బయటకు వచ్చారని, బిపి అదుపులో ఉందని, షుగర్ అదుపులో ఉందని ఒక అఫీషియల్ బులెటిన్ ఇస్తారు. తమకు తెలియని విషయం కాదు.

అలాగే టి.వి.లలో చుశాం, కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ప్రతి ఐదు గంటలకు ఒకసారి నిర్ణయం మార్చుకుంటున్నారు. ఒకసారి డిసెంబర్ పదిహేనవ తేదీ వరకే అని, లేదు పదవ తేదీ వరకే అని, ఒకసారి చెక్‌లు చెల్లుతాయని ఒకసారి చెల్లవని, వెయ్యి రూపాయల నోట్లు చెల్లుతుందని, ఐదువందల నోట్లు చెల్లదని, తరువాత వెయ్యి రూపాలయల నోట్లు చెల్లదని, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ గారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు, రిజర్వ్‌బ్యాంకు వారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు, ప్రధానమంత్రిగారు ఒకసారి అనౌన్స్ చేస్తున్నారు. ఈ పెద్దనోట్ల రద్దు వల్ల మహిళలు బంగారం కొనుక్కుంటున్నారు. మన రాష్ట్రంలోనే దాదాపు తొమ్మిది మంది చనిపోయారు. ముఖ్యమంత్రిగారు – కేంద్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ప్రకటనలో చెప్పారు. వారి ఉద్దేశ్యాన్ని తప్పు పట్టడం లేదు కానీ, నోట్ల రద్దు నిర్ణయం అసంపూర్తిగా ఉన్నది.

అదేవిధంగా కో–ఆపరేటివ్ బ్యాంకులలో రైతుల దాచుకున్న డబ్బులు అడిగితే ఇవ్వడం లేదు. అంటే రైతులు  దొంగలా సార్? అన్ని బ్యాంకులలో, పోస్ ఆఫీసులలో వారానికి రూ.24,000/– ఇస్తున్నామన్నారు. మన అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్నటువంటి బ్యాంకులోకి డబ్బులు తీసుకోవడానికి వెళితే రూ.4,000/– కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. ఇంకో రుజు వెళితే సర్వర్ డౌన్ ఉందని అన్నారు. అంటే ఒక్క అసెంబ్లీ బ్యాంకులోనే రూ.24,000/– ఇవ్వలేక పోతున్నారు. అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లో కనీసం రూ.24,000/– అయిన ఇవ్వండని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వారు కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది.

దాదాపుగా ఒక ఐదు లక్షల మంది దగ్గర నల్లధనం ఉండవచ్చు. ఆ విషయం కేంద్రప్రభుత్వానికి తెలియదా సార్? దాని గురించి 125 కోట్ల మంది ప్రజలను బ్యాంకుల ముందు క్యూలో నిలబెట్టారు. మన దేశంలో సుమారు యాభై వేల బ్యాంకులు ఉండవచ్చు. ఉన్నటువంటి బ్యాంకులు కూడా మన అదుపులో లేనప్పుడు పెద్ద నోట్లు రద్దు చేస్తే నల్ల ధనం ఎంత వరకు దొరికింది. ఇవాళ నెల్లూరులో శేఖర్‌రెడ్డి అనే వ్యక్తి దగ్గర డెబ్బై కోట్ల దాకా కొత్త రెండు వేల నోట్లు దొరికాయి. అంటే బ్యాంకులనే అదుపులో ఉంచనప్పుడు కొట్లాది ఖాతాదారులను ఎలా కంట్రోల్ చేస్తారు? బంగారం కొన్న వారిని ఎలా కంట్రోల్ చేస్తారు? నేను చెప్పేది ఏమంటే, మొత్తంగా కేంద్ర ప్రభుత్వం విఫలమయింది. మీరు డబ్బులు పూర్తిగా మన రాష్ట్రానికి వచ్చే వరకు క్యాష్‌లేస్ సొసైటీగా చేద్దామని, దానివలన ట్యాక్స్ విషయంలో ఒక పారదర్శకత ఉంటుందని అన్నారు.

### ఏడు మండలాల గురించి చర్యలు ఏమిటి?

ఏడు మండలాల గురించి అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయానికి గాను ఖమ్మం జిల్లాకు వ్యతిరేకంగా నిర్ణయం చేయడం జరిగింది. ఇదే హౌస్‌లో ఐదు మండలాలు మాకు ఇవ్వమని రిజల్యూషన్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పూర్తిగా అమలు కాలేదంటే, ఆ విషయాన్ని ఆన్ రికార్డులో నుండి తీసేయమంటే, అది ఆన్‌కాన్షియస్ కాదు. నేను అనేది ఏమిటంటే, తమరు మన బ్యాంకుల్లో రూ. 54.00 కోట్లు జమ అయిపోయిందని అన్నారు. కానీ, వెయ్యి కోట్లు రూపాయల వరకే ప్రజలకిచ్చారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అంచనా ప్రకారం ఎన్ని వేల కోట్ల రూపాయలు మనకు నష్టం జరుగుతుంది.

తరువాత ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టులు ముందుకు పోవాలి, తెలంగాణ ప్రజలకు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో అష్యూరెన్స్ ఇచ్చారు. ఈ సంవత్సరం ఒక లక్ష ముప్పైవేల కోట్లు మనం బడ్జెట్‌లో పెట్టుకున్నాము. అలాంటి సమయంలో మనకు ఎంత రెవెన్యూ లాస్ అవుతుంది. కేంద్ర ప్రభుత్వం తమరికి హామీ ఏమైనా ఇచ్చిందా? లేదా వేరే సోర్స్ ద్వారా పూర్తి చేస్తున్నారా? ఇవాళ క్యాష్‌లెస్ సొసైటీని సిద్ధిపేటలోని ఇబ్రహింపూర్ చేస్తామంటున్నారు. చాలా సంతోషం.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైంది. ఇంతవరకూ మనం నూరు శాతం అక్షరాస్యతను సాధించలేకపోయాము. ఇంకా దేశంలో 70 శాతం అక్షరాస్య ఉంటే తెలంగాణా రాష్ట్రం మాత్రం 64 శాతం మాత్రమే ఉన్నది. మన రాష్ట్రంలో ఉన్న మొత్తం బ్యాంకులు 5,259. అందులో నుండి 4 కోట్ల ప్రజలు ఆర్థిక లావాదేవీలు ఎంతవరకూ జరుపుకోగలరు? అలాగే, 8,458 ఏటిఎమ్‌లు ఉన్నాయి. వాటిల్లో 80 శాతం ఏటిఎమ్‌లు పనిచేయడం లేదు. ఇవాళ పొద్దున నేను వచ్చేదారిలో చూస్తే ఏటిఎమ్‌ల దగ్గర పెద్ద క్యూలైన్ ఉన్నది. ఎప్పటి వరకూ వాళ్లు అలా క్యూలో నుంచోవాలి? వాళ్లు కష్టపడి సంపాదించిన సొమ్ము తీసుకోవడానికి కూడా కేంద్రం అంక్షలు పెడుతుంది. కేంద్ర ప్రభుత్వానికి ఏం హక్కు ఉంది?

తేది: 19.12.2016

# టియస్ ఐ-పాస్‌లో ప్రగతి ఎక్కడ?

**టియస్ ఐ-పాస్:** మా సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు టియస్ ఐ-పాస్‌ను అభినందించారు. కానీ మీరు పాజిటివ్‌గా తీసుకొని రెండున్నర ఏళ్ల నుండి మీరు సాధించలేదు అంటున్నారు. ఒకప్పుడు మీరు కూడా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 30 నెలలో ఒక్క మెగా వాట్ కరెంట్ కూడా తయారు కాలేదు. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే ఉత్పత్తి అయినది. ఎందుకు అలాంటి మాటలు చెపుతున్నారు.

అధ్యక్షా, ఇప్పటికే మా సభ్యులు మాట్లాడారు కాబట్టి నేరుగా మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అగడదలచుకున్నాను. వాటికి సమాధానాలు కూడా ఇస్తారని ఆశిస్తున్నాను. మంత్రవర్యులు టిఎస్-ఐపాస్ బిల్లు నవంబరు, 2014లో ప్రవేశపెట్టినప్పుడు ఎయిర్‌పోర్టు నుండి రెడ్ కార్పెట్ వేసి స్వాగతిస్తామంటే, నేనే మీ అనుమతితో మంత్రివర్యులు దృష్టికి తీసుకురావడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో మన మెయిన్ స్లోగన్ నీళ్లు, నిధులు, నియమాకాలు, దానివల్లనే వందల పిల్లలు మా తెలంగాణ వస్తే మాకు వందల ఉద్యోగాలు వస్తాయనే ఆశతో తెలంగాణ గురించి ఆత్మహత్యలు చేసుకున్నారు. శ్రీకాంతాచారి లాంటి వారు కాలిపోయి చనిపోయారు. ఇవన్నీ గౌరవ మంత్రివర్యులుకు నేను చెప్పాల్సిన అవసరం లేదు. వారికి అన్నీ తెలుసు. వాటన్నింటినీ గమనిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉండేది. ప్రభుత్వం పాలసీ తీసుకువచ్చినప్పుడు అందులో పరిశ్రమలు వచ్చిన చోట తెలంగాణ పిల్లలకి కొంత రిజర్వేషన్, అలాగే పరిశ్రమలు స్థాపించే దాంట్లో కూడా తెలంగాణ వారికి కొంత రిజర్వేషన్స్ పెట్టాలని నేను ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

ప్రభుత్వం సమర్పించిన నోటులో 2929 కొత్త పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు.

చాలా బాగుంది. వెల్‌కమ్ చాలా మంచిదే. కానీ దీనిలో ఎంతమంది తెలంగాణ ఎంటర్‌ప్రైన్యూర్స్ ఉన్నారో వారి సంఖ్య మరియు ఎంతమంది తెలంగాణ యువకులు ఉద్యోగాలు పొందారనే విషయాన్ని కూడా తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణలో ఏర్పడే పరిశ్రమల్లో తెలంగాణ యువకులకు దాదాపు మూడు నుండి ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయని మంత్రివర్యులు అన్నారు.

మన భూమి ఉంది. నీళ్ళు కూడా మనవే. మేము ఇస్తున్నాము వారికి, అయితే మన తెలంగాణ యొక్క unemployed పిల్లలు, ఎవరైతే skilled మరియు trained ఉన్నారో, మూడు నుంచి అయిదు లక్షల లోపు, వారి యొక్క percentage ఎంత ఉంటుంది? ఇదేవిధంగా మీరే చెప్పారు, ఐటిలో అత్యధిక ప్రగతి జరుగుతుంది. ఎంతో ఆనందదాయకమైన విషయం. కాని ఆపిల్ కంపెనీతో కలిసి మీరు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏమంటే ఆపిల్ కంపెనీ మరియు ఇండస్ట్రీ ఇక్కడ తీసుకువచ్చి పెడుతున్నారు. ఇక్కడ ఆ ప్రతి ఒక్క వస్తువు తయారు కాగలదు. మళ్లీ మాకు తెలిసిందేమిటంటే, ఈ ఆపిల్ కంపెనీ ఇక్కడికి వస్తూ, వస్తూ మలుపు తిరిగి మళ్లీ బెంగళూరుకు వెళ్లిపోయింది. దీనికి కారణమేమిటి? ఏమీ కంపెనీ తన మనస్సును మార్చుకుందా? లేదా వారి condition లను రాష్ట్రప్రభుత్వం accept చేయలేదా? అది కూడా కొంచెం చెప్పండి. అయితే మాకు కూడ తెలియాలి. ఆపిల్ కంపెనీ ఇక్కడ అగ్రిమెంట్ అయినా కూడా ఇండస్ట్రీ ఎందుకు స్థాపించలేదు. మరియు ఎందుకు ఇంకో రాష్ట్రానికి వెళ్లిపోయింది? దీని తర్వాత మీతో నా యొక్క question ఏముందంటే మీరు future కోసం కూడా ఆలోచించండి. నేడు మేము ఆంధ్రాకు చెందిన కాంట్రాక్టర్ల అందరిపై ఆరోపణలు చేశాము. కానీ...

ఈ రోజు చూస్తుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైతే కాంట్రాక్టర్లు పని చేశారో వారే ఇప్పుడు మిషన్ కాకతీయలో గానీ, మిషన్ భగీరథలో గానీ కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారు. వేలాది కోట్ల పనులన్నీ ఆ కంపెనీ వారే చేస్తున్నారు. మనం ఎవరిమీదనైతే ఆరోపణలు చేశామో, వారితోనే ఇప్పుడు మనం పని చేయించుకుంటున్నాము. కనీసం భవిష్యత్తులోనైనా తెలంగాణ కాంట్రాక్టర్లకు పని కల్పించేందుకు ఎంకరేజ్ చేస్తారని కోరుతూ, మన రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేందుకు గౌరవ మంత్రివర్యులు చాలా కష్టపడుతున్నారు, విదేశాలకు వెళుతున్నారు. అకక్కడినుండి పరిశ్రమలని తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో మా మద్ధతు మీకు పూర్తిగా ఉంటుందని తెలియజేస్తున్నాను. కానీ, ఎక్కడికి పోయినా కూడా నీళ్లు, నిధులు, నియామకాలు అనే మన స్లోగన్‌ని మాత్రం మరవకండి. ఎవరో వచ్చి ఏదో చేస్తామంటే మన భూములు ధారాదత్తం చేయడానికి మనం సిద్ధంగా ఉండకూడదు. మన భూమి, నీరు, విద్యుత్ వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోండి. అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

తేది: 21.12.2016

# వ్యవసాయ ఆధునికీకరణ పై చర్చ

ఈ రోజు వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ మరియు ఇన్ పుట్ సబ్సిడీ అనే అంశంపై లఘు చర్చ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు ంటారని భావించాము. వారికి బదులుగా ఆర్ అండ్ బి మినిస్టర్గారు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ నోట్ వివరాలు మాకు చదివి వివరించారు.

మంత్రిని చూసిన అనంతరం మాట్లాడేందుకు కొంచెం ఉత్సాహం కలుగుతుంది, కానీ మంత్రే కనపడకపోతే ఏం మాట్లాడాలి? ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్గా ఉన్నారు? డిప్యూటీ సీ.ఎం.గా ఉన్నారు. ఇప్పుడు మున్సిపాలిటీ యొక్క సబ్జెక్ట్ చూస్తే ఏ ఆనందమైతే వస్తుందో, ఇతరను చూస్తే కొంచెమే వస్తుంది. అయితే... నేను చెప్పేది ఎదురుగా మంత్రిగారు ఉంటే ఉత్సాహం కలుగుతుంది.

మీరందరూ కూడా మా స్నేహితులే. ఈ కొత్త స్టేట్ను అందరం కలిసి తీసుకువచ్చాం. కాని మా ప్రాబ్లెమ్ ఏముందంటే, ఈ రాష్ట్రంలో 65-70% రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.

వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న రైతులు డెబ్బై శాతం వరకు ఉన్నారు. ఈ రోజు వాళ్లు సంతోషంగా లేరు. అది మా బాధ. మనందరమూ సంతోషంగా ఉన్నాము. శాలరీస్ పెరిగినాయి. మనకు టిఎలు, డిఎలు వస్తున్నాయి. కాబట్టి మనమంతా సంతోషంగా ఉన్నాము. కాని నలభై లక్షల రైతు కుటుంబాలు కష్టాలలో ఉన్నారని మా బాధ.

అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పినట్లు రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. 2014, 2015, 2016లో రెండు రబీలు, రెండు ఖరీఫ్‌లు మొత్తం నాలుగు పంటలకు రైతులకి గిట్టుబాటు రాలేదు. గతంతో పోల్చి చూసుకుంటే నేడు ఆహారధాన్యాల ఉత్పత్తి సగానికి సగం పడిపోయింది. దురదృష్టం కొద్ది రుతు పవనాలు కూడా సహకరించలేదు. రైతులకు గిట్టుబాటు ధర అందలేదు. ఒకప్పుడు 107 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి నేడు 49 లక్షలకు పడిపోయింది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నది కాని ఇక్కడ అంకెలు మాత్రం తగ్గుదలను చూపిస్తున్నాయి. 59 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. మరి ఇలాంటి సమయంలో దీనికి కారణాల గురించి మాట్లాడుకోవాలంటే ఎన్నికల మ్యానిఫెస్టోలో లక్ష రూపాయలవరకు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. కాని అందులో ఎక్కడా నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో చేస్తామని మీరు చెప్పలేదు. రైతులు నలభై లక్షల మంది ఉంటే, మీ లెక్కల్లో, వారు ముప్పై లక్షల మందే ఉన్నారు. ఏక మొత్తంగా చేస్తామని, ఇప్పుడు నాలుగు వాయిదాల్లో చెల్లిస్తామంటున్నారు.

పెద్ద రైతుండి, అతనికి రెండు నుంచి ఐదు లక్షల రూపాలయ వరకు లోను ఉండి ఉంటే, అతనికి ఇన్‌స్టాల్‌మెంట్లలో లోను మాఫీ చేస్తామంటే ఫర్వాలేదు కానీ తక్కువ మొత్తంలో లోనున్న రైతుకి నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో మాఫీ చేస్తామంటే ఇబ్బందులు ఎదురవుతాయి. నేనొక కేసు స్టడీ చెబుతాను. ఒక రైతుకి రూ.25వేల లోనుంది. అతని రుణాన్ని నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో మాఫీ చేస్తున్నారు, ఒక్కొక్క ఇన్‌స్టాల్‌మెంటుకి రూ.6వేలు వస్తుంది. అంటే నాలుగు సంవత్సరాల పాటు అతనికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఇళ్లు కానీ, మిగతా కాగితాలన్నీ కూడా బ్యాంకులోనే ఉండిపోతాయి. ఆవిధంగా చేసి రైతుకి బేడీలు వేశారు. ఏదైనా లగ్నం పెట్టుకుందామన్నా, ఇంకా ఎక్కడైనా లోను తీసుకుందామన్నా వీలు కావడంలేదు, ఎందుకంటే కాగితాలన్నీ ఆ బ్యాంకులోనే ఉండిపోయాయి. లోను ఎంత ఉన్నా దాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాతే కానీ కాగితాలు తిరిగి ఇవ్వరు. ఆ విషయంలో మీరు చాలా పెద్ద పొరపాటు చేశారు. మొదటి విడతలోనే రూ. 50వేలు మాఫీ చేసి ఉంటే దాదాపు 50,60 శాతం రైతులు ఫ్రీ అయిపోయేవారు. కానీ మీరు 35 లక్షల మంది రైతులు నాలుగు సంవత్సరాల పాటు కదలకుండా, మెదలకుండా, ఇంకొక చోటికి పోయిలోను తెచ్చుకోకుండా కాగితాలన్నీ బ్యాంకుల్లో పెట్టుకొని రైతులను బందీగా చేశారు. చాలా పెద్ద పొరపాటు చేశారు.

మీ డిపార్టుమెంటు ఇచ్చి ఫిగర్స్ ఒకసారి వెరిఫై చేసుకోండి. నేను చెబుతున్న లెక్కలు కావు ఇవి, అఫీషియల్‌గా మీ డిపార్టుమెంటు ఇచ్చిన లెక్కలే. గతంలో ఈ సభలోనే

చెప్పామని మంత్రిగారు అన్నారు. నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ గారు రిటైర్ అయ్యే ముందు ఇక్కడికి వచ్చి హైదరాబాదులో బ్యాంకర్స్‌తో మీటింగు పెట్టారు. అప్పటి వరకు రుణ మాఫీకి సంబంధించిన రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు పూర్తయ్యాయి. మిగిలిన రెండు ఇన్‌స్టాల్‌మెంట్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము కడతామని తహశీల్దార్లు లెటర్లు ఇస్తున్నారని, హామీ పత్రాలు ఇస్తున్నారని బ్యాంకర్లు చెబితే ఆయన ఒప్పుకోలేదు. పేపర్లలో వచ్చింది చెబుతున్నాను. ఆయన ఏమన్నారంటే – ఆవిధంగా చేయడానికి తహశీల్దార్లకు ఎలాంటి రైట్స్ లేవు, ప్రభుత్వమైనా చెల్లించాలి లేదా రైతు అయినా కట్టాలి, ఆవిధంగా పూర్తిగా కట్టిన తర్వాతే మీరు ఆ రైతులకు నో డ్యూ సర్టిఫికేట్ ఇవ్వండని చాలా క్లియర్‌గా బ్యాంకర్స్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఆ తర్వాత చాలా మంది రైతులకు బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇంత మొత్తం కట్టింది, ఇంతలోను మాఫీ అయింది, ఇంకా మీరు వడ్డీతో సహా ఇంత మొత్తాన్ని కట్టాలని చెబుతూ రైతులందరికీ బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. కావాలంటే మీకు ఆనోటీసులను రేపు ఛైర్మన్ గారి ద్వారా అందజేస్తాను. 2008లో యుపిఏ–1 హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొత్తం రూ. 72వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేస్తే, అందులో మన రాష్ట్రంలో రూ.13వేల కోట్లు వన్ స్ట్రోక్‌లో మాఫీ చేస్తూ రిజర్వ్ బ్యాంకు నుంచి ఆదేశాలు ఇప్పించింది సంబంధిత బ్యాంకుల్లో ఆ మొత్తం జమ అయ్యేలా. దాంతో రైతులు ఫ్రీ అయిపోయారు. కేవలం 30 రోజుల్లోనే భారతదేశం మొత్తంలో రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

రైతుల రుణ మాఫీకి సంబంధించి రిజర్వ్ బ్యాంకు కేవలం ఆర్డర్స్ మాత్రమే ఇస్తుంది గానీ డబ్బులు ఇవ్వదు. కేంద్ర ప్రభుత్వం ఆర్‌బిఐకి జమ చేస్తుంది. ఆర్‌బిఐ ఇండియాలో ఉన్న అన్ని బ్యాంకులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి రూ.72వేల కోట్ల రుణాలను మాఫీ చేయమని చెప్పడం జరిగింది. దాంట్లో ఉమ్మడి రాష్ట్రానికి రూ.13వేల కోట్ల రుణ మాఫీ వచ్చిందని చెప్పాను. తెలంగాణకే రూ.13వేల కోట్ల రుణ మాఫీ వచ్చిందని నేను చెప్పడం లేదు. మేము వన్ టైమ్ రిలీఫ్ ఇవ్వడం వల్ల రైతులందరూ ఫ్రీ అయిపోయారు. మీరు ఇచ్చేదేదో వన్‌టైమ్‌లో రిలీఫ్ ఇచ్చి ఉంటే బాగుండేది. లాస్ట్ సెషన్‌లో ఇదే సభలో ఫైనాన్స్ బిల్లు మీద మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారో ఒకసారి వినండి. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం యఫ్ఆర్‌బియం లిమిట్ 3.5వాతం పెంచితే రెండు ఇన్‌స్టాల్‌మెంట్లను ఒకేసారి మాఫీ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నాను. దీంట్లో ఏమైనా డిస్ప్యూట్ ఉంటే చెప్పండి. యఫ్ఆర్‌బియం లిమిట్ 2.5 నుంచి 3.5కి అయిపోయింది,

దానికి ఫైనాన్స్ మినిష్టర్ గారు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ స్టేటుమెంటు కూడా ఇచ్చారు. యఫ్ఆర్‌బియం లిమిట్ పెంచడం వల్ల ఇంకా మేము రూ.21వేల కోట్ల రుణాలను అదనంగా తీసుకోవడానికి అనుమతి వచ్చిందని ఫైనాన్స్ మినిష్టర్ గారు చేసిన స్టేటుమెంటును చుశాను. ఆల్‌రెడీ రూ.9వేల కోట్లు తీసుకన్నా, ఇంకా రూ.21వేల కోట్లు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుంటామన్నారు. ఛైర్మన్‌గారూ, రేపు ఫైనాన్స్ మినిష్టర్‌గారితో ఆ స్టేట్మెంటు కాఫీ ఇప్పించండి. యఫ్ఆర్‌బియం లిమిట్ పెరిగితే రెండు ఇన్ స్టాల్‌మెంట్లను ఒకేసారి మాఫీ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ ఎందుకు అమలు కాలేదో చెబితే మాకున్న అనుమానాలు కూడా పోతాయి.

వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకనో, లేకపోతే లోను వస్తుందనే నమ్మకం సన్నగిల్లడంతోనో తెలంగాణాలో 2650 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ ప్రభుత్వం 750 మంది రైతులు మాత్రమే చనిపోయినట్లుగా గుర్తించింది. ఇప్పటి వరకు 340 మంది రైతులకు రూ.6లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చినట్లు తెలిసింది. ఇది మాకున్న సమాచారం. మీరు అనొచ్చు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతులు ఆత్మహత్యలు చేసుకోలేదా? అని మీరు అడగొచ్చు, యస్. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో, టిడిపి పరిపాలనలో రైతులు ఆత్మహత్య చేసుకున్నవిషయం వాస్తవం, నో డిస్ప్యూట్. ఆనాడు మేము ఏమి చేశామంటే – రైతులు ఆత్మహత్య చేసుకుంటే మీరు తక్షణమే నోట్ చేయండి, ఆ వివరాలు ప్రభుత్వానికి పంపండి, గవర్నమెంటు ఒక కమిటీ వేసింది, ఆ కమిటీ ద్వారా రూ. 6లక్షల చొప్పున వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఇతర సహాయం చేద్దామని అధికారులకు చెప్పాం. ఆ మేరకు సహాయం చేశాం. కానీ ఈ ప్రభుత్వంలో ఏమి చేస్తున్నారంటే – తెలంగాణ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, పరామర్శించడానికి వాళ్ల ఇంటికి ముఖ్యమంత్రిగారు పోలేదు, మంత్రులు పోలేదు, ఎమ్మెల్యేలు పోలేదు, ఎమ్మెల్సీలు పోలేదు. అయ్యా రైతుల్లారా! ఆత్మహత్యలు చేసుకోకండి, ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందనే ధైర్యం ఇచ్చే కార్యక్రమాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ధూం ధాం చేసినట్లుగా రైతులను కాపాడే విషయంలో కూడా చేయాలని ప్రబుత్వానికి చెప్పాం. అయ్యా, మీరు ఆటపాటల ద్వారా ఒక కార్యక్రమాన్ని చేపట్టి, రైతుల దగ్గరికి పోయి, మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు, మేము మీకు అండగా ఉంటాం అని ధైర్యం ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడానికి గ్రామ గ్రామానికి సాంస్కృతిక బృందాలను పంపమని చెప్పాం. ఆవిధంగా రైతులకు ధైర్యం ఇవ్వడంలో ప్రభుత్వం ఫెయిల్ అయింది. దాని మూలంగా రైతులు చనిపోతున్నారు.

పైగా రైతుల ఆత్మహత్యలను నమోదు చేయవద్దని అధికారులకు మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే ఎలా? పోతే ఒక ఆరు లక్షలు పోతాయి కదా, ఒక రైతు కుటుంబానికి సాయం చేసిన వాళ్లవుతారు కదా!

అధ్యక్షా, వారికి మాట్లాడడానికి ఇంకొక గంట ఇవ్వండి మాకేమి అభ్యంతరం లేదు. కానీ అంతే సమయము మాకు కూడా కేటాయించాలి. ఆయనని మాట్లాడవద్దని చెప్పే హక్కు మాకు లేదు. తప్పకుండా కె.టి.ఆర్.గారికి మాట్లాడడానికి ఇంకా గంట ఇవ్వండి. కానీ అదేవిధంగా మాకు కూడ గంట సేపు ఇవ్వాలి. ఆయన శాఖకు సంబంధం లేకున్నా దీనికి జవాబు ఇస్తున్నారు. ఆయనకు ఇచ్చే హక్కుంది. ఇవ్వండి. నేను కూడా ప్రతిపక్ష నాయకులుగా ఉన్నాను. కాబట్టి నేను అడుగుతున్నాను.

ఆయనకు హక్కు ఉన్నదని నేనే అంటున్నాను. నాకు కూడా అంతసేపు ఇవ్వాలి. అధ్యక్ష, నేను డాఫినెట్‌గా ఆన్ రికార్డ్ అంటున్నాను, ఈ ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయంలో ఫెయిలైపోయింది. భరోసా ఇప్పించేందుకు ఫెయిలైపోయింది. పెద్దలు మంత్రివర్యులు కె.టి.ఆర్.గారు మాట్లాడుతూ, షబ్బీర్ అలీగారు ఇన్‌స్టాల్‌మెంట్‌లో కరెంటు ఇచ్చామన్నారు. అయ్యా! మా భిక్ష, మేము ఇచ్చిన పుణ్యం వల్లనే...

తొలగించేయండి. నాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా మీరు ఉద్యమంలో ఉన్నప్పుడు 1260 మంది యువకులు అమరులైనారని ఈ సభలో, ఆ సభలో అన్నారు. కొంతమంది 2500 అన్నారు. చివరికి 1260 అని అధికారికంగా అన్నారు. ఇవాళ నేను అడుగుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రీకాంతాచారి లాంటి యువకులు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబానికి కేవలం రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గొప్ప పని చేశామని మీరంటున్నారు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు ఏమన్నారంటే, రూ.10లక్షలు ఇచ్చిందే గొప్ప, తక్కువ అమౌంటా అని అన్నారు. అంటే అమరవీరులకి ఇచ్చే రెస్పెక్ట్ ఇది. సిగ్గుండాలా, ఏం మాట్లాడుతున్నారు. వారికి పది లక్షలు ఇస్తే గొప్పనా, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంట్లో నుండి ఇచ్చిందా?

అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ విషయం గురించి మాట్లాడుతున్నాను. ప్రెసిడెంట్ రూలింగ్ ఉన్నప్పుడే ఆ నిధులు వచ్చాయి. ఒకసారి ఫైల్ తెప్పించుకొని చూడాలని మీద్వారా ప్రభుత్వానికి

తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు ఎప్పుడు వచ్చానేది చూడండి. రేపు శాసనసభలో కూడా పెట్టండి. రాష్ట్రపతి పాలన ఉండి కొత్త ప్రభుత్వం ఏర్పడుతున్న తరుణంలో గవర్నర్ గారు ఆఫైల్‌ను రిటర్న్ పంపించిన సంగతి ఫైల్ నెంబరుతో సహా డాక్యుమెంట్స్ ప్రూఫ్స్ నాదగ్గర ఉన్నాయి.

పది లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడే ఆ నిధులు వచ్చాయి కానీ, పంచలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇన్‌పుట్ సబ్సిడీ రూ.400 కోట్లు ఇచ్చిన మాట వాస్తవమే. అయితే డబ్బులు ఎప్పుడు రిలీజ్ అయినాయి? రాష్ట్రపతి పాలన ఎప్పడు వచ్చిందనే దానిని పరిశీలించండి.

రెండవ విషయమేమంటే – కేంద్ర ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.790 కోట్లు వస్తే దానిని ఇంతరవకు రైతులకు ఎందుకు ఇవ్వలేదని నేను తమ ద్వారా వ్యవసాయ శాకా మంత్రిగారిని అడుగుతున్నాను. తక్షణమే రైతులకు వచ్చినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ రూ.790 కోట్లు రైతులకు చెల్లించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈసారి రైతులు పత్తి పంట వేయవద్దు అని ప్రచారం చేశారు. పత్తి వలన రైతులు నష్టపోతున్నారు. ప్రత్తికి ఎమ్.ఎస్.పి. రావడం లేదని జిల్లా, జిల్లాకు తిరిగి ప్రచారం చేశారు, ప్రకటనలు ఇచ్చారు. నేను తుమ్మల నాగేశ్వర రావుగారిని అడిగేదేమంటే, మీ జిల్లాలో రైతులకు రూ.5వేలకు పైన పత్తి ధర వస్తున్నదా లేదా? ఎమ్.ఎస్.పి. కాకుండా బజారులో మంచి రేటు వస్తున్నది. మరి ఈ విధంగా రైతులకు అన్యాయం చేశారా లేదా? రైతులకు పత్తి వేసుకోవద్దని ఎవరు చెప్పారు? ఆ అధికారం ఎవరు ఇచ్చారు ప్రభుత్వానికి?

రైతులకు సోయాబీన్ వేసుకోమని చెప్పారు. ఆ మాట విని రైతులు సోయాబీన్ వేసుకున్నారు. మరి ఇవాళ వాళ్ల గతి ఏమయిందో మనకు తెలుసు. వర్షం ఎక్కువ రావడంతో క్వింటాల్ రూ.600లకు కూడా ఎవరూ తీసుకోవడం లేదు. పోచారం శ్రీనివాస రెడ్డి గారి నియోజకవర్గంలో నేను వెళ్లి చూశాను. అయ్యా, రైతులు రోడ్డు పక్కన పెట్టుకుని ఉన్నారు, అక్కడ రూ.600లు అంటే ఎవరూ కొనడం లేదు. ఎందుకంటే, అందులో ఏ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ అని పెట్టడం వల్ల వారికి కనీస మద్దతు ధర దొరకడం లేదు. రైతులకు రూ.4000లు వస్తేనే గిట్టుబాటు అవుతుంది. ప్రభుత్వం ఎంత పెద్ద తప్పు చేసింది. ఇది ప్రభుత్వ నిర్ణయామా లేక వ్యవసాయ శాఖా అధికారుల నిర్ణయమా? తేల్చాల్సి ఉంది. ఎందుకంటే రైతులు పత్తి వేసుకుని ఉంటే వాళ్లు రెండు సంవత్సరాల బకాయిలు తీర్చి హాయిగా, సంతోషంగా ఉండేవారు.

ఆ విధంగా రైతులకు సబ్సిడీ ఇవ్వకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మీరు కేటీఆర్ గారికి అన్ని సబ్జెక్ట్స్‌పైన మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. నేను ఇప్పుడే మొదలు పెట్టి వ్యవసాయానికి సంబంధించి మాట్లాడుతున్నాను. ఇంకా ఇన్‌పుట్ సబ్సిడీ గురించే మాట్లాడుతున్నాను. అలాగే, అధ్యక్షా, ఈ ప్రభుత్వం సీడ్ బౌల్ స్టేట్ అన్నారు. అది ఎక్కడికి పోయిందో మాకు తెలియదు. కానీ, ఈ రోజున మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారి పేరు ప్రస్తావిస్తున్నాను. ఎందుకంటే, ఆయన నోట్ చదివారు కాబట్టి. అయ్యా! నకిలీ విత్తనాలతో ఎక్కువగా ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల రైతులే నష్టపోయారు. ఖమ్మం రైతులే దానికి విట్‌నెస్. ఆ నకిలీ విత్తనాల కంపెనీల మీద చర్యలు తీసుకోవాలని మా సభ్యులు ఎం.ఎల్.సి. సుధాకర్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అంతేకాకుండా జాయింట్ స్టేట్‌మెంట్ కూడా చేశాను. తెలంగాణ వచ్చిన తరువాత ఎవరు మోసం చేసినా వారిపై కఠిన చర్యలు తీసకోబడును అని అన్నారు. చర్యలు తీసుకుంటే తీసుకోనివ్వండి. కానీ, రైతులు నష్టపోతున్నారు. నష్టపోయిన రైతుల ఎకరాలకు సంబంధించి కానీ, లేకపోతే, నష్టపోయిన పంటకు సంబంధించి కానీ, ఏ విధంగా మీరు ఆ రైతులను ఆదుకుంటారు? రైతులకు ఏ విధంగా లాభం చేయదలచుకున్నారో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి కానీ, మీరు బెల్ మీద బెల్ కొడుతున్నారు. మీకు రెస్పెక్ట్ ఇచ్చే బాధ్యత కూడా మీ మీద ఉంది. తమ ద్వారా రెండు, మూడు సూచనలు చేస్తాను.

అధ్యక్షా, ఇంకా మాట్లాడవలసిన సబ్జెక్టు చాలా ఉంది కానీ, తమరు చాలా సార్లు బెల్ కొట్టారు. తమరికి ఎక్కువ కష్టం కలిగించను అధ్యక్షా, పంజాబ్‌లోను, కర్ణాటకలోను రైతు కమీషన్ వేశారు. అక్కడ రైతు కమీషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా అక్కడి రైతులకు న్యాం చేయడం జరిగింది. ఆ కమీషన్ వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నది. ఆ కమీషన్ విషయమై మన ప్రభుత్వం ఒకసారి పరిశీలన చేయాలని కోరుతున్నాను. అవసరమైతే మన రాష్ట్రంలో కూడా రైతు కమీషన్‌ను ఏర్పాటు చేసి, వాటి వలన మన రైతులకు మేలు జరిగితే వాటిని కూడా చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఋణాలకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విషయంలో – అయ్యా! మీరు బ్యాంకు అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు, వారితో ఒప్పందాలు అవుతున్నాయి.

కానీ, అమలు మాత్రం జరగడం లేదు. నేను తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే – అయ్యా! ముఖ్యంత్రిగారిని ఎస్ఎల్‌బిసి మీటింగ్ తీసుకోమనండి. నాకు తెలిసినంతవరకు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ ఒకసారే జరిగింది. ఆ సమావేశాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడి, అందరికీ బ్యాంకు అధికారులకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇదేమన్నా బ్యాంకు వాళ్ళ జాగీరా? ఇది ప్రజల సొమ్ము. వాళ్ళ డబ్బులు వాళ్ళకు ఇవ్వడానికి సమస్య ఏమిటి? ధనవంతులకేమో డబ్బులు అందుబాటులో ఉంటాయి. కానీ రైతులకు మాత్రం అందుబాటులో ఉండవా అధ్యక్షా? రూ.7,000 కోట్లు తీసుకుని పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. అంటే నేను ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని అనడం లేదు. బ్యాంకు అధికారులు రైతుల మీద ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను అధ్యక్ష. మన నాయకులందరూ ఈ బ్యాంకు అధికారులపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు లోన్లు ఇచ్చినా, అవి రైతుల వరకు చేరడం లేదు. ఎస్ఎల్‌బిసిలో నిర్ణయించిన 50శాతం లోన్లు కూడా రైతులకి అందడం లేదు.

ఈ విషయమై మీరు మరియు మేము ఆలోచించాల్సి ఉంది. ఒకవేళ సీ.ఎం. గారు రైతుల SLB మీటింగ్ తీసుకుని ఉంటే, దీని మీద వారిపై ఒక ముద్రవేసి ఇంత డబ్బులు ఇవ్వకపోతే, మేము మన రాష్ట్రంలో బ్యాంకర్లకు వ్యతిరేకవంగా చర్యలు తీసుకుంటామని చెప్పి, వారిని కొంచెం భయభ్రాంతులకు గురిచేయాల్సి ఉంది. అప్పటి వరకు ఈ బ్యాంకర్లు వినరు. అయితే నాయొక్క ఈ అప్పీలు ఉంది టిఆర్ఎస్, కాంగ్రెస్ అనకుండా, ఇది రైతుల విషయం కాబట్టి, అందరూ ఏకం కావాల్సి ఉంది. రైతులు చస్తున్నారు, వారిని రక్షించడానికి అందరూ ఏకం కావాల్సి ఉంది. ఇక్కడ పార్టీకన్నా above గా భావించి, రైతులను రక్షించడాని కోసం మాట్లాడాలి. ఈ మాటలతో నేను మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

తేది: 23.12.2016

# హరితహారంపై లఘు చర్చ

లఘు చర్చలో భాగంగా తెలంగాణకు హరిత హారం విషయంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. హరితహారం మీద మాట్లాడేముందు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏవైతే అంశాలు చర్చించాలని నిర్ణయించుకున్నమో అవిముందే లిస్టు అవుతుండేవి. ఇప్పుడేమో, తెల్లవారి ఏ అంశం సభలో చర్చకు వస్తుందనేది మాకు ముందురోజు రాత్రి వరకు తెలియడం లేదు. సభలో చర్చించే అంశం ముందే తెలిస్తే సభలో మాట్లాడే సభ్యులకి గానీ, మాకు గానీ కొంత ముందస్తు సమాచారం తీసుకొని ప్రభుత్వానికి కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చేందుకు బాగుంటుంది. దయచేసి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏవైతే అంశాలు చర్చించామో, ఆ అంశాలపై ఐదు రోజుల షెడ్యూల్ మాకు ఇచ్చేస్తే అంశాల వారీగా ముందస్తుగా ప్రిపేరయి, ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ మీద తీసకుంటే బాగుండేది. హరిత హారం మీద తీసకున్నారు. దానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కానీ, మేము తరమ రికి సమర్పించిన అంశాల్లో ఏ, ఏ అంశాలు చేపడుతున్నారనే విషయం ముందే ఫైనల్ చేస్తే బాగుండేదని మీకు మనవి చేస్తున్నాను.

తెలంగాణకు హరిత హారం ఒక మంచి కార్యక్రమం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గానీ, అంతకుముందు బ్రిటీష్ ప్రభుత్వం ఉన్నప్పటి నుండి గానీ దేశంలో పచ్చదనాన్ని పెంచాలని ప్రతి ప్రభుత్వం పని చేస్తూనే వచ్చింది. హరిత హారంలో భాగంగా ప్రభుత్వం 230కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యం పెట్టుకుంది. కానీ, గత సంవత్సరం 2015లో 15 కోట్ల మొక్కలు నాటినప్పటికీ, సమయానికి వర్షాలు సరిగ్గా పడకపోవడం వల్ల అనుకున్న

లక్ష్యానికి చేరలేక పోయారన్నారు. ప్రభుత్వం అలాగే 2016లో సుమారుగా 31 కోట్ల మొక్కలు నాటామని ప్రభుత్వం తెలియజేస్తోంది. ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ మంత్రివర్యులు అధికారులకి ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో పని జరగడం లేదు.

ఉదాహరణకు గౌరవ ముఖ్యమంత్రి గారు 2015లో కామారెడ్డి కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఇప్పుడు అందులో పది శాతం మొక్కలు కూడా లేవు. రీసెంట్‌గా కలెక్టర్ కార్యాలయం ఇనాగరేషన్‌కి వెళ్లినప్పుడు పరిశీలించడం జరిగింది. ఎందుకంటే, అక్కడ వాటికి రెగ్యులర్‌గా నీటిని పోయడానికి ఎవరికీ కాంట్రాక్ట్ ఇవ్వలేదు. రెండు, మూడు రోజులైతే అధికారులు గానీ, విద్యర్థులు గానీ పోస్తారు. రెగ్యులర్‌గా నీటిని పోయాలంటే ఎవరూ పోయరు. ప్రభుత్వ పబ్లిసిటీ ఎక్కువ అవుతోంది, నిధులు వృధా అవుతున్నాయి, చెట్లు మాత్రం పెరగడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు నాటిన చెట్లకే నీరు లేదు. మిగతా చెట్లకు నీటిని ఎవరు పోస్తారు.

అధ్యక్షా, మొక్కలు నాటడం కోసం 2015-16 సంవత్సరానికి 365 కోట్లు ఖర్చు చేయడం జరిగింది, 2016-17కి గాను 250 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. మన దగ్గర ఇంకుడు గుంతలు తవ్వాలని తమరు ఆదేశాలిచ్చారు. నిన్న కూడా నేను సమాచారం తీసుకుంటే, ఉదాహరణకు మాచారెడ్డి మండలంలో జూలై 25 నుండి ఇప్పటివరకు దాదాపు ఐదారు మాసాల్లో ఇంకుడు గుంతలు త్రవ్విన వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పెండింగ్ ఏమీ లేదని చెబుతున్నారు. కానీ, ఇప్పటివరకైతే ఆ గ్రామాలకు గానీ మండలాలకు గానీ నిధులు అందలేదు. ఎక్కడైతే మొక్కలకు నీరు పోసి మొక్కలను కాపాడాలని అనుకుంటున్నారో అది కూడా జరగలేదు. దాంతో ప్రభుత్వం ఏ లక్ష్యం అయితే పెట్టుకుందో అది చేరుకోవడం లేదు. ఈ సంవత్సరం కొద్దిగా వర్షాలు పడినప్పటికీ జూన్, జూలైలో పడితే బాగుండేది. కానీ, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో పడడం వల్ల అప్పటివరకు ఎన్ని మొక్కలు నష్టపోవాలో అన్ని మొక్కలు నష్టపోవడం జరిగింది. చెట్లు నాటే కూలీలకు మరియు చెట్లు పెరిగేట్లుగా మెయింటనెన్స్ చేసే వారిని నిధులు అందడం లేదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలాగే నర్సరీల నుండి నాణ్యమైన మొక్కలు ఇవ్వడం లేదు, అడిగిన మొక్కలు అందజేయడం లేదు.

టేకుమొక్కలు ఎక్కడ నాటాలి? టేకు  కోసం అది ఏమైన రేగడి భూమేనా? అదేమీ ఎర్ర నేలనేనా? ఆ నేల స్వభావమేమిటి? ఒకవేళ మొక్కలు నాటడం వల్ల ఆ రైతులకు ప్రయోజనం కలుగుతుందా? ఎక్కడైతే నీళ్లు తక్కువగా ఉంటే, అక్కడ ఏ మొక్కలు నాటాలి?

ఒకవేళ నేలలో నీరు ఎక్కువగా ఉంటే ఏ మొక్కలు నాటాలి? దీని మీద కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, మనం నాలుగు వందల కోట్లు ఖర్చు చేస్తుంటే, కనీసం మీ యొక్క నర్సరీల ఆఫీసర్లు రైతులను వారి భూములు ఈ విధంగా ఉన్నాయని చెప్పాలి. ఇందుకోసం మీరు ఈ చెట్లు తీసుకెళ్లండి. ఈ టేకు మొక్కలు ఇక్కడ పెరగవు. ఇక్కడ పెరుగుతాయి. ఇవి, ఏవైతే ఇతర మొక్కలున్నాయో, నీలగిరి మొక్కలు ఉన్నాయి లేదా ఇంకా ఏదైనా మొక్కలు ఉన్నాయి, అయితే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మరియు నర్సరీల తాలూకు అధికారులకు శిక్షణ ఇచ్చి నర్సరీలు కూడ అక్కడే నెలకొల్పాలి. ఎక్కడైతే మీ ఆదిలాబాద్ ఉందో, ఆదిలాబాద్‌లోని మీ అడవుల్లో టేకు పెరగగలుగుతుందో, అక్కడ టేకు మొక్కలు ఎక్కువగా నాటండి. నిజామాబాద్ జిల్లాలో ఏ చెట్టు బాగా పెరుగుతుంది. దీనివల్ల రైతుకు 5-10 ఏళ్లలో లాభాలు రావచ్చు. మీరు చెట్టు పెంచడానికి ప్రయత్నించండి. కానీ, అందరికీ ఒకటే రకమైన చెట్లు పంపిణీ చేసి రోడ్లమీద నాటుతున్నారు. వాటిని పశువులు తినేస్తున్నాయి, వాటిని కాపాడేవారు ఎవరూ లేరు, వాటికి నీరు పోసేవారు ఎవరూ లేరు, నీరు పోసే కాంట్రాక్టరుకి డబ్బులు రావడం లేదు. ఇలాంటి వాటిలో కూలీలకు రెగ్యులర్‌గా డబ్బులు చెల్లించాలి.

కార్యక్రమం మంచిదైనప్పటికీ ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డైడ్ అన్నట్లుగా ఉంది. ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్‌లో విఫలమైందని, ప్రజల నిధులు వృధా కాకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, కామారెడ్డి జిల్లాలోని, మాచారెడ్డి మండలానికి జూలై 25 నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. కామారరెడ్డి కళాశాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు నాటిన మొక్కలను కూడా పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, డిప్యూటి సి.ఎం. గారు చెప్పింనది కరెక్టే. మేము ఏమి చెబుతున్నామంటే అప్పట్లో సంజయ్‌గాంధీగారి నాయకత్వంలో ఫైవ్ పాయింట్ ప్రోగ్రాం చాలా విజయవంతంమైంది. ఇప్పుడు ఢిల్లీలో పెద్దపెద్ద చెట్లు ఎక్కడ కనిపించినా వారు సంజయ్‌గాంధీగారివని చెబుతుంటారు. ఆనాడు యూత్ కాంగ్రెస్ చెట్లు నాటడం అనేది ముఖ్య కార్యక్రమంగా తీసుకుని, చేపట్టింది. మీరు చేసింది మేము కాదనడం లేదు. మేము మీకు సపోర్ట్ చేస్తున్నాము. చెట్లను బ్రతికించడానికి స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను భాగస్వాములను చేయ్యమంటున్నాము. మేము ఈ కార్యక్రమాన్ని ఎప్పుడూ వ్యతిరేకించలేదు.

అధ్యక్షా, ఈరోజు కిసాన్ డే. ఉదయం మన వ్యవసాయ శాఖామంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిగారు తలపాగా కట్టుకొని హౌసుకి వచ్చారు. కిసాన్ డే గురించి ఒక నిముషం చెప్పి ఈ హరితహారం మీద సంబంధిత మంత్రిగారు ప్రారంభిస్తే బాగుంటుంది.

తేది: 26.12.2016

# కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై స్వల్ప వ్యవధి చర్చ

కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్‌పై లఘు చర్చకు సంబంధించినటువంటి మంత్రులు...

అధ్యక్షా, గౌరవ ఛైర్మన్ గారికి మనవి చేసేది ఏమంటే, మైనారిటీ వేల్ఫేర్ మినిస్టర్ ఇన్‌చార్జ్‌గా డెప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ గారు స బలో లేరు. ఇప్పటికే షాదీ ముబారక్ మీద చర్చించడం జరిగింది. అయినా, మీరు దాని గురించి చర్చిస్తామంటే మా అందరికీ సంతోషమే.

అధ్యక్షా, కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడిన అంశాల జోలికి పోకుండా నేరుగా రెండు, మూడు క్వశ్చన్స్ సంబంధిత ముగ్గురు మంత్రివర్యులను అడుగుతాను. పురాణం సతీష్‌కుమార్, యం.యస్. ప్రభాకర్‌రావు, రాములు నాయక్ గార్లు మాట్లాడుతూ – ఈ స్కీమును ఇప్పుడే ప్రవేశపెట్టినట్లుగా చెప్పుకుంటూ వచ్చారు. కానీ 2006లో టిటిడి కళ్యాణ మండపంలో ఈ స్కీముని స్టార్ట్ చేశారు. పేద హిందూ ఆడపిల్లలకి పెళ్లిళ్లకి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టారు. 2007లో నేను మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నపుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు నన్ను పిలిచి – షబ్బీర్, పేద హిందూ ఆడ పిల్లలకు ఏవిధంగానైతే కార్యక్రమాన్ని ప్రభుత్వపరంగా అమలు చేస్తున్నామో, అదే విధంగా

మీరు కూడా వక్ఫ్ బోర్డు ద్వారా పేద ముస్లిం ఆడపిల్లల పెళ్ళిళ్లకి ఆర్థిక సహాయం చేయవచ్చు కదా అన్నారు. అప్పుడు నేను ఏమన్నానంటే – మా వక్ఫ్‌బోర్డు దగ్గర డబ్బులు లేవు సార్, మా వక్ఫ్‌బోర్డు ఇన్‌కమ్ కేవలం రూ. 5కోట్లు మాత్రమే, ఆవిధంగా చేయలేమన్నాను. అంత పెద్ద వక్ఫ్‌బోర్డు ఉండి కూడా ఎందుకు చేయలేరంటూ అదనంగా మరో రూ. 5కోట్ల నిధులు మంజూరు చేసి పేద ముస్లి ఆడపిల్లల పెళ్లిళ్లకి ఆర్థిక సహాయం చేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

నిరుపేద ముస్లిం అమ్మాయిల కోసం mass marriages of the poor Muslim girls చెప్పి ఈ స్కీం ప్రారంభించబడింది. ఆ సమయంలో కేవలం రూ. 15,000లే ఇచ్చారు. ఇదంతా అయిపోయిన తర్వాత, ఎలాగైతే మన ఫారూఖ్ హుస్సేన్‌గారు చెప్పారేమంటే, అది నిజమే. 2012–13లో మళ్లీ అది రూ. 25,000లు చేయబడింది.

ఈ స్కీము అమలు చేయడం మొదలుపెట్టిన తర్వాత టెక్నికల్‌గా కొన్ని సమస్యలు వస్తాయి. ముందు 15వేలు పెట్టాం, తర్వాత రూ. 25వేలు చేశాం. అయితే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యంత్రిగారు రూ. 51వేలు చేశారు, సంతోషం. ఇది మంచి స్కీము, చాలా పాపులర్ అయింది, మీరు బాగా పిబ్లిసిటీ చేశారు, దాని వల్ల చాలా అప్లికేషన్స్ వచ్చాయి. వరుసగా మూడు సంవత్సరాలు చూసుకుంటే – 2014–15లో షాదీ ముబారక్ మైనారిటీలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్స్, సిక్కులకు, అదే విధంగా కళ్యాణ లక్ష్మిని యస్సీయస్టీలకు వర్తింపజేశారు. ఈ విధంగా మైనారిటీలు, యస్సీయస్టీలకు ఈ రెండు వర్గాలకే ముందు వర్తింపజేశారు. అయితే అందరూ ఇదే హౌస్‌లో రెప్రజెంట్ చేస్తే, నేను కూడా మీట్లాడడం జరిగింది, ముఖ్యమంత్రి గారు 2016–17 బడ్జెట్‌లో బి.సి., ఓబిసిలను కూడా ఇన్‌క్లూడ్ చేస్తామని అదే రోజు చెప్పారు. చెప్పినట్లుగా ఇన్‌క్లూడ్ చేవారు, ధన్యవాదాలు, ఆమేరకు జీ.ఓ.జారీ చేసి రూ. 300 కోట్లు ఇచ్చారు. గత సంవత్సరం బడ్జెట్‌ను చూస్తే, ఇచ్చిన దాంట్లో 30శాతం నిధులు మాత్రమే ఖర్చు అయ్యాయి. ఈ సంవత్సరానికి వస్తే బిసీలకు రూ. 300 కోట్లు ఇచ్చారు, ఇప్పటివరకు 24 వేల అప్లికేషన్స్ వచ్చాయి, శాంక్షన్ చేసింది 6వేలు మాత్రమే. ఇంకా రూ. 17వేల పైన అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయి. రూ. 300 కోట్ల బడ్జెటులో ఖర్చు చేసింది రూ. 34 కోట్లు మాత్రమే. అంటే కేవలం 12శాతం మాత్రమే. ఈ రాష్ట్రంలో 50శాతం పైన ఉన్న బిసిలకు కేవలం 12శాతం డబ్బులు రిలీజ్ అయ్యాయు. వారికి ఇప్పటి వరకు బడ్జెట్‌లో కనీసం 50శాతం కూడా రిలీజ్ కాలేదు. రెండు నెలలైతే ఈ బడ్జెట్ పూర్తవుతుంది, కొత్త బడ్జెటు వస్తుంది. నేను

రాజకీయంగా మాట్లాడడం లేదు, 52 శాతం ఉన్న బిసీలకు 12శాతం నిధులు రిలీజు చేశారు కాబట్టి తక్షణమే మిగతా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. యస్టీలకు రూ. 88కోట్లు మన బడ్జెటులో చూపించాం, కానీ రిలీజ్ చేసింది రూ. 44 కోట్లు మాత్రమే, అంటే 49 శాతం రిలీజ్ అయింది. ఫర్వాలేదు, బిసి, యస్సీలతో పోల్చుకుంటే వీళ్లకు యస్టీ కార్పోరేషన్ ద్వారా 49శాతం రిలీజ్ చేశారు.

ఇకపోతే దళితులకు రూ. 200 కోట్ల బడ్జెటుంది. అందులో ఖర్చు అయింది మాత్రం రూ. 76కోట్లు. యస్సీలకు సంబంధించి 31శాతం మాత్రమే ఖర్చయింది. ఇక రెండు నెలలు మిగిలి ఉంది. యస్సీలకు మిగిలిన 69శాతం నిధులు ఎలా? ఎప్పుడు ఆ ఎమౌంట్స్ రిలీజ్ చేస్తారు? బిసి, యస్సీ యస్టీ వెల్ఫేర్ స్కీములలో ఇదొక భాగం. మీరు ఈ వెల్ఫేర్ స్కీముల మీద దృష్టి పెట్టకుండా ఇతర కార్యక్రమాలకు నిధులు డైవర్ట్ చేస్తున్నారు. మీ ఇష్ట వచ్చినట్లు చేసుకోండి, కానీ మా డిమాండ్ ఏమంటే – వీళ్లందరికీ రెండు, మూడు నాలుగు క్వార్టర్ల నిధులు రిలీజ్ చేయమని కోరుతున్నాం.

ఇక మైనారిటీలకు సంబంధించి ఈ షాదీ ముబారక్ చాలా పాపులర్ అయింది. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు బాగా చేస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం 25వేల అప్లికేషన్స్ వస్తే, 9,400 అప్లికేషన్లను మీరు క్లియర్ చేశారు. 150 కోట్ల రూపాయల బడ్జెట్ ఉంది. 48 కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. అయితే అక్కడ కూడా మీరు 30 శాతమే రిలీజ్ చేశారు. మైనారిటీల కోసం 30%, ట్రైబల్ కోసం 49%, ఎస్సీల కోసం 31% మరియు బీసీల కోసం 12%, దీని తర్వాత ఇంకా రెండు నెలల్లోనే బడ్జెట్ ఉంది. నా మనవి ఏమనగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర ఓబీసీలను, మీరు ఏదైతే amount ఇవ్వాల్సి ఉందో, వెంటనే 100% ఇవ్వండి. గ్రీన్ ఛానల్ ఇస్తామన్నారు. గ్రీన్ ఛానల్ ఇవ్వండి. రెడ్ ఛానెల్ ఇవ్వండి. కాని, అది ఒకవేళ ఇవ్వడం లేదంటే, carry forward లో చేసి వారిని ఆదుకోండి.

మంత్రిగారిని కోరేదేమంటే... ఈ షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకంలో ఎంతమంది ఫ్రాడ్ చేశారు, ఎన్ని కేసులు బుక్ అయ్యాయి? రెండు – కేసులు బుక్ అయిన వారిలో ఎంతమందిని అరెస్టు చేశారు? ఎంత మంది నుంచి రికవరీ చేశారు? కేసులు నడుస్తున్నాయి, ఉన్న అప్లికేషన్స్‌ని క్లియర్ చేయలేమని ఆపేస్తున్నారు. ఫ్రాడ్ చేసిన వాళ్ల మీద కేసులు బుక్ చేయండి, అరెస్టు చేయండి, రికవరీ పెట్టండి. ముఖ్యంగా సంబంధిత అధికారులు పొల్యూట్ కాకపోతే ఏజెంటు ఏమీ చేయలేదు. అధికారులు ఏజెంట్లతో పొల్యూట్

అయిన తర్వాత ఏటియంలకి సంబంధించి డూప్లికేట్‌వి తయారు చేస్తున్నారు. అమ్మా యి పేరు మీద డబ్బులు తీస్తున్నారు, అమ్మాయి తల్లిదండ్రులను పర్సంటేజ్ ఇస్తున్నారు. మిగిలింది వీళ్లు తినేస్తున్నారు. ఇప్పుడున్న కేసులన్నీ ఇలాంటివే. దయచేసి ఆన్సర్ చెప్పండి, ఇప్పటి వరకు ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, ఎంతమందని అరెస్టుచేశారు, ఎంత మంది నుంచి రికవరీ చేశారు? రికవరీ పేరు మీద ఈ అప్లికేషన్స్ అన్నీ పెండింగులో ఉండిపోయాయి. డిసెంబరు అయిపోతోంది, జనవరి, ఫిబ్రవరి ఈ రెండు మాసాలలో టార్గెట్ పూర్తి కావాలంటే కష్టం. ఈ బడ్జెటులో రూ. 738 కోట్లు పెట్టారు, ఇప్పటి వరకు ఖర్చయింది రూ. 200 కోట్లు, అంటే 30 శాతం కంటె తక్కువ ఖర్చయింది. ఇది మంచి స్కీము, నేరుగా లబ్ధిదారునికి చెందే స్కీము. ఎవ్వరికీ కూడా అభ్యంతరం లేదు. ఆచరణలో తప్పకుండా ఇబ్బందులు వస్తాయి, అవిధంగా వచ్చినపుడు యాక్షన్ తీసుకోండి, మార్పులు చేయండి.

అమ్మాయి పేరు మీద ఇచ్చేవారు. పెళ్లి అయిన తర్వాత కలహాలు అవుతున్నాయి. అయితే తల్లి పేరు మీద ఇవ్వాలనుకుంటున్నారు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. Procedure ను change చేయండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని, మేము ఇది కోరుకుంటున్నాం. అంటే, ఇది ప్రభుత్వం యొక్క flagship programme. మీరు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ యొక్క over publicity చేశారు. అయితే వేలు, లక్షల అప్లికేషన్లు వచ్చాయి. వీటిని క్లియర్ చేసి, ఫండ్స్ వెంటనే రిలీజ్ చేయండి. Luckily ఇక్కడ ఆర్థికమంత్రిగారు కూడ ఉన్నారు. నేను మన ఆర్థికమంత్రి గారితో కూడా చెబుతాను, ఏమంటే, మీరు కూడా ఒక backward class నుంచే ఉన్నారు. బీసీలో కేవలం 12% రిలీజ్ అయ్యాయి. మీరు ఈరోజే రాత్రికి వెళ్లి ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి, ఆ నాలుగు శాఖలకు చెందిన వారికి చెందిన, ఏవైతే బాకీ మూడు కిస్తులు ఉన్నాయో వాటిని రిలీజ్ చేయించండి. థ్యాంక్యూ.

తేది: 27.12.2016

# పేదల గృహనిర్మాణంపై చర్చ

గృహ నిర్మాణశాఖ మంత్రిగారి తరపున ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు మాట్లాడుతూ 2003 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పదిహేడు లక్షల ఇళ్లు నిర్మించినట్లు చెప్పారు. తరువాత అధికారం చేపట్టిన మా భ్రుత్వం 2008-2013 మధ్య కాలంలో ఇరవై నాలుగు లక్షల ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం మేము నిర్మించిన ఇళ్ల సంఖ్య 19,23,517.

రెండు లక్షల తేడా ఉంది. ఇది కూడా హౌసింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన సేట్టమెంటే. ఈ సందర్భంగా మీదృష్టికి తీసుకొచ్చేదేమంటే – ఇళ్లు లేని పేద వాళ్లందరికీ ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మీరు కూడా ఒప్పుకుంటున్నారు, ఒక మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీముని ప్రవేశపెట్టిందని. సాచ్యురేషన్ మోడ్‌లో ఈ స్కీముని టేకప్ చేశాం, అంటే ఎవరికైతే ఇళ్లు లేదో వాళ్లంతా దరఖాస్తు పెట్టకోండి, ఎమ్మెల్యే కోటా, ఎంపీ కోటా, మినిస్టర్ కోటా, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కోటా అని కాకుండా అర్హులైన వాళ్లందరూ అప్లికేషన్ పెట్టకోండని చెప్పాం. లబ్ధిదారుల ఎపిక కోసంగ్రామ కమిటీలను ఏర్పాటు చేశాం. ఆ కమిటీలో సర్పంచు, ఇతరులు సభ్యులుగా ఉండి గ్రామ సభలలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేసే వాళ్లు 19 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశాం. 2003-04 చివర్లో మరో పది లక్షల ఇళ్లను అదనంగా చేరింది. టిఆర్‌యస్ తన ఎలక్షన్ మేనిఫెస్టోలో ఏమి చెప్పారంటే – ఇన్ని లక్షలు అని చెప్పకుండా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలకు పైగా ఖర్చు చేసి ఐదేళ్ల కాలంలో పది లక్షల ఇళ్లు కట్టిస్తామని టార్గెట్ పెట్టుకున్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల చొప్పున

ఐదేళ్ల కాలంలో పది లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని తమ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పారు. అయితే హయాములోనే చర్యలు కూడా తీసుకున్నాము. ఇప్పుడు మీరు పెట్టిన పెన్షన్ స్కీము, షాదీ ముబారక్ స్కీము గురించి నిన్న సభలో చర్చించుకున్నాము. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాన్ని కొంతమంది మిస్‌యూజ్ చేశారు. కనుక దాని మీద ఎంక్వైరీ చేసి వారిని శిక్షించాలి. దాన్ని ప్రభుత్వం చూసుకుంటుంది. వాటిని ఏ ప్రభుత్వాలూ సమర్థించవు. కాబట్టి ఒకవేళ 99లక్షల ఇళ్లు కట్టేటప్పుడు ఎక్కడైనా అవకతవకలు జరిగినప్పుడు, లేకపోతే అదనంగా ఇళ్ళు నిర్మించినప్పుడు ఎంక్వైరీ పెట్టి వాళ్ళనుండి రికవరీ అయినా చేయాలి. లేకుంటే తెలంగాణ బిడ్డలు కదా, అర్హులున్నవారైతే వాళ్ళకి మినహాయింపు ఇవ్వండి. లేకుంటే వాళ్ళని శిక్షించండి. దాదాపు రెండున్నర సం॥లు అయిపోయిన తరువాత ఎంక్వైరీ అంటున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కుటుంబ సమగ్ర సరేవ్వ అన్నారు. కేవలం 24 గంటల్లో అంటే ఒక్కరోజులో చేసి ఎంతమంది ఇళ్ళు లేనివారో మీరే తెలియజేశారు. సుమారు పదిలక్షల మంది ఇళ్ళు లేనివాళ్ళు రాష్ట్రంలో ఉన్నారని మీరే మీ సమగ్ర సర్వేలో తేల్చారు. ఇప్పుడు మేము అనేదేమంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరన్నా ఉండనీ, అర్హులైనవాళ్ళు ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, బి.సిలు ఉన్నారు. మైనారిటీలైతే గ్రామాల్లో తక్కువగానే ఉంటారు. అర్హులైన వాళ్లకు ఇచ్చేయండి. పాపం వాళ్ళ ఘోష ఎందుకు తీసుకుంటారు? దాదాపు రెండున్నర సంవత్సరాలు వాళ్ళు తిరిగి, తిరిగి చెప్పులు అరుగుతున్నాయి. ఇప్పుడు డిపార్టుమెంట్ కూడా అబాలిష్ అయిపోయింది. ఎక్కడ బిల్లు తీసుకోవాలో కూడా తెలియకుండా పోతున్నది. అలాంటి సమయంలో ప్రభుత్వం మారగానే పదిలక్షల ఇళ్ళకు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ ప్రకారం నాట్ స్టార్టెడ్ ఎన్ని ఉన్నా ఆపేశారు. సుమారు నాలుగు లక్షల ఇళ్ళ వరకూ ఆ సంఖ్య వచ్చింది. జిల్లా కలెక్టర్‌గారి ద్వారా ఎంక్వైరీ చేస్తే చివరికి నాలుగున్నర లక్షల ఇళ్ళు బేస్‌మెంట్ వరకూ కానీ, రూఫ్ లేవల్‌లో కానీ కొన్ని ప్లాస్టర్ లెవల్ కానీ ఉన్నాయని జిల్లా కలెక్టర్లే నివేదిక ఇచ్చినారు. ఈ నాలుగున్నర లక్షల ఇళ్ళకూ కేవలం రూ.330 కోట్ల బిల్లు మాత్రమే చెల్లించామని మీరే అంటున్నారు. ఎందుకింత నిర్లక్ష్యం? హౌసింగ్‌కు మీరిచ్చిన టార్గెట్‌కు, ఇదే సభలో గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి ఏమన్నారంటే మొత్తం రెండు లక్షల అరవై వేల రెండు పడకగదుల ఇళ్ళు కట్టిస్తామని స్టేట్‌మెంట్‌లోకూడా చెప్పారు. దాంట్లో గ్రామీణ ప్రాంతాల్లో ఒక లక్షా అరవైవేలు, పట్టణ ప్రాంతాల్లో ఒక లక్ష ఇళ్ళు కట్టిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఐ.డి.హెచ్ కాలనీలో రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. దానికి ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రిగారు మళ్ళీ శంకుస్థాపన

చేసి 300 ఇళ్ళవరకూ పూర్తిచేసినారు. ఇప్పుడు మూడురోజుల క్రితం ఎర్రవెల్లి, నర్సంపేటలో 500 వరకూ ఇళ్ళను పూర్తిచేసినారు. మొత్తం కలిపి 900 ఇళ్ళను పూర్తిచేశారు. మీరిక్కడ 12,000 వరకూ పూర్తవుతున్నదని చెప్తున్నారు కానీ నిర్మాణాలు పూర్తిచేసి ఆ గృహాల్లో నివసించడానికి పోయినవాళ్ళ సంఖ్య కేవలం 900. అయిదు సంవత్సరాల్లో పదిలక్షలనీ, ఒక సంవత్సరంలో రెండులక్షల అరవైవేలు అన్నారు. ఈ రెండు లక్షల ఆరవైలో కనీసం 50 శాతమైనా 1,30,000 అయినా పూర్తిచేయాలి. కానీ కేవలం 1200 పూర్తిచేశామని తమరు చెప్తున్నారు. తమ లెక్కల ప్రకారం, పేపర్లో పెద్ద పెద్దగా ప్రకటనలు కూడా ఇచ్చారు. 900 పూర్తిచేయడం, అదికూడా ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో కావడం గొప్పతనమా సార్! మరి ఒక కాంట్రాక్టర్ కె.సి.ఆర్ గారి నియోజకవర్గంలో దొరుకుతారు, 500 ఇళ్ళకు ఒక కాంట్రాక్టర్ రెడీగా ఉన్నారు, మరి వేరే గ్రామీణ, పట్టణ ప్రాంతంలో, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో కాంట్రాక్టర్లు ఎందుకు లేరు సార్? వరంగల్ ఉప ఎన్నికలలో ఏమన్నారు? మూడునెలల్లో శంకుస్థాపన చేయడానికి నేను వస్తానని గత సంవత్సరం నవంబర్ నెలలో ముఖ్యమంత్రిగారు వరంగల్ ఉప ఎన్నికలలో చెప్పడం జరిగింది. ఏమైంది అధ్యక్షా! అంటే ఒక ఒకసంవత్సరం ఒక నెల దాటింది. నేనేమంటున్నా నంటే బీదవాళ్ళకు సంబంధించింది రెండు పడక గదుల ఇళ్ళు. అది ధనవంతులకు సంబంధింది కాదు. ఒక సంవత్సరం ఇరిగేషన్‌లో కొంచెం బిజీగా ఉన్నందున ఆలస్యమైందంటే ఫరాక్ లేదు. కానీ ఇది ఫరాక్ పడుతుంది. ఈ కుటుంబాలు ఎండలో ఎండుతున్నారు. వర్షంలో నానుతున్నారు. చలిలో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి బాధ కుటుంబాలకు సంబంధించిన దాంట్లో తమరు ఏం చేసినారు? మొదటి సంవత్సరం బడ్జెట్ ఎంత ఇచ్చినారు? మీరే చూడండి. హౌసింగ్‌కు ముఖ్యమైన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామని చెప్పి మొదటి సంవత్సరం రూ.873 కోట్లు కేటాయిస్తామని చెప్పి ఎంత రిలీజ్ చేశారు? అలాగే 2016-17 బడ్జెట్‌లో మాత్రం ఒక్క నయాపైసా కేటాయించలేదు. అప్పుడు ఏమన్నారంటే తాము గృహనిర్మాణాల కోసం ప్రత్యేకంగా లోన్ తీసుకుంటామని హామీ ఇచ్చినారు. 2,60,000 ఇళ్ళు పూర్తికావాలంటే రూ.17,000 కోట్లు కావాలని తమరే తమ స్టేట్‌మెంట్‌లో అన్నారు. మీరిచ్చిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంలో 10,00,000 ఇళ్ళు పూర్తి కావాలంటే రూ.70,000 కోట్లు కావాలి. అంటే ఎన్నికలలో గెలవడానికి ప్రజల్ని మభ్యపెట్టి, మోసంచేసి, ప్రజలకు హాత్ మే హతేలి మే జన్నత్ బతాకర్... మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఆ బీదవాళ్ళకు అన్యాయం చేయకండి. ఇంక వేరే కార్యక్రమాలకు కొద్దిగా ఆలస్యం చేసినా పరవాలేదు కానీ ఇలాంటి ఇళ్ళులేని బీదవాళ్లకు సంబంధించిన దయచేసి మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి ఈ 2,60,000 ఇళ్ళ నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని మీరే అంటున్నారు. మరి కాంట్రాక్టర్

రాకుంటే గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో ఎలా తయారయ్యింది? మిగతా చోట్ల కాంట్రాక్టర్లు ఎందుకురారు? ఈ రెండు మధ్యలో తేడా ఏంటి? ఉప ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. మీ దగ్గర కూడా రావాలి కదా. హౌసింగ్ మినిస్టర్‌గారున్నారు. మీ దగ్గర కూడా రావాలి కదా. కాంట్రాక్టర్ ఎందుకు రావడంలేదు? అసలు ఇళ్ళు ఎందుకు పూర్తి కావడంలేదు? రూ. 17,000కోట్లు మీ దగ్గర ఉన్నాయంటున్నారు. ఆ డబ్బులు ఏ బ్యాంకు ఇచ్చింది? బడ్జెట్‌లో రూపాయి లేదు. బడ్జెట్‌లో మీరు పెట్టలేదు కూడా. నాబార్డు ఇస్తోందా, హడ్కో ఇస్తోందా, ఎవరిస్తున్నారో సోర్సెస్ చూపించండి. మన లక్ష్యం 2,60,000 ఇళ్ళు ఒక సంవ్సరంలో పూర్తి కావాల్సి ఉంది. కానీ మూడు సంవత్సరాలవుతోంది. ఇంకా కాలేదు. కాబట్టి మీ టార్గెట్ పది లక్షల ఇళ్ళు ఎప్పటివరకూ పూర్తిచేస్తారు. అదేవిధంగా 2,60,000 ఇళ్ళు మీరు ఎప్పటివరకూ పూర్తిచేస్తారు. కాంట్రాక్టర్ లేకుంటే వేరే రాష్ట్రం నుంచి ఎక్కడి నుంచి తీసుకువస్తారో తీసుకొచ్చి వాటిని పూర్తిచేసి బీదవాళ్లను ఆదుకోవాలి.

రెండోది–మీరన్న విధంగా 4,50,000 ఇళ్ళను పూర్తిచేసి వాళ్ళకు ఇస్తామన్నారు. మాకు అభ్యంతరం లేదు. దయచేసి గ్రీన్‌ఛానెల్‌లో పెట్టి దాన్ని సత్వరమే పూర్తి చేయండి. వాటిలో కొందరిని బేస్‌మెంట్, స్లాబ్ అయిపోయాయి. దానిని పూర్తిచేసి ఆ బీదవాళ్ళని మీరు ఆదుకుంటారని మీద్వారా మనవి చేస్తూ మరీ ముఖ్యంగా ఏదైనా అవకతవకలు చేసిన వాళ్ళమీద మీరు ఏ చర్యలు తీసుకున్నా మేము మీకు సపోర్టుగా నిలబడతాము. అందులో ఎంత పెద్ద వ్యక్తి ఉన్నాకానీ, ఎవరు తప్పు చేసినారో, ఎందుకంటే మా కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటా ఎవరికీ ఇచ్చే అధికారం లేకుండేది. ఎందుకంటే విలేజ్ కమిటీ డిసైడ్ చేసింది. జడ్పీటీసీ, ఎమ్పీటీసీ, సర్పంచ్‌ల మీద చర్య తీసుకున్నట్లు ఆల్రెడీ ఇందులో ఇచ్చారు.

ఆ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మీ పార్టీలోనే ఉన్నారు. మొత్తం యంపిపిలు, యంపిటిసిలు,, జడ్‌పిటిసిలు మీ పార్టీలోనే చేరారు. దొంగ పనులు చేసిన వాళ్లంతా మీ పార్టీలో చేరారు, ఒర్జినల్‌గా ఉన్నవాళ్లు మాపార్టీలో మిగిలిపోయారు, కాబట్టి ఈరోజు అది మీకే వర్తిస్తుంది.

యస్, ఆన్ రికార్డు చెబుతున్నాను, వాళ్ల మీద కేసులున్నాయి. ఈరోజు ఒక కేసు స్టడీగా నేను చెబుతాను. దోమకొండ సంస్థానానికి చెందిన ఒక మహిళా సర్పంచు మీద కేసు వేశారు. మీమీద పెట్టిన కేసు రద్దు కావాలంటే మీరు కాంగ్రెస్ పార్టీని వదలిపెట్టి టిఆర్‌యస్‌లో చేరాలని ఫోర్సిబుల్‌గా చేర్పించారు.

అధ్యక్షా, నేను ఆన్ రికార్డ్ చెబుతున్నాను. సర్పంచు డూప్లికేట్ చెక్కులు ఇచ్చాడని కేసు బుక్ అయింది, డిపిఓ యాక్షన్ తీసుకుంటున్నారని ఒక దినపత్రికలో ముందు రోజు వస్తుంది, వెంటనే ఆ తర్వాత రోజున సదరు సర్పంచు టిఆర్‌యస్ కండువా కప్పుకుంటాడు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మీద యాక్షన్ తీసుకోవాలని రాగానే, ఆ తర్వాతి రోజు టిఆర్‌యస్ కండువా కప్పుకుంటాడు. కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరు ఐదు ఇళ్లు తీసుకున్నారని మీరు అంటున్నారు కదా, వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి. వాడు ఎంత పెద్ద డావైనా సరే యాక్షన్ తీసుకోండి. మాపార్టీ వాడైనా యాక్షన్ తీసుకోండి.

సార్, నేను చెప్పాల్సింది ఇంకా పూర్తి కాలేదు, దయచేసి పది నిముషాలు టైము ఇవ్వండి, కన్‌క్లూడ్ చేస్తాను. అవకతవకలకు పాల్పడిన వాళ్ళు ఏ పార్టీకి చెందిన వాళ్లయినా ఉండనీయండి, యంపిటిసిలు, జడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎవరైనా ఉండనీయండి, మీరు వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి. ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది, ఏజన్సీ మీ చేతుల్లో ఉంది, ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకోండి. కేవలం ఒక్క రోజులోనే కుటుంబ సమగ్ర సర్వే చేసినపుడు ఈ రెండున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షల మందిని సర్వే చేయలేకపోయారా? ప్రభుత్వానికి ఆ సామర్థ్యం లేకుండా పోయిందా? ఆ పార్టీ ఈపార్టీ అనకుండా యాక్షన్ తీసుకోండి. తక్షణమే వివిధ దశలలో ఉన్న ఆ నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించండి, వాటికి సంబంధించి ఆల్‌రెడీ కలెక్టర్లు రిపోర్టులు ఇచ్చారని చెబుతున్నారు. దయచేసి పేదవారికి ఇళ్లు ఇవ్వండి, ధనవంతులను కట్ చేయండి, మేమేమీ అనడం లేదు. కాంట్రాక్టర్లకి ఇందకు ముందు బిల్లులు చెల్లించండి. పది లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతాం, ఇది మా ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామని మీరే చెప్పారు. ఈ సంవర్సరం 2.60 లక్షల ఇళ్లు కడతామన్నారు, ఇక రెండు నెలలు మాత్రమే మిగిలి ఉంది, ఎప్పటి వరకు కంప్లీట్ చేస్తారు? వీటికి ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొస్తారు? మాదగ్గర డబ్బులున్నాయని అంటున్నారు, డబ్బులున్నపుడు రైతుల రుణ మాఫీ ఎందుకు చేయడం లేదు? దయచేసి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

రేపు బిల్లు తీసుకుంటున్నారు, మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, నేను అనేదేమిటంటే, ఆ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను ఒకటి, రెండు రోజుల ముందుగానే షార్ట్ డిస్కషన్‌లో వచ్చే ఆ అంశాల గురించి చెపితే మేము వాటిని అధ్యయనం చేయడానికి, ప్రిపరేషన్‌కు కొంత సమయం ఉంటుంది. మాకు ప్రశ్నోత్తరాల సమయంలో కూడా కేవలం 10 లేక 20 నిమిషాలకు ముందు ఇస్తున్నారు.

లేదు సార్, మాకు రావడం లేదు. ఈ రోజున కూడా చాలా ప్రశ్నలను మేము సభలోకి వచ్చిన తరువాత అడిగితే, వాటిని ఇవ్వడం జరిగింది. మాకు ప్రశ్నలు మెయిల్‌లో వస్తున్నాయి. కానీ, వాటి జవాబులు రావడం లేదు. నాకు ఒక ప్రశ్నకు సంబంధించి అంటే ఐ&పిఆర్‌కు సంబంధించిన ప్రశ్నకు గల జవాబు ఈరోజు ఉ.9.30 వరకు కూడా రాలేదు.

అధ్యక్షా, ఈ హౌసింగ్ డిస్కషన్‌లో మాట్లాడుతూ, మా మిత్రులు శ్రీ టి.భానుప్రసాద రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రాజీవ్ గృహకల్ప మొదలైన వాటిల్లో ఏవో లోపాలు జరిగాయని అంటున్నారు. మేము ఏమంటున్నామంటే – ఇప్పటికి దాదాపు రెండున్నర సంవత్సరాల కాలం అయింది. అధికారం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని ఎవరు ఎంక్వైరీ చేయవద్దని అంటున్నారు, ఆ దోషులను పట్టుకోవద్దని ఎవరైనా అంటున్నారా? అటువంటి వారిని పట్టుకోమని మేమే మీకు సపోర్టు చేస్తున్నాము. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే అటువంటి వారిని పట్టుకొమ్మని, వారిపై తగిన చర్యలు తీసుకొమని మేమే చెపుతున్నాము. కానీ, ఆయన ఇంకో మాట ఏమన్నారు అధ్యక్షా యాస్ ఐయామ్ కాంట్రాక్టర్ నిజామాబాద్ జిల్లాలో దాదాపు రూ.500 కోట్లకు నేను కాంట్రాక్టులో పాల్గొన్న తరువాత కూడా నాకు ఇవ్వలేదంటే యాస్ ఎ కాంట్రాక్టర్, యాస్ ఎ ఎమ్మెల్సీగా ఉండకూడదు. ఎందుకంటే ఎంఎల్ఏ కానీ, ఎం.ఎల్.సి. కానీ ఎవరైనా పోటీ చేసే ముందు....

అధ్యక్షా, రికార్డు చూసుకోమనండి. అటువంటి పదం వాడితే వారు డిస్క్వాలిఫై అవుతారు. కాబట్టి, అటువంటి పదం వాడకూడదు. ఇప్పటికి కూడా నేను చెపుతున్నాను. ఆ మాటలను విత్‌డ్రా చేసుకోమనండి. అది రికార్డులలోకి కూడా పోయింది. ఆ రికార్డును పట్టుకుని ఎవరు కోర్టుకు పోయినా డిస్క్వాలిఫై అవుతారు. అధ్యక్షా, నేను ఆయన మంచి గురించి చెబుతున్నాను. నేను కూడా కాంట్రాక్టరుగా ఉన్నాను. నేను 1989లో ఎంఎల్ఏగా పోటీ చేసినప్పుడు నా వ్యాపారంలో నష్టపోయాను. నేను విత్‌డ్రా చేసుకుని సరెండర్ చేసి రాజీనామా చేసి, తరువాత ఎం.ఎల్.ఏ.గా పోటీ చేశాను. ఇది ఒక క్లాజ్‌లోనే ఉంది.

ఆయన ఏమన్నారంటే నేను కాంట్రాక్టరుగా రూ.500కోట్లు గల కాంట్రాక్టులో పాల్గొన్నాను. నాకు ఇవ్వకుండా వేరొకరికి ఇచ్చారని అన్నారు. ఆయన ఇందులో సభ్యుడు కాబట్టి, ఆయన మంచి గురించే చెబుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడే. పెద్దపల్లి నుంచి పోటీ కూడా చేశారు. ఇప్పుడేమో పార్టీ మార్చాడు. పార్టీ మార్చిన తరువాత ఏదో ఒక ఆరోపణలు పెట్టాలి కాబట్టి, అంటున్నాను. ఇక ఈ పార్టీ మార్చే వాళ్ళ మార్చే వాళ్ళ మాటలకు పెద్ద వాల్యూ లేదు సార్.

తేది: 28.12.2016

# గృహనిర్మాణాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రభుత్వం హామీ ఇచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అంటే 31 నెలలు పూర్తయిపోయింది. కేవలం మీరు 1400 అంటున్నారు. ఈయన 1200 అంటున్నారు. మా దగ్గర 900 ఉన్నాయి. ఇక్కడ్నే మూడు లెక్కలు అలగలాగ ఉన్నాయి. ఎంతైనా కానీవ్వండి, అది మీరిచ్చిన వాగ్దానం. మీ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంగా ఉంది. మీరు దానిని పూర్తి చేయమనే మా సభ్యులు అడుగుతున్నారు. తప్పు మేమేదో వేరే విధంగా అడుగుతలేము. ఇప్పుడు మంత్రిగారు చెప్పాలి. వారి నియోజకవర్గంలోని బోయిగూడలో కట్టిన ఐడిహెచ్ కాలనీలో అప్పుడున్న ముఖ్యమంత్రి రోశయ్యగారి హయాములోనే పాత భవనాలు పడిపోతున్నాయని కూలగొట్టిన సంగతి వాస్తమా కాదా. దాని తరువాతనే వారు ఎం.ఎల్.ఏ అయినారు అప్పుడే ఇంకా స్పీడప్ చేసినారు. దానికి మొత్తం రాష్ట్రానికి ఇదే, ఇదే అని ఎన్నికలలో పబ్లిక్‌ను మభ్యపెట్టి ఓట్లు వేసుకున్న సంగతి జనానికి అందరికీ తెలుసు. ప్రజలు ఇప్పుడు అడుగుతున్నారు, అది ఎప్పుడు కడతారని. ఇక సమయం రాబోతున్నది.

గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డిగారు చాలా వివరంగా సమాధానం చెప్పారు. వచ్చే సంవత్సరానికల్లా 2,60,000 ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని చెప్పారు. కాని మన గౌరవ ముఖ్యమంత్రిగారేమో ఆరునెలల లోపల పూర్తి చేస్తామని చాలా చోట్ల హామీ ఇచ్చినారు. ఏది ఏమైనా మీరు పూర్తి చేసినట్లయితే, మేము కూడా అల్లాహ్‌తో ప్రార్థిస్తాం, ఏమంటే, ఈ గరీబోళ్ల ఇళ్లు త్వరగా నిర్మించబడాలి. మాకు వ్యతిరేకత లేదు. మాకు ఆనందం ఉంది. నిర్మించండి. రజ్వీగారు అడిగారు, ఏమంటే యూనిట్ కాస్ట్ మీరు జిల్లాల్లో

ఏమిస్తున్నారు? అర్బన్‌లో, సెమీ-అర్బన్‌లో ఎక్కడెక్కడ, ఎంత ఇస్తున్నారు. దీనియొక్క క్లారిటీ ఒకవేళ ఉండి ఉంటే, అయితే కాంట్రాక్టర్లు వచ్చే అవకాశాలున్నాయి. మరియు రెండో విషయమేమంటే...

సభ్యులు ఇంతకుముందు మాట్లాడుతూ గతంలో, గతంలో అంటూ కాంగ్రెస్ హయాంలో అంటూ మాట్లాడారు. మీరు ఇచ్చిన నోట్‌లో కూడా కాంగ్రెస్ హయాంలో ఇన్ని ఇళ్లు కట్టారు, ఇన్ని కేసులైనాయి అని చెప్పారు.

ఇటీవలే ఐడిహెచ్ కాలనీలో మూడువందల ఇళ్ళు కట్టి, దేశమంతా తెలిసేలా ప్రచారం చేసుకున్నారు. నవంబర్ 30న ఒక రిపోర్టు ఏమి వచ్చిందంటే ఈ 300 ఇళ్లలో ఒక 35 ఇళ్లు బినామీదారులు ఆక్రమించుకున్నారని, దాని విషయమై పోలీసు ఎంక్వైరీ చేసి 28 ఇళ్లను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అరే భాయి! బాబు ఇంకా పుట్టనేలేదు. ఇప్పటినుంచే మొదలైందా? మేమైతే 45 లక్షల ఇళ్లు నిర్మించాం, అప్పుడే పని అయింది. మేము కాలేదని చెప్పడం లేదు. కాని మీరు నిర్మించి మూడు రోజులు కూడా కాలేదు. ఇప్పటికే 35 ఇళ్లు మాయమయ్యాయి.

మా గురించి పది సంవత్సరాల చరిత్ర చెప్పుకుంటూ వచ్చారు. ఇప్పుడు నేను ఈ మధ్య జరిగిన విషయమే చెబుతున్నాను. మీ హయాంలో ఐడిహెచ్ కాలనీలో ఇళ్లు కట్టి ఏడు మాసాలు కాలేదు, అందులో 35 ఇళ్లు బినామీలు కొట్టుకుపోయారు. పోలీసులు ఇచ్చిన క్లియర్ రిపోర్టు ఉంది. మంచి కార్యక్రమాలు జరిగినప్పుడు మా సహకారం పూర్తిగా ఉంటుంది. మా దగ్గర ఆ మాగ్నానిమిటీ ఉంది. ఈ దేశాన్ని అరవై సంవత్సరాలు, ఈ రాష్ట్రాన్ని నలభై సంవత్సరాలు పరిపాలన చేసినవాళ్లం.

ఇంత మర్యాద అయితే మా దగ్గర ఉంది, ఎందుకంటే ఎవరైనా మంచి పని చేస్తే, మంచి ప్రాజెక్టు తీసుకుని వస్తే, మేము తప్పనిసరిగా వారిని ప్రశంసిస్తాం. మరియు మాకు ఆశ ఏముందంటే, మా మంత్రి గారు కూడ మా పక్కన గల ఆదిలాబాద్‌కు చెందినవారే. మొత్తం 2,60,000ల ఇళ్లు, మీరైతే ఆరు నెలలు చెప్పారు. ఇప్పుడు సంవత్సరం అంటున్నారు. ఈ సంవత్సరంలోనైనా కనీసం పూర్తి చేసి చూపిస్తారా? దీనిని మేము ఆశిస్తున్నాము.

దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారంతా ఈ టూ బెడ్ రూమ్ ఇళ్లకి అర్హులవుతారు. ఎమ్మెల్యేలతోబాటు గతంలో జర్నలిస్టులకి రెండుసారు ఇళ్ల స్థలాలు ఇచ్చాం. జర్నలిస్టులు ఒక హౌసింగు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే, నామినల్ రేటుకి ప్రభుత్వం ఆ సొసైటీకి

భూమి కేటాయిస్తుంది, డెవలప్‌మెంటు ఛార్జెస్ కూడా నామినల్‌గా ఉంటాయి. అవి చెల్లించి తర్వాత ప్లాటింగ్ చేసుకుంటారు. చాలా మంది జర్నలిస్టులు దారిద్ర్య రేఖకి దిగువన ఉన్నారు, కొంతమంది లేకపోవచ్చు. గ్రామాలలో దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న జర్నలిస్టులకి టూ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వండి. హైదరాబాదులోని పేట్ బషీరాబాదులో గవర్నమెంటు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి నామినల్ రేటుతో ల్యాండ్ కేటాయించింది, 14 వందల మంది రెండు లక్షల రూపాయల చొప్పున చెల్లించారు. ప్లాటింగు కూడా అయిపోయింది, బెటర్‌మెంటు ఛార్జెస్ కూడా కట్టారు, కోర్టులో కేసు పెండింగులో ఉండడం వల్ల అది పూర్తి కాలేదు. గతంలో మేము జర్నలిస్టులకు ఎన్నో కాలనీలు కట్టించి ఇచ్చా. కేబినెట్ అప్రూవల్ తీసుకొని నామినల్ రేటుకి వాళ్ల హౌసింగ్ సొసైటీకి ల్యాండ్ ఇస్తే వాళ్లు ప్లాటింగు చేసుకునే అవకాశం ఉంది. అలాగే అడ్వకేట్స్‌కి కూడా చేయండి.

తేది: 28.12.2016

# కొత్త జిల్లాల ఏర్పాటు

తెలంగాణ డిస్ట్రిక్ట్స్ ఫార్మేషన్ యాక్ట్ 1974కు అమెండ్‌మెంట్ చేసి మన తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం 31 కొత్త జిల్లాల ఏర్పాటుకు బిల్లును ప్రవేశపెట్టారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో జిల్లాలను పెంచుతామని అన్నారు. మేము కూడా మా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఇంతకుముందు సభ్యులు మాట్లాడుతూ వారి వారి జిల్లాలలో ఇంకా డిమాండ్‌లు ఉన్నాయని అన్నారు. రామాయంపేట జిల్లా ప్రజలు రెవెన్యూ డివిజన్ చేయాలని ధర్నాలు చేస్తున్నారు. అలాగే కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ప్రజలు, అలాగే బాన్సువాడ ప్రజలు కూడా జిల్లా చేయమని బాన్సువాడ మంత్రిగారైన శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారిని వేడుకుంటున్నారు. మీ ద్వారా మంత్రిగారిని తెలియజేసేది ఏమిటంటే, వారికి ఒక సంకేతం ఇవ్వండి లేదా వారితో డిస్కషన్ అయినా చేయండి. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి వారికి కూడా కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలు చేసినట్లయితే బాగుంటుంది.

తేది: 28.12.2016

# బీసీ కమిషన్ వలన ప్రయోజనం ఏమిటి?

ఛైర్మన్‌గారు: ఎలాగైతే, ఇప్పుడే రాంచందర్‌రావు గారు చెప్పారేమంటే, బీసీ కమిషన్, ఇంతకుముందు కూడా జస్టిస్ పుట్టుస్వామి కమిషన్ ఉండేది. దీని తర్వాత దిలావరీ సుబ్రహ్మణ్యం గారు ఉండేవారు. అతను కూడా బీసీకు చెందినవారే. కాంగ్రెస్ ప్రభుత్వం అతనిని నియామకం చేసింది. ఎవరైతే వీరు బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తున్నారో, ఇందులో ముస్లింలకు 4% రిజర్వేషన్ల నుంచి పెంచి, 12% చేస్తున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులకు చెందిన పెద్ద, పెద్ద constitutional and legal experts అందరూ, ఇందులో involved ఉన్నారు. అలాంటి సమయంలో ఎప్పుడైతే, ఈ కమిషన్ కేసును కొట్లాడుతున్నప్పుడు, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బెంచ్, జస్టిస్ బిలాల్ నాజ్కి బెంచ్, జస్టిస్ అనీల్ ధావే బెంచ్ మీద సుప్రీంకోర్టు యొక్క కె.జి. బాలకృష్ణా బెంచ్, ఇలాంటి పెద్ద పెద్ద ఏడేసి న్యాయమూర్తులతో కలిసి discussion అయిన తర్వాత ఇది ముందుకు సాగింది. అయితే అది చాలా crucial సమయం ఉండే. ఒకవేళ ఆ సమయంలో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు యొక్క రిటైర్డ్ జడ్జి నియమించబడి ఉంటే, బాగుండేది. ఎందుకంటే, ఎప్పుడైనా ఏమవుతుందంటే, ఒక సీనియర్ లెజిస్లేచర్ మాట్లాడితే, ఒక జూనియర్ అర్థం చేసుకుంటాడు. ఎందుకంటే ఒక సీనియర్ తెలిసే మాట్లాడుతాడు. అప్పుడు కమిషన్ యొక్క ఈ కేసు కోర్టులో ఛాలెంజ్ అవుతుంది. అప్పుడు జడ్జికి ఇది తెలిస్తుంది. ఏమంటే నా యొక్క సీనియర్ రిటైర్డ్ జడ్జి ఈ తీర్పు చెప్పారు. అతను ఈ రిపోర్టు ఏమిచ్చారంటే, దీంట్లో సైంటిఫిక్ విధానంతో రీసెర్చ్ చేయవచ్చు. కాని ఇప్పుడు ఏదైతే, ఈ పరిస్థితులవుతున్నాయి. ఏమంటే ఒక academician ను అక్కడికి తీసుకువచ్చి కూర్చోబెట్టాలి. మాకు వ్యక్తిగతంగా వ్యతిరేకత లేదు. పాపం

వారు ఎవరు? రాములుగారు, కాని మేము ఇది కోరుకుంటున్నామేమంటే, వీరు అప్పుడు backward classes లో 'డి' గ్రూపులో ఉన్నారు. 'ఏ' గ్రూపులో రావాలనుకున్నారు. 'సి' గ్రూపు వారు, 'ఏ' గ్రూపులో రావాలనుకుంటున్నారు. 'డి' గ్రూపు వారు 'ఏ' గ్రూపులో రావాలనుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం షెడ్యూల్-9లో అమెండ్‌మెంట్ కోరుకుంటుంది. కోటా 50% నుంచి పెంచి తమిళనాడు మోడల్‌లో 79%లో మేము కూడా రావాలనుకుంటున్నాము. ఇలాంటి సమయాల్లో ఒక జ్యుడీషియల్ కమిషన్ యొక్క ట్రైపులో మీరు ఒకవేళ హైకోర్టు లేదా సుప్రీంకోర్టు యొక్క రిటైర్డ్ జడ్జితో చేస్తే బాగుండేది. దీనిని మీరు నోట్ చేయండి.

తేది: 29.12.2016

# రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం

అధ్యక్షా, తమరికి ఇంతకుముందు కూడా తెలియజేయడం జరిగింది. ఎందుకంటే, ప్రతిపక్ష పార్టీగా constructive suggestions ఇవ్వాలంటే మాకు కూడా కొంత సమయం అవసరం పడుతుంది. మా సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు చెప్పినట్లు నాకు రాత్రి తొమ్మిది గంటలకు చీఫ్ విప్ వద్ద నుండి సమాచారం రాగానే మా సభ్యులకి తెలియజేయడం జరిగింది. అయిపోయింది, అయిపోయ ఇంది. ఇప్పటినుండైనా దయచేసి 24 గంటలు ముందు సమాచారం అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, హైవే గురించి, ఫోర్ లేన్ల నిర్మాణం గురించి, సిక్స్ లేన్ల నిర్మాణం గురించి మా సభ్యుడు సూచనలు ఇచ్చారు. బలసాని లక్ష్మినారాయణ గారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో లేరు. టిడిపిలో ఉన్నారు. టిడిపి నుండి మొన్న మొన్ననే పార్టీలో నుంచి జంప్ చేసి టిఆర్‌యస్ ప్రభుత్వంలోకి వచ్చారు. అలాంటి పార్టీలు మార్చేవారు మాకు సలహాలు ఇస్తే ఎలా అధ్యక్షా? నేను చేప్పేది ఏమ ఇటంటే, వారిని సబ్జెక్టు గురించి చెప్పమనండి. కేంద్రప్రభుత్వం ఇంత పెద్దఎత్తున నిధులు మంజూరు చేసింది. అందుకు మేము అభినందిస్తున్నాం. కాదని అనలేదు. 2,800 కిలోమీటర్ల వరకు కొత్తగా రోడ్లను ఏర్పాటు చేశామని చెప్పారు. దాంట్లో మా పాత్ర కూడా ఉంది.

నేను మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఇక్కడ నుండి సిద్ధిపేటకుగాని, వరంగల్‌కు గాని లేదా కామారెడ్డికి గాని వెళ్లాలంటే చాలా సమయం సిటీలోనే ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోతున్నాము. ఆ మధ్య

వార్తాపత్రికల్లో చూసాము ఈ సమస్యను నివారించడానికి ఫ్లై ఓవర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుచేయబోతున్నట్లు.

ఆ ప్రపోజల్ ఇంకా ఉందా లేదా? అది కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. అది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది. రాష్ట్ర ప్రభుత్వమే ఆ ఫ్లైఓవర్స్‌ని కడుతుందని అన్నారు. మధ్యలో కంటోన్‌మెంట్ ఏరియా వస్తోంది, దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు ఎంత వరకు వచ్చాయి. అది కూడా ప్రజలకు చెప్పాలి.

తేది: 29.12.2016

# 2013 భూసేకరణ చట్టం సవరణపై చర్చ

ఇంతకు ముందే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ గారు Right to fair compensation and transparency in land acquisition, rehabilitation and resettlement Act, 2013 ను అమెండ్ చేయడానికి చెబుతూ... బిల్ నెం. 26ను ప్రవేశపెట్టారు. 2013 సెంట్రల్ యాక్టుకి మేము అమెండ్‌మెంటు తీసుకొస్తున్నాం, ఈవిధంగా అమెండ్‌మెంటు తీసుకొచ్చే అవకాశం మాకు చట్టం కల్పించింది, మేము కేవలం అమెండ్‌మెంటు మాత్రమే తీసుకొస్తున్నామంటున్నారు. కానీ నిన్న అక్కడ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ - ఇది అమెండుమెంటు కాదు, ఇది తెలంగాణ కొత్త బిల్లు అని చెప్పారు. దీన్ని మేము టీవీలలో, పేపర్లలో చేశాం. అసలు ఇది బిల్లా? లేక అమెండుమెంటా? సవరణనా లేక కొత్త బిల్లా?

సీఎం గారు అసెంబ్లీలో చెప్పారు. ఆన్ రికార్డ్ ఉంది. ఇదైతే అమెండ్‌మెంట్ బిల్లు కాదు. వాస్తవానికి ఇది తెలంగాణ యొక్క కొత్త బిల్లు. మీకు పత్రాలు దొరకలేవేమో, పత్రాలు టేబుల్ మీదనే ఉన్నాయి. కొంచెం చూసుకోండి. ఇది తెలంగాణ యొక్క బిల్లు. వారు గౌరవనీయ ముఖ్యమంత్రి (తెలంగాణ ముఖ్యమంత్రి) చెప్పారు. మంచిది. మీరు చెబుతున్నారు హౌజ్‌లో, అయితే అమెండ్‌మెంట్ ఉంది. బాగుంది.

సెంట్రల్ యాక్ట్, 2013కి అమెండ్‌మెంట్స్ చేయాలని తెలంగాణలో ఏ ప్రజలు, ఏరైతులు మిమ్మల్ని అడిగారు? రెండు - మల్లన్న సాగర్, పాలమూరు ఎత్తిపోతల పథకంలో

ముంపు గ్రామాలకు సంబంధించి మీరు జీ.ఓ.123 తీసుకొచ్చారు. ఆ జీ.ఓ.ని కోర్టు స్టైక్ చేసింది. తర్వాత జీ.ఓ. 214ని తీసుకొచ్చారు.

జీ.ఓ.190 తీసుకొచ్చారు, ఆ తర్వాత జీ.ఓ.191 జారీ చేశారు. మిలటరీకి, ఎమర్జెన్సీలో అవసరమైనప్పుడు తీసుకోవడానికి సెక్షన్-40 అని పెట్టారు, తర్వాత కోర్టుకెళ్లడం జరిగింది. కొన్ని రాజకీయ పార్టీల వాళ్లు కోర్టులకు పోతున్నారని మీరంటున్నారు. న్యాయం జరగనప్పుడు రాజకీయ పార్టీలు గానీ, రైతులు గానీ కోర్టుకెళ్లే హక్కుంది. రాజ్యాంగంలో కోర్టులు ఒక వ్యవస్థ. అసెంబ్లీలో, పార్లమెంటులో చట్టాలు చేసిన తర్వాత, ఆ చట్టాల ద్వారా న్యాయం జరగకపోతే, అమలు కాకపోతే కోర్టులకు పోతారు. కోర్టుకు పోవడం కొత్త కాదు, కోర్టులకు పోవడం నేరం కాదు, అన్యాయం జరిగితే అందరూ పోతారు, ఆ హక్కుంది. ఆ హక్కును మనం తీసేస్తామంటే డెమోక్రసీని కిల్ చేసిన వాళ్లం అవుతాం. మీరే చెప్పారు. 2013 సెంట్రల్ యాక్టుకి అమెండుమెంటు తీసుకరావడానికి ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ గారు మూడు సార్లు ఆర్డినెన్స్ తీసకొచ్చి బిల్లు పాసు చేయడానికి పార్లమెంటులో ప్రయత్నం చేశారు, కానీ రాజ్యసభలో మెజారిటీ లేదనో, ఏ కారణాల వల్లో ఆ బిల్లు పాసు కాలేదని అన్నారు. 2013 చట్టం ఏమిటంటే - లోక్‌సభ, రాజ్యసభ రెండూ కలిసి చేసిన చట్టమది. దానికి మనం ఇప్పుడు అమెండు మెంటు చేయాలని ప్రయత్నిస్తున్నాం. ఒకవైపు మీరే అంటున్నారు, ప్రధాన మంంత్రి నరేంద్ర మోదీ మూడుసారు అర్డినెన్స్ తీసుకొచ్చిన తర్వాత కూడా అది నిబడలేదు, ఆయన విత్‌డ్రా చేసుకున్నారని మీరే చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా విఫలమైన తర్వాత మనం ఇక్కడ చట్టానికి సవరణ చేసి అక్కడికి పంపిస్తే అది నిలబడుతుందా, నిలబడదా? నీతి అయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి, ఫైనాన్స్ మినిష్టర్ ఏమన్నారో గానీ చట్టం మాత్రం ఇలా ఉంది. 2013 చట్టం చేసినపుడు ఇప్పుడు ముఖ్యమంత్రిగారైన కేసిఆర్‌గారు లోక్‌సభలో సభ్యునిగా ఉన్నారు.

ఆయన కూడా లోక్‌సభలో ఆబ్జెక్షన్ చేయకుంటే అది ఆటోమెటిక్‌గా సపోర్టు క్రిందకే వస్తుంది. కానీ, నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ,

మంచిది. దీనిని రెక్టిఫై చేసుకోండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మన Respected Chief Minister ఉన్నారు. ఒకవేళ వారు చెబుతుంటే వారి మాటలనే కంటిన్యూ చేయండి. అయితే అతను చెప్పారు. కాని ఒక పార్లమెంటును ఈ విధంగా చెప్పడం, ఎప్పుడైతే ఇక్కడే ఎనిమిది రోజుల క్రితం సీఎం గారు అక్కడి నుంచి, మేము

ఇక్కడ నుంచి demonetization విషయంలో, ఎప్పుడైతే మేము మాట్లాడుకోవాలనుకొని, మేము చెప్పాము. ఈ నిర్ణయం సీఎం గారిది. అరే సాహబ్ ఇవన్నీ చెప్పుకుంటే ఎలా అవుతుంది.

అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పార్లమెంట్ మీద మాకు అత్యంత గౌరవం ఉందని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ఎట్లా పాస్ అవుతుంది? ఎంపీలు ఓటు వేస్తేనే కదా బిల్లు పాస్ అయ్యేది. నాన్ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ వచ్చి అందులో ఉంటారా? వేరే వారు వెళ్లి ఉండవచ్చా? ఈ సభలో కేవలం ఎమ్మెల్సీలు, మంత్రులే ఉండవచ్చు. మంత్రులు, ఎమ్మెల్సీలు కాకుండా వేరే బయటి వారు వచ్చి బిల్లు ఎట్లా పాస్ చేస్తారు? బిల్ పాస్ అయినప్పుడు ఓటు అయితే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలే వేశారు. నిన్న తెలంగాణ బిల్ పాస్ అయిందంటే కూడా అదే ఎంపీలు కదా సార్ ఓటు వేసింది. నూతన రాష్ట్రం ఏర్పడిందంటే అదే ఎంపీలు ఓట్లు వేస్తే వచ్చింది కదా.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, ప్రధానమంత్రి, క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలని ఇక్కడ ప్రస్తావన తీసుకురాకూడదు డిమానిటైజేషన్ మీద మాట్లాడేందుకు శాసనసభకు, శాసనపరిషత్తుకు హక్కు లేదని చెప్పడం జరిగింది. నేను అనేదేమంటే, మేము మాట్లాడితే హక్కు లేదని అంటున్నారు. అదేమో కేవలం క్యాబినెట్ మరియు ప్రధానమంత్రి గారు తీసుకున్న నిర్ణయం, ఇదేమో పార్లమెంట్. పార్లమెంట్ కంటే క్యాబినెట్ ఏమైనా సూపరా? చట్టాలన్నీ పాస్ అయ్యేది పార్లమెంట్‌లో. లోక్‌సభ మరియు రాజ్యసభ తీసుకున్న నిర్ణయం ఏమంటే, 2013-యాక్ట్. ఆ యాక్ట్‌కి వ్యతిరేకంగా మనం అమెండ్‌మెంట్‌కి కోరుతుండడం ఇది సమంజసమా? అని మీద్వారా కోరుతున్నాను. 2013 యాక్ట్‌లో ఏముందంటే...

కేవలం భూమి కొనడం, అమ్మడం రెండిటి విషయమై కాదు. ప్రభుత్వం కొనేసింది. వారు అమ్మేశారు. వీటి అధికారాలు ముగియవని చెప్పి విక్రయించే వారితో పాటు ఆ స్థలం మీద బతికేవారు, ఇందులో ఎవరున్నారు. కూలీలున్నారు, కమ్మరి వారున్నారు. మంగలి వారున్నారు. ఎవరైతే ఈ భూమితో కలిసి ఉన్నారో, వారు వ్యవసాయంతో కలిసి ఉన్నారు. వారికి కూడా అందులో హక్కు ఉంది. వారికి కూడా ఈ భూమిలో, ఈ గ్రామంలో ఏదైతే తీసుకోబడిందో, వారికి బతకడానికి కూడ 2013లోని చట్టంలో ఈ ప్రొవిజన్ ఇవ్వబడింది. అయితే దానిని కూడ రక్షించండి. వారికి ఉద్యోగం ఇవ్వండి. 20 ఏళ్ళ వరకు వారికి పెన్షన్ ఇవ్వండి. చాలా వరకు విషయాలు ఇందులో ఉంచబడి ఉన్నాయి.

అందులో పేదవారికి protection ఉంది. దళితులకు, బీసీలకు, చిన్న సన్నకారు రైతులకు, ఇవన్నీ ప్రొవిజన్స్ ఈ బిల్లులో ఉన్నాయి. ఏదైతే 2013 చట్టం ఉందో, అందులో కూడా ఈ ప్రొవిజన్ ఉంది. దానికి అప్‌డేట్ చేస్తూ పొండి. కాని ఏదైతే దాని యొక్క registration value ఉందో, దాని యొక్క market value ఉంది. ప్రతీ రెండేళ్ళకోసారి extension చేయడం, ఇప్పటివరకు 13-15 ఏళ్లు అయిపోయింది. మల్లన్నసాగర్ కాని లేదా మెదక్ జిల్లలో కాని లేదా తెలంగాణలోనైనా అది ఒకే బిల్లు ఉంది. 13 ఏళ్ల నుంచి ఏ మాత్రం రేటు పెరగలేదు. అర్బన్‌లో పెరిగాయి. కాని రూరల్ ఏరియాలలో ఎక్కడైతే రైతుల భూములు ఉన్నాయో, అక్కడ పెరగలేదు. అయితే మేము చెప్పేది ఏమిటంటే, మీరు 2013 చట్టంలో వాటిని increase చేయండి. కొత్త market value తీసుకురండి. దానిని 4% ప్రకారం ఇచ్చేయండి. మీరు ఇవన్నీ గొడవల్లో వెళ్లే అవసరం లేదు. ఎవరూ కోర్టుకు వెళ్ళరు. మీకు పూర్తిగా మద్దతు దొరుకుతుంది. మీరు చాలా సులభంగా ప్రాజెక్టులను సిద్ధం చేయగలుగుతారు. ఇది మొదటి విషయం. రెండో విషయమేమిటంటే, మీరు ఒకవేళ బిల్లు తయారు చేయాల్సి ఉంటే, 2013 కంటే మంచి బిల్లును మీరు ఏర్పాటుచేయలిగితే, మీరు సుప్రీంకోర్టు, ప్రెసిడెంట్, పార్లమెంట్ వద్దకు వెళ్లే అవసరమే లేదు. 2013 చట్టంలో నాలుగు సార్లు చెబుతున్నారు. మీరు ఆరుసార్లు ఇవ్వండి. మన రైతులు ఉన్నారు. మన తెలంగాణ యొక్క పిల్లలు ఉన్నారు. మన తెలంగాణ యొక్క కూలీలున్నారు. వారిని మీరు ముందుకు తీసుకువెళ్లండి. వారికి మీరు కాంపెన్సేషన్ ఎక్కువగా ఇవ్వండి. ప్రభుత్వం ఎలాగైనా ఇరిగేషన్‌లో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. దొరకనివ్వండి మన తెలంగాణ పిల్లలకు

కాబట్టి నేను అనేదేమంటే, జీ.ఓ.నెం.123, జీ.ఓ.నెం.214, జీ.ఓ.నెం. 190, జీ.ఓ.నెం.191 ఇవన్నీ జీ.ఓ.లు తీసుకువచ్చే బదులు నేరుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 2013 యాక్ట్‌కి నాలుగు శాతం అప్‌గ్రేడ్ చేసి అమలు చేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమి ఉండదు. రైదులు హాయిగా, సంతోషంగా ప్రభుత్వానికి భూమి ఇస్తారు. లేదంటారా మీరు own legislation తీసుకురండి.

మీరు మన తెలంగాణ యొక్క own legislation తీసుకురండి. ఇందులో 2013ను కూడ, మరియు దానిని కూడ, రెండిటిని పెట్టేస్తం. భాయి, 2013 వాళ్లు, 2013లో తీసుకొండి. మేము ల్యాండ్‌ను అప్‌గ్రేడ్ చేస్తాం లేదా ఇది తెలంగాణ యొక్క కొత్త లెజిస్లేషన్ అవుతుంది. మీరు వారితో తీసుకోవాలనుకుంటే, రైతు సోదరులు అందులో తీసుకోండి.

ఎందుకంటే రైతులు ఎప్పటివరకైతే ఆనందంగా ఉండలేరో, రాష్ట్రం ఆనందంగా ఉండబోదు. ఎందుకంటే మన రాష్ట్రంలో ఏదో ఇండస్ట్రియల్ స్టేట్ కాదు. మన రాష్ట్రం వ్యవసాయంపై ఆధారపడి ఉంది. మన రాష్ట్రంలో 65% ప్రజలు వ్యవసాయంపై బతుకుతున్నారు. అయితే మేము కోరుకునేదేమిటంటే వ్యవసాయం చేసే మన సోదరులకు తగిన ఫలితం దొరకాలి. ఇప్పుడే మీరు కోర్టు గురించి చెప్పారు. ఈ కిష్టాపూర్, మల్లన్న సాగర్, మీకు దగ్గరలో ఉన్న గ్రామాలు. మాకైతే కొంచెం దూరంగానే ఉన్నాయి. మూడు, మూడు పంటల యొక్క చెరువులున్నాయి. రెండు పంటల చెరువులున్నాయి. నేడు రైతులు అక్కడ ఆనందంగా ఉన్నారు. వారి భూములను లాక్కొని, వారికి నోటీసులు ఇస్తున్నారు. ఎందుకంటే వారిని వెళ్లిపోమంటున్నారు. వారికి ఇళ్లు ఎవరు ఇస్తారు? వారికి స్థలాలు ఎవరిస్తారు? మేము ఏదైతే ధర ఇస్తున్నామో, ఆ ధరతో అతనికి భూమి దొరుకుతుందా? వేరే ఊరికి వెళ్తే అతనికి ఏం దొరుకుతుంది? ఎందుకంటే మన తెలంగాణ యొక్క బిడ్డ, అతనిని మేము కాపాడటానికి...

నేను మీతో మల్లన్నసాగర్ గురించి, కిష్టాపూర్ గ్రామస్తుల గురించి, మీకు ఇదే చూపిస్తున్నానేమంటే, ఎమ్మార్వోలు, తహసిల్దార్లు వెళ్లి, మరియు ఇరిగేషన్ వాళ్ళు వెళ్లి, చెప్పారేమంటే మీకు కాంపెన్‌సేషన్ దొరికిపోయింది, ఊరును ఖాళీ చేయండి. కాని అక్కడి రైతులు చెప్పారు ఏమిటంటే, మా ఇరిగేషన్ మినిష్టర్ హరీశ్‌రావుగారు, మాకు చెప్పారేమంటే, ఎప్పటివరకైతే మీకోసం కొత్త ఇళ్లు తయారుకావో, మంత్రి గారు మాకు assurance ఇచ్చారు. మేము ఖాళీ చేయం. నేను ఈ విషయం కూడా చెబుతున్నాను, ఇది చెప్పడం లేదు, ఏమంటే, వారు మీకు వ్యతిరేకంగా వెళ్లారు. కాని వారు చెప్పారేమంటే, కాదు, కాదు మాకు హరీష్ రావు గారు assurance ఇచ్చారేమిటంటే, ఇళ్లు నిర్మించబడతాయి. అప్పుడే మీరు ఊరిని ఖాళీ చేయండి. తహశీల్దారు వెళ్లి గ్రామంలో చెబుతున్నారేమంటే మేము ఖాళీ చేయం. మాకు assurance ఇచ్చారు.

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు సంబంధించిన బిల్లు. వారి ఆశలకు, భవిష్యత్తుకు ముడిపడి ఉన్న బిల్లు. ఇటువంటి బిల్లుకు సంబంధించి కేవలం ఒక్కళ్ళే మాట్లాడి, మా సీనియర్ మెంబర్లు మాట్లాడాలంటే మీరు అవకాశం ఇవ్వలేనప్పుడు, మీకు మెజారిటీ ఉంది, మీరు బిల్లు పాస్‌చేసుకుంటానంటే చేసుకోండి. కాబట్టి, మేము నిరసన తెలుపుతూ, ఈ హౌజ్ నుంచి మేము బాయ్‌కాట్ చేసి వెళ్ళిపోతున్నాము.

తేది: 03.01.2017

# చేపపిల్లల పెంపకంపై చర్చ

తెలంగాణ ప్రభుత్వం చాలా చేప పిల్లలను పెద్ద ఎత్తున అన్ని రిజర్వాయర్లలో వేశామని అన్నారు. ఇది ప్రతి సంవత్సరం రోటీన్‌గా జరిగే కార్యక్రమం. దాంట్లో కొత్తదనం ఏమీ లేదు. కానీ మూడు, నాలుగు సంవత్సరాలుగా మేజర్, మైనర్ డ్యామ్‌లలో, సాధారణ చెరువులలో వర్షాలు ఎక్కువగా రావడంతో అన్ని చెరువులు నిండాయి. చేపల పెంపకం మీద బ్రతికే వాళ్లలో గంగపుత్ర, బెస్త, ముదిరాజ్ సంఘాల వారికి ఇదే జీవనాధారం.

నేను అడిగేదేమంటే, కొంతమంది ఫిషర్‌మెన్ అసోసియేషన్స్ వారు, ఎక్స్‌పోర్ట్స్ చేసే వారు కొన్ని సూచనలిచ్చారు. ఈరోజు మత్స్యశాఖ మంత్రి గారు గానీ, ఆ శాఖకు సంబంధించిన అధికారులు గానీ ఉంటే బాగుండేది. అక్కడ అసెంబ్లీలో కూడా దీని గురించే చర్చ కొనసాగుతోంది. కాబట్టి అక్కడ అసెంబ్లీలో, ఇక్కడ కౌన్సిల్‌లో ఒక్కటే అంశం గురించి చర్చ పెట్టకుండా ఉంటే బాగుండేది. కాబట్టి నేను మనవి చేసేదేమంటే, అక్కడ మైనారిటీ అంశం గురించి చర్చిస్తే, ఇక్కడ ఎస్సీ అంశం గురించి చర్చిస్తే క్లాష్ కాకుండా మంచి సలహాలు వస్తాయి. ఇది పెద్దల సభ కాబట్టి ఎటువంటి గొడవలు లేకుండా చర్చ జరుగుతుంది. అలా చేసినట్లయితే మంచి సలహాలు ప్రభుత్వానికి వెళతాయి.

వారు ఎన్ని వేలైనా చెప్పవచ్చు ఏమంటే వేసేశాను, అందులో.

ఈ ఫిషరీస్ మీద పెద్ద ఎత్తున కార్యక్రమం జరగడం వలన ప్రజలలో చాలా అనుమానాలు వస్తున్నాయి. వారు మొత్తం 8,000 చెరువుల్లో చేప పిల్లలను వేశామని

అన్నారు. కానీ ఎంక్వైరీ చేస్తే 3,000 చెరువుల్లోనే వేశారని తెలసింది. 8,000 చెరువుల్లో చేప పిల్లలను వేశామని కాంట్రాక్టర్ చెబుతున్నాడు. కానీ వాస్తవంగా అక్కడ 3,000 చెరువుల్లో చేప పిల్లలను వేయడం జరిగింది. చెరువుల్లో వాటిని వేసిన తరువాత లెక్కించడానికి అవకాశమే ఉండదు.

కాబట్టి చెరువులలో వాటిని వేసే ముందు దానికి సంబంధించిన సొసైటీ అధికారులు గాని, కాంట్రాక్టర్ గాని, ప్రభుత్వం గాని నిఘా వేసినట్లయితే బాగుండేది. డిపార్టుమెంట్ అనుమతితో చేప పిల్లలను వేసి వెళ్లిపోయారని చలా మంది సొసైటీలకు తెలియదు. చేప పిల్లలను వేసేటప్పుడు సొసైటీ అధికారులకు కూడా సమాచారమిచ్చి వాటిని పంచే కార్యక్రమం చేసి ఉంటే ఇంకా బాగుండేది. ఇవ్వాళ మనం అన్ని చెరువుల్లో చేప పిల్లలను వేయడం జరిగింది.

గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఫిషర్‌మెన్ సొసైటీకి ఒక ట్యాంకు మీద రెండున్నర ఎకరాలలో చేపలు పట్టడానికి మాత్రమే పరిమితి ఉండేది. ఆ స్థాయిలో పంచుకుండేటి వారు. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఒక ఎకరంలో మాత్రమే చేపలు పట్టడానికి పరిమితి ఇచ్చింది. కానీ మత్స్య కార్మికుల సంఘాల వారు ఏమని చెబుతున్నారంటే, గతంలో ఉన్న పాత జి.ఓ. ప్రకారంగానే రెండున్నర ఎకరాలలో చేపలు పట్టడానికి అవకాశమివ్వాలని కోరుతున్నారు.

రెండవది – మత్స్య కార్మికుల సంఘాలకు బోట్లు, తెప్పలు, వలల విషయంలో ఎంత సబ్సిడీ ఇస్తున్నారు? అన్నింటినీ ఉచితంగా ఇచ్చే సదుపాయాలు ఏమైనా ఉన్నాయా? అలాగే బోట్లకు డీజిల్ అవసరమవుతుంది. కాబట్టి ఆ డీజిల్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎంత వరకు భరిస్తుంది? సొసైటీ ఎంతవరకు భరించాలి? వారు చేపలను పట్టిన రెండు మూడు గంటలు అలాగే ఉంచితే వాసన వచ్చి అవి కుళ్లిపోయే ప్రమాదముంది. కాబట్టి అవి వాసన రాకుండా ఉండడానికి ఐస్ ప్లాంట్, వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి లారీలు తప్పనిసరిగా ఉండాలి.

ఎక్కువ శాతం మన చేపలు కోల్‌కత్తా, బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. మధ్య దళారులు ఏమి చేస్తున్నారంటే, సొసైటీలో అసలు చదువు, అనుభవం లేని వ్యక్తులతో మధ్య దళారులు చేపల వ్యాపారం చేస్తున్నారు. కాబట్టి మత్స్య పరిశ్రమ అభివృద్ధి చెందదు. అలాగే చేప పిల్లలు పెరిగిన తరువాత వాటిని ట్రాన్స్‌పోర్ట్ చేసే విషయంలో ఎలాంటి

చర్యలు తీసుకోబోతున్నారు? అదేవిధంగా గతంలో ఉమెన్ సొసైటీలకు స్కూటీలు ఇచ్చి, దానికి వెనుకాల ఒక బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బాక్స్‌లో వారు ఐసుతోపాటు చేపలు వేసి గ్రామాలకు, పట్టణాలలోని వీధులకు వెళ్లి అమ్మే విధంగా సౌకర్యాలు కల్పించడం జరిగింది. అలాంటి కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతుందా? కేవలం ఇన్ని వేల చేపలు చెరువులలో వేశామనే పబ్లిసిటీ కంటే, అవి పెరిగిన తరువాత ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారనేది చెబితే బాగుంటుంది.

గతంలో కామారెడ్డి ప్రాంతం కూడా నిజామాబాదు జిల్లాలో ఉండేది. అక్కడ మత్స్య కార్మికులు చేపలను డాంబర్ రోడ్ల మీద, అంగడి బజారులలో అమ్ముకుంటున్నారు. వారికి చేపల మార్కెట్ గాని, ఐస్ బాక్స్ లేదా డీప్ ఫ్రిజ్ వంటి సౌకర్యాలు గాని కల్పించినట్లయితే బాగుంటుంది.

అధ్యక్షా, ప్రతి మనిషికి కోరిక అనేది ఉంటుంది. వారి కోరిక వారి దేవునికి చెప్పుకోమనండి, మా కోరిక మా అల్లా దేవునికి చెప్పుకుంటాము. ఏదైనా చివరిగా భగవంతుడు, ప్రజలు నిర్ణయిస్తారు. గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో 70 సంవత్సరాలు, ఉమ్మడి రాష్ట్రంలో 45 సంవత్సరాలు పరిపాలన చేశాము. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను మత్స్యశాఖ మంత్రిగా ఉన్నాను. ఆ సమయంలో వారి క్యాబినెట్‌లో ఉన్నాను. నేను చెప్పేదేమిటంటే, నావద్ద మూడు నెలల వరకు ఫిషరీస్ యొక్క పోర్ట్‌ఫోలియో కూడ ఉండే. అయితే నేను ఇది చెబుతున్నాను. రాబోయే రోజుల్లో చేపలు పెద్దగా ఎదిగిన తర్వాత, దానిని ఎలా రవాణా చేయాలి, సేల్ ఎలా చేయాలి. అయితే అతను రెండు మూడు గంటలు డాంబర్ మీద పెట్టి విక్రయిస్తాడు. కామారెడ్డి జిల్లాలో డాంబర్ రొడ్డు వేస్తున్నప్పుడు, చేపలను కొనుగోలు చేసే ప్రజలకు ఆ వాసన వల్ల ఇబ్బంది ఎదురౌతుంది.

నిజామాబాద్ జిల్లాలో రెవ్యూ మీటింగ్ 2014 సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగింది. ఆ సమయంలో వారు చేపల మార్కెట్ మొత్తం ఎయిర్ కండీషన్డ్‌తో ఉండాలని అన్నారు. అలా చేయడం వల్ల ఆ మార్కెట్‌లో ఉన్న చేపలు గాని, కూరగాయలు గాని త్వరగా కుళ్లిపోకుండా ఉంటాయి. వారు చెప్పి ఇప్పటికీ రెండు సంవత్సరాలు కావోస్తుంది. ఎక్కడా కూడా ఎయిర్ కండీషన్డ్ మార్కెట్‌గా చేయలేదు. కాబట్టి పట్టణాలలో, జిల్లా హెడ్ క్వార్టర్లలో ఉన్న చేపల మార్కెట్లలో ఎక్కడో మరల్ చేప ఉంటుంది. ఎక్కడో వైట్ ఫిష్ ఉంటుంది. ఎవరో ఒకరు పాంప్లేట్ చేప తినేవారు ఉంటారు. ఎవరో బామ్ చేప తినే

వారుంటారు. ఇలా ఒక్కొక్క టేస్ట్ ఒక్కొక్క ఫిష్ ఉంటుంది. అయితే అక్కడక్కడ వివిధ రకాల చేపలు ఉంటే, ఎలాగైతే రహు చేప ఉంటుంది. అయితే ఈ విధంగా మా వద్ద ప్రతీ ఒక్కరు మరల్ చేప చాలా ఇష్టంతో తింటారు. నేను రహు చేపను చాలా ఇష్టంతో తింటాను. ఎందుకంటే అది పెద్ద ట్యాంకులలో ఉంటుంది. అవి స్వచ్ఛమైన నీటిలో ఉంటాయి. ఇప్పుడు మన ఆంధ్రవైపు culture farm లో ఫీడింగ్ చేయబడిన చేపలు ఉంటాయి. దీనికంటే ఎక్కువగా తెలంగాణ యొక్క చేప అందుచేత టేస్టీగా ఉంటుంది. ఎందుకంటే స్వచ్ఛమైన నీటిలో పెరుగుతుంది. అయితే నేను ఇది కోరుకుంటున్నానేమంటే ప్రభుత్వం...

తెలంగాణ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినందుకు అభినందిస్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పినట్లు, చేప పిల్లలను పూర్తిగా చేరువులలో వేయలేదని, కోట్లాది కుంభకోణం జరిగిందని మా దగ్గర రిపోర్టులున్నాయి. వీటికి సంబంధించిన కాపీలు తమరికి పంపిస్తాను. కాబట్టి దానిమీద సమగ్ర ఎంక్వైరీ చేసి, కుంభకోణం చేసిన వారి మీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఎయిర్ కండీషన్డ్ చేపల మార్కెట్లను ఏర్పాటు చేసి, వాటిని వేరే రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి గాని ఐస్ ప్లాంట్లు, లారీ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మా చీఫ్ విప్ సుధాకర్‌రెడ్డి గారు నవ్వుతున్నారు. ఎందుకంటే ఆయన పక్క రాష్ట్రం పేరు తియ్యగానే లేస్తారు. మీరేమో చేపలను అక్కడ నుండి తీసుకువస్తున్నందుకు ఆయన నవ్వుతున్నారు. మేము ఏదన్నా మాట్లాడితే పక్క రాష్ట్రం పేరు ఎలా తీస్తారని లేస్తారు. మీరు ఇప్పుడు అక్కడ నుండి చేపనే తీసుకువచ్చామంటున్నారు.

అధ్యక్షా, మంత్రిగారు రెండు సంవత్సరాలు మత్స్యశాఖ మంత్రిగా కూడా పనిచేసారు కాబట్టి, ఆ అనుభవంతో చాలా విషయాల్లో మంచి క్లారిఫికేషన్ ఇచ్చారు. వారు ఏమి చెప్పారంటే ఒక 500 గజాల స్థలాన్ని ఇచ్చినట్లయితే ఫిషింగ్ ఔట్‌లెట్స్‌ను ఏర్పాటు చేస్తామంటున్నారు. మంచిదే. చెయ్యండి. కాని నేను ఏమంటున్నానంటే ఇంతకుముందు ఏర్పాటు చేసిన కేంద్రాలు చాలామటుకు మూతపడి ఉన్నాయి. బేగంబజార్‌లో ఓల్‌సేల్ ఫిషింగ్ మార్కెట్ ఎప్పనుండో ఉంది. ట్యాంక్‌బండ్‌లో ఒకటి, బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో కూడా ఒకటి ఉంది. ఇప్పుడు దాని ఎదురుగా ఏవో షాపులు వచ్చాయి. ఫిషింగ్ షాప్ అనేదే అక్కడ కనిపించకుండా పోయాయి. దాని ఇనాగ్యురేషన్ నేనే చేశాను కాబట్టి, ఈ విషయం నాకు తెలుసు. కాబట్టి ఇప్పటికే ఏర్పాటై ఉన్న సెంటర్స్‌ను జాగ్రత్త చేయ్యండి.

వాటిని అప్‌డేట్ చేయ్యండి. అవసరమైతే వాటిని రీ–మోడల్ చేయ్యండి. కామారెడ్డిలో కూడా ఫిష్ మార్కెట్ ఉంది. దాన్ని కూడా ఆధునికరించవలసి ఉంది.

కామారెడ్డిలో ఒక మార్కెటుంది, అక్కడ నాలుగు షాపులు చేపలు అమ్మడానికి గతంలో మేము కేటాయించాం, అయితే షాపుల్లో పెట్టుకుని అమ్మకుండా రోడ్డు మీద అమ్ముకుంటున్నారు. ఆవిధంగా రోడ్డు మీద అమ్మకుండా, షాపుల్లో ఎయిర్‌కండిషనింగ్ ఏర్పాటు చేసి అక్కడే అమ్మేలా చేద్దామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ఏ డిపారన్టుమెంటు నుంచి ఈపనులు చేస్తారో చెప్పలేదు, ఫిషరీస్ డిపార్టుమెంటు నుంచి చేస్తారా లేక ఇంకొక డిపార్టుమెంటు నుంచి చేస్తారా అన్నది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఉన్న మార్కెట్లను / షాపులను డెవలప్ చేస్తూనే కొత్త మార్కెట్లు, షాపులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

తేది: 04.01.2017

# టూ్యషన్ ఫీజ్ రీఎంబర్స్‌మెంట్, మెస్ ఛార్జీల చెల్లింపులో జాప్యం

అధ్యక్షా, ఎప్పుడూ లేని విధంగా ఒకే సబ్జెక్టుని రెండు సభలలో ఒకే సమయంలో చర్చకి చేపడుతున్నారు. సంబంధిత మంత్రి, గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడ సమాధానం ఇస్తున్నారు. ఇది పెద్దల సభ, ఇక్కడికి సంబంధిత మంత్రిగారు రావడం లేదు. డిపార్టుమెంటుకి సంబంధించిన పెద్ద అధికారులు కూడా ఇక్కడికి రావడం లేదు. ఇంత పెద్ద సభలో మనం చర్చిస్తున్నాం, చర్చ జనంలోకి వెళ్లాలి. ఈ పెద్దల సభలో సభ్యులు ప్రభుత్వానికి ఏమి సూచనలు, సలహాలు ఇస్తున్నారో తెలంగాణ ప్రజలకి తెలియాలి. లోక్‌సభలో, రాజ్యసభలో ఎలా జరుగుతోందో అదే పద్ధతిలో ఇక్కడ కూడా జరగాలి. గతంలో అలాగే జరిగింది. ఇప్పటికే మూడు, నాలుగు సబ్జెక్టులను అక్కడ, ఇక్కడ ఒకే రోజు టేకప్ చేయడం జరిగింది. అయితే ముఖ్యమంత్రి గారు డీమానిటైజేషన్ మీద ఒకరోజు అక్కడ మాట్లాడారు, మరొక రోజు ఇక్కడ మాట్లాడారు. దాని వల్ల ఈ సభ గౌరవం పెరిగింది. ముఖ్యమంత్రిగారు బంగారం మీద మాట్లాడిన విషయాన్ని పబ్లిక్ విన్నారు. ఇట్ ఈజ్ ఎ గుడ్ ప్రాక్టీస్. కానీ అలా గాకుండా ఇప్పుడు జగదీష్‌రెడ్డి గారు స్టేటుమెంటు ఇస్తారన్నారు, కానీ చివరికి పద్మారావు గారు స్టేటుమెంటు చదివారు. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్టు. టూ్యషన్ ఫీజు రియింబర్స్‌మెంటు, మెస్ ఛార్జీల చెల్లింపు అంశం చాలా ప్రధానమైనది. ఈ స్కీము ఎవరికి అవసరం? పేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీ విద్యార్థులకు సంబంధించిన అంశం ఇది. అలాంటి సబ్జెక్టు మీద సీరియస్‌నెస్ లేకుంటే ఏదో రికార్డుల్లోకి పోతుందిలే అని మాట్లాడి పోవడం తప్ప ఏమీ ఉండదు. తమరు కూడా చాలా సీనియర్, ఈ విషయం

మీద గౌరవ ముఖ్యమంత్రి గారితో డిస్కస్ చేసి అక్కడ, ఇక్కడ ఒక సబ్జెక్టు ఒకేసారి చర్చకి రాకుండా చూడాలని కోరుతున్నాం. ఈ విషయంపై ఛైర్ ఏవైనా ఆదేశాలిస్తూ ఎలా నడుచుకోమంటే అలా నడుచుకుంటాం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఫీజు రియింబర్స్‌మెంటు పథకం క్రింద రూ.4687.72 కోట్లు చెల్లించినట్లుగా చెప్పారు. డీమానిటైజేషన్ / పెద్ద నోట్ల రద్దు వల్ల 2016–17లో చేయలేకపోయామని పరోక్షంగా నోటులో చెప్పారు. సంవత్సరాల వారీగా ఎంత మంది విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంటు చేశారో మినిస్టర్ గారు కూడా బిసి వర్గానికి చెందిన వారే. ఈ రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మొత్తం కలిపితే జనాభాలో 85 శాతం ఉన్నారు. దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న పేద విద్యార్థులకు సంబంధించిన ముఖ్యమైన సబ్జెక్టు ఇది. తెలంగాణ భవిష్యత్తు ఈ విద్యార్థుల మీద ఆధారపడి ఉంది.

తెలంగాణ యొక్క పునాదులు మన ఈ పిల్లలు. ఒకవేళ మన ఈ పిల్లలు బాగా చదువుకుని డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు మరియు ఆర్కిటెక్కర్లు అయితే, తెలంగాణ యొక్క భవిష్యత్తు కూడ ముందుకు సాగుతుంది. కాని మాకు తెలియదు. ఎందుకో, ప్రభుత్వం తెలంగాణ వచ్చాక, దీని గ్రాఫ్ పెరిగే బదులు, తగ్గుతూ పోతుంది.

ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు స్కీము ఎందుకు వచ్చింది? ఐ.టి. సెక్టారులో బూమ్ వచ్చిన తర్వాత అందులో చాలా వరకు ధనవంతుల పిల్లలు, లేకుంటే అప్పర్ క్లాస్ పిల్లలకు ఎక్కువగా ఉద్యోగాలు రావడం జరిగింది. ఆ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు. ఐటి కంపెనీల వాళ్లను పిలిపించి – ఏమయ్యా, మీ కంపెనీలలో ఎంత మంది ఎస్సీలున్నారు, ఎస్టీలు ఎంత మంది ఉన్నారని, ఎంతమంది బీసీలున్నారు, ఎంత మంది మైనారిటీలున్నారని అడిగితే, చాలా తక్కువ శాతం మంది ఉన్నారని వాళ్లు చెప్పారు. మాదగ్గర రిజ్వేషన్ లేదు, మా ప్రమాణాలకు తగినట్లుగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు లేరు, మాకు క్యాస్ట్, రెలిజియన్, రీజియన్ ఏమీ లేదు, మెరిట్ ఉన్న వాళ్లను మాత్రమే తీసకుంటామని చెప్పారు. అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు – ఇలా అయితే అన్యాయం అయిపోతుంది, గవర్నమెంటు మీకు ఇన్ని రాయితీలు ఇచ్చిన తర్వాత కూడా మా ముస్లిం పిల్లలను, దళిత పిల్లలను, వెనుకబడిన పిల్లలను మీ కంపెనీలలోకి తీసుకోకుంటే ఎలా, వాళ్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వపరంగా మేము చేయాలని అడిగారు. చలా సుదీర్ఘంగా చర్చ జరిగిన తర్వాత 2008లో కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్

వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఏమని నిర్ణయం తీసకున్నారంటే – యస్సీ, యస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీలకు చెందిన తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రెండు లక్షల రూపాయల కంటె తక్కువ ఉంటే అటువంటి వారి పిల్లలందరికీ ప్రొఫెషనల్ కాలేజీలలో ఫీజు రియింబర్స్ చేస్తామని చెప్పి, టాప్ టెన్‌లో ఉండే చైతన్య భారతి, యం.జె. ముఖపంటా వంటి పెద్ద పెద్ద ఇంజినీరింగ్ కాలేజీలలో ఫీజు ప్రభుత్వమే కట్టి ఆ పిల్లలకు అడ్మిషన్స్ ఇప్పించడం జరిగింది. గతంలో ఈ వర్గాల పిల్లలకు ఈ పెద్ద పెద్ద కాలేజీలలో అడ్మిషన్స్ లేవు. ఐ.టి. ఉద్యోగాలలో గానీ ఇతరత్రా గానీ అందరితో సమానంగా ఈ పేద పిల్లలు కూడా రాణించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ స్కీమును బ్రహ్మాండంగా అమలు చేయడం జరిగింది. ఈ స్కీముకి సంబంధించి ఏపార్టీకి సంబంధం లేదు, రాజకీయం లేదు. అర్హులు ఎవరున్నా సాచ్చురేషన్ పాయింట్‌లో రీయింబర్స్‌మెంటు చేశాం, లిమిట్ కూడా లేదు. ఇంత అంతమందికి ఇచ్చాం. మొదటి సంవత్సరమే 16.50 లక్షల మంది విద్యార్థులు అప్లికేషన్స్ పెట్టకున్నారు. అక్కడి నుంచి కార్యక్రమం మొదలైంది. 2008 నుంచి 2011 వరకు కంటిన్యూగా ఈ స్కీము అమలైంది. తెలంగాణాలోని పేద పిల్లలందరికీ కూడా ఈ స్కీముని వర్తింపజేయడం జరిగింది. ఐ.టి. రంగంల్లో ఇతర రంగాలలో కూడా వాళ్లంతా రాణించారు. కానీ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరికీ ఒక ఆశ ఏర్పడింది. బంగారు తెలంగాణ సాధించాలని, మన యూనివర్శిటీలు, మన కాలేజీల్లో మన పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్పులు ప్రభుత్వం చెల్లించి అందరినీ డెవలప్ చేస్తుందని కలలు కన్నారు. తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషించిందెవరో మీకు తెలియంది కాదు, ఆ విషయంలో విద్యార్థులే ముందున్నారు. ఉస్మానియా యూనివర్శిటీ, తెలంగాణాలోని ఇతర యూనివర్శిటీలలోని విద్యార్థులు ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. కెసిఆర్ గారు చేయలేదని అనడం లేదు. శ్రీకాంతాచారి లాంటి వ్యక్తులు తెలంగాణ కోసం కాల్చుకొని చనిపోవడాన్ని లైవ్‌లో చేశాం. మా కామారెడ్డిలో విఠల్ అనే కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకొని చనిపోయిన సంఘటనను కూడా లైవ్‌లో మనమంతా చుశాం. మీ అధ్యక్షతన ఉద్యోగ సంఘాలు కూడా ఉద్యమంలో పాల్గొన్నాయి. ఆ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఒక ఆశ కలిగింది.

మన తెలంగాణ బంగారు తెలంగాణలో మన పిల్లలకు కేజీ టు పీజీ చదువు ఉచితంగా అవుతుంది. మన పిల్లలకు మంచి, మంచి ఉద్యోగాలు దొరకవచ్చు. చాలా స్టాండర్డ్ ఉండవచ్చు. మనదని చెప్పుకుని, ఇది అందరి యొక్క కల ఉండే. కాని విచారంతో, దీనిని చెప్పాల్సి వస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొన్ననే మన డిప్యూటీ సీఎం

(ఎడ్యుకేషన్) జవాబు ఇచ్చారేమంటే, మన తెలంగాణో bifurcation కంటే ముందు 304 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండే, bifurcation తర్వాత gradually ఒక సంవత్సరంలో 67 తగ్గిపోయాయి. ఆ తర్వాత రెండో సంవత్సరం 41 తగ్గిపోయాయి. మళ్లీ 21 తగ్గిపోయాయి. ఈ విధంగా 121 ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. తెలంగాణకు చెందిన students united Andhra Pradesh లో 1,95,000 in Engineering, M.Pharmacy and B.Pharmacy, MCA, MBA కలిపి...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం క్రింద ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంపిఏ, యంబిఏ కోర్సులకు సంబంధించి మొత్తం 1.95 లక్షల మంది ఉంటే, 2015-16కి వచ్చే సరికి ఆ సంఖ్య 55 వేలకు పడిపోయింది. నేను అడుగుతున్నాను, ఏ కారణాల వల్ల అలా జరిగింది? కొన్ని కాలేజీలు ప్రమాణాలు పాటించడం లేదని అంటున్నారు, వాటిని మూసేయండి. లేకపోతే సరిజేసుకోవడానికి వారికి సమయం ఇవ్వండి. ఈ రోజు మనం ఒక క్వశ్చన్‌లో చూశాం. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇన్‌స్పెక్షన్ కోసం వచ్చినపుదు, కొన్ని మెడికల్ కాలేజీలలో ల్యాప్సెస్‌ను ఐడెంటిఫై చేసి వాటిని ఇన్ని మాసాలలో రెక్టిఫై చేసుకోండి, మళ్లీ మేము సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్‌కి వచ్చినపుడు గతంలో ఉన్న ల్యాప్సెస్‌ని రెక్టిఫై చేసుకొంటే ఈ సంవత్సరం మళ్లీ పర్మిషన్ ఇచ్చారు. కానీ మీరు ఇంజినీరింగ్ కాలేజీలకు సంబంధించి ఏమి చేశారు? పోలీసులను పెట్టి, విజిలెన్స్ వాళ్లను పెట్టి మూసేయించారు. దాని జోలికి నేను పోను. కానీ ఈ రోజు కాలేజీల సంఖ్య తగ్గిపోయింది. ఆ కాలేజీలు లేకపోతే మిగతా కాలేజీల్లో ఈ పిల్లలను చేర్చాలి కదా! 1.95 లక్షల నుంచి 55వేలకు ఈ సంఖ్య పడిపోయింది. 60 శాతం విద్యార్థులు తగ్గిపోయారు. ఇది ఇంజినీరింగ్ ఆకలేజీలలో ఫీజు రియింబర్స్‌మెంటు పొందుతున్న విద్యార్థుల విషయం.

అలాగే, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ.లలో కూడా ఇలాగే ఉంది. అసలు ఈ స్కీం తీసుకురావడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే - నేను ఒక ప్రశ్న అడిగాను. సచార్ కమిటీ నివేదిక ప్రకారంగా మైనారిటీ విద్యార్థులు ఎందుకు 10వ తరగతి వరకు వచ్చేసరికి 80 శాతం మంది డ్రాపవుట్ అవుతున్నారు? దానిని కననుక అధ్యయనం చేస్తే, ఫలితాలు ఏమి వచ్చాయంటే, కేవలం ఫీజు లేనందువల్ల, వారికి సౌకర్యాలు లేనందువల్ల వారి తల్లిదండ్రులు దినసరి భత్యం క్రింద అనార్గనైజ్డ్ సెక్టార్లలో పని చేయడం వలన ఆ అభ్యర్థులు ఫీజులు కట్టలేక పోవడం వలన ఆ విద్యార్థులు 7వ తరగతి నుంచే ఎక్కువగా 60, 70 శాతం చొప్పున 10వ తరగతికి వచ్చేసరికి 80 శాతం వరకు డ్రాపవుట్ అవుతున్నారు.

ఐదవ తరగతిలో 50%, ఏడవ తరగతి వరకు 60%, పదవ తరగతి వరకు 80% dropouts. దీనినే దృష్టిలో పెట్టుకుని, అప్పుడు ఆ ఫీజు రీఎంబర్స్‌మెంట్ వస్తే, automatic dropouts 80% పోయి, 20 శాతం అయిపోయాయి. మన 80% పిల్లలు హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో రావడం ప్రారంభమైంది. అప్పర్ ప్రైమరీలో, ప్రైమరీలో, జూనియర్ కళాశాలల్లో మరియు డిగ్రీ కళాశాలల్లో మన strength చాలా పెరిగిపోయింది.

దానిని గమనించి, మళ్ళా దాని విషయంలో ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా ఈ విషయంలో ప్రతి ఒక్కరి మీద బాధ్యత ఉంది. ఎందుకంటే, గత రెండు సంవత్సరాల నుంచి పాఠశాల విద్యార్థుల డ్రాపవుట్సు సంఖ్య ఎందుకు పడిపోయింది? మెడికల్ కళాశాలల్లో, ఎం.సి.ఎ., ఎం.బి.ఎ.లలో, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు ఎందుకు తగ్గిపోతున్నారు అనే వాటికి సంబంధించి ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంది.

అధ్యక్షా, మేము అధ్యయనం చేసిన ప్రకారం పిల్లలు వచ్చి ఏం చెబుతున్నారంటే, వాళ్ళకి కరెక్టుగా పరీక్షా సమయం ముందు మేనేజ్‌మెంట్ వారు వారికి నోటీసులు ఇస్తున్నారు. మీ ట్యూషన్ ఫీజులు, మెస్ ఛార్జెస్, మీ స్కాలర్‌షిప్పులు రాలేదు. వీటన్నింటి మొత్తం డబ్బు ఇంత ఉంది. మీ ఎగ్జామినేషన్ సమయంలో కడితే మీకు అప్పుడే కూర్చోనిస్తాము, అప్పుడు మీరు మీ యొక్క dues clear చేయండి. ఇప్పుడు తల్లిదండ్రుల వద్ద పిల్లలు వస్తున్నారు. ఇటీవల సదాశివ మండలంలోని ఒక గ్రామంలో ఒక అమ్మాయి వెళ్లి చెప్పిందేమంటే, నేను ఇంటర్‌లో ఉన్నాను. నన్ను మొదటి సంవత్సరంలో కూర్చోనివ్వడం లేదు. వాళ్ళు చెబుతున్నారేమంటే, ఎప్పటివరకైతే నువ్వు పాత dues clear చేసేంత వరకు మేము నిన్ను పరీక్షలో కూర్చోనివ్వం. ఆ అమ్మాయి వెళ్ళి తన తల్లిదండ్రులకు చెప్పిందేమంటే, నా కోసం ఫీజు డబ్బులు కట్టండి, ట్యూషన్‌ది కట్టండి, బాకీ ఉన్నవి కట్టండి. ఆ అమ్మాయి తల్లిదండ్రులు కట్టలేదు. ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది.

అటువంటి చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రులేమో ఆ ఫీజులు కట్టే పొజిషన్‌లో లేరు. బకాయిలను రీ–యింబర్స్‌మెంట్ చేసే పరిస్థితులు కూడా లేవు. దానివల్ల ఆ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నేను అనేది ఏమిటంటే, అసలు ఇటువంటి పరిస్థితి ఎందుకు వస్తున్నది? దయచేసి మా ఛైర్మన్ గారి ఆధ్వర్యంలో మా ప్రభుత్వానికి నేను అప్పీల్ చేసేది ఏమిటంటే, మీరు ఏమైనా చేసి ఈ పిల్లలను కాపాడండి. ఈ పిల్లల వల్లనే మనకు తెంగాణ వచ్చింది. 1969వ సంవత్సరంలో కూడా

కామారెడ్డి కాలేజీలో ఫైరింగ్ జరిగితే, ఒక విద్యార్థి చనిపోయిన సంగతి ఛైర్మన్ గారికి తెలుసు. 1969వ సంవత్సరంలోనే అప్పుడే విద్యార్థులు ఉద్యమం కూడా చేశారు. కాబట్టి, మనకు ఈ తెలంగాణ రాష్ట్రం రావడంలో ముఖ్య కారకులైన ఆ ముఖ్య పాత్ర పోషించే వారు మన తెలంగాణ విద్యార్థులు. కానీ, ఈనాడు ఆ విద్యార్థుల సంఖ్య క్రమేణా తగ్గుతోంది.

Important role play చేసేవాళ్లు మన తెలంగాణ పిల్లలు. ప్రసుత్తం ఈ పిల్లల సంఖ్య మరిత తగ్గిపోతుంది. అయితే నేడు 4,400 కోట్లు వాళ్లు బాకీ ఉన్నారు.

ఈ రోజున మీరు బాకీ ఉన్నారు. The Hon'ble Chief Minister, Sri K. Chandrasekhar Rao garu has announced in the Assembly on 29.03.20 16. I read out the portion - "The dues of tuition fee for the years 2014-15 & 2015-16 are Rs.3068 Crores and the total will be paid by 30.04.2016".

గౌరవ ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో స్వయంగా ఆయనే స్టేట్‌మెంట్ ఇచ్చారు మార్చి 29, 2016 నాడు. ఏప్రిల్ 30 వరకు నేను రూ.3,000 కోట్ల రూపాయలు ఈ విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీ-యింబర్సుమెంట్, మెస్ ఛార్జీలను పూర్తిగా ఇస్తానని అన్నారు. ఇవ్వలేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సవ్యంగా అసెంబ్లీలో హామీ ఇచ్చిన తరువాతనే ఆ హామీ పూర్తికాకుంటే ఇక ప్రజలకు ఏం సమాధానం ఇస్తారు? ఈ వ్యవస్థ మీద, పార్లమెంట్ సిస్టం మీదా, ఈ డొమొక్రటిక్ సిస్టం మీద, ఈ అసెంబ్లీ సిస్టం మీద ప్రజలకు నమ్మకం పోతుంది. ముఖ్యమంత్రిగారి స్టేమెంట్‌కే విలువ లేనప్పుడు, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటే అమలు కానప్పుడు ఈ ప్రజలలో ఈ వ్యవస్థల మీద నమ్మకం పోతుంది.

ఈ ప్రజాస్వామ్యాన్ని మనమే రక్షించాల్సి ఉంది. ఈ డెమోక్రసీని, పార్లమెంట్ సిస్టమ్‌ను రక్షించాల్సి ఉంది. ఇందుకే స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు బాగా ఆలోచించి మరియు బాధ్యతాయుతంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే సీఎం గారు యొక్క word అది. జీ.ఓ. అవుతుంది. సీఎంగారు not only Assembly ఆయన ఒకవేళ కూడా ఏదైనా హామీ ఇస్తే, అది as a G.O., as a Ordinance, as a Rule అయిపోతుంది. అయితే సీఎం గారి ద్వారా పలకబడిన ఒక్కొక్క అక్షరం, పురాతన కాలంలో ఇదే చెప్పేది, సీఎం గారి యొక్క ఒక్క అక్షరం, అది చట్టం. అయితే నేడు అది మనకు కనపడటం లేదు.

అది మాకుకనిపించడం లేదు. కాబట్టి, ముఖ్యంత్రిగారు ఆయన ఇచ్చిన అనౌన్స్‌మెంట్‌లో పూర్తిగా ఫెయిల్ అయిపోయి, కేవలం రూ. 3,608 కోట్లలో రూ. 1100 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు.

వచ్చి ఆ చెట్టు మీద ఖర్జూరం ఇరిక్కిపోయిందని, అలాంటిది ఒక సామెత ఉంది. మళ్ళీ వచ్చి మీ యొక్క Treasury Department stop చేసి... ఒకసారి రూ. 258 కోట్లు, మరొకసారి రూ. 300 కోట్లు, మొత్తం కేవలం రూ. 558కోట్లు మాత్రమే విడుదల అయ్యాయి. The Finance Department released Rs.1100 cores. But Treasury released only Rs.540 Crores. అధ్యక్షా, ఈ సెక్షన్ల మీద ఇంత చిన్న చూపు చూడకండి. కావాలంటే వేరే కొన్ని డిపార్టుమెంట్ల నుంచి కట్ చేసి అయినా చేయండి.

మన పిల్లలు ఏం ఆలోచిస్తారు, మనం మన బంగారు తెలంగాణలో కలం పట్టుకోగలమా? మన చేతుల్లో ల్యాప్‌టాప్ ఉండవచ్చా, మా వద్ద ఇంటర్‌నెట్ మరియు టెలిఫోన్ ఉండవచ్చా. ప్రపంచం మొత్తంలో మన తెలంగాణ పిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వస్తామని ఈ పిల్లల కల ఉండేది. కాని నేడు ఏమైంది సాహబ్! ఒక సంవత్సరం నుంచి ప్లిలలు కలం పట్టుకుని స్కూల్ మరియు కాలేజీల్లో కూర్చునే బదులు ప్లకార్డులు తీసుకుని రోడ్ల మీద తిరుగుతున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు మా ఫీజులు ఇవ్వండి, మా మెస్ ఛార్జీలు చెల్లించండి, మా స్కాలర్ షిప్పులు చెల్లించండి అని ఈ రోజున ఆ విద్యార్థులు రోడ్డుమీద కూర్చుంటున్నారు.

ఏమీ ఇదే ఆ తెలంగాణ ఉండేనా? ఏమీ పిల్లల కల ఇదే ఉండేనా? నేను మీ ద్వారా ప్రభుత్వంతో విన్నవించుకుంటున్నా నేమంటే, మీరు ఈ ప్లిలకు కలం ఇవ్వండి. ప్లకార్డు కాదు, వీరికి కలం ఇవ్వండి.

ముఖ్యంత్రిగారూ, మా ఫీజులు చెల్లించండి, మా మెస్ ఛార్జీలు చెల్లించండి, మా స్కాలర్‌షిప్పులు చెల్లించండని నినాదాలు చేస్తూ విద్యార్థులు రోడ్ల మీద కూర్చుంటున్నారు. నేడు, 16 లక్షల పిల్లల భవిష్యత్తు యొక్క సవాల్ ఉంది.

విద్యార్థులకు సంబంధించిన ఫీజులు వెంటనే చెల్లించి, కాలేజీలకు వెళ్లి చదువుకోమని చెప్పండి. వాళ్లకు కావలసిన ల్యాప్‌టాప్‌లు ఇవ్వండి, వాళ్ల ఇళ్ల దగ్గర వైఫై సదుపాయం కల్పించండి. ఇలాంటి సదుపాయాలన్నీ కూడా మీరు వెంటనే విద్యార్థులకు కల్పించండి.

16 లక్షల మంది పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన విషయం ఇది ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. పాత బకాయిలు అలాగే ఉన్నాయి. కాలేజీ యాజమాన్యాలు మాత్రం పిల్లలకు నోటీసులు ఇస్తున్నాయి. 2008లో ఫీజు రియింబర్స్‌మెంట్ సదుపాయం పొందే విద్యార్థుల సంఖ్య 16 లక్షలుంటే, డిసెంబర్ 31, 2016 నాటికి ఆ సంఖ్య పడిపోయి 14 లక్షలకు వచ్చింది. 2008లో ఈ స్కీము మొదలైనప్పుడు విద్యార్థుల సంఖ్య 16 లక్షలుంటే, అది క్రమేపీ పెరగడానికి బదులు తగ్గిపోతోంది, కాలేజీల సంఖ్య కూడా తగ్గిపోయింది. కాబట్టి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ముఖ్యంగా రెండు కారణాలున్నాయి. సర్వర్ పని చేయడం లేదని లక్ష మంది విద్యార్థులు, చాలా కళాశాలలు రిజిస్ట్రేషన్ చేసుకోపోవడం వల్ల మరో లక్ష మంది విద్యార్థులు మొత్తంగా రెండు లక్షల మంది విద్యార్థులు నష్టపోయారు. కాబట్టి మరొక 10, 15 రోజులు పెంచి ఇంకొక అవకాశం ఇస్తే, ఆ 2 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ అయ్యే అవకాశం ఉంది.

కళాశాలలు మూసివేయడం వల్ల కళాశాలల యాజమాన్యమే కాదు అటెండర్స్, రికార్డు అసిస్టెంట్స్, లెక్చరర్స్ అందరూ కలిపితే దాదాపు 2.30 లక్షల మంది నష్టపోతున్నారు. యాజమాన్యం భవనాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అతను నష్టపోతున్నాడు. అతనిమీద ఆధారపడినటువంటి అటెండర్ నుండి సీనియర్ లెక్చరర్స్ వరకు కూడా నష్టపోతున్నారు.

ఈ రోజు, నేను కూడ ఛైర్మన్ ద్వారా ప్రభుత్వంతో విన్నవించుకునేది ఏమనగా, మీరు పిల్లలకు కలం ఇవ్వండి. వారికి ల్యాప్‌టాప్ ఇవ్వండి. వారికి ఇంటర్‌నెట్ ఇవ్వండి. వారికి ఉచిత ఎడ్యుకేషన్ ఇవ్వండి, వారిని రోడ్ల మీద కూర్చోబెట్టనివ్వకండి. నేడు పిల్లలు రోడ్ల మీద తిరుగుతున్నారు. గ్రామగ్రామాల్లో ప్లకార్డులు తీసుకుని తిరుగుతున్నారు.

మా ఫీజులు చెల్లించండీ, అయ్యా ముఖ్య మంత్రిగారు మా ఫీజులు కట్టండి. మేము చదువుకునేందుకు అవకాశం ఇవ్వండని విద్యార్థులు చెబుతున్నారు.

అధ్యక్షా, ప్రాక్టీస్ ఏమంటే మధ్యలో మంత్రులకి లేసే అవకాశం ఉంది. మాకు కూడా ఎల్.ఓ.పి.గా మేము అడుగుతాము, దానికి వారు జవాబు ఇస్తారు. కానీ, గౌరవ మంత్రివర్యులు సుధీర్ఘంగా రిప్లై ఇచ్చినట్లే ఇచ్చారు. అయితే స్టేట్‌మెంట్ అందజేసిప్పుడు గౌరవ మంత్రివర్యులు చెప్పిన విషయాలు అందులో పొందుపరిస్తే బాగుండేది.

ఫీజ్ రియింబర్స్‌మెంట్ అంతా కూడా ప్రైవేటు విద్యా సంస్థలకే వెళుతున్నాయి. కాబట్టి, ఈ కార్యక్రమాన్ని ఆపేస్తున్నట్లుగా చెబుతున్న లెవల్‌లో ఈ నోట్ ఉంది. కానీ జవాబు మాత్రం ఎట్లా ఇస్తున్నారంటే, ఇక్కడ కాకుండా బయట ఉండే విద్యార్థులకు కూడా హామీ ఇస్తున్నానని అన్నారు. దానికి చాలా ధన్యవాదాలు.

అధ్యక్షా, పాస్ అవుట్ అయిన విద్యార్థులు వేల సంఖ్యలో ఉన్నారు. గౌరవ మంత్రివర్యులు ప్రక్కనున్నటువంటి ఏ ఇంజనీరింగ్ కళాశాలలకి వెళ్లినా కూడా చూడవచ్చు. పాస్ అవుట్ అయిన విద్యార్థులు పాత బకాయిలు చెల్లించే వరకు సర్టిఫికెట్లు ఇవ్వమని, బకాయిలు చెల్లించి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లండని లేదంటే ప్రభుత్వం నుండి రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత మీకు ఫోన్ చేసి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లండని అధికారికంగా విద్యా సంస్థలు వారి నోటీస్ బోర్డులో పెట్టారు. ఆ పాస్ అవుట్ అయిన విద్యార్థులు ఏదైనా పి.జి. కోర్సు చేయాలన్నా గానీ, ఇతర దేశాలకు వెళ్లాలన్నా గానీ ఆ ఒరిజినల్ సర్టిఫికేట్లు అవసరం ఉంటుంది.

ఇంక ఇతర రాష్ట్రాలకు పోవాలంటే ఒరిజినల్ సర్టిఫికేట్ ఇవ్వడంలేదు. గతంలో మౌఖికంగా చెప్పేవారు. అయితే పాస్ అవుట్ అయిన విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికేట్స్ తీసకు వెళ్లండని నోటీసు ద్వారా విద్యార్థులకు చెప్తున్నారు. లేకుంటే ప్రభుత్వం ద్వారా ఫీజు వచ్చిన తరువాత మాకు రియింబర్స్‌మెంట్ అయిన తరువాత మీ సర్టిఫికేట్ మీకు ఇస్తామని అంటున్నాయి విద్యా సంస్థలు.

అధ్యక్షా, హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి. బీదపిల్లల గురించి మాట్లాడుతున్నప్పుడు మీరందరూ ఎందుకు లేస్తున్నారు. వాళ్ళమీద ప్రేమలేదా మీకు.

అధ్యక్షా, మేనేజ్‌మెంట్‌తో చర్చించడం జరిగింది. ఆయన చెప్పకపోతే ఆ పదం చెప్పకపోతుండే వాడిని రికార్డులోకి పోయింది. ప్రతి రెండు నెలలకు ఒకసారి మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి మేనేజ్‌మెంట్‌కు ఫీజు చెల్లిస్తామని నిర్ణయం తీసుకున్నారని నేను మంత్రిగారికి తెలుపుతున్నాను. అలాగే బాబా జ్యోతిరావు పూలే విషయం చూసుకుంటే ఆ స్కీము ఇప్పటివరకు ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. దానికి నిధులు కేటాయిస్తున్నామని చెప్పినారు. కానీ, ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. చేస్తామంటున్నారు చేయండి. మేము దానికి కాదనడంలేదు.

నిరుపేద పిల్లల గురించి, వారి జీవితాల గురించి మాట్లాడుతుంటే, ఎందుకు డిస్ట్రబ్ చేస్తారు. మీరు? కాంగ్రెస్ అయితే ఆ పని చేసింది పేదవారికోసం. ఎస్.సి, ఎస్‌టిల

లాగానే మైనారిటీ, బి.సి. విద్యార్థులను కూడా విదేశాలకు పంపించే హక్కుంది. వాళ్ళు కూడా పోవాలి. పెద్ద పెద్ద యూనివర్శిటీలలో కూడా వాళ్లు చదవాలి.

కాబట్టి మీరు ఒక హామీ ఇచ్చారు. బయట ఉన్న విద్యార్థులకు కూడా ఈ హౌజ్ నుంచి చెప్తున్నాను అని అన్నారు. మార్చి 29, 2016లో శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్‌లో ఏమన్నారంటే, ఆ ఆర్థిక సంవత్సరం మార్చి 31కి పూర్తవుతుంది. కొత్త ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 30వ తారీఖు లోపల పూర్తిగా రూ.3068 కోట్ల బకాయిలు చెల్లిస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాలకే ఇప్పటివరకూ దిక్కులేదు, గౌరవ మంత్రివర్యులు ఇక్కడ నుండి ఆదేశాలిస్తే ఎవరు నమ్ముతారు. కాబట్టి ముఖ్యమంత్రిగారిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు కూడా మేము మీద్వారా ఇవ్వబోతున్నాము. ముఖ్యంత్రిగారే ఈ పదహారు లక్షల విద్యార్థులకు, వాళ్ళ తల్లిదండ్రులకు తప్పుడు మెసేజ్, హామీ ఇచ్చి డబ్బులు చెల్లించనందుకు మేము...

అధ్యక్షా, ముస్లింల కొరకు 71 స్కూళ్లను ఏర్పాటు చేశారని గౌరవ ముఖ్యంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేశాను. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మేమే చేశామని అంటున్నారు. నేను మైనారిటీ వేల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డిలో ఇవ్వాళ కలెక్టర్ ఆఫీస్ బిల్డింగ్ ఏదైతే ఉందో, దానిని అంతకు ముందు రూ.13 కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కోసం కట్టించాము. అలాంటివి సుమారు 7,8 బిల్డింగులు పూర్తయినాయి. ఉమ్మడి రాష్ట్రంలో కలుపుకొని మొత్తం 21 బిల్డింగులు కట్టించాము. ఇవ్వాళ వీటిని కొత్తగా నిర్మించామని చెప్పకండి. మైనారిటీ స్కూల్స్‌ను ప్రవేశపెట్టిన ఘనత నాకు మరియు మా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు. మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటు సెక్రటరీ గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఫాతిమా మెడికల్ కాలేజీ కడపలో ఉంది. మన తెలంగాణ పిల్లలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడు సెలక్ట్ అయి ఆ కాలేజీలో అడ్మిసన్స్ పొందారు. మూడు సంవత్సరాల నుంచి వాళ్లకి సంబంధించి ఒక నయా పైసా కూడా చెల్లించలేదు. మూడు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్పులకు సంబంధించి రూ.45లక్షలు ఇవ్వాల్సి ఉంది. మూడు సార్లు రాతపూర్వకంగా కూడా ప్రభుత్వానికి తెలియజేశాను, మూడు రోజుల క్రితం కూడా ఈవిషయం గురించి చెప్పాను. ఇక్కడ ఉన్న వాళ్ల పిల్లలకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆల్‌రెడీ పే చేసింది, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు పే చేయలేదు, అది మీరు కన్‌ఫర్మ్ చేసుకోండి.

అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా వివరంగా జవాబిచ్చారు. కానీ, ప్రతి డిపార్టుమెంట్ నుండి నిధుల విషయంలో వివరంగా ఇస్తారని అనుకున్నాము, కానీ ఇవ్వలేదు. ఈ పాస్‌లో తీసుకున్న వివరాల ప్రకారం గత సంవత్సరం 2015-16లో 4,15,670 విద్యార్థులు ఉంటే, దాంట్లో ఆర్‌టిఎఫ్ క్రింద రూ.701 కోట్లు, ఎంటిఎఫ్ క్రింద రూ.283 కోట్లు మొత్తంగా రూ. 984 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.

అలాగే 2016-17లో 12,97,635 విద్యార్థులు ఉంటే, దాంట్లో ఆర్‌టిఎఫ్ జీరో, ఎంటిఎఫ్ జీరో టోటల్ రిలీజ్ జీరో. ఇది మేము ఇచ్చిన ఫిగర్ కాదు. ప్రభుత్వం యొక్క ఈపాస్ సెంటర్ ఇచ్చిన సమాచారంతోనే మేము చెబుతున్నాము. ఒక వేళ ప్రభుత్వం సమాచారం ఇచ్చి ఉంటే, దానిని బట్టే మేము మాట్లాడేవారిమి. కానీ, మాదగ్గర అందుబాటులో ఉన్న సమాచారంతో నేను చెబుతున్నాను.

కానీ, పోయిన సంవత్సరంలో కేవలం రూ.984 కోట్లు ఉంది. దీనిని ప్రభుత్వం ఇప్పటివరకు రూ.2,300 కోట్లు అంటున్నారు. ఇంకా పాత బకాయిలు రూ.2,000 కోట్లు ఉంటాయి. అలాగే ప్రస్తుత సంవత్సరం బకాయిలు ఉంటాయి. వీటన్నింటినీ చెల్లించడానికి ప్రత్యేకమైన తేదీ చెప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు తేది: 29.03.2016న మాట్లాడుతూ, ఈరోజు వరకు రూ.3062 కోట్లు వచ్చే ఫైనాన్షియల్ ఇయర్‌లో ఏప్రిల్ 30వ తేది వరకు టోటల్ క్లియర్ చేసి ఇకనుండి మూడు వాయిదా పద్ధతుల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఇస్తామని సభకు హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన తరువాత ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ గానీ ఎవ్వరైనా గానీ ముఖ్యమంత్రి కంటే ఎక్కువ గాదు. రాష్ట్రాన్ని నడిపించేదే ముఖ్యమంత్రిగారు. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన దగ్గర నేను మంత్రిగా పని చేస్తున్నప్పుడు ఆయన నాతో ఏమన్నారంటే నక్సలైట్ల విషయంలో నేను సరికొండలో చెబుతున్నాను రిమోట్ ఏరియా అభివృద్ధి కొరకు నిజామాబాద్ జిల్లాకు రూ. 12కోట్లు రావలసిందే పేపర్స్ లేవు. నేను చెప్పిందే జీ.ఓ. అని అన్నారు. అట్లాగే స్వయంగా ముఖ్యమంత్రిగారు శాసన సభలో హామీ ఇచ్చారు. మీరు కూడా మాకు ఈ హౌస్‌లో హామీ ఇవ్వండి. ఈ ప్రభుత్వం ఈ నెలలో ఇంతా ఈ నెలలో ఇంతా, ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి అయ్యేవరకు మొత్తం ఎంత ఇస్తారనేది ప్రత్యేకంగా చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రూ. 1400 కోట్లు అది కూడా 2014-15 సంవత్సరానికి సంబంధించి చెప్పారు. ఇంకా 2015-16వ సంవత్సరానికి సంబంధించి మరియు 2016-17వ సంవత్సరాలవి ఇంకా తేలలేదని అంటున్నారు. అధ్యక్షా, మంత్రిగారు సమాధానం మేము ఆశించిన విధంగా లేదు. విద్యార్థులు రోడ్ల మీద ఉన్నారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులలో ఉన్నారు. ఈ తెలంగాణ ప్రజలు ఆశించింది ఏమిటంటే, మాకు మా బంగారు తెలంగాణ వచ్చిన వెంటనే మా చేతులకి కలం, కంప్యూటర్, ల్యాప్‌టాప్ వస్తుందని, ఇంటర్నెట్ ద్వారా టాప్ స్టడీస్ చేస్తాము అని అనుకున్నారు. అంతేగాకుండా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుండి వస్తుందంటే, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాలేదు. కాలేజీలు మూసేశారు కాబట్టి, గౌరవ మంత్రిగారు ఇచ్చిన జవాబులు అసంతృప్తిగా ఉన్నాయి. కాబట్టి, దాదాపు 14 లక్షల మంది విద్యార్థులకు ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. కాబట్టి, కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

తేది: 06.01.2017

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి ఎక్కడ?

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధిలోకి తీసుకుపోవాలనే విషయంలో దశ, దిశ చూపించారు. మామీద కొన్ని ఆరోపణలు కూడా చేశారు. మీ పొలిటికల్ ఎంట్రీ యూత్ కాంగ్రెస్ నుండి వచ్చిన విషయాన్ని దయచేసి మరచిపోవద్దని తెలియజేస్తున్నాను. అంతో, ఇంతో మీ డిఎన్ఏలో కాంగ్రెస్ ఉంది. అది గుర్తుంచుకోవాలని దయచేసి మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ముస్లింలకి అలాగే ట్రైబల్స్‌కి 12 శాతం రిజర్వేషన్ తీసుకువస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేయడం జరిగింది. నాకున్న అనుభవం ప్రకారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, బిలాల్ నజ్కి, అనిల్ దవే బెంచ్‌ల గురించి నేను చదివాను కాబట్టి, దీని గురించి పూర్తి అవగాహన ఉంది.

హైదరాబాద్‌లో పురాతన ప్రసూతి ఆసుపత్రి హైకోర్టు పక్కన ఉండేది. అప్పుడు హైకోర్టు వాళ్లు మాకు స్థలం అవసరం ఉందని చెప్పారు. లేకుంటే మేము హైకోర్టును మార్చివేస్తాం. దీనితో మేము representatives అందరితో సంప్రదించి, ప్రసూతి ఆసుపత్రిని అక్కడి నుంచి పేట్లబురుజుకు మార్చాం. అక్కడ చాలా పెద్దదిగా ఉంది, బాగా పని చేస్తుంది. కాని అక్కడ ఎంత డిమాండ్ ఉందంటే, ఏ సమయంలోనైనా 700 మంది పేషెంట్లు ఉంటారు. కాని కేవలం 500 బెడ్‌లు మాత్రమే ఉన్నాయి. నా మనవి ఏమనగా, మీరు వెంటనే డబుల్ చేయండి. మరియు రెండో విషయం ఏమంటే, అప్పుడు ప్రభుత్వం

పోలీసుల భూమిని 3 నుంచి 4 ఎకరాలు ఇస్తామని హామీ ఇచ్చింది. కాని పోలీసు వాళ్లు ఇప్పటి వరకు స్థలం ఇవ్వటం లేదు. అది మీ చేతుల్లో ఉంది. మీరు పిలవండి, పోలీసుల "దండా" పోలీసులకే పెట్టండి. హోంమంత్రి గారు కూడ ఇక్కడే ఉన్నారు. ఒకవేళ మీరు వారిని పిలిపించి వెంటనే ఆ 3 ఎకరాల భూమిని, ఈ పేట్ల బురుజు సెంటర్‌కు ఇప్పిస్తే, అక్కడ ప్రజలను examine చేయడానికి out-patient center ఏర్పాటు కావచ్చు. పార్కింగ్ కోసం స్థలం ఏర్పడవచ్చు. ఎవరైతే అటెండెంట్స్ వస్తారో... ఇది important ఉంది. సాహబ్! ఒకవేళ నన్ను కూర్చోమంటే కూర్చుంటాను. నేను ఎలాంటి ఆరోపణలు చేయడం లేదు. సీఎం గారు చెప్పినట్లే నేను కేవలం suggestions ఇస్తున్నాను. ఎలాంటి ఆరోపణలు చేయడం లేదు. సాహబ్! మీ ద్వారా ఒక చిట్టచివరి ఒక మాట చెప్పాలనుకుంటున్నాను. హైదరాబాద్‌లో మూడు పెద్దాసుపత్రులు ఉన్నాయి. నీలోఫర్ ఉంది. సుల్తాన్ బజార్ కోఠి వద్ద ఆసుపత్రి ఉంది. 165–200 బెడ్‌లు ఉన్నాయి. World Health Organization సూచనల మేరకు ప్రతి రోజు 9,000 డెలివరీలు జరగాల్సి ఉంది. కాని ఇక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని కారణంగా, ప్రతి ఒక్కరు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. మా యొక్క 90% సోదరీమణులు, మా యొక్క కూతుళ్లు ప్రైవేటులలో వెళ్తున్నారు. వాళ్లు ప్రభుత్వ దవాఖానాలకు రావాలని, మేము కోరుకుంటున్నాం. మీరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలను కల్పించండి, మరియు అక్కడ బెడ్‌ల కెపాసిటీని పెంచండి.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన విషయాల మీద చర్చ జరుగుతుంటే పెద్దల సభలో ఒక్క హోంమినిస్టర్ తప్ప మిగతా మంత్రులు లేరు. కొంతమంది మంత్రులు 'ఎ' గ్రూపులో మరికొంతమంది 'బి' గ్రూపులో ఉంటారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఇప్పుడే వస్తున్నారు. వారికి దళితుల మీద ప్రేమ ఎంత ఉందో ఇక్కడే తెలుస్తుంది.

ఈరోజు ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో అనేక పథకాల గురించి చాలా వివరంగా చెప్పారు. ఈరోజు మన రాష్ట్ర జనాభాలో ఎస్సీలు 16%, ఎస్టీలు దాదాపు 10% ఉన్నారు. అంటే ఎస్సీ, ఎస్టీలను కలుపుకుంటే మొత్తం 26% ఉన్నారు. వారి అభివృద్ధి గురించి ఈరోజు సభలో మనం చర్చించుకుంటున్నాము. ఇది చాలా ముఖ్యమన అంశం అధ్యక్షా. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని మాట్లాడకుండా, గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు గాని, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులుగాని వాస్తవంగా గ్రామాలకు, దళితులకు చేరడం లేదని చట్టసభల్లో మనం మాట్లాడుకుంటున్నాము. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతున్నది, వారికి కేటాయించిన డబ్బు వారికి చేరడంలేదు, ఆ నిధులు

డైవర్ట్ అవుతున్నాయి అంటున్నారు. అది వాస్తవం కూడా. ఒక తండాకి రోడ్డు అని నిధులు మంజూరు చేస్తే, అది మరెక్కడికో పోతుంది. వచ్చే సంవత్సరం మేము ఖచ్చితంగా వస్తాము, పకడ్బందీగా ఖర్చు చేస్తాము, ఫండ్స్ డైవర్ట్ కాకుండా చూస్తామని ప్రభుత్వాలు చెబుతూనే ఉన్నాయి.

ఈ పరిస్థితిని గమనించే 2013లో మా కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా, భారతదేశంలో ఎక్కడాలేని విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి అప్పుడు మేము రూల్స్‌ను తయారు చేయలేకపోయాము గాని, చట్టం యొక్క ముఖ్యోద్దేశం ఏమిటంటే నిధులు కేంద్రం ఇచ్చినా, రాష్ట్రం ఇచ్చినా అవి వారి సంక్షేమం కొరకే ఖర్చు కావాలి, దళితులు అభివృద్ధి కావాలి, నిధులు ఏవిధంగానూ డైవర్షన్ కాకూడదు. ఒకవేళ ఈ డబ్బు డైవర్ట్ అయిపోతే వచ్చే సంవత్సరంలో ఈ డబ్బుని కలపాలి. అంటే క్యారీఫార్వర్డ్ చేయాలి. ఇది ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూటికి నూరుశాతం నిధులు వెచ్చించి సబ్‌ప్లాన్‌ని పూర్తిస్థాయిలో అమలు చేస్తారని అనుకున్నాం. ఈ సబ్‌ప్లాన్ అపెక్స్ బాడీకి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారుంటారు. మరెందుకు ముఖ్యమంత్రిగారు నిర్లక్ష్యం చేశారో తెలియదు కాని ఆయన అధ్యక్షతన జరగవలసిన అపెక్స్ బాడీ సమావేశాన్ని ఒక్కసారి కూడా నిర్వహించలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ అపెక్స్ బాడీకి ఛైర్మన్‌గా ఉన్నారు కాబట్టి ఖచ్చితంగా ఒక సంకేతం పోతుంది. అధికారుల్లో ఒక భయం ఉంటుంది, కేటాయించిన బడ్జు ఎంతవరకు ఖర్చు అయిందనే విషయాన్ని సీఎం గారు సమీక్ష చేస్తారు. కానీ దురదృష్టవశాత్తు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ సమావేశం జరుపలేదు. దాని వల్ల 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు చెందిన బడ్జెట్ పూర్తిస్థాయిలో ఖర్చుకాకుండా కేవలం రూ.46 శాతం అంటే 50 శాతం లోపలే ఖర్చయింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి రూల్స్ ఫ్రేమ్ అయితే, ఎలాగూ గౌరవ ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉన్నారు కాబట్టి నూటికి నూరు శాతం నిధులు ఖర్చు చేస్తారని అనుకున్నాం.

టిఆర్ఎస్ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారంటే - వచ్చే ఐదేళ్ళలో ఎస్సీ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. 2014-15 సంవత్సరంలో గవర్నర్ గారి ప్రసంగంలో ప్రభుత్వం ఏమి చెప్పిందంటే - ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించి ఒక లక్ష కోట్ల రూపాయలతో ఐదు సంవత్సరాల కార్యాచరణ

ప్రణాళిక రూపొందించామన్నారు. అందులో రూ.50వేల కోట్లు ఎస్సీల అభివృద్ధికి, ఎస్టీల అభివృద్ధికి రూ.20వేల కోట్లు, వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధికి రూ.25వేల కోట్లు, మైనారిటీలకు రూ.5 వేల కోట్ల అవుట్‌లే ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 8.5 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కోసం ఐదు సంవత్సరాలలో ఒక లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి వాళ్లను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అందుకు మనమందరమూ కూడా హర్షించాం. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మంచి కార్యక్రమం చేపట్టారని అనుకున్నాం. కానీ మనము ఇప్పుడు నాలుగవ బడ్జెట్‌కు పోతున్నాం అధ్యక్షా. మనం ఇప్పటికి 40-50 శాతం వరకు కూడా డబ్బులు ఖర్చు పెట్టడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీ ప్రకారం చూస్తే, ఇంకా రూ.30 వేల కోట్లు ఖర్చు కావాలి. కనీసం రూ.25వేల కోట్లన్నా ఖర్చు కావాలి. ఎందుకంటే, ఈ ప్రభుత్వం వచ్చి ఇప్పటికే 32 నెలలు అయిపోయింది. అయితే, రూ.50వేల కోట్లు ఖర్చు పెట్టడానికి ఆ టార్గెట్ రీచ్ కావాలంటే, మనకు ఇప్పటికే రూ.25 వేల కోట్లు ఖర్చు కావాలి. ఇది అంతా మీరు ఎన్నికలలో ఇచ్చిన హామీలే. అవి ఇంతవరకు పూర్తికాలేదు. ప్రస్తుతం సభలో ఆర్థికశాఖా మంత్రిగారు కూడా ఉన్నారు. ఆయన కూడా వెనుకబడిన తరగతులకు సంబంధించిన వారే. ఆయన హాస్టళ్ళలో ఉంటూ, చాలా ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎంతో కష్టపడి చదువుకుని, ఈ స్థాయికి వచ్చిన వ్యక్తి కాబట్టి, ఆయన మీద పూర్తి నమ్మకంతో, విశ్వాసంతో మీరు ఇచ్చిన హామీలకు ఈ రూ.25 వేల కోట్లను అయినా ఖర్చుపెట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా, గిరిజనులకు కూడా రూ.25వేల కోట్లు ఖర్చుపెట్టాలని అనుకున్నారు. కనీసం అందులో రూ.10వేల కోట్ల వరకు ఆ గిరిజనులకు సంబంధించిన డబ్బులను కూడా ఖర్చు చేస్తారని తమ ద్వారా ఆశిస్తున్నాను.

అధ్యక్షా, దళితులకు, ఎస్సీలకు కేవలం డబ్బులు, రోడ్లు వేయడం మాత్రమే కాదు, రాజకీయ రంగంలో కూడా వారు అభివృద్ధి చెందాలి. మీరన్నారు ఎస్సీ, ఎస్టీలకు మార్కెట్ కమిటీ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించామని. ఓ.కే వెరీ గుడ్. చాలా మంచి పని చేసినారు. అలాగే, వారికి రాజకీయంలోనూ, కేబినెట్‌లో కూడా రిజర్వేషన్లు కావాలి. కార్పొరేషన్స్ పదవుల్లో ఇతర డిపార్ట్‌మెంట్లలో కూడా రిజర్వేషన్లు కావాలి. కానీ అక్కడ ఏం ఉంది? మీ ద్వారా గౌరవ ఆర్థిక మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే - ప్రస్తుతం మన తెలంగాణ ప్రభుత్వంలో ఇద్దరు డెప్యూటీ చీఫ్ మినిస్టర్స్, గౌరవ ముఖ్యమంత్రిగారితో కలిపి మొత్తం 18 మంది కేబినెట్ మంత్రులు ఉన్నారు. అయితే తెలంగాణలో 85 శాతం వరకున్న

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారికి ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చారు అధ్యక్షా? 16 శాతం ఉన్న దళితులకు ఒకటే క్యాబినెట్ ర్యాంకున్న మంత్రి పదవి ఇచ్చారు. 9.68 శాతం ఉన్న గిరిజన వర్గానికి ఎన్ని మంత్రి పదువులు ఇచ్చారు? కేవలం ఒకే ఒక మంత్రి పదవి (ట్రైబల్ మినిస్టర్) ఇచ్చారు. 12.69 శాతం ఉన్న మైనారిటీ పాపులేషన్‌కి క్యాబినెట్ హోదా గల ఒకే ఒక డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవిని ఇచ్చారు.

అధ్యక్షా, నేను ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి మాట్లాడుతున్నా ఇలా అంతరాయం కలిగిస్తే ఎలా సార్? నేను తప్పు చెబితే, తప్పు అనండి, మీరు కూర్చోమంటే కూర్చుంటాను. ఒకవేళ ఆ ఫిగర్స్‌లో తప్పు ఉంటే, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీల గురించి చెప్పే సమయంలో మీరు లేస్తే ఎలా అవుతుంది, సాహబ్? నా మనవి ఏమనగా...

అధ్యక్షా, నా ఉద్దేశ్యం ఏమిటంటే, 16 శాతం దళితులు ఉన్న జనాభాకు సంబంధించి ఒక కేబినెట్ మినిస్టర్ పదవిని, 10 శాతం ఎస్సీ ప్రజలకు ఒక మంత్రి పదవిని, 12 శాతం ఉన్న మైనారిటీ జనాభా ఒక మంత్రి పదవిని కేటాయించారు. అలాగే బీసీల జనాభాకు సంబంధించి వాళ్లు 50 శాతం కంటే ఎక్కువ మంది ఉన్నారని ప్రతిరోజూ చెబుతూనే ఉన్నాము. వాళ్లకి సంబంధించి కేబినెట్‌లో కేవలం నాలుగు బెర్తులు మాత్రమే ఉన్నాయి. అంటే, 85 శాతంగా ఉన్న వర్గాల వారికి సంబంధించి కేవలం ఏడుగురు మాత్రమే కేబినెట్ బెర్తులు కలిగిన మంత్రులు ఉన్నారు. మిగిలిన 15 శాతం ఉన్న వర్గాలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రితో సహా 11 మంది మంత్రులు ఉన్నారు. రిజర్వేషన్లు కేబినెట్ పదవుల్లో రావద్దా? మార్కెట్ కమిటీ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు ఈ ప్రభుత్వం ఇచ్చిందని చాలా సంతోషపడినారు. మరి కేబినెట్‌లో ఎందుకు ఇవ్వరు సార్? వారికి హక్కు లేదా? వారు అర్హులు కారా? ఏమీ వీరు జనాభాలో 85% లేరా? వారకి హక్కు లేదా? కేవలం upper cast వారే ప్రభుత్వం నడుపుతారా? ఇతరులు నడపలేరా?

కాబట్టి, దయచేసి ఈ విషయాన్ని సభలో జరిగే చర్చల ద్వారా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి ఈ వర్గాలకు సంబంధించిన కేబినెట్ బెర్తులను కూడా పెంచమని, వారికి న్యాయం చేయమని కోరుతున్నాను.

అలాగే, కార్పొరేషన్ ఛైర్మన్లకు సంబంధించిన లిస్టులో కూడా వారికి అర్హత లేదా అధ్యక్షా? ఎక్కడ పడితే అక్కడ ఓసీలకు ఇస్తున్నారు. మేము ఓసీలకు వ్యతిరేకం కాదు. కానీ, నేననేది ఏమిటంటే, మనం మాటిమాటికి జనాభాలో 85 శాతం ఉన్న వర్గాల

అభివృద్ధి అని అంటునప్పుడు వీళ్లకి ఛైర్మన్ పదవులకు సంబంధించి పొలిటికల్ రిజర్వేషన్ కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, ఎంపిలకు, ఎంఎల్ఎలకు కేంద్ర చట్టం ఉంది కాబట్టి, రిజర్వేషన్ ప్రకారం ఎలాగైనా ఎన్నికై వస్తారు.

అధ్యక్షా, మీరు ఆర్థిక శాఖామంత్రిగారికి చెప్పండి, నేను వారికి రిజర్వేషన్లు ఇచ్చినా సంతోషపడతాను, ఎందుకంటే, ప్రస్తుతం ఇస్తున్నారు, వాటి సంఖ్యను ఇంకా పెంచమని డిమాండ్ చేస్తున్నాను. ఆ 85 శాతం ప్రజలకు సంబంధించి కూడా న్యాయం చేయమని కోరుతున్నాను. మేము ఇచ్చాము, చేశాము అని ఈ ప్రభుత్వం చెబుతోంది. ఎవరో వారింటికి వెళ్ళి ఇవ్వడంలేదు. ఇది ప్రజల డబ్బు, వాళ్ళ హక్కు, వాళ్ళ డిమాండు, వాళ్ళ జనాభాని బట్టి మనం వారికి నిధులు కేటాయించవలసి ఉంది. అది ప్రభుత్వ బాధ్యత. అంతేగానీ మేము రిజర్వేషన్లు చేశామంటే ఎలా? అధ్యక్షా, ఈ అంశాన్ని మీరు సీరియస్‌గా తీసుకుని, ప్రభుత్వంతో చెప్పి, ఆ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

తేది: 06.01.2017

# ఎస్సీ వ్యవసాయదారులకు మూడు ఎకరాల భూమి ఏమైంది?

ఎస్సీ వ్యవసాయదారులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని అన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 12 లక్షల వరకు ఎస్సీ కుటుంబాల ప్రజలు ఉన్నారని అన్నారు. కేవలం 3 లక్షల మందికే అప్పటి ప్రభుత్వాలు భూములు ఇచ్చాయి కానీ, మిగిలిన వారికి ఇవ్వలేదని గతంలో మీరు అన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ సర్వేలో ఆ విషయం తేలింది కాబట్టి, వారికి కూడా భూములు ఇచ్చే ప్రయత్నాలు చేయమని కోరుతున్నాను. ఒక్కోసారి స్టేట్‌మెంట్ ఏమి వస్తుంది అంటే, భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి కాబట్టి, ఆ భూములను కొనే పరిస్థితులలో ప్రభుత్వం లేదని అంటున్నారు. కాబట్టి, ఈ రోజున స్పెసిఫిక్‌గా సభకు ఒక మాట చెప్పండి, అసలు ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమేరకు భూములను కొనుగోలు చేసింది? ఇంకా దాదాపు ఆరు లక్షల కుటుంబాలకు భూములు లేవని ఈ ప్రభుత్వమే చెప్పింది. కాబట్టి, ఈ ఆరు లక్షల కుటుంబాల ప్రజలకు భూములను ఎప్పటిలోగా కొనుగోలు చేస్తారు? ఆర్థిక మంత్రిగారు ఉన్నారు కాబట్టి, మీరే రాబోయే బడ్జెట్‌లోనైనా దీనికి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టి అయినా భూములను కొనుగోలు చేస్తామని గతంలో అన్నారు. కావున, దానికి సంబంధించి కూడా జవాబు చెప్పవలసిన అవసరం ఉందని తమ ద్వారా గౌరవ ఆర్థికశాకామంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటివరకు ప్రభుత్వ భూములు కాకుండా, ప్రైవేటు వ్యక్తుల నుండి ఎన్ని ఎకరాల భూములను కొనుగోలు చేశారు, ఎంత భూమినైనా ఓపెన్ మార్కెట్లో కొని ఇస్తామని అన్నారు. అటువంటివి ఎన్ని ఎకరాలను మీరు ప్రైవేటు వ్యక్తుల నుంచి కొనుగోలు చేశారు? దానికి బడ్జెట్ ఎంత ఖర్చయిందో కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను విమర్శలు చేయడం లేదు, జరుగుతున్న వాస్తవాలను మాత్రమే చెపుతున్నాను. ఈ బడ్జెట్‌లో దాదాపు 60,000 దళిత కుటుంబాలకు సంబంధించిన విద్యావంతులైన యువకులకు దాదాపు రూ. 1 లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు సబ్సిడీ కానీ, లేదా వారికి బ్యాంకు ద్వారా ఋణాలు ఇస్తామని అన్నారు. కానీ, అధ్యక్షా, ఇప్పటికే దాదాపు 4వేల మందికి గుర్తింపు వచ్చింది. ఇప్పుడే మా కామారెడ్డి జిల్లా నుంచి ఒక ఫోన్ వచ్చింది. అన్నా, నిజామాబాద్ జిల్లా కోటా నుంచి 2,400 మంది యువకులకు బ్యాంకు ద్వారా ఋణాలు రూ. 1 లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు డబ్బులు వచ్చాయని అన్నారు. కానీ 1 లక్ష – 3 లక్షల సబ్సిడీ ఇచ్చే దానిలో కేవలం 600 మంది యువకులకు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. వాళ్ళంతా బయట నుంచి డబ్బులు తీసుకొచ్చి మార్జిన్ మనీ క్రింద ఆ బ్యాంకులో డిపాజిట్ చేసేసుకున్నారు. అది మళ్ళీ వాళ్ల మీద భారం పడుతోంది. ఎందుకంటే, వాళ్ళు ఎక్కడో వడ్డీలకు లోన్లు తెచ్చుకుని డిపాజిట్ చేశారు. ప్రభుత్వం నుండి డబ్బులు వస్తే అప్పు తీరుస్తామని చెప్పి వాళ్లు బయట నుంచి డబ్బులు తెచ్చుకున్నారు.

కేవలం ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే దాదాపు 600 మందికి డబ్బులు ఇస్తే ఇంక 1800 మంది క్యూలో ఉన్నారు. నా వంతు ఎప్పుడొస్తుందని క్యూలో నిలబడి ఉన్నారు. వరుసలో నిలబడి ఉన్నారు. నాకెప్పుడు రుణం దొరుకుతుంది? ఎప్పుడు నేను ఇండస్ట్రియలిస్ట్ అవుతాను?

అధ్యక్షా, కేవలం మన ఈ యువకులకే కాకుండా, పరిశ్రమల రంగంలోను, విద్యారంగంలోను, రాజకీయ రంగంలోను, కేబినెట్‌లోను అన్ని రంగాలలో ఈ ప్రజలకు సంబంధించిన వాటాలను దశల వారీగా తీసుకువస్తే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రకంగా చేస్తే వెనుకబడిన తరగతుల వారు కూడా ముందుకు వస్తారని ఆశిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడింది కాబట్టి, నవతెలంగాణ ఉంది, చాలా మంది ఆశతో ఉన్నారు.

చాలామంది బంగారు భవిష్యత్తు కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎంతోమంది చదువుకున్న దళిత యువకులు ఉన్నారు. ఇప్పటికే చాలా మంది తమకు కొలువులు రాలేదని బాధలుపడుతున్నారు. వారందరికీ ఈ ప్రభుత్వం తగిన విధంగా వారి ఆశలను నెరవేరుస్తుందని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా కేజీ టు పీజీ అంటున్న స్కీములో కూడా ఈ 85 శాతం మంది ప్రజలు ఎక్కువగా ఉన్నారు. వారికే ఎక్కువ అవసరాలున్నాయి. ఎందుకంటే,

విశ్వవిద్యాలయాలలో కానీ, హాస్టల్స్‌లో కానీ చదువుకునే పిల్లలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారే ఉంటారు. మీ ఎన్నికల వాగ్దానంలో ఈ కేజీ టు పీజీ కూడా ఉంది కాబట్టి, దీనిని కూడా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మన దగ్గర తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటగా శ్రీ రాజీవ్‌శర్మగారు చీఫ్ సెక్రటరీ అయినారు. ఆయన చాలా బాగా చేశారని ప్రభుత్వం కితాబు ఇచ్చింది. అందులో మాకు ఎవరికీ ఏమీ అభ్యంతరం లేదు. బాగా చేస్తే, బాగా చేసినట్లే. కానీ, అధ్యక్షా, ఆయన రిటైరైన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ పార్టీకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు స్వయంగా అటెండ్ అయి అక్కడికక్కడే ఆయనను గవర్నమెంట్ చీఫ్ అడ్వైజర్‌గా ప్రకటిస్తూ పదవిని ఇవ్వడం జరిగింది. ఓ.కే. సంతోషం.

అదేవిధంగా అధ్యక్షా, ఆ తరువాత చీఫ్ సెక్రటరీగా వచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ ప్రదీప్ చంద్రగారు ఎస్సీ అవడం వలన ఆయనకు ఎటువంటి గౌరవం దక్కలేదు. మీరు ఎస్సీలను అవమానిస్తున్నారు. మీరు దళితులను అవమాన పరుస్తున్నారు. మీరు దళితులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అందుకే నేను ఏ కులాల పేర్లు తీసుకురావడం లేదు. మీరు upper caste వాళ్లు, దళితులను చిన్నచూపుతో చూస్తున్నారా? మీరు దళితులను అవమాన పరుస్తున్నారా? ట్రైబల్స్‌ను అవమాన పరుస్తున్నారా? నేను మాట్లాడేదప్పుడు వీళ్లు మధ్యలో ఎందుకు మాట్లాడుతారు. సాహబ్?

అధ్యక్షా, యావత్ తెలంగాణ రాష్ట్రం, యావత్ భారతదేశం అంతా టీవీలలో చూసింది. చీఫ్ సెక్రటరీ శ్రీ ప్రదీప్‌చంద్ర, ఐఏఎస్ డిసెంబర్ 31నాడు రిటైర్ అయినారు. ఆయన కూడా మచ్చలేని వ్యక్తి. చీఫ్ సెక్రటరీ వరకు సాగిన పయనంలో ఎక్కడా ఒక్క చిన్న మచ్చ కూడా లేదు. అటువంటి అధికారి మంచి కుటుంబం నుంచి వచ్చారు. అటువంటి వారికి పదవీ విరమణకు ఒక నెల ముందు మాత్రమే చీఫ్ సెక్రటరీ పదవిని ఇచ్చారు. ఆయన సర్వీసు ఎక్స్‌టెన్షన్‌కు మీరు కేంద్రానికి కూడా లేఖను వ్రాశారు. సార్, ఒక అప్పర్‌కాస్ట్ చీఫ్ సెక్రటరీకి మూడుసార్లు ఎక్స్‌టెన్షన్ వస్తుంది. ఒక దళిత అధికారికి మాత్రం ఎక్స్‌టెన్షన్ ఎందుకు రాదు సార్? సరే, రాలేదు. ఎందుకు ఇవ్వలేదు? అంటే, మీకు ఉద్దేశ్యం లేకుండే. ఒక దళిత ఐఏఎస్ అధికారికి రిజర్వేషన్ ఇవ్వాలని, ఆ అధికారికి రిటైర్‌మెంట్ అయిపోయిన తరువాత, ఆయనకు ఫేర్‌వెల్ పార్టీ జరిగితే, ఎవరూ రాలేదు. మరి రాజీవ్‌శర్మ గారు పదవీ విరమణ చెందితే, ఆయన ఫేర్‌వెల్ పార్టీకి స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు

అటెండ్ అవుతారు, అప్పర్‌కాస్ట్ వాళ్లు పదవి పూర్తి చేసుకుంటే పెద్ద జల్సా అవుతుంది. ఆయనకు అప్పటికప్పుడు పదవులను డిక్లేర్ చేస్తారు. మరి ఇప్పుడు దళిత వర్గానికి చెందిన ఒక ఐఏఎస్ ఆఫీసర్ పదవి విరమణ చేస్తే ఎందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఫేర్‌వెల్ పార్టీకి అటెండ్ అయి ఆయనకు ఒక పోస్ట్ కూడా ఇవ్వలేదు?

అధ్యక్షా, గౌరవ మంత్రిగారు పెద్దాయన. ఆయన మా మీద కోపం వ్యక్తం చేయొచ్చు.

హోంమంత్రి గారికి పూర్తిగా హక్కు ఉంది. ఒకవేళ మేము ఎక్కడైనా తప్పుగా మాట్లాడితే, మీరు మమ్మల్ని సరిచేయండి. మేము మీకు రెస్పెక్ట్ ఇస్తాము. మీరు వయస్సులో కూడా పెద్దగా ఉన్నారు. అనుభవంలో కూడ మీరు ఎక్కువగా ఉన్నారు. మీరు మాకు మార్గం చూపెట్టండి. ఒకవేళ మేము ఎక్కడైనా తప్పుగా మాట్లాడితే ఇందుకు మేము... కాని నేను చెబుతున్నాను ఎందుకంటే, ఇదొక సబ్జెక్ట్. ఇతను ప్రదీప్ చంద్ర, ఐఏఎస్ ఆఫీసర్, దళితుడు. చీఫ్ సెక్రటరీగా ఉన్న దళితుడు. ఒక upper caste వ్యక్తికి మీరు ఎలా ఇవ్వగలరు. ఈ దళితునికి ఎందుకు మీరు extension ఇవ్వరు? ఎందుకు, ఇతని farewell party లో సీఎం గారు వెళ్లరు? ఎందుకు వారి కోసం alternative post declare చేయలేదు? వారిని ఎలా ఇస్తారు? వీరిని ఎలా ఇవ్వరు? అందుకోసమే మేము చెబుతున్నది ఏమంటే, ఈ ప్రభుత్వం దళితులకు శత్రు ప్రభుత్వం. దళితులను చిన్నచూపు చూస్తున్నారు కాబట్టే నేను మీతో మనవి చేస్తున్నాను. మేము సబ్జెక్టును డీవియేట్ చేసి మాట్లాడడం లేదు. మేము ఏమీ చేయడం లేదు. ఆయన ఒక దళిత చీఫ్ సెక్రటరీ కాబట్టి, మాట్లాడుతున్నాము, లేకపోతే అది కూడా మాట్లాడకపోయే వాళ్లం.

తేది: 06.01.2017

# తండాలను గ్రామపంచాయతీలుగా చేయండి

అలాగే, అధ్యక్షా, తండాలను అప్‌గ్రేడ్ చేస్తామని గౌరవ మంత్రిగారు అన్నారు. బహుశా ఆర్థికశాఖామంత్రిగారు ఇప్పటి నుంచి ఆ నోటిఫికేషన్లు ఇస్తేనే, ఆ టైం వచ్చే వరకు పూర్తి అవుతుంది. లేకపోతే, ఆ సమయం పూర్తికాగానే మళ్లీ ఎలక్షన్లు వచ్చేస్తాయి. మళ్లీ ఐదు సంవత్సరాల వరకు చేయడానికి లేదు. ఏదైనా గ్రామ పంచాయతీలను రిప్రెజెంటేషన్ చేయాలనుకున్నప్పుడు కానీ, తాండాలకు సర్పంచులను ఎంపిక చేసేటప్పుడు గానీ, ఇప్పుడే ప్రభుత్వం కనుక వాటిని బైఫర్‌కేషన్ చేస్తే బాగుంటుంది. వాటికి సంబంధించి నోటిఫికేషన్లు కూడా ఇచ్చేయండి. ఈరోజున మనం క్రొత్త జిల్లాలను ఏర్పాటు చేసినప్పుడు క్రొత్త జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్మన్, మండల ప్రెసిడెంట్, ఎంపిటిసిలను పదవీ కాలాలు పూర్తయ్యే వరకు మీరు ఇక్కడే ఉండండి అని అన్నారు. అలాగే, ఈ తండాలలో కూడా పదవీ కాలం పూర్తయ్యే వరకు సర్పంచులుగా ఉంటారు. పదవీ కాలం పూర్తయ్యాక, ఈ గ్రామ పంచాయతీ బైఫర్‌కేట్ అయ్యి, ఈ తాండాగా ఈ జనాభాను బట్టి, ఈ గ్రామపంచాయతీ ఈ రోజునుంచి వస్తుందని చెప్పి డైరెక్ట్‌గా చెప్పండి. ఎలాగైతే క్రొత్త జిల్లాలు, క్రొత్త మండలాలు, క్రొత్త రెవెన్యూ డివిజన్ అయ్యాయో ఈ గ్రామ పంచాయతీలలోకూడా తక్షణమే ఒక నోటిఫికేషన్ ఇచ్చి, వారి పీరియడ్ పూర్తయ్యే లోపల చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

తేది: 06.01.2017

# చట్టం ప్రకారం మీ కమిటీలు వేయాలి - కమిటీలకు చట్టబద్ధత అవసరం

అలాగే, ఎస్టీలకు సంబంధించి 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెల్లప్ప కమిటీని వేశారు. ఈ కమిటీ ఒక కాన్స్టిట్యూషనల్ / లీగల్ కమిటీ కాదు. అది ఒక ఎంక్వైరీ కమిటీ. 1953 చట్టం ప్రకారంగా వేసిన కమిటీ అది. దానికి బదులు ఒక కమీషన్ వేసి ఉంటే, వాళ్ళు అధ్యయనం చేసి ఉంటే, ఈ రాష్ట్రం మరింత ముందుకు వెళ్ళే అవకాశం ఉండేది. చెల్లప్ప కమిటీ కానీ, సుధీర్ కమిటీ కాని, వీరిద్దరు కూడా దంతాలు లేని పులిగా ఉన్నారు. ఎందుకంటే, ఒకవేళ మీరు ఏదైనా కమీషన్ వేస్తే, ఒకవేళ constitutional కమిషన్ వేస్తే, జ్యుడీషియల్ కమిషన్ వేస్తే అయితే, బహుశ వారికి వారి శాతం తీయడంలో, ఆ రిపోర్టు తయారు చేయడం సులభతరం అయ్యేది. రెండున్నరేళ్లు గడిచిపోయింది. మనం 31వ, 32వ నెలలో వచ్చేశాం. కానీ ట్రైబల్స్‌ను ఎలా ఇస్తాం? సెంట్రల్ యాక్ట్ ద్వారా ఎలా అమెండ్‌మెంట్స్ చేస్తాం? ఇందులో కూడ మీరు దృష్టి సారించి 12% ట్రైబల్ రిజర్వేషన్ మరియు వారి అభివృద్ధి విషయంలో, దీనిని ఏమైనా చేయండి. సాహబ్! ఇప్పుడే మనవాళ్లు చెప్పారు, హైదరాబాద్ నగరంలో బంజారా భవనాన్ని నిర్మిద్దాం, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మిద్దాం. అక్కడ స్టడీసర్కిల్ ఉండవచ్చు, బంజారాది కూడ ఉంది. ట్రైబల్‌ది కూడా ఉంది. దీంట్లో అర్థమేమి? ఇది short discussion ఉంది భాయి!

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులను కోరేదేమిటంటే, నేను మాట్లాడుతున్నప్పుడు దయచేసి డిస్టర్బ్ చేయవద్దనండి, నాకు ఆ ఫ్లో పోతుంది. దయచేసి రన్నింగ్ కామెంట్రీ వద్దు. 'బంజారా భవన్'కి 2014లో బంజారాహిల్స్‌లో పునాది రాయి వేశారు. అది చాలా

మంచి ప్రోగ్రాం. ఆ కాన్సెప్ట్ కానీ, ఆ ఐడియా కానీ చాలా మంచిది. అది చాలా బాగుంది. అందులో ఐఏఎస్ కోచింగు కానీ, ఐపిఎస్ కోచింగు కానీ, లేకుంటే ఏ కోచింగ్ సెంటర్ అయినా, హాస్టల్‌తో సహా అన్ని సౌకర్యాలు, సదుపాయాలు, అక్కడే కంప్యూటర్ సెంటర్, గ్రంథాలయం, ఏది కావాలంటే, అది అక్కడే ఆ సౌకర్యాలను చదువుకునే విద్యార్థులను కల్పిస్తే తండాల నుంచి, రిమోట్ ఏరియాల నుంచి వచ్చిన విద్యార్థులకు మంచి అవకాశం ఉంటుంది. కానీ, ఆ కార్యక్రమం మాత్రం కోర్టు స్టేతో అక్కడే ఆగిపోయింది.

రెండేళ్లు గడిచిపోయాయి. వారి యొక్క 2 పుట్టినరోజులు అయిపోయాయి. మేము రెండు పుట్టిన రోజులకు రెండు కేకులను కూడా కోసేశాము. కానీ, ఆ కార్యక్రమం మాత్రం ఇంకా పూర్తికాలేదు.

అలాగే, బాబూ జగ్జీవన్‌రామ్ పేరు మీద కూడా ఒక కార్యక్రమాన్ని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కడతామని అన్నారు. అది కూడా స్టే ఉంది. ఆ భవనం కూడా ఇంకా రెండు సంవత్సరాలైనా పూర్తి కాలేదు. ఈ బిల్డింగ్ కోసం కూడ వారు కేక్ కట్ చేశారు.

Operation success, patiend died అన్నట్లుగా ఉంది. ఇలా కాకూడదు. మేము ఇది చెబుతున్నామంటే, ఆపరేషన్ సక్సెస్ కావాలి. మరియు రోగి కూడ బతకాలి. ఈ భవనం కూడా నిర్మించబడాలి. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో మన పేదపిల్లలు చదవాలి. అక్కడ దళితుల పిల్లలు చదవాలి. అక్కడ ఆదివాసుల పిల్లలు చదవాలి. మరియు అందరు ముందుకు సాగాలి. మాది ఇదే కోరిక.

క్రిస్టియన్లకు సంబంధించి కూడా చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు కాబట్టి ఫైనల్ కన్‌క్లూజన్‌లో కొన్ని విషయాలు ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను.

ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్‌కి నిబంధనలు ఏర్పాటు చేసి ఈ సెషన్‌లోగాని లేదా ఈ ఆర్థిక సంవత్సరంలోగానీ ఆ బిల్లుని తీసుకువచ్చి పకడ్బందీగా అమలుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి సంబంధించిన క్రెడిట్ ప్రభుత్వమే తీసుకోనివ్వండి.

ప్రతి జిల్లాలో ఒక స్టడీసర్కిల్ ఏర్పాటుచేసి దాని ద్వారా విద్యార్థులకి ఉచితంగా పోటీపరీక్షలకు అవసరమైన ప్రత్యేక కోచింగ్‌ను ఉచితంగా అందిస్తామని ప్రభుత్వం గతంలో చెప్పడం జరిగింది. స్టడీసర్కిల్స్ పెంచారు, కాదనడంలేదు. ఒకే కాంపౌండ్‌లో హాస్టల్,

టీచింగ్, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ లాంటి అన్ని సౌకర్యాలు ఉండాలనేటువంటి ఆలోచన ఏదైతే ఉందో దానిని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఆర్థికమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. వారూ కష్టపడి హాస్టళ్లలో ఉండి వచ్చిన వ్యక్తి కాబట్టి నేను చెప్పిన దాని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడమే కాకుండా, హాస్టళ్లు ఏర్పాటుచేసి, సన్నబియ్యం ఇచ్చామనేది కాకుండా, కేబినెట్‌లో, కార్పొరేషన్లలో, పరిశ్రమలలో ఇతర అన్ని రంగాలలో దళితులకు 85 శాతం న్యాయం చేయాలని మీ ద్వారా కోరుకుంటూ...

అధ్యక్షా, ఆర్థికశాఖా మంత్రిగారు చేసిన వాగ్దానాన్ని అమలుచేయాలని ఆశిస్తున్నాను. 2016-17 సంవత్సరంలో మిగిలిపోయిన నిధులుంటే, వాటిని క్యారీఫార్వర్డ్ చేస్తారా, చేయరా? ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నామని చెప్పారు. కాబట్టి అదొకటి అస్యూరెన్స్ ఇవ్వండి. అంతకుముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినా అమలు కాలేదు. కాబట్టి మీరైనా అస్యూరెన్స్ ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

తేది: 18.01.2017

# కౌన్సిల్ డిబేట్‌కు ప్రచారం కల్పించాలి

6వ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ముఖ్యమంత్రిగారు ఒకరోజు పెద్ద నోట్ల రద్దు గురించిన లఘు చర్చలో మాత్రమే పాల్గొన్నారు. మైనారిటీ వెల్ఫేర్ గురించిన చర్చలో ముఖ్యమంత్రిగారు పాల్గొంటే సభకు గౌరవం ఉండేది. ఈ సభలో డెప్యూటీ మినిష్టర్, హోంమినిష్టర్ కూడా సభ్యులే. సమయం ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ సభలో కూడా పాల్గొనాలని తమరి ద్వారా కోరుతున్నాను.

తేది: 18.01.2017

# మైనారిటీ సంక్షేమం, రిజర్వేషన్‌పై ప్రభుత్వ నిర్లక్ష్యం

రజ్వీభాయి కంటే ముందు మీదో నా యొక్క ఒక అభ్యర్థన ఏమనగా, మైనారిటీ సంక్షేమంపై డిస్కషన్ చాలాకాలం తర్వాత మీ ద్వారా వచ్చింది. మరియు దాని యొక్క పోర్ట్‌ఫోలియో గౌరవనీయ సీఎం గారి వద్ద ఉంది, ఆయన సమాధానం డిప్యూటీ సీఎం ఇస్తున్నారు. బాగుంది, ఇవ్వవచ్చు. కాని అధికారుల గ్యాలరీలో చాలా మంది అధికారులు ఉన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖలో, ఏమంటే ఈ సీఎం గారి పోర్ట్‌ఫోలియో ఉంది. ఇందుకోసం బాగుండేదేమంటే, కొంతమంది అక్కడ అసెంబ్లీలో ఉండవచ్చు, మరికొంత మంది ఇక్కడ కౌన్సిల్‌లో ఉండవచ్చు. నేను మీతో కోరుకునేదేమంటే, మీరు దీనిని నోట్ చేయండి. మరియు డైరెక్షన్ ఇవ్వండి, ఎందుకంటే ఆఫీసర్లు ఇక్కడ కూడా రావాలి. నేను మీ మంచి కోసం చెబుతున్నాను. మీరు తప్పుగా అర్థం చేసుకోకండి. సగం అక్కడ, సగం ఇక్కడ చేయండి.

చైర్మన్‌గారు మాతోటి సభ్యులు, ఆయన మాట్లో చెప్పారేమంటే, ముస్లింలలోను కూడ కులవర్గాలున్నాయి. ఇస్లాంలో equality ఉంది. అందరూ సమానం. దీనిని మతంలో అనుసరిస్తారు. కాని ఎప్పుడైతే రిజర్వేషన్ల మాట వచ్చిందో, ఎందుకంటే ఈ దేశంలో కొంతమందికి దొరుకుతుండేది, ఎవరైతే వెనకబడిన తరగతుల వారున్నారు. దీంతో దీనిని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు శాతం ముస్లిం రిజర్వేషన్లు కల్పించింది. మా సభ్యులు నిజం చెప్పారు, ఏమంటే, హైకోర్టు జస్టిస్ సుదర్శన్ రెడ్డి యొక్క ఐదు జడ్జీలు చెప్పారు, ఏమంటే, ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. ఎవరైతే వెనుకబడిన ఉన్నారు. socially,

educationally, economically, backward Muslims ఎవరున్నా వారిని మీరు రిజర్వేషన్ ఇవ్వవచ్చు. reservation పేరుతో ఇవ్వలేం. దీనిని ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ మళ్లీ రెండోసారి 5ను 4% చేసింది. ఎందుకంటే, ఇంద్రా సహాని జడ్జిమెంట్‌లో చెప్పిందేమంటే, రిజర్వేషన్లు 50%కు మించి పెరగకూడదు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో 46 శాతం రిజర్వేషన్ ఉండే, ఎస్సీ, ఎస్టీ, బీసీ కలిపి మేము 5% ఇవ్వడంతో 51% అయిపోయింది. అయితే సుదర్శన్ రెడ్డి constitutional బెంచ్ చెప్పిందేమంటే, మీరు ఒక శాతం తగ్గించండి. దీంతో 50%లో వస్తుంది. మరియు backward class లో రావాల్సి ఉంటే, బీసీ కమిషన్ యొక్క సిఫార్సులు తీసుకురండి. మూడోది ఇది ఉందంటే ముస్లింలకు ఇవ్వవచ్చు. కాని socially, educationally, economically, backwardness కావాలి. దీనినే ఆధారంగా చేసుకుని, మేము ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాం. మీకు తెలుసు. ఏమంటే, రాయి పగులగొట్టే వాళ్లు ముస్లింలు ఉన్నారు. పాముల వాళ్లు ముస్లింలు ఉన్నారు. మదారీలు ముస్లింలు ఉన్నారు, చాపలు తయారుచేసే వాళ్లు ముస్లింలు ఉన్నారు. ఖస్సాబ్ ఉన్నారు. హజ్జాం ఉన్నారు. ధోబీ ఉన్నారు. ఈవిధంగా ఎవరైతే వృత్తిపరంగా ముస్లింలు ఉన్నారో, అందులో హిందూ ధోబీ ఉన్నారు. హిందూ నాయీ ఉన్నారు. ముస్లిం నాయీ ఉన్నారు. ఖస్సాబ్ లో హిందూ భాయి ఉన్నారు. ముస్లిం భాయి ఉన్నారు. అయితే ఈ విధంగా సుప్రీంకోర్టులో కూడ మీకు తెలుసు, మా సభ్యులు అడ్వకేట్లు కూడున్నారు. అయితే అప్పుడు సుప్రీంకోర్టులో ఈ వాదన జరిగింది. అయితే వాదన ధోబీ పై నడిచింది. అయితే ఇరువురు ధోబీలు ఉన్నారు. ఒకే ఘాట్ వద్ద బట్టలు ఉతుకుతున్నారు. వారి పిల్లలు కూడ ఒకేచోట పాఠశాలల్లో చదువుతున్నారు. కేవలం prayers సమయంలో ముస్లింలు మస్జిద్‌కు వెళ్తున్నారు. హిందువులు పూజకోసం మందిరానికి వెళ్తున్నారు. మిగతా సమయంలో వారి మొత్తం వంశానికి ఒకే ధోబీఘాట్ ఉంది. ఒకటే స్కూల్ ఉంది, ఒకే కమ్యూనిటీ ఉంది. ఒకే బస్తీలో ఉంటారు. అయితే, వారిలో ఎందుకు ఓసీ మరియు బీసీ పేరుతో విభేదాలు సృష్టించబడ తాయి? ఇదే దీనినే ఆధారంగా చేసుకుని సుప్రీంకోర్టు జస్టిస్ అనిల్ ధావే యొక్క ఏడు జడ్జిల జడ్జిమెంట్‌పై ఇది చెప్పారంటే ముస్లింలకు కూడా ఏదైతే socially backwardness లో రిజర్వేషన్లు కొనసాగించండి. దీని ఆధారంగానే ఇదవుతుంది. కాని మా వద్ద ఇస్లాంలో సమానత్వం ఉంది. equality ఉంది.

రాంచందర్‌రావు గారు చెప్పారు. మతం, మతం, మతం పేరు మీద చెబుతున్నారు. నేను ఇది చేయించాలనుకుంటున్నాను. ఏమంటే గుజరాత్‌లో బీజెపి ప్రభుత్వం ఉంది. అక్కడ ఇటీవల పటేళ్లకు 10% రిజర్వేషన్ కోసం సిఫారసు చేశారు. ఆ తర్వాత రాజస్థాన్‌లో

మీ ప్రభుత్వమే, కేంద్రంలో మీరు ఉన్నారు. రాష్ట్రంలోనూ మీరే ఉన్నారు. అక్కడ 10% జాట్‌ల కోసం మీరు రిజర్వేషన్లు కల్పించారు. రాజస్థాన్‌లో మీ ప్రభుత్వమే ఉంది. రాష్ట్రంలోనూ మరియు కేంద్రంలోనూ మీ ప్రభుత్వమే ఉంది. అక్కడ గుజ్జర్ల కోసం మీరు 10% రిజర్వేషన్ల విషయమై మాట్లాడారు. అయితే అక్కడ దేని ఆధారంగా రిజర్వేషన్లు కల్పించేందుకు మాట్లాడారు? ఏ రాష్ట్రాలలోనైతే మీ ప్రభుత్వాలు ఉన్నాయో, అక్కడ మీరు అన్ని చోట్ల 8% మరియు 10% రిజర్వేషన్లు ఇచ్చారు. దీంతోపాటు మీరు ఒక మాట చెప్పారు. ఏమంటే, సుప్రీంకోర్టు కేశవ భారతి కేసులో 10% రిజర్వేషన్ల మాట చెప్పారు. మండల్ కమిషన్ కూడ చెప్పింది. అది న్యాయపరమైన వివాదంగా ఉంది. కాని ఇక్కడ తెలంగాణ మరియు పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో ఏదైతే రిజర్వేషన్ కొనసాగుతుందో, ఇది మతపరమైనది కాదు. ఇది కేవలం వృత్తిపరంగా ఉంది. ఆ వృత్తిలో కూడా ఏవైతే socially backward ఉన్నాయో, వృత్తిలో కూడ అందరూ లేరు. సామాజికంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, వారికే రిజర్వేషన్లు తెలంగాణలో మరియు పూర్వ ఆంధ్రప్రదేశ్‌లలో ఇవ్వడం జరుగుతుంది.

మన respected colleague ఫారూఖ్ గారి గురించి ఈ విషయమై చిరునామా దొరకడంలేదు. ఏమంటే, ఆయన ఉన్నారు, ఏ పార్టీలో? ఎందుకంటే వారు officially and technically అయితే మా పార్టీలో ఉన్నారు. మరియు మేము as an opposition request చేస్తున్నాం. ఇప్పటి వరకైతే మీరు ఏదైతే ruling party request చేస్తున్నారు. ఇప్పటి వరకైతే మీరు ఏదైతే bulletin ఇస్తున్నారో, అందులో అయితే ఫారూఖ్ హుస్సేన్ (కాంగ్రెస్) అని ఉంది. మీ ద్వారా నేను మన డిప్యూటీ సీఎం గారితో కూడా అభ్యర్థిస్తున్నాను. ఏమంటే, కేసీఆర్ గారిని చెప్పి ఇతనిది ఏదైతే renewal ఉందో, దానిని వెంటనే పెంచేయండి.

అధ్యక్షా, అవకాశం ఇస్తే మీకొక అప్పీల్ చేయదలుచుకున్నాను. నేను ప్రస్తావించబోయే అంశాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా అమోదిస్తారని, సహకరిస్తారని ఆశిస్తున్నాను.

నాది మీతో ఒక అప్పీలు ఉంది. ఏమంటే మీరు కౌన్సిల్ తరఫున అందరూ ఎడిటర్లను మీరు మీ తరఫు నుంచి పిలువవచ్చు లేదా ఉత్తరం రాయవచ్చు. వారిని విందుపై invite చేసి, కౌన్సిల్ కోసం కూడ ఒక పేజి పెట్టవచ్చు. ఏవిధంగానైతే అసెంబ్లీ కోసం ఒక పేజి పెట్టారు. మన సభ్యులు ఎంతగా exercise చేసి వస్తే, అంత బాగా డిబేట్ నడుస్తుంది. ప్రజలు బయట మాకు చెబుతున్నారు. ఏమంటే హౌజ్ బాగా నడుస్తుంది.

కౌన్సిల్ డిబేట్ బాగా జరుగుతోంది కానీ పేపర్లలో సరిగా కవరేజి రావడం లేదు. రిజర్వేషన్స్ మీద కౌన్సిల్‌లో జరిగిన డిబేట్ హైకోర్టు, సుప్రీంకోర్టు లెవెల్‌లో ఉందని విన్న

వాళ్ళు అంటున్నారు. ఈ సభలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన సభ్యులున్నారు. ఈ సందర్భంగా నేను మీకు అప్పీల్ చేస్తున్నాను. ప్రతి పార్టీ నుంచి కూడా ఒక్కొక్క సభ్యుడు ఈ విషయం మీద మాట్లాడుతారని అనుకుంటున్నాను. మీ లెవెల్ లెటర్ ద్వారా గానీ పర్సనల్‌గా గానీ అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను, మీడియా కవరేజీ వచ్చేలా ప్రయత్నం చేయాలని అప్పీల్ చేస్తున్నాను. ఈ విషయాన్ని తమరికి వదలిపెడుతున్నాం. కౌన్సిల్ డిబేట్స్ కవరేజికి మీడియా ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని కోరుతున్నాం. నేను చేసిన ఈ ప్రతిపాదనకు హౌస్‌లో ఉన్న సభ్యులంతా అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, వారు తెలంగాణ వచ్చి తరువాత మత కల్లోలాలు జరగలేదని అన్నారు. కానీ కిషన్‌బాగ్‌లో ఇద్దరి మతాల మధ్య ఘర్షణ జరిగినప్పుడు అక్కడ కాల్పులు జరిగాయి. ముగ్గురు చనిపోవడం కూడా జరిగింది. మైనారిటీ సబ్జెక్ట్ గురించి మాట్లాడకుండా ఏదేదో మాట్లాడుతున్నారు. కాబట్టి రికార్డు స్ట్రెయిట్ చేయండి.

హజ్ హౌజ్ పక్కన గల భవనం విషయమై ఇప్పుడే మీరు ఏదైతే ప్రస్తావన చేశారో, ఏమంటే అది పర్మిషన్ లేకుండా నిర్మించబడింది. దీనిని బహుశ మీకు అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు. సమాచారం తర్వాతనే ఆ స్థలం కూడ కొనబడింది. మరియు దాని మీద నిర్మాణం కూడ చేయబడింది. ఏదైతే మున్సిపల్ పర్మిషన్ అవుతాయో, అవి ఒక కోటి రూపాయలు కట్టే, పని ప్రారంభమైంది. ఎందుకంటే ఇందులో ఇదవుతుందంటే, ఒకవేళ వక్ఫ్ బోర్డు పర్మిషన్ లేకుండా భవన నిర్మాణం చేస్తే, మేమే చట్టానికి వ్యతిరేకంగా పని చేసిన వాళ్లవుతాము. చట్టాన్ని పరిరక్షించే వారే, చట్టాన్ని ఎలా బద్దలు చేస్తారు?

ఛైర్మన్ గారు! మొదటైతే, నేను మీకు మరియు ఈ కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. ఏమంటే మీరు మైనారిటీల సంక్షేమం విషయచంలో మాట్లాడటానికి చాలా సమయం ఇచ్చారు. చాలా మందిని మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. మరియు నేను, ఈ కౌన్సిల్ యొక్క గౌరవసభ్యులందరికీ కూడ శుభాభినందనలు తెలియపరుస్తున్నాను. ఏమంటే వారు సమస్యలను అర్థం చేసుకుని మరియు దానిని పరిష్కరించడానికి మంచి సలహాలు ఇచ్చారు. అయితే as a Leader of the Opposition నేను ఆయనకు కూడ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆయన ప్రభుత్వానికి మంచి సలహాలు, suggestions ఇచ్చారు. మరియు అందరు కలసి ఒకే ధ్వనితో చెప్పారేమంటే, భాయి, మైనారిటీల కోసం 12% రిజర్వేషన్లు కావాలి. లేకపోతే, మళ్లీ మైనారిటీల అభివృద్ధి కోసం suggestions ఇచ్చారు. నేను మిమ్మల్ని ప్రశంసిస్తున్నాను. అయితే మీరు నన్ను మరేదో మాట

అనడానికి చెబుతున్నారు. ఇందుచేత నేను రెండో విషయం చెబుతున్నాను. అయితే డిప్యూటీ సీఎం సాహబ్! అసెంబ్లీలో సీఎం గారు ఈరోజు చాలా వరకు మంచి ప్రకటనలు చేశారు. మేము వారిని అభినందిస్తాం. కాని ఇలా కాకూడదు, కేవలం ప్రకటనల వరకు ఉండకూడదు. మేము ఆశిస్తున్నాం. ఏమంటే, కేవలం ప్రకటనలు కాకూడదు, ఏమంటే వారిపై అమలవ్వాలి. ఉదాహరణకు, మేము, ఏదైతే ఈ స్థానంలో కూర్చొని ఉన్నామో, అక్కడే రెండేళ్ల క్రితం గౌరవనీయ సీఎం గారు హామీ ఇచ్చారేమంటే, బడ్జెట్‌లో ఏవైతే తప్పులు జరిగినాయో, ఏదైతే బడ్జెట్ మిగిలిపోయిందో, నేను దానిని carry forward చేస్తాను. ఈ సీఎం గారు ఈ కౌన్సిల్‌లో ఇక్కడే అతను దీనిని ప్రకటించారు. కాని దీనిపై నేటి వరకు అమలు కాలేదు. నేను అర్థం చేసుకుంటున్నాను. ఏమంటే, ఇంకా మీ వద్ద రెండు నెలలు ఉన్నాయి. అయితే మీరు మొత్తం బడ్జెట్‌ను ఖర్చు చేయించండి. లేకపోతే, దీనిని carry forward చేయడానికి, మీరు ఈ హౌజ్‌ను assurance ఇవ్వండి. రెండో విషయం, 12% రిజర్వేషన్లపై నానా మాటలు కూడా మీ ప్రసంగాల్లో, వేర్వేరు సలహాలు కూడ ముందుకు వచ్చాయి. ఎప్పుడో చెప్పారేమంటే, మేము, President of India ద్వారా consent తీసుకుని అమలు చేస్తాం. ఒకసారి చెప్పారేమంటే 12% రిజర్వేషన్లపై ఇక్కడ తీర్మానాలు మంజూరు చేయిద్దాం. ఒకసారి లెసిజ్లేషన్ యొక్క విషయం జరుగుతుంది, అయితే, అప్పుడు నేను మంత్రిగా ఉన్నాను. అయితే 4%, 5% గురించి, నాకు ఈ విషయం గురించి తెలుసు, ఎందుకంటే తీర్మానాలు కావు. దీని కోసం లెజిస్లేషన్ చేయాల్సి ఉంటుంది. మరియు ఇక్కడ మీరు అమలు చేయాల్సి ఉంది. ఇప్పుడు ఉద్యోగాల్లో ఏవైతే, 10వేల మంది పిల్లలు నియామకాలు జరగాల్సి ఉందో, అందులో కూడ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను మీరు direction ఇవ్వాల్సి ఉంది. అందుకేత 12% రిజర్వేషన్లను అమలు చేయండి. ఈ స్టేజ్ తయారుంది. ముందు మీరైతే ప్రారంభించండి, తర్వాత కేంద్రం విషయం చూస్తాం. మొదట మీరు ఆర్డినెన్స్ జారీచేసి మరియు అసెంబ్లీలో బిల్ పాస్ చేసి, మొదట 12%తో ఇవ్వండి. ఏదైతే మీ యొక్క 10-15 వేల vacancies ఏవైతే భర్తీ కావాల్సి ఉందో, అందులో కూడ 12% రావచ్చు. మూడో మాట ఇది ఉంది, ఏమంటే, మీరు చెప్పారేమంటే, సీఎం గారు చెప్పారేమంటే, మా మస్జిద్‌ల ఇమాంలు, మౌజన్లకు వెయ్యి నుంచి పదిహేను వందలు చేశారు. అంటే ఒక మస్జిద్‌కు రెండు వేలు కాకుండా మూడువేలు చేశారు. నేను మీతో, మీ ద్వారా సీఎం గారితో అపీల్ చేస్తున్నాను. ఏమంటే, ఈ డబ్బులు చాలా తక్కువగా ఉన్నాయి. మీరు ఉదార హృదయం కలిగి ఉన్నారు. కోట్లాది రూపాయలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8 వేల రూపాయలు ఒక మస్జిద్‌కు ఇస్తుంది. వీరి విషయమై మేము ఎందుకు

మాట్లాడలేము? అది కూడ భారతదేశం యొక్క భాగమే, అది కూడ నిన్నటి వరకు ఈ భాగమే ఉండే. నేను మళ్లీ మీతో డిమాండ్ చేస్తున్నాను, ఏమంటే మీరు సీఎం గారికి చూపించండి, ఏమంటే ఇక్కడ ఇది మా డిమాండ్లు ఉన్నాయి. ఏమీ, వారి కోసం 8,000 చేయండి. ఇమాం సాహబ్‌కు ఐదువేలు మరియు మౌజన్ సాహబ్‌కు మూడు వేల రూపాయలు ఇవ్వండి. ఏమంటే ఇది తెలియకూడదు, ఏమంటే మేము richest state ఉన్నాము. అవి ఏమీ లేవు, కాని వారు మాకంటే ముందుకు వెళ్లిపోయారు. ఈ feeling రాకూడదు. నేను కోరుకుంటున్నాను. నేను మళ్లీ మీతో ఇదే అపీల్ చేస్తున్నాను. ఏమంటే, మీరు ఇస్లామిక్ సెంటర్ గురించి మాట చెప్పారు. చాలా బాగుంది, మీరు ఎక్కడ భూమి ఇవ్వనున్నారు? ఎందుకంటే క్రిస్టియన్ భవనం గురించి మాట చెప్పారు. అది ఇప్పటి వరకు స్టే మీద ఉంది. బంజారాభవన్ స్టే మీద ఉంది. బాబూ జగ్జీవన్ రామ్ భవన్ యొక్క, అది స్టే మీద ఉంది. ఇది కూడ ఇలాగే కాకూడదు. మీరు మంచి స్థలం కోసం ఏర్పాట్లు చేయండి. ఇది ఒక మంచి ప్రపోజల్ ఉంది, కావాలి. కాని 10 నుండి 12 ఎకరాల భూమి, మళ్లీ ఎక్కడైనా స్టే ఉండకూడదు. ఎందుకంటే వక్ఫ్‌బోర్డు యొక్క స్థలం దానిపై మూడేళ్ల నుంచి ఇప్పటి వరకు కొత్త హజ్‌హౌస్ కోసం భూమి identify చేయలేకపోయారు. అయితే 12 ఎకరాల భూమి కూడ ఎక్కడైనా గాలిలో ఎగిరిపోకూడదు. చూసి అర్థం చేసుకుని స్థలం ఇవ్వండి. నేను ఆశిస్తున్నాను. మీరు ఏవైతే, ప్రకటనలు చేశారో, మీరు వాటిని పూర్తి చేస్తారు.

అధ్యక్షా, నాపేరు తీసుకున్నారు కాబట్టి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అనాడు సభలో పెట్టింది బిసి రిజర్వేషన్ బిల్లు. 2007లో ముఖేష్ గౌడు గారు బిసి మినిస్టర్‌గా ఉన్నా నేనే సభలో ఆ బిల్లును ప్రవేశపెట్టాను. ఈ బుక్ చూస్తే (తన చేతిలో ఉన్న పుస్తకాన్ని చూపిస్తూ) మీకు తెలుస్తుంది. రికార్డు ఉంది. అసెంబ్లీలో ఆనాడు బిల్లు పెట్టింది నేనే. అది మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటుకి సంబంధం లేదు. బిసి కమీషన్ రిపోర్టు ప్రకారం ముస్లిం మైనారిటీలకు బిసి-ఇ రిజర్వేషన్ కల్పించాం. ముస్లిం మైనారిటీలను బిసి కేటగిరిలో చేర్చడం జరిగింది. ఆ విషయమంతా బిసి శాఖ క్రిందకు వస్తుంది, మైనారిటీ శాఖ క్రిందకు రాదు.

తేది: 11.03.2017

# ప్రతి ఒక్కరి హక్కులను కాపాడండి

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఇతర సభ్యులు మాట్లాడినప్పుడు మేము ఓపికగా విన్నాము. ఎందుకంటే గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడినప్పుడు ఏ అంశంపైనైనా మాట్లాడేందుకు అవకాశం ఉన్నట్లుగా మనకు చట్టంలో ఉంది. ఈ విషయాన్ని అందరు గుర్తించాలి. వారు మాట్లాడినప్పుడు మేము విన్నాం, ఒక్కసారి కూడా వారెవరికీ ఇబ్బంది పెట్టలేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో బాయ్‌కాట్, వాకౌట్ చేసే అధికారం ప్రతిపక్షాలకు ఉంది. దానిని ఎవరూ కాదనలేరు. కానీ, గత చరిత్ర చూసుకుంటే అప్పుడు టి.ఆర్.ఎస్. పార్టీకి సంబంధించిన సభ్యులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ఉద్దేశ్యంతో ఇప్పుడున్న ఇదే గవర్నర్ గారి మీద పుస్తకాలు చింపి బెంచ్‌మీద ఎక్కి కొట్టిన సంగతి అందరికీ కూడా తెలుసు, ఆ విషయం మరిచిపోతే ఎలా?

ఛైర్మన్ సాబ్, ఇంతకుముందు కూడా మేము ఎన్నోసార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. సభ్యులు తమ ప్రసంగంలో ప్రస్తావిస్తున్న అంశాలను నోట్ చేసుకోవడానికి ఈరోజు కూడా ఆఫీసర్స్ కేబిన్‌లో ఎవ్వరూ లేరు. మార్నింగ్ నుంచీ ఈ విషయాన్ని నేను అబ్జర్వ్ చేస్తున్నాను. నోట్ చేసుకోవడానికి సంబంధిత అధికారులెవ్వరూ రావడం లేదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఆయా అంశాలను నోట్ చేసుకోవడానికి సీనియర్ ఆఫీసర్లు కాదు కదా కనీసం ఒక చిన్న ఆఫీసర్ కూడా కనిపించడం లేదు. ఈ విషయాన్ని మీరు సీరియస్‌గా తీసుకొని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. సభలో ఉన్న విప్, చీఫ్ విప్‌లు కూడా ప్రయత్నం చేయాలి. ఇది మన గౌరవానికి సంబంధించినది. సభ గౌరవాన్ని కాపాడాలి. నేను మార్నింగ్ నుంచీ అబ్జర్వ్ చేస్తున్నాను, నోట్ చేసుకోవడానికి ఒక్క ఆఫీసర్ కూడా అక్కడ లేరు.

తేది: 15.03.2017

# గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు

అధ్యక్షా, గౌరవ సభ్యులు కర్నె ప్రభాకర్ గారు మాట్లాడుతూ మా పేర్లు ఊటంకించారు. కానీ, గత సంవత్సరం ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ సిద్ధిపేట్, కామారెడ్డిలో డ్రింకింగ్ వాటర్ పరిస్థితి ఎలా ఉన్నదో, అదే పరిస్థితిని రాష్ట్రమంతా ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేయడం జరిగింది. నేను తీసుకువచ్చిన గోదావరి జలాలు రాష్ట్రానికంతా ఒక మాడల్ అని గౌరవ మంత్రివర్యులు శ్రీ కె. తారక రామారావు గారు తెలియజేయడం జరిగింది. దానికంటే ఏమి మాట్లాడినా అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

అధ్యక్షా, తమరి దృష్టికి మరియు సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనవాయితీ ప్రకారం వైండ్ అప్ కంటే ముందు హౌస్‌లో ఉండి, లీడర్ ఆప్ అపోజిషన్ ప్రసంగం ముగిసిన తరువాత సమాధానం ఇస్తే బాగుంటుంది. దయచేసి ఇప్పుడు లంచ్ బ్రేక్ ఇచ్చి ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత చర్చను కొనసాగిస్తే అది ప్రతిపక్షాల వారికి కూడా గౌరవంగా ఉంటుందని, సభ సాంప్రదాయాలను కూడా పాటించినట్లు ఉంటుందని నా మనవి.

అధ్యక్షా, ఆ విషయం నాకు కూడా తెలుసు. ఇది పెద్దల సభ కాబట్టి ఇక్కడ ప్రశాంతంగా ఉంటుంది, మంచి డిబేట్స్ జరుగుతాయి కాబట్టి గతం నుండి కూడా అందరూ ముఖ్యమంత్రులు అలాగే వచ్చేవారు.

అధ్యక్షా, మీ ఆదేశాలను పాటిస్తూ We will respect the Chair. My thanks to the Chair for having given me this opportunity to participate in the

debate on the Motion of Thanks to the Governor's Address delivered on 10th March, 2017. Governor's address for fourth time since formation of the State of Telangana is a routine and repeated words of praising the Government. Let me tell you that the Governor's speech is missing many flagship programmes for Telangana. The people of Telangana are disappointed once agian.

గత వారంలో జరిగిన మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున సంబరాలు జరిపించింది. దానికి నేను అభినందిస్తున్నాను. 2011వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు చేసిన సర్వేలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభాలో 51 శాతం మహిళలు ఉన్నారు, వారికి సమస్యలు కూడా చాలా ఉన్నాయి. ముఖ్యమయిన సమస్యలలో మొదటిది, మన రాష్ట్రంలోని 74 శాతం మహిళలకు నార్మల్ డెలివరీలు కావడం లేదు. డెలివరీల కోసం ఆపరేషన్లు చేసే మొట్టమొదటి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ప్రపంచంలో 82 శాతంతో బ్రెజిల్ దేశం మొదటి స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 48 శాతంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రుల వారు డబ్బుల కొరకు ఆపరేషన్లు చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 15 శాతం ఆపరేషన్లు జరగవలసి ఉండగా, 74 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి. ఇది గ్రామాల నుండి నగరాల వరకు విస్తరిస్తున్నది. నేను చెప్పేదేమంటే గవర్నమెంట్ ఆసుపత్రులలో వసతులను పెంచాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లోని హైకోర్టు ప్రక్కన నిజాం కాలంనుంచి ఉన్న స్త్రీల ప్రసూతి ఆసుపత్రి పాతది అయ్యింది. దాని ప్రక్కన ఉన్న హైకోర్టు వారు తమకు స్థలం సరిపోవడం లేదని, ఆ స్థలం కావాలని ప్రజాప్రతినిధులతో మాట్లాడి తీసుకొని, దాని బదులుగా పెట్లబురుజులో స్థలం ఇస్తే 560 పడక గదుల ఆసుపత్రిని కట్టించడం జరిగింది. దాని పక్కన ఉన్న పిటిఒ (పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్) వారు 3 నుండి 4 ఎకరాలు ఇస్తామని కమిట్ అయ్యారు కానీ, గత 5 సంవత్సరాల నుండి ఆ స్థలం ఇవ్వడంలేదు. ఆ స్థలం ఇస్తే ఇక్కడికి వచ్చిన పేషెంట్లకు సరిపడ గదులు కట్టించి, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. తక్షణమే గౌరవ ముఖ్యమంత్రిగారు పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి ఆ స్థలాన్ని సేకరించి మెడికల్ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించాలని కోరుతున్నాను. అదేవిధంగా కోఠి సుల్తాన్ బజార్‌లో ఉన్న ఆసుపత్రిని 165 పడకల నుండి 500 పడకల సామర్థ్యానికి పెంచాలని కోరుతున్నాను. నీలోఫర్ ఆసుపత్రిలో గల పడకల సామర్థ్యాన్ని పెంచాలని కోరుతున్నాను. గవర్నమెంట్ ఆసుపత్రులలో 40 శాతం సౌకర్యాలు కల్పిస్తున్నారు. దానిని 90 శాతం వరకు పెంచగలిగితే మహిళలకు చాలా తక్కువ ఖర్చుతో డెలివరీలు అవుతాయి మరియు ఆపరేషన్ల సంఖ్య తగ్గుతుందని తెలియజేస్తున్నాను.

2007, 2013వ సంవత్సరాలలో ఎంఎల్‌సీలలో ఒక సీటు ఉంటే ఒక్క మహిళ కూడా కాంగ్రెస్ పార్టీ నుండి లేదు అని హైకమాండ్‌కి చెబితే వారు వెంటనే ఒక మహిళను నామినేటు చేశారు. ఆమె శ్రీమతి ఆకుల లలితగారు. వారి చేతిలో ఉన్న ఐదు ఎంఎల్‌సీ సీట్లలో ఒకటి లేదా రెండు సీట్లు అయినా మహిళలకు ఇస్తే వారి గౌరవమే పెరుగుతుంది. 50 శాతం ఉన్న మహిళలకు వారిచ్చే గౌరవం ఇదేనా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

అదేవిధంగా అసెంబ్లీలో తక్కువగానే మహిళల సీట్లు ఉన్నాయి. కౌన్సిల్‌లో ఒక్కరు కూడా లేరు. కేబినెట్‌లో 18 మంది మంత్రులు ఉన్నారు. వారిలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరు. అసెంబ్లీలో కూడా చాలా తక్కువగానే సీట్లు మహిళలకు కేటాయించారు. 29 రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలలో కూడా తక్కువగా మహిళా మంత్రుల ఉన్నారు. కానీ ఒక్క మహిళామంత్రి కూడా లేని రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను.

ఒక వేలిని మీరు ఎవరికైనా చూపిస్తే, నాలుగు వేళ్లు మీ వైపుకు చూపిస్తాయి. ఇప్పుడే మా సభ్యులొకరు చెప్పారు ఏమంటే ఆకాశం వైపుకు ఉమ్మితే, ఉమ్ము మన మీదనే పడుతుంది. మీరు డిమాండ్ చేసే ముందు స్వయంగా చూడాల్సి ఉంది ఒక్క నెల లేదు, మీకు ఇంకా అవకాశం ఉంది.

వారికి అవకాశం ఉంది కాబట్టి కేబినెట్‌లో ఒక నలుగురికి సీట్లు, కౌన్సిల్‌లోను మహిళలకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా లోకల్ బాడీస్ సీట్లలో 50 శాతం మహిళలు ఉన్నా కూడా సమయానికి డబ్బులు విడుదల కావడం లేదు. దానివల్ల మహిళలు రిజల్ట్ చూపించలేకపోతున్నారు. రాష్ట్రప్రభుత్వం అదనపు నిధులు పంపిణీ చేయడం లేదు. కాబట్టి షెడ్యూల్ 73, 74 ఆధారంగా ఏ అధికారాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందో మహిళలకు అధికారం ఇవ్వాలి. అలాంటి అధికారం మహిళలకు రావడం లేదు. మహిళల సీట్ల కేటాయింపు కోసం గౌరవ సభ్యులందరూ ముఖ్యమంత్రిగారికి ఒక లేఖను సమర్పించాలని నేను కోరుతున్నాను.

తేది: 15.03.2017

# సామాజిక న్యాయం ఎక్కడ?

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకముందు సామాజిక తెలంగాణ రావాలి, సోషల్ ఇంజనీరింగ్ కావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పదేపదే తెలిపారు. ఒక దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కూడా అన్నారు. దానికి సంబంధించిన లేఖ కూడా నా దగ్గర ఉంది. సమగ్ర సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నారన్నారు. మన కేబినెట్‌లో 18 మంది కేబినెట్ మంత్రులు ఉన్నారు. దానిలో 52 శాతం ప్రకారం బీసీలకు ఎన్ని సీట్లు ఇచ్చారు, 4 సీట్లు ఇచ్చారు. (గౌరవనీయులైన ఈటెల రాజేందర్, టి.పద్మారావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జోగురామన్న గార్లు ఉన్నారు.) అదేవిధంగా దళితులు 15 శాతం ఉన్నప్పటికీ, కేబినెట్‌లో ఒక డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మాత్రమే ఉన్నారు. అలాగే మైనారిటీలకు చెందిన ముస్లిం మైనారిటీలకు చెందిన ఒకే ఒక్క సీటులో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమ్మద్ మహమూద్ అలీగారు, అలాగే ట్రైబల్ సీట్ల విషయానికి వస్తే ఒక్క శ్రీ చందూలాల్‌గారు మాత్రమే ఉన్నారు. వారు శ్రీ కె. చంద్రశేఖర్‌రావు, కె. తారక రామారావు, హరీశ్‌రావు, జూపల్లి కృష్ణారావు, నాయిని నర్సింహారెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పి. మహేందర్‌రెడ్డి, జి. జగదీష్ రెడ్డి, ఎ. ఇంద్రకరణ్ రెడ్డి, డా॥ లక్ష్మారెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు గార్లు ఉన్నారు.

కేబినెట్‌లో ఓసీలకు ఎక్కువ బెర్తులు దక్కిన విషయం అందరికీ తెలుసు. కొత్త తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం గురించి గొప్పగా చెప్పారు. ఆ విషయంలో ఏం జరిగిందో ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. మేము చెప్పేవాళ్లమే కాని, ఆత్మపరిశీలన చేసుకోవలసింది ప్రభుత్వమే. కేవలం 15% ఉన్న ఓసీలకు 15 మంత్రిపదవులు దక్కినాయి.

ముఖ్యమంత్రిగారు తల్చుకుంటే మహిళలకుగాని, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు మంత్రిపదవులు దక్కడం తేలిగ్గా జరిగిపోతుంది. రాజ్‌భవన్‌కి ఒక్క లెటర్ పంపిస్తే, గంటలో ప్రమాణస్వీకారం కూడా జరిగిపోతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి చర్చిస్తున్నప్పుడు వారిని కించపరచి మాట్లాడకూడదు.

మొన్న బడ్జెట్‌లో బీసీల కొరకు రూ.5వేల కోట్లు కేటాయించడం జరిగింది. అభినందిస్తున్నాము. 1.49 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు అంటే, 52% బీసీల జనాభాని బట్టి చూస్తే, వారి కొరకు కేటాయించిన బడ్జెట్ కేవలం 3.5శాతమే. ఆ మాత్రానికే విపరీతమైన ప్రచారం జరుగుతున్నది. గత ప్రభుత్వాలు చేసిన దాని గురించి వద్దు.

ఇది ఈ ప్రభుత్వానికి నాలుగవ బడ్జెట్. This is the fourth budget, not a new budget. కేవలం 3.5 శాతం ఇచ్చి, మత్స్యకారులకు చేపలు ఇచ్చినాము, యాదవులకు గొర్రెలు ఇచ్చినాం, ఎరుకలకు పందులు ఇచ్చాం అంటున్నారు. అర్హులైన వారికి ఇవ్వండి. కాదనం. అంటే వారు ఇంకా గొర్రెలు కాసుకుంటూ, బర్రెలు కాసుకుంటూ, ఆవులు కాసేందుకు, చేపలు పట్టేందుకు, మాత్రమే వారిని పరిమితం చేస్తారా? వాళ్లు బాగా చదువుకుని ఐఏఎస్, ఐపిఎస్ కావద్దా?

అధ్యక్షా, నేను అనేది ఏమంటే బీసీలకు చెందినవారు కూడా ఐఏఎస్, ఐపిఎస్ కావాలి, ఐఐటీల్లో చదువుకుని ఇంజనీర్లు కావాలి, పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. బీదవారి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయండి. దానితోపాటు వారిని విద్యావంతులుగా తయారు చేయండి.

ఇకపోతే ఫీ రీఎంబర్స్‌మెంట్. ఈ పథకం వల్ల వేలు, లక్షల మంది పిల్లలు చదువుకోగలుగుతున్నారు. మోస్ట్ బ్యాక్‌వర్డ్ పిల్లలను కూడా గుర్తించి, వారికి చదువులో ప్రోత్సాహం కల్పించి, కోటా ఇవ్వడం జరిగింది. నేను మంచిగా చేయమంటున్నాను. ఇవ్వవద్దని చెప్పడం లేదు. కాని వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దమని కోరుతున్నాను.

బీదవారి కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పెట్టాము. ఒక దళితుడైన రాజయ్యను మంత్రి పదవి నుండి తొలగించారు. కరప్షన్ ఆరోపణతో దళితుడిని కించపరచింది ఎవరు?

దళితులకు మూడు ఎకరాల భూమి విషయానికొ వస్తే, ప్రభుత్వమే ఒప్పుకుంది కేవలం 3,671 కుటుంబాలకు మాత్రమే ఇవ్వగలిగామని. టార్గెటేమో ఆరు లక్షలు

పెట్టుకున్నారు. బీసీల కొరకు ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ పెట్టండి. మోస్ట్ బ్యాక్‌వర్డ్ వర్గాల కొరకు కార్పొరేషన్ పెట్టినట్లే, వారి కోసం సబ్‌ప్లాన్ పెట్టండి. ఖర్చుకాని డబ్బుని క్యారీఫార్‌వర్డ్ చెయ్యండి. అసలు ఖర్చుకాకపోవడమే పెద్ద నేరంగా పెట్టి, అందుకు బాధ్యులను శిక్షించండి.

ఇక విద్యుత్ విషయానికి వస్తే గవర్నర్‌గారి ప్రసంగంలోనూ, ఇక్కడ మాట్లాడిన సభ్యులందరూ చాలా మాట్లాడినారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలలలోపే పవర్‌కట్స్ లేకుండా చేశామన్నారు. రైతులకు, ఇళ్లకు, పరిశ్రమలకు పవర్ బాగానే సప్లై చేసినారు. కాని అధ్యక్షా, నేను గతంలో పవర్ మినిస్టర్‌గా చేశాను. అప్పట్లో యూనిట్ రూ.14/–కి కొనాలన్నా దొరికేది కాదు. కాని ఈ రోజు దేశంలో 55,000 మెగావాట్ల పవర్ సర్‌ప్లస్ ఉంది. ఆనాడు మేము 1,55,000 మెగావాట్ల పవర్ ప్రాజెక్టులకు ఆనాడు మేము అనుమతులు ఇచ్చాము. ఈరోజు పవర్‌ను కొనేవాళ్లు లేక, పవర్ ప్రాజెక్టులను మూసివేస్తున్నారు. అంత ఎక్కువ స్థాయిలో కరెంటు మనకు అందుబాటులో ఉన్నది. కాని ఈ ప్రభుత్వం చేస్తున్న ఏర్పాటు పర్మనెంటు కాదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నది. వాళ్లు ప్రారంభించిన మూడు ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. యాదాద్రిని 22 నెలల్లో పూర్తిచేస్తామంటే మేము ఇదే హౌజ్‌లో ఆనాడు చెప్పినాము. 36 నెలల కంటే ముందు ఏ థర్మల్ స్టేషన్‌పూర్తి కాదు అని. లేదు, మేము పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికి 33 నెలలు పూర్తయింది. ఇప్పటికీ అది ప్రారంభం కాలేదు. భద్రాద్రిని 4,400 మెగావాట్లతో మొదలుపెట్టరు. అలాగే మణుగూరు ప్రాజెక్టు. అక్కడా ఇంకా పనులు మొదలుకాలేదు.

అధ్యక్షా, ప్రాజెక్టులను త్వరలో పూర్తిచేయమంటున్నాము. మా అనుభవంతో చెబుతున్నాము. మినిమం 36 నెలలు కావాలి ఏ ప్రాజెక్టయినా ప్రారంభం కావాలంటే. అంతకంటే ముందు ఏ పవర్‌ప్లాంటు పూర్తికాదు. ఇప్పుడు మొదలుపెట్టినా కూడా 2021 కంటే ముందు ఏ ప్రాజెక్టు ప్రారంభం కాదు. మేము 2005లో భూపాలపల్లిలో 500 మెగావాట్లకు రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఫౌండేషన్ వేశాము. అది నేడు పూర్తయింది. రెండవది 2008లో మరో 500 మెగావాట్లకు ఫౌండేషన్ వేస్తే, ఈ ప్రభుత్వం ఆ పనులను వేగవంతం చేసింది. కాంగ్రెస్ హయాంలో ఫౌండేషన్‌వేసిన ప్రాజెక్టులే ఇవన్నీ, కాని ఇదంతా మాదే గొప్పతనమని చెప్పను. ఎందుకంటే ఇదంతా రొటీన్. కాని టిడిపి హయాంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించారు కాని, మన జెన్‌కోని ప్రోత్సహించలేదు. ఈ ప్రభుత్వం జెన్‌కో ద్వారా ఈ 33 నెలల కాలంలో ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేకపోయింది. ఈ విధంగా ప్రైవేటు సంస్థల నుండి విద్యుత్తును కొనుగోలు

చేయడం వలన రూ.9,200 కోట్లు డిస్కంల మీద భారంపడింది. నేను వాస్తవం చెబుతున్నాను. ఇప్పుడు 9 గంటల విద్యుత్తును పంపిణీ చేస్తామంటున్నారు. దానివల్ల ఇంకా భారం పెరుగుతుంది. కాబట్టి ఈ భారాన్ని ఏవిధంగా సర్దుబాటు చేస్తారు? గవర్నమెంటు సబ్సిడీ ఇస్తుందా? ఎలాంటి క్లారిటీ లేదు. డిస్కంలు కుప్పకూలిపోతాయి. అభివృద్ధి ఆగిపోతుంది. ఐటి పరిశ్రమలు ఎక్కువగా వస్తున్నాయి. ఇరిగేషన్‌కు చాలా కరెంటు అవసరమవుతుంది. డిస్కంలకు డబ్బులు ఎవరు చెల్లిస్తారు? ఈ రూ.9,500 కోట్లు ప్రజల మీద వేస్తారా? లేక ప్రభుత్వం భరిస్తుందా చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే అమరవీరుల విషయం. వారు లేకపోతే తెలంగాణ వచ్చేదా? వారి పేరు తీయగానే ఎందుకింత అల్లరి చేస్తున్నారు? అమరవీరుల గురించి మాట్లాడగానే ఎందుకయ్యా అంత జోష్? తెలంగాణకు వ్యతిరేకం చేసినవాళ్లు సగం మంది ఇక్కడ ఉన్నారు. మేము తెలంగాణ కొరకు పోరాడిన వాళ్లం.

తెలంగాణ అమరవీరుల సంఖ్య విషయంలో స్పష్టత లేదు. మొదట 1,500 అన్నారు. తరువాత 480 అన్నారు. రెండు లెక్కలు మీవే. అధికారంలోకి రాకముందు, వచ్చిన తరువాత రెండు రకాలుగా చెప్పారు. తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం, వ్యవసాయం చేసుకోవడానికి భూమి ఇస్తామన్నాము. ఉండటానికి ఇల్లు అన్నాము. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పారు. కొంతమందికి మాత్రం ఈ పది లక్షలు ఇచ్చినారు. కాని వారికి భూమిగాని, ఇల్లుగాని, ప్రభుత్వ ఉద్యోగంగాని ఇవ్వలేదని నేను తెలియజేస్తున్నాను.

ఇకపోతే ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్నారు. అధ్యక్షా, మీరు ఎన్జీవో లీడర్‌గా ఉన్నారు. చాలామంది ప్రభుత్వంలో పదవులు నిర్వహించినవారు ఇక్కడ ఉన్నారు.

డిపార్లమెంట్ల మీద, ఐటిమీద, ఎన్ఆర్ఐ పాలసీ మీద, వక్ఫ్‌బోర్డు మీద నా అనుభవాలతో సిఎంఓకి లెటర్స్ రాశాను. కానీ ఒకసారి మాత్రం సీఎం పేషీ నుంచి అకనాలెడ్జ్‌మెంట్ వచ్చింది. మీ విషయం సంబంధిత డిపార్ట్‌మెంటుకి పంపామని అకనాలెడ్జ్‌మెంట్ వచ్చింది. అపోజిషన్ లీడర్ గా ఉన్న, నేను లెటర్స్ రాసి రెండు సంవత్సరాల పదకొండు నెలలు అయిపోయింది. నేను రాసిన పది, పన్నెండు లెటర్స్‌కి ఒక్క ఆన్సర్ కూడా రాలేదు. ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్నప్పుడు మేము రాసిన ఉత్తరాలకు ఎస్ అనో, నో అనో ఏదో ఒకటి చెప్పాలి కదా! డిపార్ట్‌మెంటుకి పంపిస్తే డిపార్ట్‌మెంటు నుంచి ఆన్సరైతే రావాలి కదా! ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్నప్పుడు ప్రజాప్రతినిధులు ఏ పార్టీ వాళ్లయినా కానీ మంచి

సజెషన్స్ ఇస్తే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ముస్లింలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, ఇదే అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మేము దాన్ని వెల్‌కమ్ చేస్తున్నాం.

12% రిజర్వేషన్లు తీసుకువస్తామని చెబుతున్న వారికి మేము స్వాగతం పలుకుతున్నాం. కానీ అనుభవం ప్రకారం, ఎందుకంటే, 5%, 4%, అప్పుడు 5% మేము ఇస్తే హైకోర్టులో జస్టిస్ సుదర్శన్ రెడ్డి బెంచ్ మీద ఓడిపోయాం. మళ్లీ, దీని తర్వాత జస్టిస్ బిలాల్ నజ్కీ బెంచ్ మీద ఓడిపోయాం. అక్కడ ఐదుగురు న్యాయమూర్తులు ఉన్నారు. మళ్లీ, దీని తర్వాత అనిల్ ధావే బెంచ్ మీద ఓడిపోయాం. మళ్లీ, సుప్రీంకోర్టులో కె.జి. బాలక్రిష్ణ కేసులో మాకు స్టే దొరికింది. అయితే ఈ ఉద్యమాన్ని మేము పోరాడుతూనే వచ్చాం. అయితే నేను ఇది చెప్పాలనుకుంటున్నాను. మరియు ప్రభుత్వం దృష్టికి ఇది తీసుకురావాలనుకుంటున్నాను. కేవలం మీరు ఇక్కడ resolution చేసి, కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్‌లో అమెండ్‌మెంట్ చేసినా, వచ్చేది లేదు. ఎందుకంటే, ఇప్పటికే 3 లేదా 4 resolution లు ఈ హౌజ్‌లో జరిగినవే. దళితుల bifurcation విషయంలోనైనా కావచ్చు లేదా మా యొక్క ఏడు మండలాల విషయంలోనైనా కావచ్చు. ఇలాంటివి మేము ఎన్నో resolutions చేశాం. resolution వల్ల కాదు. నాయొక్క ఈ suggestion ఉంది, ప్రభుత్వానికి. మీరు కేబినెట్‌లో ఓబిసి కమిషన్ recommendations ను అమలు చేయండి. దీనిని బిల్లు చేయండి, మరియు చట్టం చేయండి. శాసనసభ సమావేశాలు నడుస్తూ ఉంటే అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేయండి. implementation ప్రారంభించండి. implement చేసిన తర్వాత హైకోర్టులో, సుప్రీం కోర్టులో ఛాలెంజ్ చేస్తే, అప్పుడు చూద్దాం. ఎందుకంటే 9వ షెడ్యూల్ కూడా కాలేదు. తమిళనాడులో హైకోర్టులో ఓడిపోయిన ప్రభుత్వం, సుప్రీంకోర్టులో ఓడిపోయింది. 1994లో పి.వి. నర్సింహారావు ప్రధానిగా ఉన్నారు. మరియు సీతారాం కేసరి సోషల్ జస్టిస్ మంత్రిగా ఉన్నారు. ఆయన recommendation మేరకు పార్లమెంటులో బిల్లు ఆమోదించబడింది. కాబట్టి మీరు కూడ అదే పని చేయండి. ఎప్పుడైతే 9వ షెడ్యూల్‌లో మీరు దళితులను, ట్రైబల్‌ను చేర్చుకోవాలనుకుంటు న్నప్పుడు కేబినెట్‌లో బిల్లును ఆమోదించండి. బిల్లును కేబినెట్ నుంచి అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో ఆమోదింప చేయండి. implementation చేయించడం మొదలుపెట్టండి. మరియు దీని తర్వాత పార్లమెంటుకు పంపాల్సిన అవసరం మనకుండదు. ఎప్పుడైతే పార్లమెంటుకు వెళ్తుందో, అప్పుడు హైకోర్టులో ఛాలెంజ్ కావచ్చు. సుప్రీంకోర్టులో ఛాలెంజ్ కావచ్చు. అది favour లో వస్తుందా లేదా ప్రతికూలంగా

వస్తుందా. ఇంకా పెళ్లే కాలేదు, మగబిడ్డ పుడతాడా ఆడబిడ్డ పుడుతుందా. అప్పుడు చూద్దాం కోర్టులో జడ్జిమెంట్ ఏం వస్తుందో. దీని తర్వాత మనం ఈ విషయమై నిర్ణయం తీసుకుందాం. ఇది నా యొక్క వ్యక్తిగత సలహా. ఇది కాంగ్రెస్ పార్టీ యొక్క సలహా.

అలాగే మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించి ఇదే హౌస్‌లో చాలా చెప్పాం మనం. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమ్మూద్ అలీ సాబ్ సభలోనే ఉన్నారు. వక్ఫ్‌బోర్డు భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో, ముఖ్యంగా దర్గా హుస్సేన్‌షా వలీ భూములు, ఐటి కంపెనీలకు ఇచ్చిన భూములు, ల్యాంకో భూములను వంద దినాలలో వాపసు తీసుకొస్తామన్నారు. వంద దినాలు కాదు కదా వెయ్యి దినాలు అయిపోయింది. ఈ భూములకు సంబంధించి సుప్రీంకోర్టులో జరుగుతున్న కేసుల్లో గవర్నమెంటు తరఫున, టిఎస్ఐఐసి నుంచి, రెవెన్యూ డిపార్ట్‌మెంటు తరఫున సుప్రీంకోర్టులో పెద్ద పెద్ద అడ్వకేట్లు వక్ఫ్‌బోర్డుకి వ్యతిరేకంగా కాంటెస్ట్ చేస్తున్నారు. గవర్నమెంటు తలచుకుంటే – వక్ఫ్‌బోర్డును, ఆ డిపార్టుమెంట్లను ఇక్కడే కూర్చోబెట్టి, ఎవరెవరి క్లెయిమ్స్ ఎలా ఉన్నాయో పరిశీలించి సెటిల్ చేయవచ్చు. కోట్లాది రూపాయలు సుప్రీంకోర్టు వ్యవహారాలకు ఖర్చు పెట్టడానికి బదులు ఈ విధంగా చేస్తే మీరు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుతాయి. ముస్లింలకు ల్యాండ్ దొరుకుతుంది. ఖాళీగా ఉన్న 800 ఎకరాలను వక్ఫ్‌బోర్డుకి ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి అన్నారు. మిగిలిన వాటికి సంబంధించిన వివాదాలు ఎలా పరిష్కారం చేయాలో దాన్ని పాలసీగా పెట్టుకొని చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అగ్రికల్చర్ గ్రోత్ గురించి చెప్పాను. తాము పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని రైతులు మొత్తుకుంటున్నారు. ఈరోజు కూడా దినపత్రికలలో పెద్దఎత్తున న్యూస్ ఐటెమ్స్ వచ్చాయి. పత్తికి మాత్రమే రేటుంది. సోయాబీన్, మిర్చీ, రెడ్‌గ్రామ్ తదితర వాటికి రేట్లే లేవు. మన రాష్ట్రంలో 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయదారులు ఈరోజు ఇబ్బందుల్లో ఉన్నారు. ముందు వర్షాలు లేక పంటలు పండలేదు. ఇప్పుడు పంటలు పండితే ధరలు రావడం లేదు. ఎవ్వరూ కొనుగోలు చేయడం లేదు. రైతులు ఖుషీగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుంది, ఎందుకంటే మనది వ్యవసాయక రాష్ట్రం. కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వందృష్టి సారించి, రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పిస్తారని ఆశిస్తున్నాం. గతంలో ప్రభుత్వం చాలా పెద్ద పొరపాటు చేసింది. సోయాబీను వేసుకోండి, పత్తి వేసుకోవద్దని చెప్పారు. రైతులు ప్రభుత్వాన్ని నమ్మి పెద్దఎత్తున సోయాబీను వేసుకున్నారు. కానీ ఈరోజు సోయాబీను కొనుగోలు చేసే వాడే లేడు. ఈరోజు ఎవరైతే పత్తి వేసుకున్నారో

వారికి క్వింటాలుకి రూ.5వేల నుంచి రూ.7వేల వరకు వస్తోంది, బ్రహ్మాండంగా ధరలున్నాయి. ప్రభుత్వం చెప్పిన దానికి విరుద్ధంగా చేసిన వాళ్ళకి మంచి ధరలు వస్తున్నాయి. వ్యవసాయానికి సంబంధించి 2014-15లో గ్రోత్ నెగెటివ్ ఉంది, 15-16లో 1.6 శాతం మాత్రమే ఉంది.

టిఎస్-ఐపాస్ గురించి ప్రతిరోజూ మినిస్టర్ గారు చెబుతున్నారు. ఈరోజు కూడా క్వశ్చన్ అవర్‌లో మా డౌట్స్ క్లియర్ చేశారు. పెట్టుబడుల విషంలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందనే వాస్తవం చెప్పారు. సిటీ డెవలప్‌మెంట్‌లో రెండో స్థానంలో ఉన్నాం కానీ పెట్టుబడుల విషయానికి వస్తే నాలుగో స్థానంలో ఉన్నామని మినిస్టర్‌గారు స్వయంగా చెప్పారు కాబట్టి దానిపై డిబేట్ అవసరం లేదు.

ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకం చాలా ముఖ్యమైనది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఈ స్కీమును వర్తింపజేశారు. ఈ సంవత్సరం నుంచి బిసిలకు కూడా వర్తింపజేస్తున్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లే విద్యార్థులకు ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చి పంపించారు. రెండో ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వలేదు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు రెండో ఇన్‌స్టాల్‌మెంటు కట్టే స్తోమత లేదు. ఇప్పుడు మేమేమి చేయాలని ఆ పిల్లలు అంటున్నారు. ఇంతకుముందు పార్ట్‌టైమ్ వర్క్ చేసుకొని స్టడీ ఖర్చులు వెళ్లదీసుకొనేవాళ్లు. ఇప్పుడు పని చేయడానికి వారికి అనుమతి లేదు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఇప్పటి వరకు సెకండ్ ఇన్‌స్టాల్‌మెంటు కట్టలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని, ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకంలో రెండో విడత మొత్తాన్ని తక్షణమే ఇచ్చి వాళ్లను ఆదుకొని, వాళ్ల జీవితాలు బాగుపడేలా చూడాలని కోరుతున్నాను.

The ongoing 23 major and 13 medium irrigation projects కి సంబంధించిన పనుల్లో 80 శాతం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. మిగిలిన పనులు మీరు పూర్తి చేశారు, దాన్ని మేము కాదనడం లేదు. మేము ఎప్పుడూ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ప్రాజెక్టుల నిర్మాణం మా హయాంలోనే జరిగిందనే విషయం మీకు తెలియంది కాదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి మొదలుపెడితే, శ్రీశైలం ప్రాజెక్టు, గుత్పా అలీసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులను మేము ఈ రాష్ట్రంలో నిర్మించాం. తెలంగాణకి అన్ని విషయాలలో అన్యాయం జరిగిందంటూ అన్ని పార్టీలు పోరాటం చేశాం. కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉన్న 1969లో ఒక పెద్ద ఉద్యమం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అందరూ ఉద్యమించారు. దాన్ని మేము కాదనడం లేదు. గౌరవ

ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లోనే చెప్పారు. ఎవరు అంటున్నారయ్యా సోనియాగాంధీ గారు తెలంగాణ ఇవ్వలేదని? ఇవ్వలేదని అంటే అది తెలంగాణ సంస్కృతి కాదని అన్నారు. ఆమె తెలంగాణ ఇచ్చిందని ముఖ్యమంత్రిగారు ఇక్కడ ధైర్యంగా ఒప్పుకొన్నప్పుడు మాకు కూడా ధైర్యం వచ్చి, వాహ్! ముఖ్యమంత్రిగారు ఎంత నీతి, నిజాయితీగా చెప్పారని అనుకున్నాం. ఏదైనా అలాంటి ధైర్యంతో చెప్పాలి. ఎనర్జీ ఇచ్చారంటే అది ఎవరి ఇంటి సొమ్ము నుంచి ఇవ్వలేదు. ఆనాడు మేము గవర్నమెంటులో ఉన్నాం, మేము మొదలుపెట్టాం, దానికి మీరు ఫినిషింగ్ చేశారు.

80% గుర్రం పరుగెడుతుంది. దీనిని race course తరహా finishing లో మీ వాళ్లు దీనిని తెచ్చుకున్నారు. అయితే ఇది పోటీ ఉంది. ఈ పోటీలో మీరు గెలుచుకోండి.

ఇకపోతే మిషన్ భగీరథ, మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. పెద్ద ఎత్తున దీన్ని మనం తీసుకుంటున్నాం. ఉదాహరణకి కామారెడ్డి ప్రాజెక్టు తీసుకుంటే – 95 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నుంచి కామారెడ్డికి మూడు లిఫ్టులలో నీరు తీసుకొస్తున్నాం. 83 కిలోమీటర్లు పంచాయతీరాజ్ వాళ్లు, ఆ తర్వాత 12 కిలోమీటర్లు మున్సిపాలిటీ వాళ్లు తీసుకోవాలి. మున్సిపాలిటీ వాళ్లకి రూ.3 కోట్ల ఎలక్ట్రిసిటీ బిల్లు వచ్చింది. బిల్లు కట్టనందున కరెంటు డిపార్టుమెంటు వాళ్లు నెలకి మూడుసార్లు కరెంటు కట్ చేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చులో పంచాయతీరాజ్ వాళ్లు ఎక్కడి వరకు కట్టాలి? మున్సిపల్ వాళ్లు ఎంతవరకు కట్టాలి?

నిర్మించడం సులభం. దీనిని మెయిన్‌టైన్ చేయాలి. recurring charges ఎలా చేయాలి. దీని మెయింటెనెన్స్ ఎలా? విద్యుత్ బిల్లులు ఎలా? నీళ్లు అయితే మేము ఉచితంగా ఇస్తామంటున్నారు. అయితే దీని కోసం నేడు ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో, అంతకుమించి డబుల్, ట్రిపుల్ ప్రతీ ఐదేళ్లకోసారి దీని మెయింటెనెన్స్ కోసం డబ్బు ఖర్చు కావాల్సి ఉంటుంది. ఉదాహరణకు, కామారెడ్డి గురించి నేను స్వయంగా చెబుతున్నాను, ఏమంటే, ఇప్పుడు ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌కు రూ.3 కోట్లు విద్యుత్ బిల్లులు బాకీ ఉన్నాం. ఎవరు కట్టాలి? 74 కిలోమీటర్ల వరకే మాదని ఈ శాఖ చెబుతుండగా, మిగతాది మున్సిపాలిటీదని మున్సిపాలిటీ చెబుతుంది.

మొత్తం ట్యాక్స్ వసూలు చేసి కట్టినా సరిపోదు, మాకు ఒక కోటి రూపాయలు మాత్రమే సెస్ వస్తుంది, మూడు కోట్ల ఎలక్ట్రిసిటీ బిల్లు ఎక్కడి నుంచి కట్టాలని మున్సిపల్ వాళ్లు అంటున్నారు. ఇది చాలా పెద్ద సమస్యగా మారింది. కాబట్టి దీనికి బడ్జెట్‌లో

ప్రొవిజన్ పెట్టండి. Recurring charges, maintenance, electricity bill... వీటన్నింటికీ బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాలని కోరుతున్నాను.

హరితహారం గురించి చాలా చెప్పారు. మొన్ననే ఫారెస్టు మినిస్టర్ జోగు రామన్న గారితో చెప్పాను. రామన్నగారూ, మీది మాది ఒకటే రోడ్డు, అది నేషనల్ హైవే – 44 అని చెప్పాను. 2015లో గౌరవ ముఖ్యమంత్రిగారు పోతూ పోతూ కామారెడ్డి కాలేజీలో పదివేల చెట్లు పెట్టించారు. ఈరోజు వెయ్యి కూడా లేవు. మనం ఇద్దరమూ జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేద్దామని మంత్రిగారితో చెప్పాను. ముఖ్యమంత్రిగారు పెట్టించిన పదివేల చెట్ల పరిస్థితి ఈ విధంగా ఉంటే వేరేచోట్ల హరితహారం ఏ లెవెల్‌లో ఉందో ఒకసారి గమనించాలి. వాస్తవాలు గమనించండి, నేను విమర్శించడం లేదు. మొదటి రెండు సంవత్సరాలలో వర్షాలు లేవు. ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి. హరితహారం క్రింద నాటి మొక్కల నిర్వహణ గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రోడ్ల డెవలప్‌మెంటు విషయం చాలా చెప్పారు. స్కైవేస్, ఫ్లైఓవర్స్ ఎప్పుడు వస్తాయో తెలియదు. ఈ మూడు సంవత్సరాలలో ఎక్కడా రాలేదు.

అయితే ఈవిధంగా మీరు ఆకాశం నుంచి భూమికి, భూమి నుంచి ఆకాశానికి ఎక్కడ వీలైతే అక్కడ తిప్పుకోండి. కాని మా యొక్క ఈ విన్నపాన్ని వినండి. ఇప్పటివరకు ఈ మూడేళ్లలో ఎక్కడా కూడ ఏవైతే నాలుగు ప్రధాన రోడ్లు మీవి ఉన్నాయో, హైదరాబాద్ నుంచి మేడ్చల్, నుంచి నాగపూర్, ఆదిలాబాద్ వెళ్లడానికి ఒకటి ఉంది, మీ యొక్క సిద్ధిపేట నుంచి కరీంనగర్ వెళ్లడానికి ఒకటి ఉంది, ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లడానికి ఒకటి ఉంది. విజయవాడ రోడ్డు రెండోది. మీ యొక్క కర్నూల్ రోడ్డు, మహబూబ్‌నగర్ రోడ్డు, అయితే అక్కడికి వెళ్ళడానికి మొదట దీని యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం, ఇప్పటి వరకు ఓఆర్ఆర్ సంగతేమైంది. తెలియదు. మేము చూపిస్తున్నాం. మా హయాంలో as a incharge Minister ప్రభుత్వం తరఫున 156 కి.మీ.తో ఓఆర్ఆర్ నిర్మించాం. ఇది భారతదేశంలోనే అతి పెద్దది మరియు అత్యంత ఉత్యమమైన రోడ్డు. మేడ్చల్ వద్ద కేవలం రెండు కి.మీ. పాసేజ్‌ను నిర్మించలేకపోతున్నారు. మేము మూడేళ్లలోపు, ఎందుకంటే సుప్రీంకోర్టులో ఉండే. ఇప్పుడే క్లియర్ అయింది. కాని నేను ఈ విషయం చెబుతున్నాను. మనం మూడేళ్లలో ఒక్క ఓఆర్ఆర్‌ను కలుపలేకపోయాం. మేము కేవలం చెబుతున్నాం ఇదిగో వస్తున్నది, వస్తున్నది. ఎప్పుడు అది రాబోతున్నది? అది మీరే ఆలోచించుకోండి.

ఎందుకంటే రేపు సమాధానం మీరే చెప్పాల్సి ఉంది. ప్రజలు ఇది చూడరు. మేము ఇక్కడ నిర్మించాం. అక్కడ నిర్మించాం. మేము ఇది చెబుతున్నాం. ఏమంటే హైదరాబాద్ నుంచి వెళ్లడానికి, హైదరాబాద్‌కు రావడానికి ఏవైతే congested way ఉందో ఆ సమస్యను మనం ఎలా పరిష్కరించుకుందాం.

కేజీ టు పీజీ విషయానికి వస్తే, ఎవరన్నారయ్యా కేజీ టు పీజీ అని ఒకసారి ముఖ్యమంత్రిగారు అన్నారు. మీ మేనిఫెస్టోలోంచే అది పుట్టింది కాబట్టి అడిగాము. ప్రైమరీ లెవెల్‌లో రెసిడెన్షియల్ స్కూల్ స్టార్ట్ చేస్తే అది పీజీ టు కేజీ కాదు. పేద విద్యార్థులు చదువుకోవాలంటే ఫీజు రీఎంబర్స్‌మెంట్, రిజర్వేషన్ చాలా అవసరమని మనవి చేస్తున్నాను.

హెల్త్ విషయంలో మనం అనుకున్న విధంగా సాధించడం లేదు. ఒక కొత్త హాస్పిటల్ కూడా తయారు కాలేదు. ఉస్మానియా ఆసుపత్రిలో పడకల సంఖ్యను డబుల్ చేస్తామన్నారు, ఇంతవరకు ఏమీ జరగలేదు. ఆ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కరప్షన్ విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. గతంలో మనం వినేవాళ్లం, రాయలసీమలో ఏ నియోజకవర్గానికి పోయినా ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లను భయపెడుతున్నారనే విషయాన్ని మనం వినేవాళ్లం. ఆ సంస్కృతి మన తెలంగాణలో ఉండేది కాదు. కానీ ఈరోజు ఒక పని మొదలుపెట్టాలంటే పంచాయతీరాజ్, ఇరిగేషన్ డిపార్టుమెంట్లు, ఇ.ఇ.లు, డి.ఇ.లు ఏమంటున్నారంటే – ఎమ్మెల్యే గారు చెబితేనే మీకు వర్క్ వస్తుందని అంటున్నారు. ఒక కొత్త సంస్కృతి తెలంగాణలో వచ్చింది. ఇది వేరేచోట్ల ఉండేది కానీ మన దగ్గర మాత్రం లేకుండె. ఈ విషయంలో కొంత స్ట్రిక్ట్‌గా వ్యవహరించండి. ఏ నియోజకవర్గంలో ఈ విధంగా జరుగుతోందో మీ ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా కానీ, ప్రైవేటు ఆర్గనైజేషన్స్ ద్వారా గానీ సమాచారం తెప్పించుకుని చర్యలు తీసుకోండి. మూడు, నాలుగు లక్షల పనులు చేసే కాంట్రాక్టర్లకు కూడా పనులు ఇవ్వడం లేదు. ఒక పనికి సంబంధించి సంవత్సరం అయిపోయింది, ఎందుకంటే ఆ ఎమ్మెల్యేకి పర్సంటేజి రాలేదు కాబట్టి ఆ పని ప్రారంభం కావడం లేదు. ఆ విషయంపై చూడాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు కరప్షన్ ఫ్రీ అంటున్నారు.కానీ నాకు దాంట్లో డౌటుంది. క్లియర్ చేయాలని కోరుతున్నాను. మీరు తెలంగాణ భవన్ కట్టారు. దీనికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో ఆ సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, టీ ఛానల్... ఈ ప్రాపర్టీస్ మీకు ఎక్కడి నుంచి వచ్చాయి, ఏ రూపంలో వచ్చాయి?

ఏ రూపంలో వచ్చాయో సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టండి. ఇది కరప్షన్ కాదు, ఫలానా వాళ్లు మాకు చందాలు ఇచ్చారు, దాని వల్ల మాకు ఈ ప్రాపర్టీస్ వచ్చాయని చెప్పండి. 2003లో మీరు పార్టీ పెట్టినప్పుడు మీ దగ్గర ఏమీ లేదు. ఈరోజు మీ దగ్గర తెలంగాణ భవన్ ఉంది, ఒక టివి ఛానల్ ఉంది, ఒక తెలుగు పేపర్ ఉంది, ఒక ఇంగ్లీష్ పేపర్ ఉంది. కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సరాలలో అధిక భాగం అధికారంలో ఉన్నా ఒక్క గాంధీభవన్ మాత్రమే దానికి ఉంది, అది కూడా కిరాయి బిల్డింగులోనే. మాదగ్గర ఇప్పటి వరకు ఒక పేపర్ లేదు, ఒక ఛానల్ లేదు, మాదగ్గర ఏదీ లేదు. మీ పార్టీ ప్రాపర్టీస్ విషయాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, మీమీద ఉన్న చార్జెస్‌ని తొలగించుకోవాలని కోరుతూ, on behalf of Congress Party, we oppose the Governor's speech which is behind the truth and not reflecting the people's issues. ఈ గవర్నర్ ప్రసంగంలో కేవలం repetition తప్ప ఏమీ లేదు. మేము బాధతో ఈ గవర్నర్ ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నాం. గవర్నర్‌గారి ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు. నేను ఇచ్చిన సలహాలను గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని, వాటిమీద సరైన రిప్లై వస్తుందని మీద్వారా ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

తేది: 18.03.2017

# 2017-18 బడ్జెట్‌పై ప్రసంగం

ఫారూఖ్‌గారు, మా Honourable Member సాహబ్, మాట్లాడుతున్నారు. మా వెనుక నుంచి సీటు అక్కడికి ఎలా వెళ్లిపోయింది. ఎందుకంటే, అతను ఇప్పటివరకు టిఆర్ఎస్‌లో official లేరు. కాంగ్రెస్ కోటాలో ఇప్పటివరకు అతని పోస్టు ఉంది. As a governor quota లో అతను కాంగ్రెస్‌కే చెందినవారు. మరియు సీటు కూడా వెనుక allotment ఉంది. మరియు official ఏదైతే ఉందో, ఆ సీటు నుంచే మాట్లాడాలి. ఆ రూల్ ఉంది. కాని ఇప్పుడతను వెళ్లి టిఆర్ఎస్ తరపు నుంచి మాట్లాడుతున్నారు. మరియు అతని జీవితమంతా కాంగ్రెస్‌లోనే గడిచింది. నేడు అతను కాంగ్రెస్‌పై వేలెత్తి చూపిస్తున్నారు. నేను అతని ఆత్మాభిమానంపై వదిలేస్తున్నాను. కాంగ్రెస్‌ను తిట్టడం ఎంత వరకు బాగుంది, ఎంత వరకు తప్పు ఉంది. మీ జీవతం పూర్తిగా కాంగ్రెస్‌లోనే ముగిసింది. కాని మీరు చెబుతున్నారు, అందుచేత నేను మీ మీదనే వదిలేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సభలో పెద్దలు కడియం శ్రీహరిగారు ప్రవేశపెట్టిన 2017–18 బడ్జెటు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత ఇది నాలుగో బడ్జెట్. కాంగ్రెస్ పార్టీ తరపున నాలుగోసారి బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కలిగినందుకు నేను కూడా అదృష్టంగా భావిస్తున్నాను. మొదటిసారి బడ్జెట్ పెట్టినప్పుడు లక్ష కోట్ల బడ్జెట్ పెట్టారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఉద్యమకారుడు, ఒక బీద కుటుంబం నుంచి వచ్చినవారు, బీదవాళ్ల గురించి అవగాహన ఉన్న వ్యక్తి, సామాజిక తెలంగాణ గురించి చాలా మాట్లాడే వ్యక్తి కాబట్టి ఇదే హౌస్‌లో

నేను చెప్పాను. అయ్యా, ఇది వాస్తవం కాదు, లక్ష కోట్ల రూపాయల ఆదాయం మనకి రాదు, ఇది కరెక్టు కాదు, మరొకసారి ఆలోచన చేయండని అన్నాను. ఇన్ని వనరులు మన దగ్గర లేవు, ఇన్ని రెవెన్యూ రిసీట్స్ మన దగ్గర లేవని అంటే – మనసుంటే మార్గం ఉంటుందని, మేము చేసి చూపిస్తామని ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. కానీ ఫైనల్‌గా ఏమి తేలిందంటే – లక్ష కోట్లు కాదు, కేవలం రూ.62,306 కోట్ల వరకు మాత్రమే మనం ఖర్చు చేయగలిగాం. అంటే దాదాపు రూ.38 వేల కోట్లు ఖర్చు చేయలేకపోయారు. దానికి ఏమన్నారంటే, నూతన రాష్ట్రం, కొత్త పరిపాలన, లక్ష కోట్లు పెట్టినా కొంచెం కరెక్టుగా చేయలేకపోయామని గౌరవ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నారు. ఆ తర్వాత 2015–16 బడ్జెట్ వచ్చింది. అప్పుడు కూడా రూ.1.15 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారు. అప్పుడు కూడా ఇదే హౌస్‌లో నాకున్న అవగాహనతో మాట్లాడుతూ, ఇది వాస్తవం కాదు, అఛీవ్‌మెంట్ చేయలేరు, ఈ ఫిగర్‌ని మీరు రీచ్ కాలేరు, 10, 15 శాతం షార్ట్‌ఫాల్ ఉంటే పరవాలేదు కానీ చాలా షార్ట్‌ఫాల్ ఉంటుందని చెప్పాను. నో నో, భూములు అమ్మితే వస్తాయి, ఎక్సైజ్ మీద ఈ మొత్తాలు వస్తాయని ఫిగర్స్ చెప్పారు. మేము నమ్మాం, సరే చేయండి, ఈ రాష్ట్రం బాగుపడాలని మనకందరికీ ఉంది కాబట్టి చేయండన్నాం. కానీ మాకున్న అనుభవంతో ఇది కాదని చెప్పాం. 2016 చివరికి కేవలం రూ.9,031 కోట్లకి మాత్రమే రీచ్ కాగలిగాం. అప్పుడు కూడా మనం పూర్తిగా అఛీవ్ చేయలేదు. 2016–17లో మూడో బడ్జెట్ పెట్టారు. ఇందులో 1.30 లక్షల కోట్లు పెట్టారు. గతంలో జరిగిన పరిస్థితే రిపీట్ అయింది. దానికి ఏమని చెప్పారంటే, రూ.1.12 లక్షల కోట్ల వరకు రీచ్ అయ్యే అంచనాలు ఉన్నాయని చెప్పారు. కానీ మా అంచనా ప్రకారం, మాకున్న అనుభవం ప్రకారం రూ.1.05 లక్షల కోట్ల కంటే ఎక్కువ పోదు. అంటే రూ.25వేల కోట్లు 2016–17 బడ్జెట్‌లో డెఫిసిట్ ఉంది.

డిమానిటైజేషన్ వల్ల స్టాంప్ డ్యూటీలో రెవెన్యూ అనుకున్నంత రాలేకపోయిందని అన్నారు. రూ.1.30 కోట్లకి, రూ.1.12 కోట్లు ఖర్చు చేశామని చెబుతూ అకస్మాత్తుగా రూ.1,49,646 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగింది. ఎలా నమ్మాలి, ఏ ఒక్క సంవత్సరం కూడా టార్గెట్‌కి దగ్గరగా, దగ్గరగా కూడా పోలేదు. రెవెన్యూ పెరిగే అవకాశాలు ఎందులో ఉన్నాయి? ఎన్ని భూములు అమ్ముతారు? ఎక్సైజ్ శాఖ నిధులు ఎంతవరకు పెరిగే అవకాశం ఉంది. ఈ వివరణ సరిగ్గా లేదు. ఎలా ఉందంటే, కెసిఆర్ ప్రభుత్వ బడ్జెట్ కాకుండా పిసి సర్కార్ మ్యాజిక్ షో బడ్జెట్‌గా ఉంది. లేదంటే, అల్లాఉద్దీన్ అద్భుతదీపంగానైతేనే గానీ

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 1,49,646 కోట్లకు చేరుకోగలదు. గత మూడు బడ్జెట్‌లు చూసినప్పటికీ ఏ ఒక్క బడ్జెట్‌లో కూడా చెప్పిన బడ్జెట్‌కి చేరుకోలేకపోయారు.

సంక్షేమ బడ్జెట్ అని చెబుతుంది ప్రభుత్వం, చాలా సంతోషం. కనీసం మూడు సంవత్సరాల తరువాతనైనా తెలంగాణ గురించి ఇప్పుడైనా అత్యధికంగా వెనుకబడిన వర్గాలకి న్యాయం చేయాలనే ఆలోచన వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎస్సీ / ఎస్టీ సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధుల విషయానికి వస్తే, 2014–15లో రూ. 2,799 కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ. 1,282 కోట్లు అంటే కేవలం 45 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2015–16లో రూ. 2,539 కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ. 1,179 కోట్లు అంటే కేవలం 46 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2016–17లో రూ. 4,492 కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ. 3,090 కోట్లు అంటే కేవలం 68 శాతం ఖర్చు చేయడం జరిగింది. ఇలా వరుసగా మూడు సంవత్సరాల నుండి చూసుకున్నా కూడా ఎప్పుడు కూడా 100శాతం నిధులు ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరం మేము రూ. 14,000 కోట్లు కేటాయించాం, 100 శాతం ఖర్చు చేస్తామని అంటూ, ఒకవేళ పూర్తిగా ఖర్చు చేయకపోతే క్యారీ ఫార్‌వర్డ్ చేస్తామని అంటుంది ప్రభుత్వం. ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని అంటే, అవి పూర్తిగా వందశాతం ఖర్చు చేస్తారని ప్రజలకి నమ్మకం ఉంది. కానీ, ఆ నమ్మకాన్ని వమ్ము చేసి గతంలో క్యారీ ఫార్‌వర్డ్ లేకుండే, ఆ క్యారీ ఫార్‌వర్డ్ పద్ధతిని ఇప్పుడు మేము చట్టంలో పెడుతున్నామని చెబుతుంది ప్రభుత్వం. ఇదే బడ్జెట్ చర్చలో మొదటి బడ్జెట్ పూర్తయినప్పుడు బడ్జెట్ కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కావడం లేదని గౌరవ ముఖ్యమంత్రిగారిని అడగడం జరిగింది. అవునూ ఖర్చు కానటువంటి నిధులన్నీ కూడా తరువాతి బడ్జెట్‌కి క్యారీ ఫార్‌వర్డ్ చేయడం జరుగుతుందని నేనే హామీ ఇస్తున్నానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ హౌజ్‌లో ప్రకటించడం జరిగింది. కావాలంటే రికార్డు కూడా చూసుకోవచ్చు. అలాగే రెండవ బడ్జెట్‌లో కూడా అదే చెప్పారు. ఒక ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో చెప్పారంటే, అది ఒక ప్రభుత్వ ఆర్డర్.

1989లో నక్సలైట్ మూవ్‌మెంట్ చాలా పీక్ స్టేజ్‌లో ఉన్నది. ఆ సమయంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రివర్యులైన డా॥ మర్రి చెన్నారెడ్డి గారు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలానికి వచ్చారు. అప్పుడు తాను అక్కడ ఒక అడవిలో నక్సలైట్ ఏరియాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో Remote Interior Development Programme లో

భాగంగా అక్కడి అడవిలో ఒక సభ పెట్టారు. అందులో ఒక అనౌన్స్‌మెంట్ చేస్తూ ఏమన్నారంటే, నేను మర్రి చెన్నారెడ్డి మాట్లాడుతున్నా, చీఫ్ మినిస్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, నా నోటినుంచి బయటకు వచ్చిన ఒక్కొక్క మాట, నేను అడవిలో చెప్పినా, పట్టణంలో చెప్పినా, ఆఫీసులో చెప్పినా, అది జీ.ఓ.

అంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట మాట్లాడారంటే అది జి.ఓ... అప్పుడే మా నియోజకవర్గాలకి దాదాపు రూ.10 కోట్లు, రూ.15 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు, అప్పుడు నాగార్జున సాగర్ నిర్మాణానికి రూ.92కోట్లు అయితే, ఇప్పుడది రూ.92,000 కోట్లు కావాలని అన్నారు. అలాంటిది ఆకాలంలో రూ.10 కోట్లు, రూ.15 కోట్లు వచ్చాయంటే అది ఇప్పుడు చూసుకుంటే రూ.10వేల కోట్లు, రూ.15వేల కోట్ల వరకు ఉంటుంది. ఆ నిధులన్నీ కూడా కేవలం ఒక మాటతోనే వచ్చాయి. కానీ, ఇక్కడ మన ముఖ్యమంత్రిగారు మూడుసార్లు వరుసగా క్యారీ ఫార్‌వర్డ్, క్యారీ ఫార్‌వర్డ్ అన్న తరువాత క్యారీ ఫార్‌వర్డ్ చేయకుండా ఇప్పుడు మేము చట్టం చేస్తున్నాము. ఇప్పుడు క్యారీ ఫార్‌వర్డ్ చేసి ఖర్చు పెడతామని చెబుతున్నారు. అలాగే, కొన్ని ఇతర కార్యక్రమాలు చేసి సబ్‌ప్లాన్ క్రింద చూపించకుండా నిజమైన దళితులకి నిధులు ఖర్చు చేసేవిధంగా చట్టం తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దళితులకి రెండు పడకల ఇళ్లు నిర్మించడానికి దాదాపు రూ.17,000 కోట్లు అవసరం ఉంటుంది. కానీ, ప్రభుత్వం కేవలం వెయ్యి ఇళ్లు మాత్రమే కట్టామని, ఇంకా 16,000 వేల ఇళ్ళు ఈ సంవత్సరాంతానికి పూర్తిచేస్తామని అంటుంది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 34 మాసాలు పూర్తయింది ఇంకా కేవలం 26 మాసాలు మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన 26 మాసాల్లో రెండు లక్షల ఇళ్ళు ఎప్పుడు పూర్తి చేస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

దళితులకి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే రూ.1,000 కోట్లు కేటాయించింది. అందులో ఎన్ని నిధులు ఖర్చు చేశారు, ఖర్చు చేయబడనటువంటి నిధులు ఎన్నింటినీ క్యారీ ఫార్‌వర్డ్ చేశారో తెలియజేయాలని లేదంటే ఇతర ఏదైనా హెడ్‌లో తీసుకుంటే, ఏ హెడ్ క్రింద ఎన్నెన్ని నిధులు కేటాయించారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే దళిత విద్యార్థులకి ఓవర్‌సీస్ కార్యక్రమాన్ని పెట్టారు. మంచి కార్యక్రమమే కానీ, ఇప్పటివరకు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ముట్టలేదు ఆ విద్యార్థులకి. వెంటనే రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ కూడా విడుదల చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎంతమంది దళిత విద్యార్థులకి సహాయం చేయాలనుకుందో ఆ

టార్గెట్ పూర్తి చేయలేదు. విద్యార్థులకి కనీసం 60 శాతం మార్కులు ఉండాలనే నిబంధన ఉన్నట్లు ఉంది, వీలుంటే ఆ 60 శాతం మార్కులు ఉండాలనే నిబంధనలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

అలాగే ఎస్టీ సంక్షేమం కొరకు 2014-15 బడ్జెట్‌లో రూ. 1,238 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ. 932 కోట్లు. అంటే దాదాపు 75 శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. 2015-16 బడ్జెట్‌లో రూ. 1,414 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ. 641 కోట్లు. అంటే దాదాపు 45 శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. 2016-17 బడ్జెట్‌లో రూ. 2,273 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ. 931 కోట్లు. అంటే దాదాపు 40 శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. అంటే, మొత్తంగా చూసుకుంటే సరాసరి ఎస్సీ / ఎస్టీల మీద ప్రభుత్వం ఖర్చు చేసింది ఈ మూడు బడ్జెట్‌లలో కేవలం 41 శాతం నిధులు మాత్రమే. ఒకవేళ ఈ బడ్జెట్ పూర్తయ్యే లోపల ఇంకొక వెయ్యి కోట్లు మంజూరు చేస్తే అది కాస్తా దాదాపు 60 శాతం వరకు ఉండవచ్చు.

బిసి సంక్షేమం విషయానికి వస్తే, గత మూడు బడ్జెట్‌లలో వారికి చాలా తక్కువ నిధులు కేటాయించారు. కానీ ఈసారి వారికి రూ. 5,000 కోట్లు కేటాయించారు. అలాగే Most Backward Classes కి నిధులు కేటాయించామని చెబుతున్నారు, చాలా సంతోషం. కనీసం మూడు సంవత్సరాలకైనా వారు గుర్తుకు వచ్చారు ప్రభుత్వానికి. కానీ, కొంతమంది నా దగ్గరకు వచ్చి మా Most Backward Classes లో 11 ఫెడరేషన్స్ ఉన్నాయని అంటున్నారు. ప్రభుత్వం మాత్రం రజకులకు మరియు నాయీ బ్రాహ్మణులకే ఈ బడ్జెట్‌లో ఇంత కేటాయిస్తున్నామని చెప్పింది. మిగిలినటువంటి ఫిషరీస్ గానీ, మేదరి గానీ, వడ్డెర గానీ, కుమ్మరి, బట్రాజు, కృష బలిజ, వాల్మీకి, కల్లుగీత కార్మికుల ఫెడరేషన్స్‌కి ఎలాంటి నిధుల కేటాయింపు లేదని వారి ఫెడరేషన్ నాయకులు నాకు తెలియజేశారు. కాబట్టి, it is my duty to inform our Finance Minister. కాబట్టి, ఆ రెండు ఫెడరేషన్స్‌కే కాకుండా మిగతా తొమ్మిది ఫెడరేషన్స్‌కి కూడా నిధులు కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, సబ్సిడీలో గొర్రెలను కూడా ఇస్తామంటుంది ప్రభుత్వం. ఇది కూడా చాలా సంతోషం అర్హులకి ఇవ్వండి. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, గొర్రెల పెంపకంలో మన రాష్ట్రాన్ని దేశంలో మొదటి రాష్ట్రంగా నిలబెడుతామన్నారు, చాలా సంతోషం. ఇలాంటి వెనుకబడిన కులాల వారికి ఆర్థిక సహాయం చేస్తానంటే ఎవరు

అడ్డుపడరు. అవసరమనుకుంటే గొర్రెల ట్రీట్‌మెంట్ కొరకు అంబులెన్స్‌లని కూడా ఏర్పాటు చేస్తామని అంటుంది ప్రభుత్వం. కానీ, నిన్న రాత్రి చూస్తే గాంధీ ఆసుపత్రిలో ఒక వీల్‌చెయిర్ కావాలంటే అతనికి ఆసుపత్రిలో వీల్‌చెయిర్ దిక్కులేదు, చనిపోయిన వారిని అంబులెన్స్‌లో ఇంటికి పంపించడానికి దిక్కులేదు. అలాంటి సమయంలో ఈ గొర్రెలను అంబులెన్స్‌లో తీసుకువెళ్లి ట్రీట్‌మెంట్ చేయించుకొని తీసుకువస్తారట. చాలా సంతోషం చేయండి. ఒక వీల్‌చెయిర్ ప్రొవైడ్ చేయనటువంటి పరిస్థితి నిన్న అన్ని జాతీయ టీవీ ఛానెళ్లలో చూపించిన విషయాన్ని అందరూ గమనించడం జరిగింది. మొన్ననే నీలోఫర్‌లో ఐదుగురు మహిళలు చనిపోయారు. మామూలుగా మనుషులకే దిక్కులేదు. ఇప్పుడు గొర్రెలకి అంబులెన్స్ ఏర్పాటు చేస్తారట, చేయండి.

ఇకపోతే, ఎరుకల కులాల వారికి ప్రభుత్వం నాలుగు ఆడపందులను, ఒక మగపందిని ఇస్తుందట. అవి తెల్లవా, నల్లవా తెలియదు. నల్లవి ఇస్తే గ్రామస్తులు వాటిని బయటకు పంపిస్తున్నారు. అలాగే వాటివల్ల రోగాలు వస్తున్నాయని హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు వాటిని పట్టుకుపోతున్నారు. ప్రభుత్వం ఏ పందులను ఇవ్వాలనుకుంటుందో ప్రజలకు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అర్హులుగా ఉన్నవారికి ఇవ్వండి. కానీ, ఒక ఫార్మ్‌హౌజ్‌గా పెట్టి, సొసైటీ ఫార్మ్‌చేసి, ఎలాగైతే కోళ్ళఫారం ఉన్నదో, డెయిరీ ఫారం ఉన్నదో అలాంటిది ఒక ఫారం తయారుచేసి ఆ తెల్లపందులను ప్రభుత్వం ఎక్కడి నుండి తీసుకువస్తుందో తీసుకువచ్చి, ఫార్మింగ్ చేసే ఆ సొసైటీలు అభివృద్ధి చెందుతాయి.

1990 సంవత్సరంలో డా॥ మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఫిషరీస్ మినిస్టర్‌గా పనిచేశాను. ఆంధ్రప్రదేశ్‌లో సముద్రం ఉండడం వల్ల 50 ఫీట్లకు నీళ్లు వస్తాయి కాబట్టి అక్కడ వారు పాండ్స్ కట్టుకొని ఫార్మింగ్ చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో ఈ రెండు నెలల్లోనే ఎండాకాలం రాకముందే చెరువులు, కుంటలలోని నీరు దాదాపు 60, 70 శాతం వరకు ఎండిపోయాయి. నాలుగు సంవత్సరాల నుండి చెరువులలలోని నీరు ఇంకిపోవడం వల్ల మత్స్యకారుల పరిస్థితి చాలా దుర్భరంగా మారింది. కాబట్టి వారికి తగిన ప్రోత్సాహం అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని నేను కోరుతున్నాను.

అలాగే విద్యుత్ విషయంలో చూసినట్లయితే, మన రాష్ట్రంలో విద్యుత్ కోత లేకుండా వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకి ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్‌ను నిరంతరంగా ఈ ప్రభుత్వం అందిస్తోంది. విద్యుత్‌కి అవసరమయ్యే డిస్కంల కోసం దాదాపు రూ.10,000

కోట్ల వరకు మనకు అప్పు వచ్చింది. కానీ, దీనికోసం బడ్జెట్‌లో రూ. 4,000 కోట్లు మాత్రమే కేటాయించారు. మిగిలిన రూ. 6,000 కోట్ల భారాన్ని ప్రజల మీద వేస్తారా? లేదా కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొస్తారా? ఈ భారాన్ని ఏవిధంగా తీరుస్తారో క్లారిఫై చేయవలసిందిగా నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. విద్యుత్‌కు సంబంధించి మన ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేసే విషయంలో డబ్బులు ఇచ్చే విధంగా, ఒకవేళ కొనుగోలు చేయకపోయినా అందుకు పెనాల్టీ కట్టే విధంగా ఒప్పందం చేసుకుంది. ఈ విషయం నిన్న అసెంబ్లీలో చెప్పారు. ఆ విషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా విద్యారంగాన్ని చూసినట్లయితే, మన రాష్ట్రం అక్షరాస్యతలో 29 స్థానంలో ఉన్నది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు డా॥ పల్లా రాజేశ్వరరెడ్డి గారు ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. నేను ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేయలేదు. కానీ, గ్రాడ్యుయేట్ వరకే చదివాను. వారు కాలేజీలు కూడా నడిపిస్తుంటారు కాబట్టి వారికి విద్య గురించి, అక్షరాస్యత గురించి తేడాలు తెలుసు. 400 ఇంజనీరింగ్ కాలేజీలలో దాదాపు 2 లక్షల సీట్లు ఉంటే, ఈరోజు 56,000 సీట్ల వరకే అడ్మిషన్స్ యివ్వడం జరిగింది. మిగిలిన సీట్లు ఎందుకు భర్తీ చేయలేదో నాకు అర్థం కావడం లేదు.

అధ్యక్షా, మైనారిటీల కోసం మన ప్రభుత్వం 2014–15 సంవత్సరంలో రూ. 1,030 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. కానీ ఖర్చు చేసింది మాత్రం రూ. 438 కోట్లు. 2015–16 సంవత్సరంలో రూ. 1,150 కోట్లు కేటాయించారు. కానీ రూ. 498 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అలాగే 2016–17 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ. 1,204 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మైనారిటీల కోసం రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు కోసం అదనపు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 60 శాతం వరకే ఖర్చు పెట్టడం జరిగింది.

అంతకుముందు ఇదే సభలో గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, హౌస్‌లోనే ఒక మీటింగ్ ఏర్పాటుచేసి, ఉర్దూ అకాడమీలో ఉన్న ఇబ్బందుల గురించి, మూతపడ్డ ఉర్దూ కంప్యూటర్ల గురించి తగిన చర్యలు తీసుకుంటామని, హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ విషయాన్ని వారికి గుర్తు చేస్తున్నాను. దాదాపు మూడు సంవత్సరాల నుండి 74 ఉర్దూ కంప్యూటర్లను మూసివేశారు, 34 ఉర్దూ లైబ్రరీలను మూసివేశారు, మక్కామసీదులో ఉన్న సిబ్బందికి ఆరునెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు, బయటి దేశాలకు చదువు కోసం వెళ్లిన ముస్లిం విద్యార్థులకు ప్రభుత్వం యొక్క నిధులు విడుదల కాక, అక్కడివారు ఇబ్బందులు

పడుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణలో పది జిల్లాలు ఉంటే, తొమ్మిది జిల్లాల్లో ఉర్దూ ఆఫీషియల్ లాంగ్వేజీగా ఉండేది.

ఖమ్మం తప్ప ఇక్కడ అన్ని జిల్లాల్లోనూ ఉర్దూ రెండో అధికార భాషగా ఉండేది. కాని 34 నెలలు గడిచిపోయాయి. ఒక్క జిల్లాను కూడా పెంచలేదు. పాత 9 జిల్లాలల విషయమై చెబుతున్నాను. ప్రస్తుతం 31 జిల్లాలైపోయాయి. ఈ సంవత్సరం వెంటనే నోటిఫికేషన్ జారీ చేయండి. తెలంగాణకు చెందిన మొత్తం 31 జిల్లాల్లో ఉర్దూను రెండో అధికార భాషగా ప్రకటించండి.

అలాగే విద్యుత్ విషయంలో చూసినట్లయితే, యాదాద్రిలో 1800 మెగావాట్లను రెండు సంవత్సరాలోల తీసుకొస్తామని ప్రభుత్వం అన్నప్పుడు విద్యుత్ మంత్రిగా నాకున్న అనుభవం ప్రకారం 36 నెలల్లో ఏ థర్మల్ స్టేషన్ నిర్మించలేరని అంటే, కాదు, కాదు మా దగ్గర రెడీమేడ్ టర్బైన్స్ ఉన్నాయి తీసుకువస్తామని చెప్పారు. 36 నెలలు అయినా ఇంకా ప్రారంభించలేదు. భద్రాచలం, మునుగోడులో 4,400 మెగావాట్ల ఉత్పత్తి చేస్తామన్నారు. జెన్‌కో ద్వారా ఒక్క మెగావాట్ కూడా పెరగలేదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. వారు బయటకి నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు. హిమాలయ పర్వతం వలే అప్పు వచ్చి కూర్చొని ఉంది మీ మీద. దీనిని ఎలా చేస్తారు? ఎన్ని కోట్లు ఇచ్చి మీరు డిస్కమ్స్‌ను పరిరక్షిస్తారు? ఈ విషయమై క్లారిటీ ఇవ్వండి.

అంతకుముందు శ్రీమతి సోనియాగాంధీ గారు రాష్ట్ర విభజన సమయంలో ఆలోచన చేసి, తెలంగాణలో విద్యుత్ కొరత ఉందని, రైతులు బోర్లు, బావుల మీద వ్యవసాయం చేస్తారు కాబట్టి విద్యుత్ కొరత ఉండకూడదని 4,000 మెగావాట్లతో ఒక ఎన్‌టిపిసి ప్రాజెక్టు ఇవ్వాలని యాక్టులోనే పొందుపరిచారు. అందులో భాగంగా 800 మెగావాట్లతో ఒక్క యూనిట్‌ని మాత్రమే ప్రారంభించారు మిగతా నాలుగు యూనిట్లని ప్రారంభించలేదు.

అలాగే ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంతవరకు ఏ ఆసుపత్రి పూర్తికాలేదు.

మెడికల్ కాలేజీలో సీట్లు తగ్గిపోతున్నాయి. పూర్తిగా మన ప్రభుత్వం ఆరోగ్యరంగంలో విఫలమైంది. ఈ హెల్త్ విషయంలో ఎన్నో వందల మంది చనిపోతున్నారు. ఖమ్మంలోని ట్రైబల్ ఏరియాలలో విషజ్వరాల వల్ల చాలా మంది చనిపోతున్నారు. వారిని ఆదుకోమని మేము ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు చెప్పడం జరిగింది. అక్కడ డాక్టర్లు ఎక్కువ మంది లేరు.

పారామెడికల్‌లో సిబ్బంది ఎక్కువగా లేదు. కాబట్టి పెద్ద ఎత్తున వారిని రిక్రూట్ చేయండి. ఇదిగో చేస్తాం, అదిగో చేస్తామని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి, ఇప్పటికే మూడు సంవత్సరాలైంది. ఏమన్నా అంటే, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అని చెబుతుంటారు.

మూడేళ్లు గడిచిపోయాయి. ఏమీ చేయలేకపోతే చెబుతారేమంటే, గత ప్రభుత్వం కారణంగా ఇలా అయింది. ఇంకా ఎప్పటివరకు గత ప్రభుత్వం గురించే చెబుతుంటారు, భాయి? మూడేళ్లు అయిపోయాయి. ఇప్పుడే మీరు మీ సమాధానం ఇవ్వాల్సి ఉంది. సుధాకర్ సాహబ్! ఈరోజు మీరు టీచర్ అయితే మా వల్లనే అయ్యారు. మీరు ఎమ్మెల్సీ అయితే మా వల్లనే అయ్యారు. ఈ రోజు మావల్లనే ఇక్కడ ఎమ్మెల్సీ అయి మాట్లాడుతున్నారు. ఈ కాంగ్రెస్సే నేడు కౌన్సిల్ తీసుకురాకపోయి ఉంటే, మీరు ఎమ్మెల్యే అయ్యేవారు కారు. ఇంతకంటే ఎక్కువగా మీరు మరి ఇంకేం ఇనాం కావాలి? కాంగ్రెస్ యొక్క బహుమానం ఉంది మీ కోసం.

లేకుంటే శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారిని ఎవరు గుర్తుపట్టేది? టీచర్లు మాత్రమే గుర్తుపడుతుండే వారు. ఈ రోజు ప్రతి ఒక్కరు వారిని చీఫ్ విప్ అని పిలుస్తున్నారంటే, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ శాసన పరిషత్తు ఏర్పాటు చేయడం వల్లనే ఈరోజు వారందరూ ప్రజలకు సేవచేసే అవకాశం కలిగింది. ఈరోజు ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోసం రూ.2000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కానీ, అందులో రూ.3,500 కోట్లు బకాయిలున్నాయి. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఎవరికోసం అధ్యక్షా?

మీ పిల్లలకు, నా పిల్లలకు అవసరం లేదు. కాని నిరుపేద పిల్లలకు, దళితుల పిల్లలకు, ట్రైబల్ పిల్లలకు, మైనారిటీల పిల్లలకు, బీసీల పిల్లలకు అవసరం ఉంది. ఇవ్వాళ ఫీజు రీఎంబర్స్‌మెంట్ విద్యార్థుల కోసం అధ్యక్షా.

మీరు పేపర్ చూడలేదా? గత ఏడాది ఎన్నో స్కూల్స్ మూతపడ్డాయి. మన చీఫ్ విప్ గారు, ఎందుకంటే, టీచర్లు పిల్లలకు చదువులు చెప్పడం లేదు మరియు అక్కడ పిల్లలు లేరు. అక్కడ పిల్లలు ఎందుకు రావడం లేదు.

బాగుంది. ఆనందదాయకమైన విషయం. ఇంకా చేయండి. మేము కూడ మీకు చేయూతనిస్తాం. మేము చెబుతున్నామేమిటంటే, ప్రభుత్వ పాఠశాలలు కొనసాగాలి. మేము సర్కారీ పాఠశాలల్లో పిల్లలను తీసుకురావడానికి చెబుతున్నాం. మన మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. దీనికి సమాధానం అతను ఇస్తారు.

సార్, వారు ఇట్లా డిస్టర్బ్ చేస్తున్నారు. నేను మాట్లాడితే తమరు బెల్ కొడుతున్నారు. అయ్యా, చీఫ్ విప్‌గారు గౌరవ మంత్రి ఇక్కడ ఉన్నారు. వారు సమాధానం చెబుతారు. మీరు అంత బరువు మోయకండి. బరువు మోసేవాళ్లు ఉన్నారు. వారు మోస్తారు. ఎవరి డ్యూటీ వాళ్లు చేస్తారు.

అధ్యక్షా, యూనివర్శిటీలలో కూడా రిక్రూట్‌మెంట్ లేదు. గత కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో మహాత్మాగాంధీ యూనివర్శిటీ, ఉస్మానియా యూనిర్శిటీ కలిపి మొత్తంగా 11 యూనివర్శిటీలు ఉన్నాయి. అందులో ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టులను రిక్రూట్‌మెంట్ చేయండి. ఈమధ్యనే గురుకుల పాఠశాలలను పెద్దఎత్తున ఓపెన్ చేస్తున్నామని వారు అన్నారు. చాలా సంతోషం. కానీ, దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. టీచర్ జాబ్‌లకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిఎస్‌సి పెట్టి, ఇప్పుడుమో గుంజుకున్నారు. గురుకుల పాఠశాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వేశారు. ఇవ్వాళ ఆ నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు.

అన్నం టీచర్ల ముందుకు తీసుకువస్తున్నారు. లాగేసుకుంటున్నారు. ఇలా ఎలాంటి ప్రభుత్వం, సాహబ్! ఇవ్వడం, తిరిగి వాపసు తీసేసుకోవడం, ర్యాట్ అండ్ క్యాట్ యొక్క గేమ్ ఆడుకుంటున్నారు మీరు, ఎలుక మరియు పిల్లి యొక్క. ఇక్కడ ఇస్తున్నారు పిల్లలకు, అక్కడినుండి లాగేసుకుంటున్నారు.

అలా చేయడం మంచిదికాదు. ఈ ర్యాట్ అండ్ క్యాట్ గేమ్ బాగోలేదు. దయచేసి తక్షణమే క్యాన్సిల్ చేసిన నోటిఫికేషన్‌ను మాడిఫై చేసి, గురుకుల పాఠశాలలో ఉన్న ఖాళీలను కొత్తగా నోటిఫికేషన్ వేసి, టీచర్లను అపాయింట్‌మెంట్ చేయండి. డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి, తక్షణమే రిక్రూట్ చేయండి.

అయిపోయింది సాహబ్! రెండు మూడు నిమిషాల్లో ముగిస్తున్నాను. ఆ పిల్లల ఏజ్ బార్ అయిపోతుంది. మీరు స్వయంగా యూనివర్శిటీలో చదువుకుని వచ్చారు.

మాకంటే ఎక్కువ అనుభవం వారికి ఉంది. మా కామారెడ్డి జిల్లాలో ఉన్న ముదిరాజ్ వాళ్లు చెబుతుంటారు. మా ఈటెల రాజన్న ఉన్నాడు, మాకు న్యాయం జరుగుతది, మామీద ఉన్న కేసులను కొట్టి వేయిస్తారని చెబుతుంటారు. నేను మొన్న రమేష్ అనే వ్యక్తిని అడిగితే... అన్నా! 240 కేసులలో ఇంకా 200 కేసులు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఆ అబ్బాయి

వారికి కూడా దగ్గర పిల్లవాడు. రేపు నేను ఎగ్జామ్ రాసిన తర్వాత ఉద్యోగం వచ్చినప్పుడు, పోలీస్ ఎంక్వైరీ జరిగితే నాకు ఉద్యోగం వస్తుందో, రాదో అని ఆ అబ్బాయి భయాందోళనలో ఉన్నాడు.

ఈరోజు విద్యార్థులు ఒక మీటింగ్ కూడా పెట్టడం లేదు. వారు ధర్నా చౌక్ పెడితే ప్రభుత్వం తీసేస్తున్నది. అలాగే 2014వ సంవత్సరం నుండి 2017వ సంవత్సరం వరకు చూసినట్లయితే వ్యవసాయం రంగంలో మనం మైనస్‌లో ఉన్నాం అధ్యక్షా. ఈ సంవత్సరంలో పంటలు మంచిగా పండటం జరిగింది. కానీ సోయా, మిర్చి, కందిపప్పులకు సరైన ధరలు లేవు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటింది. గత ప్రభుత్వాల కాలంలో హాస్టల్స్‌కు సరఫరా చేసిన దొడ్డుబియ్యం, మట్టి అన్నం, రాళ్ల అన్నం, పురుగుల అన్నం గురించి మాట్లాడకుండా, ఇప్పుడు మీరు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడండి.

ఇప్పటికే మూడేళ్లు ముగిశాయి. నవ తెలంగాణ, సామాజిక తెలంగాణ ఎలా నిర్మిద్దాం? మన యూనివర్శిటీలు స్టాండర్డ్ ఎలా అవుతాయి? మన ఆసుపత్రులు ఎలా స్టాండర్డ్ అవుతాయి? మీరు ఈ విషయాల్లో అధికా ప్రాధాన్యతనివ్వండి.

నేను అడిగిన ప్రశ్నలకు ఆర్థికశాఖ మంత్రిగారు సమాధానాలు ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రిగారికి చెప్పేది ఏమంటే నేను ఎక్కడా వ్యంగ్యంగా మాట్లాడలేదు. నేను చెప్పింది ఏమిటంటే పందుల పెంపకం గురించి ఈరోజు అన్ని మున్సిపాలిటీలలో ban పెడుతున్నారు. అవి ఇళ్లముందు తిరుగుతుంటే ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఎరుకల వారు మంచి బతుకు బతికే విధంగా చూడమని చెప్పాను. పౌల్ట్రీ ఫారం తరహాలో పందుల ఫారం పెట్టించి, సొసైటీని ఏర్పాటు చేసి, వాళ్లను పెద్దఎత్తున ప్రోత్సహించమని చెప్పాను. మంత్రిగారు రెండు ఫెడరేషన్లు గురించి మాత్రమే చెప్పినారు తప్ప, మిగిలిన వాటి గురించి చెప్పలేదని అన్నాను. అర్హులైన వారికి సహాయం చేసి, ముందుకు తీసుకుపోతుంటే, I will appreciate the Government. వారికి సహాయం చేయమని సలహా ఇచ్చాను.

అధ్యక్షా, మహిళా గ్రూపుల పావలా వడ్డీకి సంబంధించి 2015-16లో రూ.433 కోట్లు, 2016-17లో రూ.452 కోట్లు, మొత్తం దాదాపు రూ.1,017 కోట్లు గ్రూపులకు వడ్డీ మొత్తాన్ని కట్టనందుకు అదనంగా లోను కానీ రెన్యూవల్ కానీ కావడం లేదు. కావున తక్షణమే ఈ ఫండ్స్ రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

ఇన్‌టైమ్‌లో లోను కట్టిన వారికి 4 శాతం రిబేటు వస్తుంది. నిజామాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకి రూ.94 కోట్ల రిబేటు రాలేదు. తక్షణమే ఆ రిబేటు మొత్తాన్ని ఆ రైతులకు రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

మంత్రిగారు బడ్జెట్ మీద మాట్లాడకుండా చాలా వరకు రాజకీయ ఉపన్యాసం చేశారు. పదేళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదన్నారు. "బిల్లీ కే ఖాబ్ మే ఛిఛ్డే హి ఛిఛ్డే". అదే తరహాలో మీ కలలో కూడ ఉన్నాయి. మీరు చూసుకోండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

తెలంగాణ వచ్చింది, ఇది మన తెలంగాణ. విద్యార్థులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలు అందరూ కష్టపడి, కృషిచేసి, త్యాగాలు చేస్తేనే తెలంగాణ వచ్చింది. 545 మంది ఎంపీలలో మెజారిటీ ఎంపీలు ఒప్పుకుంటేనే తెలంగాణ వచ్చింది, అంతేకానీ ఇద్దరు ఎంపీలున్న పార్టీతో కాదనే విషయం మీకు కూడా తెలుసు. ఆంధ్రాపాలకులు అన్యాయం చేశారు కాబట్టే 1969లో కూడా ఉద్యమం జరిగింది, ఇప్పుడూ జరిగింది. కాబట్టి గత ప్రభుత్వం, గత ప్రభుత్వమని అనకండి. ఆ రెండు ఊతపదాలు మార్చండి. మీరొచ్చి 34 నెలలైంది, ఇక 24 నెలలు మాత్రమే మిగిలి ఉంది, 50 శాతం అయిపోయింది. ఇప్పుడు ప్రజలు మీ పనితీరును మాత్రమే చూస్తారు, గత గురించి చెప్పినా నమ్మరు.

అయిపోయింది. అరే అది మంచిగా ఉంది. వారు చేశారా లేదా చేయలేదా మీరేం చేశారో, అది చూపించండి. మీరు ఏమి చేస్తారో అది చెప్పండి. నేను అడిగిన క్లారిఫికేషన్స్‌కి రిప్లై ఇస్తారని ఆశిస్తున్నాను.

తేది: 25.03.2017

# ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమంపై పట్టించుకోని ప్రభుత్వం

అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పడానికి ముందు నేను ఒకటి, రెండు విషయాలు వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రభుత్వం కొత్త పథకాలను ప్రవేశపెడుతూ, అందుకు బడ్జెట్‌ను కూడా కేటాయించడం జరిగింది. బిసిలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు, చాలా సంతోషం. కాని ఆ పథకాల అమలు ఏప్రిల్ నుండి జరుగుతుంది. 2016-17 బడ్జెట్‌లో ఎంత ఖర్చు పెట్టారు, ఎంత డబ్బు మిగిలిపోయింది? సెకండ్ అండ్ థర్డ్ ఇన్‌స్టాల్‌మెంటు ఎప్పటివరకు వస్తుంది? ఏఏ స్కీమ్‌కి ఎంత పెట్టారు?

దీనిపై దృష్టిసారిస్తే అది బాగుండేది. కాని ఏ స్కీమ్ అయితే ప్రారంభం కాలేదో, దాని గురించి ప్రస్తావిస్తున్నారు. Zero hour లో దీనిపై చెప్పండి. దృష్టి సారించనివ్వండి. ఇప్పుడేతై నేను దీని గురించి మాట్లాడటానికి డైరెక్షన్ కావాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, సరే నేను డైరెక్టర్‌గా చెప్పాను. మీరు తిప్పి చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు అన్నారు కావాలంటే రికార్డ్‌లను కూడా తెప్పించుకొని వినండి. మూడు బడ్జెట్‌లలో కూడా ఈ వర్గాల వారికి ఎంత కేటాయించారో అంత ఖర్చుపెట్టినట్లుగా లేదు. 2016-17వ సంవత్సర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ మరియు బలహీనవర్గాల వారికి కేటాయించింది రూ.3,117 కోట్లు, ఖర్చు చేసింది రూ.2,113 కోట్లు ఖర్చుపెట్టినట్లుగా శ్రీ జోగు రామన్నగారు తెలిపారు. మీరు చెప్పిన లెక్కల ప్రకారం మిగిలిన 30 శాతానికి ఆర్థికశాఖ మంత్రిగారు assurance ఇవ్వాలని కోరుతున్నాను. వారికి కేటాయించిన నిధులలో మిగిలిన నిధులను విడుదల

చేయాలని కోరుతున్నాను. వారికి కేటాయించిన నిధులను క్యారీ ఫార్వర్డ్ కాకుండా, వారిని మోసం చేయకుండా మిగిలిన నిధులను విడుదల చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా మిగిలిన పథకాలను కూడా పూర్తిచేయాలని ఆశిస్తున్నాను.

2016-17 సంవత్సర బడ్జెట్‌లో ఎస్టీలకు రూ.2,273 కోట్లను కేటాయించగా, రూ.931 కోట్లను మాత్రమే అంటే 41 శాతం మాత్రమే ఖర్చుపెట్టినట్లుగా ఎస్టీ వెల్ఫేర్ మినిస్టర్‌గారు తెలియజేశారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు, మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులలో ఖర్చు మాత్రం చాలా ఉంది. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను మార్చి డెవలప్‌మెంట్ ఫండ్స్‌గా తీసుకొచ్చి పెడుతున్నారని, దానిలో క్యారీ ఫార్వర్డ్‌గా ఉందని, ఆ నిధులను వేరే పథకాలకు మళ్లిస్తే వారిమీద తగు చర్యలు తీసుకుంటారని వివరించారు. దానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చాలా కష్టపడి తయారుచేశాము. దానికంటే మంచిగా తగు మార్పులు చేసి కొత్త బిల్లును తీసుకొస్తున్నారు. దానికి చాలా సంతోషపడుతున్నాము. కానీ అపెక్స్ బాడీ ఛైర్మన్‌గా అప్పుడు సీఎం గారే ఉన్నారు. ఇప్పుడూ సీఎం గారే ఉన్నారు. ముఖ్యమంత్రి గారు ఈ మూడు సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మీద ఒక్కసారి కూడా మీటింగ్ పెట్టలేదు. కానీ ఇప్పుడు చట్టం చేశాము అంటున్నారు. నాలుగు నెలలకు ఒకసారి కమిటీ మీటింగ్స్ పెడతామంటున్నారు పెట్టండి. మీరు ఒకసారి బడ్జెట్‌లో వారికి నిధులను కేటాయించిన తరువాత వారికి హక్కు వస్తోంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో వారి శాతం ఎక్కువగా ఉంది కాబట్టి వారి హక్కు వారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఇతర శాఖలకు కొంత నిధులు తగ్గించి అయినా సరే, సంక్షేమ శాఖకు మాత్రం 100 శాతం నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

అదేవిధంగా జనాభా ప్రాతిపదికన ప్రకారం తండాలను పంచాయితీలుగా చేసి సర్పంచులను నియమిస్తామన్నారు. ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేవు. కాదు సోదరా! ఒకదాని మీదనే చెప్పాను. ఐదు విషయాలపై మాట్లాడాల్సి ఉంది నాకు. హోంమంత్రి గారు చేస్తారు. మీరు గౌరవనీయులైన మనిషి. మేము మీ గురించి ఏమి చెప్పలేము.

ఇప్పుడు కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటుచేయండి జరిగింది. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఉంటే జిల్లాలు మూడు అయినా, నాలుగు అయినా కూడా జిల్లా పరిషత్ ఛైర్మన్ మాత్రం ఆయన పీరియడ్ పూర్తయ్యే వరకు ఆయనే కొనసాగుతారని చెబుతున్నారు. అలాగే ఎస్సీ తండాలను జనాభాను ప్రాతిపదికగా తీసుకొని

పంచాయతీలుగా డిక్లేర్ చేయండి. సమయం పూర్తికాగానే వారు సర్పంచ్‌లుగా ఎన్నికవుతారు. గ్రామపంచాయతీ సపరేట్ అవుతుంది. వారికి ఎలక్షన్స్ పెట్టడం జరుగుతుంది. కొత్తగా జిల్లాలు ఏర్పడిన తరువాత కూడా పాత పద్ధతిలో జిల్లా పరిషత్తు ఏవిధంగా అయితే కొనసాగుతుందో, అలాగే పంచాయతీలు డిక్లేర్ చేసిన తరువాత కూడా తండా పంచాయతీలకు ఎలక్షన్స్ వచ్చినప్పుడు వారు కూడా ఛైర్మన్‌గా ఎన్నిక అవుతారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ట్రైబల్ జనాభా 9.5 శాతం వరకు పెరిగారు. గతంలో వీరు 6 శాతం మాత్రమే ఉండేవారు. కేంద్ర ప్రభుత్వంలో కూడా వీరి జనాభాను ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచాలని, అదేవిధంగా రాష్ట్రంలోని ఉద్యోగ, రాజకీయ, విద్యారంగాలలో మరియు ఇతర రంగాలలో వారి సీట్ల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను.

సంపూర్ణంగా లేకుండే. మేము ఈ విధంగా చేస్తున్నాం. ఏం చేస్తున్నారు? మీరు ఇమాంలకు ఒక వెయ్యి రూపాయలు ఇచ్చారు. అక్కడ ఐదువేల రూపాయలున్నాయి. మీరు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తున్నారు. అక్కడ ఏడువేలు ఇమాంలు, మోజన్‌ల జీతం ఉంది. మీరు చెప్పకూడదని చెబుతున్నారు. ఎక్కడో మీరు కూడా చెప్పారని నేను చెబుతున్నాను, లేకపోతే నేను చెప్పేవాణ్ణి కాదు. ఈ విధంగా ఉర్దూ గురించి మీరు చెప్పారేమంటే ఒకటే జిల్లా ఖమ్మం మిగిలిపోయింది. నేటి వరకూ మూడేళ్ళలో ఈ ఖమ్మం జిల్లాలో ఉర్దూ చేయలేకపోతున్నారు మీరు. ఎప్పుడు చేస్తారు? specific date చెప్పండి. ఏమంటే ఈరోజు మేము ఉర్దూను అక్కడ రెండో అధికార భాష చేస్తాం. అప్పుడు 10 జిల్లాలు ఉండే. 10 పోయి 31 జిల్లాలు అయ్యాయి. ఈ 31 జిల్లాల తెలంగాణలో తిరిగి కొత్త నోటిఫికేషన్ ఇవ్వండి. ఇందులో రెండో అధికార భాషగా ఉర్దూను డిక్లేర్ చేసేందుకు మీరు assurance ఇవ్వండి. అయితే ఎన్ని రోజుల్లో, ఎప్పుడు, ఎలా చేస్తారు? దాని రోడ్ మ్యాప్ చూపించండి. దాని తర్వాత ఉర్దూ కంప్యూటర్ సెంటర్లు ఉన్నాయి. 43 సెంటర్లన్నీ మూతపడ్డాయి. మీరు వాటిని ఎప్పుడు తెరుస్తారు? వీటి కిరాయి (అద్దె)లు చెల్లించకపోవడంతో మూతపడ్డాయి. కంప్యూటర్ సెంటర్ మూతపడింది. outdated computers అయిపోయాయి. అక్కడ పనిచేసే వారికి జీతం లేదు. ఈ విధంగా అన్యాయం జరుగుతుంది. మైనారిటీ సంక్షేమ శాఖ ఏమాత్రం పనికిరాకుండా అయిపోయింది. ఇదేవిధంగా అన్ని 33 ఉర్దూ లైబ్రరీలు మూతపడిఉన్నాయి. వీరికి జీతం లేదు. కరెంటు బిల్లు లేదు. మైనారిటీ సంక్షేమశాఖ తరపు నుంచి మన డిప్యూటీ సీఎంగారు చెప్పారేమంటే, గత సంవత్సరం మైనారిటీల బడ్జెట్ 1204 కోట్లు ఉండేది. అందులో, ఎక్కడో కేవలం 603 కోట్లు, ఎక్కడో

కేవలం 800 కోట్లు ఖర్చయినట్లు చూపిస్తున్నారు. ఏదేమైనా, ఎంతైందో, 63% మాత్రమే ఖర్చయింది. ఛైర్మన్‌గారు నేను మీ ద్వారా డిప్యూటీ సీఎం గారితో కోరేదేమనగా, ఈ ఫండ్స్ ఏవైతే మిగిలిపోయాయో, వరుసగా మూడేళ్ళుగా ఇలాగే అవుతోంది. ఒక సంవత్సరం అయితే 40% ఖర్చయితే, చెప్పారేమంటే, కొత్త ప్రభుత్వం ఉంది, 10 నెలల బడ్జెట్ ఉంది, బాగుంది. మళ్లీ అయితే 52% అయింది. ఇప్పుడు 63% మీద వచ్చి ఆగిపోయింది. తెలంగాణ ప్రత్యేక ఏర్పాటు కాకముందు సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం జనాభా 9.2% ఉండేది. కాని ప్రస్తుతం తెలంగాణ యొక్క ముస్లిం మరియు క్రిస్టియన్ జనాభా 14% ఉంది. నేను కొత్త బడ్జెట్ విషయం గురిచి మాట్లాడటం లేదు. పాత బడ్జెట్ ఏదైతే 1204 కోట్లు ఉందో, అందులో మీరు అదనంగా 80 కోట్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. దానిని కలిపితే, ఇప్పుడు కొత్త బడ్జెట్ తక్కువైపోతుంది. ఒకవేళ మేము 2017-18 బడ్జెట్‌ను చూస్తే, ఇంకా తక్కువైపోతుంది. కాని నా యొక్క వినతి మీతో ఏమిటంటే, ఏవైతే స్కీంలను ఇచ్చేందుకు హామీ ఇచ్చారో, వాటిని అమలు చేయండి. మా సుధాకర్ రెడ్డి గారు చెప్పేదేమిటంటే, మాటిమాటికి ఆంధ్రప్రదేశ్ పేరు తీసుకొనబడుతుంది. నేనైతే తీసుకోలేదు.

దర్గాహ్ హుస్సేన్ షా వలీకి చెందిన 1622 భూమి ఏదైతే ఉందో, దాని కేసు కోర్టులో ఉంది. కొన్ని allotments అయిపోయాయి. ఏవిధంగానైతే ఇందులో ల్యాంకో ఉంది, మరియు ఎన్నో కంపెనీలకు కేటాయించబడింది. కాని ఏదైతే 800 ఎకరాల బాకీ ఉందో, నేను ఇదే సెషన్‌లో ఇస్తానని సీఎం గారు ప్రకటించారు. నేను మీకు ఆ ప్రకటనను గుర్తు చేయిస్తున్నాను. As a Deputy Chief Minister and Minister for Revenue వక్ఫ్‌ను కూడా మీరే చూస్తున్నారు. 800 ఎకరాల శుభవార్త మీరు ఎప్పుడు ఇస్తున్నారు? నేను ఎప్పుడు మీకు మిఠాయి తినిపించాలి. మరియు మీరు ఎప్పుడు మాకు ఈ శుభవార్త ఇస్తారు? దాని గురించి నాకు చెప్పండి. Delhi తరహాలో ఇస్లామిక్ సెంటర్ గురించి ముఖ్యమంత్రిగారు హౌజ్‌లో ప్రకటించారు. మీరు చెప్పారేమంటే, ఆరు ఎకరాల భూమి మీద అది నిర్మించబడనున్నది. ఆ ఆరు ఎకరాలు ఎక్కడున్నాయి? ముందు ఏదైతే ఇచ్చారో, దానికి కోర్టు నుంచి స్టే వచ్చేసింది. ఇప్పుడు ఏ ప్రదేశంలో ఇస్తారు. ఈ బిల్డింగ్ ఎప్పుడు నిర్మించబడాల్సి ఉంది. దాని ఫండ్ already release చేసి, కొత్త హెడ్ తయారచేసి, అందులో ట్రాన్స్‌ఫర్ చేశారా? దాని గురించి తెలపండి. మరియు స్మశాన వాటికల విషయంలో స్థలాల కోసం ఎక్కడైనా కూడా భూమి ఉంటే, చూపించండి. కాకపోతే ఏవిధంగానైతే నరేగా కార్యక్రమాలు మనం చేశామో 20% : 80% లెక్క ప్రకారం చేయండి. ఇప్పుడు దాని తర్వాత ఎస్సి వెల్ఫేర్...

గృహనిర్మాణ రంగంలో ఎస్సీల కోటా ఎక్కువగా ఉంటుంది. ఇండ్లు లేనివారు, గుడిసెలలో ఉండేవారు ఎక్కువ శాతం మా దళిత సోదరులే ఉంటారు కాబట్టి, గృహనిర్మాణాలు వేగంగా జరిపించి వారికి ఇండ్లను కేటాయించాలని కోరుతున్నాను. అలాగే ఎస్సీలకు మూడు ఎకరాల భూమి పంపిణీ కార్యక్రమం కూడా చాలా నెమ్మదిగా జరుగుతోంది. దానిని కూడా వేగవంతం చేయాలని కోరుతున్నాను.

రూ. 50,000 కోట్లను ఐదు సంవత్సరాలలో దళితుల సంక్షేమానికి ఖర్చు పెడతామని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు రూ. 10,000 కోట్లను కూడా ఖర్చుపెట్టడం జరగలేదు. ఎస్సీ వెల్ఫేర్‌కు ఎంత కేటాయించారో ఆ నిధులను విడుదల చేసి ఖర్చు పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. women and child welfare లో అంగవికలాంగులకి సంబంధించి గత సంవత్సరం రూ. 42 కోట్లను కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 37 కోట్లను మాత్రమే కేటాయించారు. రాష్ట్ర జనాభాలో 51 శాతం స్త్రీలు ఉన్నారు. వారికి కూడా కేబినెట్‌లో కనీసం మూడు సీట్లన్నా కేటాయించాలని కోరుతున్నాను. స్త్రీలకు కేబినెట్‌లో, కార్పొరేషన్లలో సీట్లను కేటాయిస్తూ, సమాన హక్కులను కల్పించాలని కోరుతున్నాను. సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి రాష్ట్రంగా ఉందని ఏవిధంగా అంటున్నారో అదేవిధంగా వారికి భారీ మొత్తంలో నిధులను కేటాయించాలని, కేటాయించడమే కాకుండా కేటాయించిన నిధులను ఖర్చుపెట్టినప్పుడే మొదటి రాష్ట్రం అవుతుందని, అప్పుడే నిజమైన అభివృద్ధిని సాధించడం జరుగుతుందని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

తేది: 27.03.2017

# అప్రాప్రియేషన్ (ద్రవ్య వినియోగ) బిల్లుపై చర్చ

2017–18 ఆర్థిక సంవత్సరానికి ఫైనాన్స్ మినిస్టర్ ప్రవేశపెట్టిన అప్రాప్రియేషన్ బిల్లుల మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరుసగా ఇది నాలుగో అప్రాప్రియేషన్ బిల్లు. నాలుగోసారి కూడా ఫైనాన్స్ మినిస్టర్, పెద్దలు ఈటెల రాజేందర్ గారు ప్రవేశపెట్టారు. గతం నుంచి కూడా మేము ఇదే సభలో, ఇదే మైకు నుంచి చెబుతూ వస్తున్నాం. 2014–15లో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టినపుడు మేము దాని మీద డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశాం. ఇది వాస్తవానికి దూరంగా ఉంది, ఈ బిల్లులో లక్ష కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. మనకు ఇంత రెవెన్యూ రాదు, సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే ట్యాక్సెస్ కలిపినా ఇంత రాదని మేము చెప్పాం. లేదు, లేదు, మనది కొత్త రాష్ట్రం, మేము చేస్తామన్నారు. తప్పేమీ లేదు, చేయండని అందరమూ అప్రిషియేట్ చేశాం. మాకున్న అనుభవంతో చెప్పాం, వారు వినలేదు. మొదటి సంవత్సరం బడ్జెట్‌లో చెప్పినట్లుగా ఖర్చు రీచ్ కాలేకపోయారు. చివరికి మేము చెప్పినట్లుగా రూ.62వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే 62 శాతం ఖర్చయింది, మిగతాది కాలేదు. ఆ తర్వాత సంవత్సరంలో రూ.1.15 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టినపుడు కూడా మేము అన్నాం. పోయిన సంవత్సరం టార్గెట్ రీచ్ కాలేకపోయారు కదా, ఎందుకు ఇంత పెట్టారని అడిగాం. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు ఏమన్నారంటే – అది పదినెలల బడ్జెట్ కాబట్టి వాస్తవంగా అంత ఖర్చుకాలేదు, కానీ ఈ

సంవత్సరం పకడ్బందీగా చేస్తున్నాం, అప్పుడు అధికారులు కూడా లేరు. ఈసారి అధికారులున్నారు, పూర్తిస్థాయిలో ఖర్చు చేస్తామన్నారు. రూ. 1,15,689 కోట్ల బడ్జెట్ పెట్టి, చివరికి రూ. 93వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. మొత్తం బడ్జెట్‌లో 70 శాతం మించి ఖర్చు చేయలేదు. 2016-17 సంవత్సరానికి వస్తే రూ. 1,30,415 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. అప్పుడు కూడా మేము చెప్పాం. కాదు కాదు, ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో మేము ఖర్చు చేస్తామన్నారు. తర్వాత ఏమంటున్నారంటే, డీమానిటైజేషన్ ప్రభావం వల్ల ఖర్చు చేయలేకపోయాం, తగ్గిందని చెబుతున్నారు. రూ. 1.12 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని వారు అంచనా వేస్తున్నారు కానీ అది రూ. 1.05 లక్షల కోట్లకు మించదని మాకున్న అంచనా. మళ్లీ ఈ సంవత్సరం అదే తప్పు చేస్తున్నారు. ఒకసారి చెబితే ప్రజలు నమ్ముతారు. కానీ కంటిన్యూగా మొదటి, రెండు, మూడు సంవత్సరాల నుంచి ఆవిధంగా చెప్పుకుంటూ వస్తుంటే ప్రజలు నమ్మరు.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 1,49,646 కోట్లు పెట్టారు, అంటే దాదాపు రూ. 1.50 లక్షల కోట్లతో ముందుకు పోవాలని, ఆ పద్దులను ఆమోదించాలని మాముందు పెట్టారు. ఒకసారి చరిత్ర చూస్తే, 2013-14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫైనాన్స్ మినిస్టర్ ఆనం రామనారాయణరెడ్డి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ. 1,15,179 కోట్లు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, రెండు రాష్ట్రాలలో ఈ రెండు సంవత్సరాలలో అల్లావుద్దీన్ అద్భుతదీపం ఏమైనా ఉందేమో తెలియదు కానీ రెండు రాష్ట్రాల బడ్జెట్ మొత్తం రూ. 3 లక్షల కోట్లు అయింది, అందే వంద రెట్లు పెరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో బడ్జెట్ రూ. 1.15 లక్షల కోట్లుంటే, రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడ ఆంధ్రప్రదేశ్‌లో రూ. 1.50 లక్షల కోట్లు, ఇక్కడ రూ. 1,49,646 కోట్లు బడ్జెట్ పెట్టారు. ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్లు పెట్టారంటే సడెన్‌గా ఈ రెండు రాష్ట్రాలలో గోల్డ్‌మైనింగ్ యాక్టివిటీ ఏదైనా జరిగిందా?

ఎవరో వజ్రవైఢూర్యాల గనులు మింగేశారు. ఏమైందో, అకస్మాత్తుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో, ఏమంటే 115% బడ్జెట్ మనది పెరిగిపోయింది.

ఇలాంటి బడ్జెట్ పెట్టడానికి దోహదపడిన అంశాలేమిటి? స్టాంపు డ్యూటీ తగ్గిపోయిందన్నారు. ఎక్సైజ్‌లో తప్ప ఎక్కడా ఆదాయం పెరగలేదన్నారు. ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. ఏ రోడ్డు మీద చూసినా బార్ షాపులున్నాయి. యస్, ఎక్సైజ్‌లో ఆదాయం పెరిగిందని ప్రభుత్వమే చెబుతోంది. మిగతా ట్యాక్సులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్స్,

భూముల విక్రయాలు తదితర వాటిల్లో రెవెన్యూ రాలేదు. ఇలాంటి టైములో రూ. 1,49,646 కోట్ల బడ్జెట్ పెట్టి, ఖర్చు విషయంలో రీచ్ అవుతామంటే... ఇదంతా అల్లావుద్దీన్ అద్భుతదీపంలా కనబడుతోంది.

వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద మాకు డౌట్ ఉంది. వ్యవసాయం విషయానికి వస్తే, తమకు తెలియంది కాదు, మనమందరమూ వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లమే. మన రాష్ట్ర పారిశ్రామిక రాష్ట్రం కాదు, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. మన రాష్ట్రంలో ఉన్న 67 శాతం ప్రజల వృత్తి ఏదంటే... వ్యవసాయం. అంటే మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రమని చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాల నుంచి చూస్తే – వర్షాలు లేనందువల్ల, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేనందువల్ల, ఇతరత్రా సమస్యల వల్ల కంటిన్యూగా రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఆ గవర్నమెంటు, ఈ గవర్నమెంటు అని అనడం లేదు, అన్ని ప్రభుత్వాల హయాంలలో రైతులు కష్టపడుతూనే ఉన్నారు. ఇప్పుడు నేను ఉపన్యాసం ఇవ్వకుండా డైరెక్టుగా కొన్ని పాయింట్స్ మాత్రమే ప్రస్తావిస్తాను.

రైతులకు సంబంధించి లక్ష రూపాయల వరకున్న రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. నాలుగు విడతలలో రూ. 17వేల కోట్లు మాఫీ చేస్తామన్నారు. ఇంతవరకు రూ. 12,500 కోట్లు మాఫీ చేశారు, ఇంకొక రూ. 4వేల కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టారు. సరే, ఈ 4వేల కోట్లను వారు ఇచ్చేస్తారు. గత మూడు సంవత్సరాల నుంచీ గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖామంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పుకుంటూ వచ్చారు. ఈ లక్ష రూపాయలకు సంబంధించిన ఇంటరెస్ట్ అమౌంట్ ఏదైతే ఉందో, దానికి సంబంధించి రైతులు ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు, మేము ఆ ఇంటరెస్ట్ అమౌంట్‌ను కడతామని చెప్పారు. సంతోషం, కానీ బడ్జెట్‌లో ఆ విషయమై ఎక్కడా కూడా ఇండికేషన్ చూపించలేదు. దయచేసి ఈ చర్చకి రిప్లై ఇచ్చే సమయంలోనైనా చెప్పమనండి. నాలుగు సంవత్సరాల నుంచి డిలే చేసినందుకు మొత్తం ఎంత ఇంటరెస్ట్ అవుతుంది, ఎన్ని వేల కోట్లు ఉంటుంది, ఏ రూపంలో రైతులకు చెల్లిస్తారనే వార్త ఈ సభ ద్వారా రైతులకు పోవాలని మనవి చేస్తున్నాను.

విద్యుత్ విషయానికి వస్తే, సెంట్రల్ డిస్కం, నార్తర్న్ డిస్కం, ఈ రెండు కూడా రూ. 10వేల కోట్ల వరకు అప్పుల్లో ఉన్నాయి. వాళ్లు టిఎస్ఇఆర్‌సికి కూడా సబ్మిట్ చేశారు. రైతులకు సంబంధించి క్రాస్ సబ్సిడీ క్రింద రూ. 4వేల కోట్లు పెట్టారు. రూ. 6వేల కోట్లు ఈ

సంవత్సరానికి వచ్చింది, చూస్తుండగానే వచ్చే సంవత్సరం కూడా కలిసిపోతుంది, దానికి మరొక రూ. 6వేల కోట్లు, అంటే మొత్తం రూ. 12వేల కోట్లు అవుతుంది, ఆ మేరకు క్రాస్ సబ్సిడీని పెంచి ఇస్తారా? వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ సమయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు పెరిగింది కాబట్టి క్రాస్ సబ్సిడీ పెరుగుతుంది. ఆ క్రాస్ సబ్సిడీ గురించి బడ్జెట్‌లో ఏమీ చెప్పలేదు, కనీసం అప్రాప్రియేషన్ బిల్లుకు రిప్లై ఇచ్చేటప్పుడైనా చెప్పాలని కోరుతున్నాను. రూ. 4వేల కోట్లు ఇప్పుడు ఇస్తున్నారు, మరి రూ. 6వేల కోట్లను గవర్నమెంటు చెల్లిస్తుందా? ఉదయ్ స్కీము వచ్చిన తర్వాత స్టేట్ గవర్నమెంటే అప్పులు తెచ్చుకోవాలి. బాండ్స్ రెయిజ్ చేసుకోమని చెప్పారు. బాండ్స్ రెయిజ్ చేసి ఇవ్వగలుగుతారా? రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందా, లేకపోతే గృహావసరాల వినియోగంలో ప్రజల మీద అదనపు భారం వేసి వసూలు చేస్తారా, పారిశ్రామికవేత్తల నుంచి వసూలు చేస్తారా? దయచేసి రూ. 6వేల కోట్లకి సంబంధించి క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని ఫైనాన్స్ మినిస్టర్‌గారికి తెలియజేస్తున్నాను.

ప్రజల మీద అదనపు భారం వేసి కలెక్ట్ చేస్తారా? పరిశ్రమల వద్ద కలెక్ట్ చేస్తారా ఈ రూ. 6,000 కోట్లు ఎక్కడి నుండి కలెక్ట్ చేస్తారనే విషయంలో క్లారిటీ ఇవ్వాలని మీద్వారా గౌరవ ఆర్థికమంత్రివర్యులను కోరుతున్నాను.

ఇప్పుడు అందజేసే 9 గంటల ఉచిత విద్యుత్తే కాకుండా రాబోయే రోజుల్లో రైతులకి 24 గంటలు విద్యుత్తు అందజేస్తామని, వాటికి మీటర్లు ఫిట్ చేయబోతున్నామని చెబుతున్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లోనే అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మరియు నేను విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నాను. అప్పుడు అధికారంలోకి వచ్చిన మొదటిరోజే రైతులకి 7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 1,200 కోట్లు సర్‌ఛార్జ్ మాఫీ చేయడం జరిగింది. అలా ఉచిత విద్యుత్ సరఫరా అని చెబుతున్నప్పుడు రైతులకి అందించే విద్యుత్‌కి మీటర్లు ఎందుకు ఫిట్ చేస్తున్నారో తెలపాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఈ మీటర్ల ఆలోచన ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. ఒకవేళ మీటర్లు బిగిస్తే, ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో బిగిస్తున్నదో తెలియ జేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**విద్యుత్ రంగం:** ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభలో మాట్లాడుతున్న విషయాన్ని గమనించడం జరిగింది. రూ. 12వేల కోట్లతో అదనపు విద్యుత్తును కొనుగోలు చేసి రాష్ట్రంలో నిరంతర విద్యుత్‌ని సరఫరా చేశామని చెప్పారు. సంతోషం, ఎవరూ కూడా

కాదనలేరు. కానీ, ఆ విద్యుత్తుని అప్పులు చేసి కొనుగోలు చేశాం. ఆ అప్పులు తీర్చేది ఎలా? ఆ అప్పులు ఎలా తీరుస్తామనేది చెప్పకుండా ఇదంతా మేమే చేశాం, కాంగ్రెస్ పార్టీ వారు కాదని అన్నారు. 33కెవి అని, 132కెవ అని, 400కెవి అని చెప్పారు. కానీ, అసలుది చెప్పలేదు. భూపాల్‌పల్లిలో 2007లో 600 మెగావాట్ల యూనిట్లకి మేమే శంకుస్థాపన చేశాం. 2010లో 1200 మెగావాట్లకి జైపూర్‌లో మేమే శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రెండింటిలో గత సంవత్సరమే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. కానీ, ప్రభుత్వం ఫౌండేషన్ వేసినటువంటి భద్రాద్రి, యాదాద్రి ఇంతవరకు పూర్తి కాలేదు. జెన్‌కో ద్వారా థర్మల్ విద్యుత్తు ఒక్క మెగావాట్ కూడా పెరగలేదు. మేము తప్పులు చేసినవి చెప్పండి, కానీ మేము చేసిన మంచి పనులు కూడా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చి గత ప్రభుత్వం మంచి పని చేసిందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు.

నీతి ఆయోగ్ వచ్చిన తరువాత ప్లాన్, నాన్-ప్లాన్ తీసివేశారు కాబట్టి, బిల్లులో మార్పులు తీసుకువచ్చి అందులో ఇంకా కొన్ని మెరుగైన చట్టాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశామని మమ్మల్ని అప్రిషియేట్ చేశారు. అందుకు మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చేసిన మంచి పనులకి నేను గానీ, మా గౌరవ సభ్యులుగానీ మా పార్టీ తరపున ఎన్నడూ అప్రిషియేట్ చేస్తూనే ఉంటాము. మంచి పనులు చేసినప్పుడు, మంచి పనులు చేశారని చెప్పేందుకు నూతన తెలంగాణలో ఒక మంచి సంప్రదాయం తీసుకురావాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఎప్పుడూ ఏమీ చేయలేదని క్రిటిసైజ్ చేయడం మంచిది కాదు.

మేము విద్యుత్ కొరకు ఏమి చేయాలో చేశాం, ఇప్పుడు విద్యుత్తు వస్తుంది. మేము చేసింది చెప్పడం లేదు. వారే చేశారని చెబుతున్నాను. పబ్లిక్ చూస్తున్నారు, అల్టిమేట్‌గా 2019లో పబ్లిక్ దీనికి సమాధానం ఇస్తారని తెలియజేస్తున్నాను.

**వ్యవసాయరంగం:** వ్యవసాయ రంగంలో గ్రోత్ రేటు చాలా పడిపోతోంది. గత బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 16.21 శాతంగా నిధులు కేటాయిస్తే, ఈ సంవత్సరం 15.49 శాతంగా నిధులు కేటాయించడం జరిగింది. 67 శాతంగా ఉన్నటువంటి రైతులకి బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయిస్తారని అనుకుంటే, ఇంకా దానిని ప్రభుత్వం తగ్గిస్తుంది.

**డబుల్ బెడ్‌రూం:** డబుల్ బెడ్‌రూం నిర్మాణానికి రూ.17,000 కోట్లు అవసరం ఉంటుంది. ఆ నిధుల విషయంలో కూడా బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. కనీసం

హడ్కో ద్వారా గానీ, కేంద్ర ప్రభుత్వం ద్వారా గానీ నిధులు సేకరిస్తామని కనీసం అప్రాప్రియేషన్ లోనైనా తెలియజేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం అప్పులు తెచ్చినా ఏ బ్యాంకు నుండి తీసుకువస్తున్నారు, ఎక్కడి నుండి తీసుకువస్తున్నారనే సోర్స్ చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే, ప్రజలకు అన్ని విషయాలు తెలియాలి. మాకు ఇల్లు రాబోతోంది, అందుకు తెలంగాణ ప్రభుత్వం ఇంత అప్పు చేయబోతున్నదని, దానికి హడ్కో ద్వారా ఇంత రుణం తీసుకువస్తారట, కేంద్ర ప్రభుత్వం నుండి ఇంత రుణం తీసుకువస్తారట అనే విషయాలు ప్రజలకు తెలియాలి.

**విద్యారంగం:** అధ్యక్షా, కెజీ టు పీజీ అని పెట్టింది ప్రభుత్వం. కానీ, ఇప్పుడు కెజీ టు పీజీ అని మాట్లాడవద్దని ప్రభుత్వం అంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, కెజీ టు పీజీ పది సంతవ్సరాలు కొనసాగేది, ఈరోజు ఒక్క దినంలోనే అయ్యేది కాదని అంటున్న విషయం ఇంతకుముందే టీవీల్లో గమనించడం జరిగింది. విశ్వవిద్యాలయాల సంగతి, ప్రైమరీ విద్య గురించి ఏమిటని అడుగుతున్నాను. అధ్యక్షా, గతంలో గౌరవ ఉపముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ National Average 74% ఉంటే, మనం ఇంకా 66 శాతంలోనే ఉన్నామని అన్నారు. అందుకు ఆ పర్సంటేజీ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు ఏమి తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను. గతంలో విద్యారంగానికి కేటాయించిన నిధుల శాతానికంటే, ఇప్పుడు ఇంకా నిధుల శాతాన్ని పెంచాలని కోరుతున్నాను.

నూతన యూనివర్శిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం అని పేరు పెట్టారు. కానీ, విశ్వవిద్యాలయం పేరు మీద ఎవరినీ అపాయింట్‌మెంట్ చేయలేదు, కేవలం పేరు మాత్రమే ఉంది. నేను మొన్న తెలంగాణ విశ్వవిద్యాలయానికి వెళితే అక్కడ స్టాఫ్ 45 శాతం మాత్రమే ఉన్నారని, ఇంకా 55%స్టాఫ్ ఖాళీలున్నాయని అన్నారు. కాబట్టి ఈ ఉన్నతవిద్యను కూడా బాగుచేయాలని కోరుతున్నాను.

**వైద్యరంగం:** వైద్యరంగాన్ని చూస్తే అందరికీ తెలిసిన విషయమే, నీలోఫర్ ఆసుపత్రిలో గానీ, ఉస్మానియా ఆసుపత్రిలో గానీ, గాంధీ ఆసుపత్రిలో గానీ అలాగే మిగతా రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రి చూసుకున్నా ఏ పరిస్థితుల్లో ఉన్నాయనేది మరీ, మరీ చెప్పకుండా ప్రభుత్వ విజ్ఞప్తికే వదిలేస్తున్నానని తెలియజేస్తున్నాను. వైద్యరంగం అంతా కూడా నెగ్లెక్ట్ అంశం అయిపోయింది. తెలంగాణలో విద్యా, వైద్యరంగాలు నెగ్లెక్ట్ చేయబడుతున్నాయని నేను కాదు, కాగ్ రిపోర్ట్ తెలియజేస్తోంది. రాబోయే రోజుల్లో తెలంగాణలో 24 జిల్లాలు

ఏర్పాటు చేసి ఒక్కొక్క జిల్లాకి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వారి మేనిఫెస్టోలో పెట్టింది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. కానీ, ఒక్క సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా నిర్మించలేకపోయింది. ప్రతి మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గ కేంద్రానికి 100 పడకల ఆసుపత్రి, పిఎంపి, ఆర్ఎంపి డాక్టర్లకి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కానీ, ఎక్కడా కూడా ఏ ఆసుపత్రి నిర్మించలేదు.

అలాగే Most Backward Classes బడ్జెట్‌లో రూ. 1,000 కోట్లు కేటాయించారు. కానీ, అందులో ఏ ఏ కులాలు వస్తాయనేది వివరంగా తెలియజేయలేదు. రజకులను తీసుకుంటామని అన్నారు. కానీ, సాగర్ ఫెడరేషన్, నాయీబ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, మత్స్యకారులు, వడ్డెర ఫెడరేషన్, కుమ్మరి, శాలివాహన ఫెడరేషన్, బట్రాజు ఫెడరేషన్, కృష్ణ బలిజ ఫెడరేషన్, వాల్మీకి బోయ ఫెడరేషన్, కల్లుగీత కార్మికుల ఫెడరేషన్ ఈ 12 ఫెడరేషన్స్ రాష్ట్రంలో ఎప్పటినుండో ఉన్నాయి. ఈ ఫెడరేషన్స్ వారంతా కూడా మేము ఎందులోకి వస్తామో తెలియజేయాలని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు కేటాయించిన రూ. 1,000 కోట్లు ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాలను వేటినైతే గుర్తిస్తుందో వాటికి ఇస్తుంది. కానీ, ఇదివరకే ఉన్నటువంటి ఈ 12 ఫెడరేషన్స్‌కి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు ఉంటే దయచేసి తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్సీ / ఎస్టీ అభివృద్ధి నిధులు కేటాయించారు. ఇందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్యారీ ఫార్‌వర్డ్ అనేది అప్పుడు పెట్టిన బిల్లులో లేదు. కానీ, దానికి ఛైర్మన్ అప్పుడూ ముఖ్యమంత్రే, ఇప్పుడూ ముఖ్యమంత్రే గారే. కానీ, ఈ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ఎస్సీ / ఎస్టీ అభివృద్ధి నిధులపై ఎప్పుడైనా రివ్యూ చేసి ఉంటే అధికారులకి గానీ, ఇంప్లిమెంటేషన్ బాడీకి గాని, ప్లానింగ్ వారికి గానీ, ఆర్థికశాఖకి గానీ భయం ఉంటుండేది. ఆ భయమే లేదు, ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూనే చేయలేదు. కాబట్టి, గత రెండు, మూడు సంవత్సరాల్లో ఎస్సీ / ఎస్టీలకు చాలా అన్యాయం జరిగింది. కానీ, ఈసారైనా వారికి అన్యాయం జరగవద్దని ప్రభుత్వం చట్టాలు తెస్తుంది. వాటిని సక్రమంగా అమలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో అదే ఉంటుంది. మాట్లాడింది మాట్లాడాలి. ఇంకా వేరేది లేదు. బిసిల బడ్జెట్‌ని కూడా 100 శాతం ఖర్చు చేయాలి. క్యారీ ఫార్‌వర్డ్ ఉంటేనే చేస్తాం, చట్టం ఉంటేనే చేస్తాం, లేకపోతే ఖర్చు చేయడం అంటే కాదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

**మైనారిటీ రంగం:** మైనారిటీల బడ్జెట్‌ని చూసుకుంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీల కంటే మైనారిటీలకి బడ్జెట్‌లో చాలా తక్కువ నిధులు కేటాయించారు. కర్ణాటకలోని రోషన్ బేగ్ అనే ఒక మంత్రిగారి కొడుకు పెళ్లికి మొన్న కర్ణాటకకి వెళ్లాను. అక్కడ కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతున్నప్పుడు షబ్బీర్ జీ మీ దగ్గర మైనారిటీలకు బడ్జెట్ ఎంత కేటాయించారని అడిగారు. అందుకు నేను మా దగ్గర రూ. 1,249 కోట్లు కేటాయించారని, రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే దగ్గర, దగ్గరగా రూ. 2,000 కోట్ల వరకు ఉంటుందని, మంచి బడ్జెట్ పెట్టారని చెప్పాను. కానీ, తాను మాట్లాడుతూ అక్కడ రూ. 2,300 కోట్లు కేటాయించారని చెప్పారు. బాగుందని వారికి ధన్యవాదాలు తెలియజేశాను. మనమేమో సంక్షేమ రంగాలకి కేటాయిస్తున్న బడ్జెట్ దేశంలో ఎక్కడా లేదని చెప్పుకుంటున్నాము.

తెలంగాణలో ఎంత బడ్జెట్ ఖర్చు చేశారు? అయితే నేను చెప్పానేమంటే, 1,249 కోట్లు ఉన్నాయని చెబితే మంచిది, మేము, ఈ సంవత్సరం 2,300 కోట్లు పెట్టాం. ఇంతకుముందు 1,800 ఉండేది. ఇప్పుడు 2,300 కోట్లు ఉందని చెబితే, శుభాకాంక్షలు ఇచ్చి వచ్చారు. మరియు మీరు చెబుతారేమంటే మేము ఇమాంలకు జీతం ఎక్కువ ఇచ్చాం. మీరు ఇమాం జీతం ఒక వెయ్యి ఇచ్చారు. పక్క రాష్ట్రంలో ఐదు వేలుంది. మీరు సంవత్సరానికి 12,0000లు, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వారు ఏడాదికి 60,000లు ఇస్తున్నారు.

కాబట్టి మేము నెం. 1, మేమే నెం. 1 అని ప్రతిదాంట్లో చెబుతున్నారు.

పరిశ్రమల స్థాపన విషయానికి వస్తే, 2015లో మొదటి స్థానంలో గుజరాత్ రాష్ట్రం ఉంది. తరువాత మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ తరువాత ఆరవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉంది. మన రాష్ట్రానికి రూ. 10,000 కోట్లు వస్తే, గుజరాత్‌కి రూ. 64,000 కోట్లు, మహారాష్ట్రకి రూ. 33,000 కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్స్ వచ్చాయి. అలాగే 2016వ సంవత్సరానికి వస్తే, మొదటి స్థానం కర్ణాటకకు వచ్చింది. గుజరాత్ రెండవ స్థానానికి, మహారాష్ట్ర మూడవ స్థానం, ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానం, ఒడిస్సా ఐదవ స్థానం, తెలంగాణ రూ. 22వేల కోట్లతో 6వ స్థానంలో ఉంది. ఇన్‌వెస్ట్‌మెంట్‌లో నిధులు పెరిగాయి. కానీ, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం 6వ స్థానంలోనే ఉన్నాము.

అలాగే ఐ.టి. ఎగుమతుల విషయంలో మనం మొదటిస్థానంలో ఉన్నామని అంటున్నాము, కానీ మొదటి స్థానంలో లేము. ఐటి ఎగుమతిలో కర్ణాటక రూ. 2,20,000 కోట్లతో మొదటిస్థానంలో ఉంది. లక్ష కోట్లతో మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉంది.

రూ. 95,000 కోట్లతో తమిళనాడు మూడవ స్థానంలో ఉంది. రూ. 75,000 కోట్లతో ఆంధ్రప్రదేశ్ నాలుగవ స్థానంలో ఉంది.

**నిరుద్యోగుల అంశం:** అధ్యక్షా, నేను ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో ఒక ట్రైబల్ ప్రాంతానికి వెళ్లి ఒక పెద్దమ్మ ప్రక్కకు కూర్చుని అమ్మ నీకు ఓటుహక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్‌కే వేస్తున్నావు కదా. ఇప్పుడు కూడా కాంగ్రెస్‌కే వేయాలని అంటే, బిడ్డా ఈసారి కష్టమున్నది అని అన్నది. ఎందుకమ్మా అని అడిగాను, ఇగో నా మనవడు హైదరాబాద్ నుండి ఫోన్ చేశాడు, మొన్న వచ్చి కూడా వెళ్లాడు, వచ్చినప్పుడు ఈసారి కారు గుర్తుకు ఓటు వేయాలి, చేయికి వేయవద్దని చెప్పాడు అని అన్నది. ఎందుకురా మనవడా అని అడిగితే మనం ఎంత చదువుకున్నా కొలువులన్నీ ఆంధ్రావారే పొందుతున్నారు, మనకు ఇవ్వడం లేదు, తెలంగాణ వస్తేనే మనకు కొలువులు వస్తాయట అని అన్నాడని తెలిపింది. కాబట్టి, నేను చెప్పేది ఏమిటంటే, తెలంగాణ వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ పిల్లలు చాలా ఆశతో ఉన్నారు. ఈ సంవత్సరం నిరుద్యోగులు ఉద్యోగం కొరకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో 8,71,027 మంది నమోదు చేసుకున్నారు. ఆదిలాబాద్‌లో 96వేలు, హైదరాబాద్‌లో 1.52 లక్షలు, కరీంనగర్‌లో 1.90 లక్షలు, ఖమ్మంలో 1.50 లక్షలు నమోదు చేసుకున్నారు.

అధ్యక్షా, యువకుల వల్లనే టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ యువకుల ఫిగర్స్ కూడా వినేందుకు తయారులేరంటే, ఇది మాకు చాలా సిగ్గుచేటుగా ఉన్నది. తెలంగాణ రావడానికి ఆ యువకులు కిరోసిన్‌తో కాల్చుకొని, జై తెలంగాణ అని చెప్పి, బలిదానాలిచ్చిన అమరవీరులు అధ్యక్షా. ఆ యువకుల గురించి నేను ఫిగర్స్ చెబుతుంటే, వారు వినడం లేదు.

కంటితో కొంచెం కనిపిస్తూ ఉండే ఇప్పుడు మీరందరు పూర్తిగా గుడ్డివాణ్ణి చేశారు, బ్లైండ్ చేసేశారు. మీరు రైతులందరినీ నాశనం చేశారు. అయితే, దీని వల్లనే నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడింది. దీంతోపాటు మిర్యాలగూడకు చెందిన, సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన నడుస్తున్న ఫ్యాక్టరీ మూతపడింది. ఇక్కడ మన హోంమంత్రి గారు నిదురపోతున్నారు. లేదా రెస్ట్‌లో ఉన్నారు. మన హోంమంత్రి గారైతే ఎన్నో ఏళ్ల వరకు అక్కడి ట్రేడ్ యూనియన్ లీడర్‌గా ఉన్నారు. నేను ఇతనితో కూడా కోరుకుంటున్నాను. ఎందుకంటే ప్రభుత్వం మీద ఒత్తిడి వేసి, అక్కడి ఉద్యోగులను కాపాడండి. హోంమంత్రి గారు వింటున్నారు. నేను కేవలం రెస్ట్‌లో ఉన్నారని చెప్పారు. బాగుంది. హోంమంత్రి గారు మనకు పెద్దవారు. నేను

స్వయంగా నా మాటలు వెనక్కి తీసుకుంటాను. సాహెబ్! ఇది అంతగా బాగులేదు. అరే భాయి, మా పెద్దన్న స్థాయి ఉంది. ఒకవేళ ఆయన నాతో కుస్తీ పడితే, నేను ఆయనతో ఎక్కడా కుస్తీ పడతాను? ఆయన మల్లయోధుడుగా ఉన్నారు. సీనియర్‌గా ఉన్నారు. ట్రేడ్ యూనియన్ లీడర్‌గా ఉన్నారు. హోంమంత్రిగా ఉన్నారు. మా పెద్దన్నగా ఉన్నారు. ఇంకేం కావాలి? ఆయన ఇంత పెద్దమనిషిగా ఉన్నారు. నేను ఆయనతో అభ్యర్థించేదేమిటంటే మీరు ఈ ఫ్యాక్టరీని కాపాడండి. మీరు సీనియర్ ఉండే, నేను మొన్న వెళితే, ప్రజలు గుర్తు చేసుకుంటుండే, ఏమంటే నర్సింహారెడ్డిగారు మా యొక్క ఆశ ఉండే, మా కోసం ఫ్యాక్టరీ తెరుస్తామని చెబుతుండే, ఈ ఫ్యాక్టరీలను తెరిపించండి, సాహబ్.

వరంగల్‌లో 62,000 మంది, రంగారెడ్డిలో 42,000 మంది, నిజామాబాద్‌లో 40,000 మంది, నల్గొండలో 86,000 మంది నిరుద్యోగులు నమోదై ఉన్నారు.

అధ్యక్షా, నేను తమరి ద్వారా వారికి చెప్పేది ఏమిటంటే, నిరుద్యోగులైన గ్రాడ్యుయేట్స్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు కాకపోయినా, పోయిన సంవత్సరం ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు bankable schemes లో 20శాతం కూడా ఇంప్లిమెంట్ కాలేదు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలను ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు.

8.71 లక్షల మంది యువకులకు మనం ఉద్యోగాలు ఇవ్వాలని అనుకున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేము కానీ, దానికి సంబంధించి ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటుచేసి శిక్షణ వారికి ఇప్పించవచ్చు. నేను గౌరవ ఆర్థికమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే, ఇవ్వాళ విద్యార్థులు ఎన్ఆర్ఐలుగా విదేశాలలో, ముంబాయిలో, మస్కట్‌లో స్థిరపడుతున్నారు. నేను 2007 సంవత్సరంలో ఎన్ఆర్ఐ మినిస్టర్‌గా ఉన్నప్పుడు రూ.3.00 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి, ఇక్కడ ఎన్ఆర్ఐల కొరకు ప్రత్యేకంగా ఒక మంత్రిని ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంలో NAC ద్వారా విద్యార్థులకు ప్రతి జిల్లాలో 3, 4 నెలలపాటు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటుచేశాం. నేను విద్యార్థుల కోసం 3 సంవత్సరాల నుంచి ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటుచేయమని అడుగుతున్నాను. మనం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేము కాబట్టి వారికి ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మౌల్డర్, స్టీల్ మౌల్డర్, గ్లాస్ కట్టర్ వంటి వాటికి ట్రైనింగ్ ఇప్పించండి.

తెలంగాణ ప్రభుత్వం 3 సంవత్సరాల నుంచి ఐటిఐ, పాలిటెక్నిక్ కోర్సులకు శిక్షణ ఇప్పిస్తోంది. వాటికి బదులు, నేను ఇంతకుముందు చెప్పిన వాటికి ట్రైనింగ్ క్యాంపులు

ఏర్పాటుచేసి 3, 4 నెలలపాటు శిక్షణ ఇప్పించినట్లయితే ఆ యువకులు పనులు చేసుకుని బతుకుతారు. విదేశాలకు వెళ్లి నాలుగురాళ్లు సంపాదించుకుని కుటుంబాన్ని నడిపించు కుంటారు. మన తెలంగాణను బంగారు తెలంగాణ చేసేందుకు తోడ్పడుతారు.

ఈసారి అయినా అప్రాప్రియేషన్ బిల్లులో ప్రవేశపెడితే బాగుంటుంది. గత సంవత్సరంలో కరీంనగర్‌లో ఉన్న యువకులు ఉద్యోగాలు లేక ఎంత ఇబ్బందిపడ్డారో గౌరవ ఆర్థికమంత్రి గారికి తెలుసు. ఈనాడు కరీంనగర్‌లో NAC సెంటర్‌ను ఏర్పాటుచేసి, ఈ ప్రభుత్వం ట్రైనింగ్ శిక్షణ ఇప్పించడం ద్వారా ఎంతోమంది యువకులు ఉద్యోగాలు సంపాదించారు. నేను చెప్పేది ఏమిటంటే, ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు కాబట్టి, వారికోసం bankable schemes గాని, training schools గాని ఏర్పాటు చేసి, employment generation కార్యక్రమాలు చేసినట్లయితే బాగుంటుంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పిస్తామని అన్నారు. ఇవ్వండి సార్....

అలాగే విద్యారంగానికి రూ.100 కోట్లు ప్రవేశపెట్టామని చెప్పారు. ఆ నిధులు అందరికీ అందేలా చూడాలని చెబుతున్నాను. అదేవిధంగా పరిశ్రమల విషయంలో చూసినట్లయితే, ముఖ్యంగా నడుస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని బంద్ చేయడం జరిగింది. ఇక కొత్త ఫ్యాక్టరీలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారో...

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ టిడిపి హయాంలో క్లోజ్ అయి, కొంచెం ప్రైవేటీకరణ జరిగిందన్నారు. అయ్యా! తమరు తేదీ చూసినట్లయితే 2014 సంవత్సరంలో ఆ ఫ్యాక్టరీని బంద్ చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీదే.

ఎంత ఈ బడ్జెట్‌లో, ఫైనాన్స్‌లో మీరు వాటిని పెట్టి revival చేసి, కొత్త తరహాలో వాటిని ఎలా తీసుకు రావాలనుకుంటున్నారు? ఈ విషయమై కూడ మీరు చూపించండి.

మీరు మాకు పూర్తిగా సమాధానం ఇస్తారని చెబుతూ. నేను మీతో పూర్తిగా ఆశ పెట్టుకుంటున్నాను. ఒకవేళ అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీల కోసం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు? ఈ ఫ్యాక్టరీలు ఓపెన్ కావాలంటే ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఈ బడ్జెట్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ, మెట్‌పల్లి ఫ్యాక్టరీ, మెదక్ ఫ్యాక్టరీ, సిర్‌పూర్ కాగజ్‌నగర్, వరంగల్ అజాంజాహీ మిల్స్‌ను కాపాడేందుకు ఎటువంటి ప్లానింగ్ తీసుకుంటున్నారు.

ఖాళీ లెక్కలు కింద మీద చేశారు. ఇప్పుడిది 149 కోట్ల లెక్కలో ఒకవేళ వెళ్లాల్సి ఉంటే, అల్లాఉద్దీనక యొక్క దీపమే తీసుకురాగలదు. కాని మాకు ఎలాంటి ఆశ కనపడటం లేదు. ఎందుకంటే, ఒకేసారి ఒక యాభై వేల కోట్ల బడ్జెట్, ఏమంటే మాకు పూర్తిగా నమ్మకం ఉందంటే, ఈ బడ్జెట్‌ను మీరు టార్గెట్ చేయలేరు. కాని constitutional obligation ఉందంటే, ఈ బిల్లు పాస్ కావాల్సిందే. లేకపోతే అందరికీ జీతాలు దొరకవు. మనకు కూడా జీతం దొరకదు. మీకు కూడా జీతం దొరకదు. అందుకోసం మేము ఈ బిల్లు పాస్ చేయడానికి మా తరఫున ఎలాంటి అభ్యంతరం లేదు. కాని, individual మరియు మా పార్టీ తరఫు నుంచి... ఈ బడ్జెట్ వారు అనుకున్న టార్గెట్‌కు పూర్తి కాదని మా నమ్మకం.

అధ్యక్షా, గౌరవమంత్రి శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు కొన్నింటిని బడ్జెట్‌లో పెట్టలేదని అన్నారు. పెట్టలేదని నేను కూడా చెబుతున్నాను. అప్రాప్రియేషన్ బిల్లుల గురించి గౌరవమంత్రులు చెప్పినట్లయితే, మేము సంతోషపడతాము. పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి బడ్జెట్‌లో వన్ పర్సెంట్ తగ్గింది. వారు ఇచ్చిన పుస్తకమే. నేను ప్రింట్ చేసిన పుస్తకం కాదు. అలాగే రెండు సంవత్సరాల నుంచి మూడు లక్షల మంది మహిళా సంఘాలకు పావలా వడ్డీ రాలేదు. ఆ మూడు సంవత్సరాలు, ఈ సంవత్సరం మొత్తం నాలుగు సంవత్సరాలు పావలా వడ్డీ బ్యాంకులకు కట్టి, ఆ సంఘాలను కంటిన్యూ చేస్తారా? చేయరా?

అధ్యక్షా, నేను ఎలక్ట్రిసిటీ బాగా ఇచ్చారనే అప్రిషియేట్ చేశాను. అయితే అదే సందర్భంలో మేము చేసిన విషయం కూడా చెబితే బాగుండేదని అన్నాను.

నేను ఏం చెప్పాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల తర్వాత, పవర్‌లో domestic లో కానివ్వండి, లేదా ఇండస్ట్రీస్‌లో కానివ్వండి, చాలా బాగా పని చేశారు. కాని దీంతో పాటు మా యొక్క achievement కూడ చెబితే బాగుంటుందని చెప్పాను, నేను. కాని నేను critisize చేయలేదు.

తేది: 16.04.2017

# ముస్లింలకు 12%, ట్రైబల్స్‌కు 10% బిల్లుపై చర్చ

ఈరోజు మీ అనుమతితో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు సభలో హిస్టారికల్ బిల్లును ప్రవేశపెట్టారు. Social, Economical, Educationjal backwardness లో ఉన్న ముస్లిం బీసీ–ఇ కేటగిరీ వాళ్ళకి 4 శాతం ఉన్న రిజర్వేషన్‌కి అదనంగా 8 శాతం పెంచి మొత్తం 12 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి ఉద్దేశించిన బిల్లును ప్రవేశపెట్టారు. ట్రైబల్స్‌కి ఈ రాష్ట్రంలో 6 శాతం రిజర్వేషన్ ఉండేది. వాళ్లకి కూడా మరొక 4 శాతం పెంచి మొత్తం 10 శాతం రిజర్వేషన్ పెట్టి ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను కాంగ్రెస్ పార్టీ తరఫున దానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలని అన్నారు. కానీ ఒకసారి చరిత్ర చెప్పే అవకాశం ఇస్తే బాగుంటుంది. ఉద్యమంలో ఉన్నపుడు తమరి ఇంటికి వచ్చినప్పుడు నేను కూడా చర్చలో పాల్గొన్నాను. అన్నా, మీరు 12 శాతం ఎలా చేయగలుగుతారు, మేము 5 శాతం పెట్టి 4 శాతం అమలు చేస్తున్నామని అన్నాను.

మీరు నన్ను పొద్దున, పొద్దున పాలు తాగించారు. అయితే దీనిపై కూడ మీ యొక్క మరియు మా యొక్క బాగా discussion జరిగింది. నేను చెప్పాను వద్దు. టీ తాగే బదులు పాలు తాగమని చెప్పారు.

బహుశా మీకు కూడా జ్ఞాపకం ఉండే ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి సంబంధించి మాకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. ఆ డౌట్స్‌ని మీకు

చెబితే, ఎక్స్‌పర్ట్‌తో చర్చించి క్లియర్ చేసుకునే అవకాశం మీకుంటుంది. ఎందుకంటే ఇది రాజ్యాంగపరంగా, న్యాయపరంగా ముడిపడి ఉన్న విషయం. ఏదో రాజకీయంగా ఏదో భాష మాట్లాడుకోవడం కాదు. ఒక్కొక్క పాయింట్ లీగల్‌గా ముడిపడి ఉంది.

గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియంది కాదు. 1994లో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వాలనుకున్నప్పుడు, విజయ భాస్కర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జీ.ఓ. నెం. 30 జారీ చేయడం జరిగింది. ఆ జీ.ఓ.ను జారీ చేసి ముస్లింలు, కాపు, తెలగ, బలిజ, ఒంటరి వంటి 14 కులాలు సంబంధించి రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. దాని తర్వాత నాలుగు మాసాలలో గవర్నమెంటు మారిపోయింది. టిడిపి ప్రభుత్వం వచ్చింది. ఎన్‌టిఆర్‌గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 8 మాసాలలో ముఖ్యమంత్రి మారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావడం జరిగింది. 1994లో ఈ రిజర్వేషన్ ఇస్యూ, జస్టిస్ పుట్టుస్వామి కమీషన్ ఏర్పాటుచేసి, ఎంతవరకు రిజర్వేషన్ ఇవ్వవచ్చో రికమెండ్ చేయమని చెప్పారు. దురదృష్టం ఏమంటే, అప్పుడున్న టిడిపి ప్రభుత్వం పుట్టుస్వామి కమీషన్‌కి ఆరుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చింది.

న్యాయస్థానాల్లో తేదీ దొరుకుతుంది. కేసు తీర్పు చాలా నెమ్మదిగా అవుతుంది. ఇదే విధంగానే కమిషన్‌ను కూడ చంద్రబాబు నాయుడు ఆరుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు.

2004లో మా మేనిఫెస్టోలో ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తామని పెట్టాం. మా ప్రభుత్వం వచ్చింది. టిఆర్ఎస్ పార్టీ కూడా మాతో కలిసి పోటీ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 56 రోజుల్లో 5 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. అయితే వెంటనే బీజెపి, ఆర్ఎస్ఎస్ వాళ్ళు కలిసి హైకోర్టులో దాన్ని ఛాలెంజ్ చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి చీఫ్ ఆఫ్ ది బెంచ్‌గా ఉన్నారు. ఆయన ఆధ్వర్యంలో అర్గ్యుమెంట్లు జరిగినప్పుడు మూడు క్వశ్చన్స్ వేశారు. ఒకటి – ముస్లింకు ఐదు శాతం రిజర్వేషన్ అన్నారు. ఇది మత ప్రాతిపదికన ఇచ్చినట్లవుతుంది. మీరు ముస్లింల వెనుకబాటుతనాన్ని చూపించలేదన్నారు. రెండు –ప్రస్తుతం మొత్తం రిజర్వేషన్ 46 శాతం ఉంది. ముస్లింలకు 5 శాతం ఇస్తే అది 51 శాతం అవుతుంది. సుప్రీంకోర్టులో ఇందిరాసహానీ కేసులో జస్టిస్ జీవన్‌రెడ్డి గారి బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌కి వ్యతిరేకంగా ఒక శాతం పెంచారన్నారు. మూడు – మీరు బీసీ కమిషన్‌ని వేయకుండా, మైనారిటీ కమీషన్ ఇతర కమీషన్ల రిపోర్టుల ఆధారంగా మీరు జీ.ఓ. ఇచ్చారు. ఈ జీ.ఓ.ని స్ట్రక్‌డౌన్ చేస్తున్నాం. ఈ జీ.ఓ. చెల్లదు. మీరు మళ్ళీ అధ్యయనం చేసుకుని

రండన్నారు. అప్పుడు మేము ఏమన్నామంటే – సార్, బీసీ కమీషన్ ఆల్‌రెడీ ఉంది. కానీ 9 ఏళ్ళలో ఒక్క రిపోర్టు కూడా ఇవ్వకుండా వెళ్ళిపోయారు. మళ్ళీ బీసీ కమిషన్ అంటే ఏళ్ళు పడుతుంది కదా అన్నాం. అప్పుడు ఆయన ఏమి డైరెక్షన్ ఇచ్చారంటే – బీసీ కమీషన్ వేయండి. ఆరు మాసాల్లో రిపోర్టు ఇవ్వమని అడగండన్నారు. జస్టిస్ సుబ్రహ్మణ్యం కమీషన్ వేశాం. వాళ్ళు సర్వే చేసిన తర్వాత రిపోర్టు ఇస్తే, జస్టిస్ బిలాల్ నజ్కీ బెంచీలో ఉన్న ఐదుగురు జడ్జీలు కొన్ని అంశాలను స్ట్రక్ డౌన్ చేశారు. అంతలోపల 2007లో బిల్లు పాసైంది. నేను అసెంబ్లీలో ఆ బిల్లు మీద మాట్లాడటం జరిగింది.

2007వ సంవత్సరంలో శాసనసభలో మాట్లాడుతూ, మతపరంగా కాకుండా ముస్లింలలో ఉన్న సయ్యద్, పటాన్, మొగల్, అరబ్, ఇరానీ, షియా, నవాయత్, మైమన్‌లాంటా అందరినీ కూడా తీసేసిన తరువాతనే ఇప్పుడున్న ముస్లింలలో వృత్తిపరంగా ఉన్నటువంటి దోబీ, హజ్జామ్, కసాబ్, కైలైగర్, తురుక కాసీ, మంగలి, కటిక ఈ విధంగానే ఖలాయిగర్, ఈ విధంగానే బండలు పగులగొట్టే వారు దుబ్బాక్ నక్సల్స్ ప్రాంతాల్లో ఎలుగుబంట్లకు తినిపించేవారు, పాముల వాళ్లు సయ్యద్ సాబ్, కోతులకు తినిపించేవారు మదార్ సాబ్...

అలాంటి మదారి వారిని కూడా ఒకటిగా చేసి శ్రీ ఎన్. రామచంద్రరావుగారికి మనవి చేస్తున్నాను. ఇది మతపరంగా కానే కాదు. ఎందుకంటే, ఇది పూర్తిగా upper caste ముస్లింలుగా ఉన్న వారిని తీసేసిన కేవలం వృత్తిపరంగా ఉన్న ముస్లింలకే ఈ రిజర్వేషన్ ఇస్తున్నాము.

గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. అలాగే 2010లో మార్చి 25 నాడు సుప్రీంకోర్టులో Chief Justice of India, Sri Justice Bala Krishnan గారి ఆధ్వర్యంలో ఈ రిజర్వేషన్ చర్చ జరిగింది. అది కూడా ఇద్దరు ధోబీల మీద చర్చ జరిగింది.

అయితే మినిస్టర్ హరీష్ సాల్వే గారు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చెప్పారేమంటే, ఏమీ మీరు recognize చేస్తున్నారా, ముస్లింలు ధోబీలు కూడా ఉన్నారని? అయితే మా యొక్క అడ్వకేట్ చెప్పారేమంటే ఉన్నారు సాహబ్. కాని ఇస్లాంలో అందరూ సమానం, వారి వద్ద equality ఉంది. కాబట్టి వారి వద్ద ఈ అంటరానితనం లేదు. అందుకోసమే నేను objection చేస్తున్నాను. అప్పుడు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చెప్పారేమంటే అది ఒక ఖాస్గి మామెలా హై. ఏ మతం పైన నడవాలో మానవుని యొక్క వ్యక్తిగత విషయం.

మీరు ఇది చెప్పాలంటే రెండు ధోబీలు... ఇద్దరు వాషర్‌మెన్‌లు ఒకటే కమ్యూనిటీకి చెంది ఒకటే ధోబీ ఘాట్‌లో బట్టలు ఉతుకుతున్నారు. ఒకటే కాలనీలో నివసిస్తున్నారు. వారి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుతున్నారు. కేవలం ప్రేయర్ సమయంలో ఆయన మసీద్‌కు పోతున్నాడు. ఈయన మందిర్‌కి పోతున్నాడు. మిగిలిన సమయమంతా ఒకటేచోట గడుపుతున్నప్పుడు ఒకరిని backward class అని, మరొకరిని forward class కి చెందిన వాడని చూడడం injustice ఉందని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు సుప్రీంకోర్టు అడ్వకేట్ గారిని అడిగినప్పుడు ఆయన కూడా దానిని సమర్థించిన తరువాతనే మనకు ఇక్కడ ఇచ్చిన అనిల్ దావే గారి ఏడుగురు జడ్జీల బెంచ్‌లో నలుగురు వ్యతిరేకంగా, ముగ్గురు సపోర్టుగా ఇచ్చిన తరువాత దానిమీద సుప్రీంకోర్టు టెంపరరీగా స్టే ఇచ్చి 2007 యాక్ట్ కంటిన్యూ చేసి మనం ఇచ్చినటువంటి 14 వర్గాలకు కంటిన్యూ చేయమని చెబుతూ ఇతరులకు సంబంధించి స్టే ఇచ్చారు. కాబట్టి, అది కంటిన్యూగా 2010 నుండి ఇప్పటివరకూ నడుస్తోంది. ప్రభుత్వం కూడా ఇప్పుడు ఉన్నటువంటి 4 శాతం రిజర్వేషన్‌కి అదనంగా 8 శాతం తీసుకువస్తున్నామని అంటున్నారు. కానీ, మాకు కొన్ని డౌట్స్ ఏమున్నాయంటే – గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 90 శాతం ఉన్నారని అంటున్నారు. ప్రభుత్వం మొదలు శ్రీ సుధీర్ కమిటీ వేసింది. కానీ, ఎంక్వైరీ క్రింద వేసే దానికంటే, జ్యుడీషియల్ కమిటీగా వేసేదుంటే, ఇప్పుడు రాములు కమీషన్‌ను ఏ సెక్షన్ ప్రకారం వేశారో, ఆ ప్రకారంగా వేసి ఉంటే ఇంత సమయం వృథా కాకపోతుండేది. ఇమీడియట్‌గా అయిపోతుండేది. కానీ, కొంతమంది సలహాలు ఇచ్చినప్పుడు, నూతన ప్రభుత్వం ఉంది, బహుశా ఎవరు ఏమి చెప్పినారో మీరు సుధీర్ కమిటీగా స్టడీ కమిటీ వేసినారు. ఆయన కూడా స్టడీ చేసినారు. కానీ, ఇందులో సమస్య ఏముందంటే, సుధీర్ కమిటీ ఏమన్నదంటే 12 శాతంలో ఉన్నటువంటి సయ్యద్, పటాన్, మొగల్, అరబ్, ఇరానీ, షియా, ఇమామిలాంటి వారు 3 శాతం పోయిన తర్వాత 12 శాతం బదులు 9 శాతం చేస్తే బాగుంటుందని సుధీర్ కమీషన్ ఇచ్చింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ ఇచ్చిన రిపోర్టు బుక్‌లో పేజి నం.51లో ఏముందంటే, "Therefore, I strongly recommend to provide additional 6% reservations to these sections of the people who are socially and economically backward under BC-E category" కి సిఫార్సు చేస్తున్నామని కమీషన్ ఇచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియంది కాదు. 2004 నుండి 2010 వరకు ఆ విషయంలో నేను చాలా కష్టపడ్డాను. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ సోదరులు ఈ విషయంపై కోర్టులో ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. సుధీర్ కమీషన్ 9 శాతం సిఫారసు

చేసింది. అధికారికంగా ఉన్నటువంటి బీసీ కమీషన్ 10 శాతం అని సిఫార్సు చేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి ఉద్దేశ్యంతో 12 శాతం రికమెండ్ చేస్తున్నారు. కానీ, ప్రభుత్వానికి కమీషన్ ఇచ్చిన దానికంటే తగ్గించే అధికారం ఉంది. కానీ, కమీషన్ ఇచ్చిన దానికంటే పెంచే అధికారం నాకు తెలిసినంతవరకు అయితే లేదు. బహుశా అంటే క్లారిఫికేషన్‌లో ప్రభుత్వం క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రభుత్వమే 9.08 శాతం ట్రైబల్స్ తెలంగాణలో ఉన్నారని అంటుంది. కానీ, ట్రైబల్స్‌కి 10 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని అంటున్నారు. అంటే, పాపులేషన్ ఎక్కువగా ఇస్తున్నామని అంటున్నారు. తరువాత కాయిత లంబాడీలను, బోయలను advance గా ఇందులో include చేస్తామని ప్రభుత్వం అంటుంది. కానీ, బిల్లులో మాత్రం అలాంటిది లేదు. కాబట్టి, బిల్లులో పెట్టింది మాత్రమే కోర్టులో టెక్నికల్‌గా ఛాలెంజ్ చేస్తారు. కానీ, శాసనసభలో, శాసన పరిషత్తులో చెప్పింది ఓరల్‌గా పోతుంది. అది కేవలం ఓరల్ కమిట్‌మెంట్, బిల్లులో లేదు. కోర్టులో బిల్లు మీదనే మాట్లాడుతారు. అదనంగా వీరి, వీరిని కలుపబోతున్నామని ఈ బిల్లులో ప్రభుత్వం ఎక్కడా కూడా చూపించలేదు. క్లారిటీ లేదు. కాబట్టి, దీనిలో కూడా ప్రమాదం ఉంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం సరిపోతారని అంటున్నారు. కానీ, 2011 సెన్సెస్ ప్రకారం 9.08 ఉంది కాబట్టి సాంకేతికతంగా ఇందులో సమస్య వస్తుంది.

ఈ బిల్లు శాసనసభలో పాస్ అయింది. ఇక్కడ కూడా పాస్ అవుతుంది. పాస్ అయినాక యాక్ట్ అవుతుంది. యాక్ట్ కాగానే దాని ఇంప్లిమెంటేషన్ ఆ దినం నుండి మొదలు కావాలి కదా! లేదు ఇది 9వ షెడ్యూల్‌లోకి పోయేదుంది. దీనిని కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖకి, న్యాయశాఖకి పంపిస్తామంటే, ప్రభుత్వం ఇచ్చిన బిల్లులో ఎక్కడా కూడా 9వ షెడ్యూల్ అని లేదు. టెక్నికల్‌గా 9వ షెడ్యూల్ లేనే లేనప్పుడు మనం 9వ షెడ్యూల్ అని ఎట్లా అనుకుంటాము. ప్రభుత్వం, మేము మాట్లాడింది రికార్డులో ఉంటుంది. కానీ, టెక్నికల్‌గా 9వ షెడ్యూల్ అనే పదం లేదు. 9వ షెడ్యూల్‌లో పెట్టాలనుకున్నప్పుడు ఇంక రెండు, మూడు మాసాల్లో ఎలా తీసుకువస్తారు. ఇప్పటికే బీ.సి. రిజర్వేషన్ పెంచాలని బి.సిలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో 54 శాతం బిసిలున్నారు. వారికి కూడా పెంచాలని ప్రభుత్వమే అంటుంది. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటినుండో అంటున్నాడు. తమిళనాడు తరహాలో తమిళనాడు యొక్క రూపం ఏవిధంగానైతే ఉందో, అదేవిధంగానే 45 × 1994 యొక్క లెక్క ప్రకారం, తీసుకెళ్తాను, నేను...

2011 పాపులేషన్ ప్రకారం ఎస్సీలు 16 శాతం ఉన్నారు. వాళ్లది పెంచేసి, గిరిజనులది పెంచేసి, సమగ్రంగా నలుగురికి కలిపి ఒకేసారి బిల్లు పెట్టేసి ఉంటే 9వ షెడ్యూల్‌లో ఒకేసారి పెడుతాము. ముస్లింల విషయంలో ఈరోజు ఒకసారి 9వ షెడ్యూల్‌కి వెళ్లాలి. అంటే రెండు, మూడుసార్లు 9వ షెడ్యూల్‌కి వెళ్లే బదులు ఈ రెండు, మూడు మాసాల్లో పెద్దగా ఏమీ కాదు. దానిని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలని అన్నీ కూడా ఒకటేసారి పంపిస్తే ఇప్పుడు అనుకుంటున్నటువంటి మైనారిటీ బిల్లుకు కూడా బలం చేకూర్చినట్లు అవుతుంది.

ఈ 12% రిజర్వేషన్లకు కూడ బలం సమకూర్చబడుతుంది. మీ యొక్క ట్రైబల్స్‌కు కూడ బలం చేకూరుతుంది. ఇది 9వ షెడ్యూల్‌లో అందరి కోసం అవుతుంది. ఇప్పుడు ఏమవుతుంది, difference of opinion అవుతుంది. Backward class వాళ్లు చెబుతున్నారేమంటే, మాకు 52% చెబుతున్నారు, 25% ఇస్తున్నారు. ముస్లింలకు 12% చెబుతున్నారు, 12% ఇస్తున్నారా? ట్రైబల్స్ ఎవరైతే 9.8% ఉన్నారో, వారికి 10% ఇస్తున్నారు. అయితే, మేము backward class వాళ్లం ఎందుకు నష్టం భరించాలి? ఇది వారి ఆలోచన నడుస్తుంది. నేను ఏది విన్నానో అదే చూపిస్తున్నాను. తీర్పు ఇవ్వడం మీ పనే, ప్రభుత్వం నడిపిస్తున్నారు. మీరే వాగ్దానం చేశారు. నేను న్యాయస్థానాల్లో ఐదేళ్లు తిరిగాను మరియు న్యాయవాదుల వెంట తిరిగాను, మరియు అన్ని కోర్టుల్లో నేను వారి వ్యాజ్యం విన్నాను. అయితే, ఈ విధంగా నేను నా యొక్క అనుభవం ప్రకారం చెబుతున్నానేమంటే, లేకపోతే మీరు 9వ షెడ్యూల్ పోవడానికి, చట్టంలో అందరినీ భాగస్వాములు చేసి 9వ షెడ్యూల్‌లోకి వెళ్లండి. లేదా ఇది పాస్ కావడంతోనే వెంటనే చట్టమైపోతుంది. చట్టం ఏర్పాటు కావడంతోనే అమలు చేయడం ప్రారంభించండి. కోర్టుకు వెళ్లేవారు వెళ్తారు. కోర్టు ఏం న్యాయం చేస్తుంది, సుప్రీంకోర్టుకు వెళ్తారు.

అధ్యక్షా, నా అనుభవంలో జరిగిన విషయం గురించి చెబుతున్నాను.

ఎందుకంటే ఇందులో చాలా వరకు తప్పులు ఉన్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మీతో కలిసి ఉంది. మేము మీ బిల్లును పూర్తిగా సమర్థిస్తాం. కాని రేపటి రోజు ఇది చెప్పకూడదు, ఏమంటే నేనైతే ప్రయత్నం చేసేశాను. మీరు ఒకవైపు చెబుతున్నారేమంటే నేను మక్కీ టు మక్కీ తమిళనాడుది పెట్టాను. ఒకవేళ పెట్టాలనుకుంటే నలుగురి కోసం పెట్టాల్సి ఉండే, ఎస్సీ, ఎస్టీ బీసీ మరియు మైనారిటీలకు కూడా పెట్టాల్సి ఉండేది. ఒకవేళ

నలుగురిని కలిపి మీరు ఢిల్లీలో 9వ షెడ్యూల్ లోపల ప్రధాని మరియు కేంద్రాన్ని recomend చేసి ఉంటే, చాలా బాగుండేది. కాని ఇక్కడ అసంపూర్తిగా ఉంది. మళ్లీ తీసుకు వస్తాం. మళ్లీ change చేసి తీసుకువస్తాం. మళ్లీ నిర్మిద్దాం. మళ్లీ special session ఏర్పాటు చేస్తాం. దానిని నేను, మీ మీదనే వదిలి వేస్తున్నాను. అయినప్పటికినీ ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తరపున సమర్థిస్తున్నాం, కృతజ్ఞతలు.

అధ్యక్షా, ఇప్పుడున్నటువంటి అడ్వకేట్ జనరల్ శ్రీ రామకృష్ణారెడ్డి గారు అప్పుడు సుదర్శన్ రెడ్డి గారి బెంచ్ ముందు వాదించారు. ఆయన ఈ నాలుగు శాతం రిజర్వేషన్‌కి వ్యతిరేకం. జస్టిస్ బిలాల్ నజ్కీ గారికి ఆయన వ్యతిరేకం. జస్టిస్ అనిల్ దావే బెంచ్ మీదా ఆయనే. చివరికి హరీష్ సాల్వే తర్వాత ఆయనే ఆర్గ్యుమెంట్ చేశారు. I am in the witness box కాబట్టి ఆయనవల్ల ఈ రిజర్వేషన్ కాదు. వారి అన్ని కేసులో మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఈ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా పోరాడారు. ఆయన పేరు చెప్పారు కాబట్టి ఆయన చరిత్ర ఒకసారి తమరి ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

తేది: 30.10.2017

# హరితహారం పై చర్చ

ప్రతిపక్ష పార్టీ వాళ్లు సలహాలు ఇవ్వాలిగానీ మాటిమాటికి విమర్శిస్తున్నారని వారంటున్నారు. గౌరవ మంత్రివర్యులు ఈ సభలో ఉన్నారు కాబట్టి ఒకటే విషయం చెప్పదలచుకున్నాను. నాగిరెడ్డిపెట మండలంలోని మాల్తుమా గ్రామంలో ఒక పెద్ద నర్సరీ ఉంది. ఆ నర్సరీలో వ్యవసాయశాఖ మాత్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు ఒక స్కీం మొదలుపెట్టారు. ఎవరైతే వారి రాశిపేరు మీద ఐదు మొక్కలు నాటుతారో, నాటిన ప్రతి మొక్కకీ వారు పేరు పెట్టి ఒక్కొక్క మొక్కకి రూ.5,000 ఇస్తామని చెప్పారు. కానీ, అక్కడ మంత్రిగారు, కలెక్టర్‌గారు, లోకల్ సర్పంచ్ విఠల్‌రెడ్డి గారు నాటిన మొక్కలు 20 రోజుల్లోనే ఎండిపోయాయి. ఒక్క మొక్క కూడా చిగురించలేదు. మొక్కలు నాటినందుకు ఇచ్చినటువంటి నిధులు కూడా వృధా అయిపోయాయి. కాబట్టి మేము తెలియజేసిన సమాచారంపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని చెప్పండి. అలాకాకుండా ప్రతిసారీ ప్రతిపక్ష నేతలు మాట్లాడుతున్నారని అంటున్నారు. ఇదేంటయ్యా ఊతపదం.

మంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తూ, హరితహారం కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీ మరియు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని కోరారు. అందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే, హరితహారం అనేది అందరికీ అసవరమున్న కార్యక్రమమే. గౌరవ సభ్యులు, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిగారు 'ట్రీ-గార్డ్స్' కొరకు నిధులు ఇచిచనందుకు అభినందనలు తెలుపుతున్నాను. నేను ఏమంటున్నానంటే, ట్రీ-గార్డ్స్ కొరకు కేవలం గౌరవసభ్యులు ఇచ్చిన నిధులతో మాత్రమే కార్యక్రమం నిర్వహించకుండా, ప్రభుత్వం తరపున కూడా 30-70 లేదా 40-60 నిష్పత్తి

ప్రకారం మ్యాచింగ్ గ్రాంట్ కలపండి. ఉపముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుతూ, ఏవిధంగానైతే ప్రభుత్వం తరఫున మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామని చెప్పారో, అదే పాలసీని హరితహారం కార్యక్రమంలో కూడా తీసుకురావాలని కోరుతున్నాను. ఎమ్మెల్సీలు ఇచ్చే నిధులు తక్కువగా ఉంటాయి. కాబట్టి ప్రభుత్వం కూడా తప్పకుండా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చినట్లయితే, ఎక్కువ మొత్తంలో ట్రీ-గార్డ్సని ఏర్పాటు చేసుకుని చాలా చెట్లను రక్షించుకోవచ్చు.

ఇంతకు మునుపు మంత్రిగారు మాట్లాడుతూ, అడవి పందులను చంపేందుకు షూటర్స్‌కు అనుమతిస్తామని అన్నారు. కానీ ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మేము పందులను కూడా సరఫరా చేస్తామని అన్నారు. మీరేమో పందులని చంపుతామంటున్నారు. వారేమో పందులను ఇస్తామంటున్నారు. మాకు కన్ఫ్యూజన్‌గా ఉంది.

మంత్రిగారూ, అప్పుడు ఆ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు, ప్రభుత్వం ఇచ్చేవి నల్లపందులా, తెల్లపందులూ అనే క్లారిటీ లేదు. రోగాలొస్తున్నాయని పందుల్ని చంపాలంటూ మున్సిపాలిటీలు కూడా పర్మిషన్లు ఇస్తున్నాయి.

అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుమునుపు మాట్లాడుతూ మాల్ తుమ్మమొక్కలు పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు ఏమి ఆలోచిస్తారంటే, ఒక మొక్క పెడితే నాకు లాభం రావాలని ఆశిస్తారు. టేకు మొక్కలు మీరు ఇచ్చారు. నేను కూడా 3 సంవత్సరాలుగా ఆ టేకు మొక్కను పెంచుతున్నాను. కానీ, ఎందుకోగానీ, ఆ మొక్క 3 సంవత్సరాల్లో పెరగాల్సినంత దొడ్డుగా, బరువుగా పెరగలేకపోతున్నది. అందుకు అక్కడ సాయిల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయా? నా రిక్వెస్ట్ ఏమంటే, మాల్‌తుమ్మ చెట్లకు బదులుగా మామిడి వంటి పండ్ల మొక్కలను పంపిణీ చేస్తే, పండ్లు పండుతాయి. కాబట్టి ఆ రైతులు తమకు లాభం వస్తుందనే ఆసక్తితో మొక్కలను బాగా జాగ్రత్తగా పెంచుతారు. దానివల్ల ఆ మొక్కలు మంచిగా పెరుగుతాయి. ఆ రైతులకు లాభం కూడా కలుగుతుంది. నిజామాబాద్ రివ్యూలో నేను పండ్ల చెట్ల పంపిణీ గురించి అడిగితే, మా దగ్గర లేవు. మేము ఎక్కడినుండో మొక్కలను తీసుకువస్తామని చెప్తున్నారు. ఆవిధంగా తెచ్చే మొక్కలు నాశిరకంగా ఉంటున్నాయి.

అధ్యక్షా, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని కన్నాపూర్ తండాలో జగడం ఏముందంటే... అక్కడి ఆదివాసీలకు, గిరిజనులకు, దళితులకు 'ఫారెస్ట్ రైట్స్ యాక్ట్' క్రింద పట్టా సర్టిఫికెట్

ఇవ్వడం జరిగింది. పట్టాలంటే ఏ ప్రభుత్వం ఇచ్చినా, ఆనాటి తహశిల్దార్ లేదా కలెక్టరు వంటి రెవెన్యూ అధికారుల సంతకాలే ఉంటాయి. రెవెన్యూ మంత్రిగారి సంతకం లేదా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల సంతకాలైతే ఆ పట్టాలమీద ఉండవు కదా. కానీ, ఇప్పుడేమంటున్నారంటే ఆ పట్టాలు చెల్లవు. ఇది జంగ్లాత్ భూమి. తహశీల్దార్ తప్పుగా ఇచ్చారు, కలెక్టరు తప్పుగా ఇచ్చారు అని ట్రెంచ్ కొడుతున్నారు. ఆ ట్రెంచ్ ఎంత లోతుగా కొడుతున్నారంటే, అక్కడక తండాలో ఉండే ఒక ఎనిమిదేళ్ళ పాప, ఒక ఆరేళ్ళ బాబు ఆ ట్రెంచ్‌లో పడి చనిపోయారు. ఈ విషయం నాలుగు నెలల క్రితం న్యూస్‌పేపర్లలో కూడా వచ్చింది. ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ. 2.00 లక్షల చొప్పున పరిహారం కూడా ఇచ్చింది. ఆ విధంగా అక్కడుండే రైతులు చాలా ఇబ్బందిలో ఉన్నారు.

నేను జంగ్లాత్ మంత్రిగారిని (అటవీ శాఖామాత్యులు) కోరేదేమంటే, మీరు అక్కడున్న వాళ్ళకి ఇబ్బందిని కలిగించకుండా ముందు పక్కా సర్వే చేయండి. ఆ సర్వేలో అటవీభూమి ఉంటే, దానికి బదులుగా వాళ్ళకు వేరే భూమిని చూపించి, ఆ భూమిని తీసుకుని అడవులను అభివృద్ధి చేయండి. చెట్లు వద్దని చెప్పే వాళ్ళెవ్వరూ లేరు. 15, 20, 30 ఏళ్ళ నుండి అక్కడే ఉంటే, ఆ భూమిని నమ్ముకున్నవారి జీవనాధారం పోకుండా చూడండి. బాజాప్తా, వాళ్లందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు 8 లక్షల ఎకరాల అటవీ భూమిని ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మొట్టమొదటి కార్యక్రమంలో 10వేల చెట్లు నాటితే, అక్కడ రెండు మూడు వందల చెట్లు కూడా లేవు. గత సమావేశాల్లో కూడా నేను ఈ విషయం చెప్పాను. కాబట్టి మళ్ళీ ఆ స్థలంలో చెట్లు నాటించి, వాటి సంరక్షణ బాధ్యత ఎవరికైనా అప్పజెప్పి, ఆ మొక్కలను కాపాడే ప్రయత్నం చేయండి.

తేది: 31.10.2017

# సభలో చర్చ సజావుగా సాగేలా చర్య తీసుకోవాలి

అధ్యక్షా, ఆఫీసర్స్ క్యాబిన్ సెక్రటరీలు కూర్చోవడానికి నిర్దేశించబడింది. అసిస్టెంట్ సెక్రటరీలు ఇతర అధికారులు గ్యాలరీలో కూర్చుంటారు. ఆఫీసర్స్ క్యాబిన్‌లో సెక్రటరీలు కనబడలేదు కాబట్టి, మా డిప్యూటీ లీడర్‌గారు ఎక్సైజ్ అధికారులు లేరన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ఇంత పెద్ద చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు లేరు. ఒకేరోజు రెండు చోట్ల ఒకటే సబ్జెక్ట్ మీద చర్చ జరగరాదని బిఏసీలో కూడా నిర్ణయించడం జరిగింది. శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఉంటే అధికారులు కూడా అక్కడే ఉండిపోతున్నారు. ఇక్కడికి ఎవరూ రావడం లేదు మరియు కవరేజ్ కూడా కావడం లేదు. మొత్తం సభ్యులు ఉంటేనే ఆసక్తి పెరిగి సలహాలు, సూచనలు ఇవ్వాలనిపిస్తోంది.

నిన్న రాత్రి వరకు ఏ సబ్జెక్ట్‌కు సంబంధించిన అంశం మీద చర్చ జరుగుతుందో తెలియదు. ఇప్పుడదు కూడా ఇది పూర్తి అవుతోందా అంటే రేపు రిప్లై అని మీరు అంటేనే మాకు తెలుస్తోంది. మాకు శాసనసభ, పరిషత్తుల నుండి ఎటువంటి సమాచారం అందటం లేదు. బిఏసీ కమిటీలో ముఖ్యమంత్రిగారు ఒక అంశాన్ని రెండు సభలలో ఒకేరోజు చర్చించవద్దని అన్నారు. ఆనాడు తమరు కూడా అక్కడే ఉన్నారు. నేను ఆరోజు ప్రత్యేకించి ఈ అంశం కూడా అడగడం జరిగింది. కనీసం రాబోయే రోజుల్లో అన్నా మాకు సమాచారం తెలియజేస్తే మేము దానికి సంబంధించిన నిపుణులతో చర్చించుకుని వస్తాము. అన్ని విషయాలు మాకు తెలియాలని లేదు కదా! సభలో చర్చించే అంశానికి సంబంధించి

మంచి సలహాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను తప్ప మేరే ఉద్దేశ్యంతో అనడం లేదు.

అధ్యక్షా, లఘు చర్చలో ఏ అంశం వస్తుందో మాకు కొంచెం ముందుగా తెలియజేసి నట్లయితే, ఎక్స్‌పర్ట్స్‌తో మేము చర్చించి, ఇక్కడ మంచి సలహాలు ఇవ్వడానికి అవకాశం.

అధ్యక్షా, క్లారిఫికేషన్. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు, బీజెపి ఫ్లోర్ లీడర్ రామచంద్రరావుగారు మాట్లాడిన దాంట్లో తేడా ఏమీ లేదు. గుడుంబాను నిషేధించినందుకు అందరూ హర్షిస్తున్నారు. ఎవరూ కాదనడం లేదు. దాని స్థానంలో చీప్ లిక్కర్‌ని తీసుకొచ్చారు. ఇప్పుడు చీప్ లిక్కరంటే అఫీషియల్ అయిపోయింది. గుడుంబా నాన్ అఫీషియల్ అయింది. ఇప్పుడు అఫీషియల్‌గా ఉదయం 9.00 గంటలకు వైన్ షాపులను ఓపెన్ చేయిస్తున్నారు. గతంలో ఉదయం 10, 11 గంటలకు తెరిచేవాళ్లు, వీరు ఆవిధంగా ఓపెన్ చేయడం వల్ల పనికిపోయే వాళ్ళంతా ఏటియం సెంటర్లకు పోయినట్లుగా ఆ షాపులకు పోతున్నారు. అందుకే దీనికి లింకు ఉందని చెబుతున్నాం. గుడుంబా గురించి మాట్లాడుతున్నప్పుడు చీప్ లిక్కర్ గురించి చెప్పకపోతే సబ్జెక్టు పూర్తికాదు. గుడుంబా అన్ అఫీషియల్ అయింది. ఇప్పుడు మీరు చీప్ లిక్కర్‌కి అఫీషియల్‌గానే పర్మిషన్స్ ఇచ్చేశారు. ఎంతైనా తాగండిరా భాయ్, షాపులకు వెళ్లండి. చీప్ లిక్కర్ తాగండి. గవర్నమెంటుకి రెవెన్యూ ఇవ్వండని అంటున్నారు.

తేది: 01.11.2017

# గుడుంబా నిర్మూలనపై చర్చ

అధ్యక్షా, గుడుంబా నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగున్నాయి. కనుక మేము కూడా అభినందిస్తున్నాము. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే నిన్నటినుండి నాకు బాగా వినిపిస్తున్న మాట గుడుంబాను తయారుచేసే ప్రాంతాలు తండాలు అని ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నోటి నుండి కూడా ఈ మాట బాగా వినిపిస్తోంది. ఎక్కడో ఒకటో, రెండో తండాల వారు తయారుచేస్తే మొత్తం గిరిజన తండాల వారిని బద్నాం చేయడం మంచి పద్ధతి కాదు. గత చరిత్రను చూస్తే మాది పల్లెటూరు తమరిది కూడా పల్లెటూరే. అక్కడ విప్పపూల చెట్లు ఉండేవి. వాటితో గుడుంబాను తయారు చేసేవారు. ధూల్‌పేటలో తయారుకావడం లేదా? అన్ని ప్రాంతాల్లో తయారీ జరుగుతూనే ఉంది.

మినిస్టర్ గారితో నేను రిక్వెస్ట్ చేసేదేమంటే, తండాలు అనే మాట ఎక్కువగా వస్తుందని రాకుండా చూడాలని అన్నాను. ఎవరైనా ఒక మతమో, కులమో చేస్తే మొత్తం కులాన్ని, మతాన్ని దూషించడం మంచిది కాదు. వరంగల్‌లో ఎక్కడో ఒకటో, రెండో తండాలవారు చేస్తే వారి గురించే చెప్పండి. కానీ అన్ని తండాలలో అవే కార్యక్రమాలు జరుగుతున్నాయంటే ఎలా? నా నియోజకవర్గంలో కూడా ఎన్నో తండాలు, 14% గిరిజనులు ఉన్నారు. శ్రీ టి.పద్మారావుగారు మాతో కలిసి యూత్ కాంగ్రెస్‌లో పని చేసినారు. శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్‌గారు కూడా యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. మంత్రిగారు పక్కన ఉండగానే వారే సమాధానం ఇస్తున్నారు. కానీ మీరు చిల్లర రాజకీయం అనేటప్పుడు నాకు వీరు డైరెక్టర్‌గా ఆలోచించండి.

ఉదయం 10 గంటలకు తెరిచే మీరు షాపులను దానిని 9 గంటలకు తెరవమని, అదేవిధంగా రాత్రి 10 గంటలకు మూసివేసే షాపులకు 11 గంటలకు మూసివేయాలనే విధంగా మార్పులు చేయడం జరిగింది. దానితోపాటు డ్రంకన్ డ్రైవ్‌లను కూడా 11 గంటలకు నిర్వహించే విధంగా మార్పులు వచ్చాయి. రూల్స్ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే టెండర్లు వేయాలి. కానీ చట్టానికి విరుద్ధంగా మొన్న జూబ్లీహిల్స్‌లో 'టానిక్' అనే ఒక షాపును తెరిచారు. మరి దానికి ఏవిధంగా అనుమతులు ఇచ్చారో మాకు తెలియదు. ఆదాయం పెరగడానికి ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతులు ఇస్తున్నారు. నేను వెళుతుంటే ఒకచోట క్యూలైన్ ఉంది. ఎందుకు అక్కడ క్యూ కట్టారు? ఏమన్నా ప్రభుత్వం కొత్త పథకాలు ఇస్తోందా అని అనుకుంటే.. చీప్ లిక్కర్ గురించి జనాలు అంతా లైన్లలో నిలబడ్డారు.

ఈ సందర్భంగా మేము ప్రభుత్వానికి చేసే అప్పీల్ ఏమిటంటే, గుడుంబా అనేది చట్టవిరుద్ధం. దానిని నేడు చీప్‌లిక్కర్‌గా తయారుచేసి అమ్ముతున్నారు. దానిని కొంచెం తగ్గించండి. రూ.15,000 కోట్ల ఆదాయం రావాలని టార్గెట్ పెడతారా అండి? దాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందనేది ముఖ్యంకాదు. ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచన చేయండి. ఆరోగ్యాన్ని కాపాడండని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తేది: 03.11.2017

# వ్యవసాయంపై చర్చ

అధ్యక్షా, అగ్రికల్చర్ సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 70% మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారు. కాబట్టి దాని మీదనే అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ రంగానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రాకముందు తెలంగాణ వచ్చినట్లయితే రైతులకు రూ. 1.00 లక్షల ఋణమాఫీ చేసిన ఆదుకుంటామని చెప్పడం జరిగింది. 2004 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు రైతలు ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న సందర్భంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత కరెంటు ఇచ్చి, కరెంటు బకాయిలను మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రూ. 1,200 కోట్ల కరెంటు బకాయిలను మాఫీ చేయడానికి సంతకం చేయడం జరిగింది.

అలాగే అప్పుడన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు (లేట్) రైతులకు 7 గంటల ఉచిత కరెంటు ఇవ్వడానికి రెండవ సంతకం చేయడం జరిగింది. దాని తర్వాత యుపీఏ ప్రభుత్వం కూడా ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉన్న పాత బకాయిలను మాఫీ చేయాలనే ఉద్దేశ్యంతో దేశం మొత్తం మీద రూ. 73,000 కోట్ల బకాయిలను మాఫీ చేయడం జరిగింది. అందులో ఉమ్మడిరాష్ట్రంలో ఉన్నప్పుడు రూ. 13,000 కోట్లు ఇస్తే అందులో తెలంగాణకు రూ. 5,000 కోట్లు ఇవ్వడం జరిగింది. దానితర్వాత కొంతమందికి మాఫీ కాకుంటే, ఎక్స్‌గ్రేషియా రూ. 5,000 కోట్ల చొప్పున ఇవ్వడం జరిగింది. అయితే కొంతమంది మాట్లాడుతూ, ఇదేమి అన్యాయం సార్, పాత బకాయిలను డిఫాల్టర్స్‌కు

ఇస్తున్నారు గాని నీతి, నిజాయితీకి కట్టుబడి ఉన్న మాకు మాత్రం ఇవ్వడం లేదు అని అడిగితే, అప్పుడు ప్రభుత్వం తరఫున మరొకసారి రూ.5,000 ల చొప్పున ఇచ్చిన సంగతి తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

2014 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం రూ.1.00 లక్ష ఇస్తామని చెప్పింది. ఆ తరువాత ఒకేసారి ఇవ్వలేము, నాలుగు దఫాలుగా ఇస్తామని, వారికి నాలుగు సంవత్సరాల్లో చెల్లించటం జరిగింది. రూ.4,250 కోట్లతో ప్రతి సంవత్సరం కడుతూ వచ్చింది. కాని దాని గురించి స్పష్టత మాత్రం ఇవ్వలేదు. నాలుగు దఫాలుగా ప్రతి సంవత్సరం వడ్డీ కట్టేసి ఉంటే ఈరోజు ఇటువంటి సమస్య రాకపోతుండేది. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సబ్జెక్టు గురించి మాట్లాడిన తరువాత కొంతమంది రైతులకు... ఎవరెవరికి మాఫీ కాలేదో వాళ్ళను మాకు సమాచారం ఇవ్వమని ఎస్ఎంఎస్‌లు పంపడం జరిగింది. చాలామంది ఋణమాఫీ నాలుగు కిస్తులుగా అయింది కానీ దానిమీద రూ.1.00 లక్ష కాకుండా ఇంకా రూ.42,000లు వడ్డీ వేశారని ఒకరు, రూ.9,000ల వడ్డీ వేశారని మరొకరు వాట్సప్ ద్వారా ఎస్ఎంఎస్‌లు పంపించడం జరిగింది. దానికి సంబంధించిన లిస్టులు తమరికి మరియు గౌరవ ముఖ్యమంత్రికి అందజేస్తాను.

గౌరవ మంత్రివర్యులది మాది ఒకటే జిల్లా. ఇప్పుడు కొత్త జిల్లాలు అయినా ఒకటే జిల్లాలో ఉన్నాము. మేము వ్యవసాయ రంగం విషయంలో లీడ్ బ్యాంక్ మీటింగ్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని బ్యాంకర్లకు నిధులను పంపించడం జరిగింది. కొన్ని బ్యాంకుల్లో ఇంకా ఖాతాదారుల అకౌంటులో 15, 20 శాతం జమ కాలేదు. బ్యాంకర్లు అయోమయంలో ఉన్నారు. ప్రభుత్వం మాత్రం వడ్డీ మాఫీ చేశామని అంటోంది. నాకున్న సమాచారం ప్రకారం కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నాను. అందుకువారు సరైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు గత సంవత్సరంలో వచ్చే సెప్టెంబరు వరకు ఎంత వడ్డీ అయినా కట్టేస్తామని హౌజ్‌లో చెప్పడం జరిగింది. గౌరవ వ్యవసాయశాఖామాత్యులు కూడా వడ్డీ ప్రభుత్వమే కడుతుందని చాలాచోట్ల చెప్పడం జరిగింది.

రైతులు ఏమంటున్నారంటే... నాకు ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రాగానే బ్యాంకుకు వెళ్ళాను. అప్పుడు బ్యాంకువారు రూ.1.25 లక్షలు వచ్చాయని, రెన్యువల్ కావాలనుకున్నప్పుడు రూ.8,000/- వడ్డీ పడుతుందని చెప్పారని కాబట్టి వడ్డీ కట్టాలని చెబితే, కొంతమంది వడ్డీ కట్టారు. కాబట్టి కట్టుకున్న వాళ్ళకు రెగ్యులర్ అయిపోయింది. కొంతమంది మొత్తం ప్రభుత్వం వడ్డీ కడుతుంది, కాబట్టి నేను ఎందుకు కడతాను అని అన్నారు. అలాంటి వారికి మాత్రం

రూ.20,000/-ల నుండి రూ.40,000/-ల వరకు బకాయిలను బ్యాంకర్లు కట్టాలని అంటున్నారు. అందువల్ల బ్యాంకు వారికి రైతులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి.

అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖామాత్యులు మాట్లాడుతూ మధ్యలో కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వం వడ్డీ మాఫీ చేస్తామని చెప్పి మాఫీ చేసిందని చెప్పారు. నేను కొన్ని పత్రాలను తమరి ద్వారా గౌరవ ఆర్థికశాఖా మంత్రి గారికి మరియు గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆ ఖాతాదారుని పేరు చంద్రగోపాల్ రావు. ఆయన చెప్పేదేమంటే, రూ.99,550/-లు కట్టాను. కానీ ఇప్పుడు Balance Intereset to be paid రూ.28,210/-లు కట్టాలి. పూర్తిగా డేటా, అకౌంటు నంబరు, మొత్తం లోనుకు సంబంధించిన పత్రాలను తమరిద్వారా వారికి పంపిస్తున్నాను. అలాంటివి నాలుగు అకౌంట్ల వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఆ మొత్తం వివరాలకు తమరికి పంపిస్తున్నాను.

రెండవది - ప్రభుత్వం వడ్డీ బ్యాంకర్లకు కడతామని చెప్పింది. అధ్యక్షా, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ పేరు తీసుకువస్తే పక్క రాష్ట్రం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని వారు అంటారు. వాళ్లు కూడా రూ.1.50 లక్షల లోను మాఫీ చేస్తామని చెప్పారు. కానీ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మంచి హుషారు పని ఏమిచేసారంటే, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ లోనే రూ.50,000/-లు ఒకేసారి ఇచ్చేసారు.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు విడతల వారీగా కాకుండా ఒకేసారి రూ.50,000/-లు రైతుల రుణమాఫీ కోసం ఇవ్వడం జరిగింది. దానివల్ల ఒకేసారి 55 శాతం చిన్నరైతుల రుణవిముక్తి పొందడం జరిగింది. కానీ మీరు ఏం చేశారు? నాలుగు విడతలుగా సంవత్సరానికి రూ.10,000/-ల చొప్పున చెల్లిస్తున్నారు. దీనివల్ల రైతులు ఎక్కడ నుండి కూడా అప్పు తీసుకొచ్చుకునే వీలు లేకుండా భూముల కాగితాలను బ్యాంకులో ఉంచేవిధంగా చేసిన ఘనత మీ ప్రభుత్వానిది. మీ రైతులపట్ల అవగాహన లేక, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయారు. మీరు కూడా ఒకేసారి రూ.50,000/-లు చెల్లించడం లేదా 50 శాతం ఋణమాఫీ చేసినా బాగుండేది. అలాచేస్తే మీరు ఒకేసారి 50 నుండి 70 శాతం రైతులకు ఋణమాఫీ చేయడం జరిగేది. రైతులు రూ.10,000/-ల నుండి రూ.1 లక్ష వరకు ఎంత అప్పు ఉన్నా కూడా నాలుగు విడతలుగా ఋణమాఫీ చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం లేకుండా పోయింది. అందువల్ల రైతులు ఋణమాఫీ కాలేదంటున్నారు, ముఖ్యమంత్రిగారు అయ్యిందంటున్నారు. నా దగ్గర ఋణమాఫీ కాని రైతుల వివరాలు ఉన్నాయి. వాటి వివరాలు సభలో రికార్డు అయిన తరువాత తమరికి పంపిస్తాను.

తేది: 03.11.2017

# ప్రభుత్వం మైండ్‌గేమ్ ఆడుతోంది

మాకు టార్గెట్ ఇస్తే దానిని పూర్తిచేస్తామని ఆర్థికశాఖ మంత్రిగారు అన్నారు. భద్రాద్రికి సంబంధించిన కరెంటు విషయంలో ఎవరో డిజైన్ చేసి వదిలేస్తే బి.హెచ్.ఇ.ఎల్. నుండి తీసుకొని 270×4 = 1080 మెగావాట్ల కరెంటును 18 నెలల్లో ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలోనే అన్నారు. దానికి ముఖ్యమంత్రి గారితో నేను ఈవిధంగా చెప్పాను. "నేను కూడా పవర్ మినిస్టర్‌గా పనిచేశాను. థర్మల్ పవర్ ప్రాజెక్టు కాబట్టి ఇది 18 నెలల్లో పూర్తికాదు. 5 సంవత్సరాలు పడుతుంది" అని అన్నాను. దానికి ముఖ్యమంత్రి గారు "మనసు ఉంటే మార్గం ఉంటుంది" అని దానిని మేము చేసి చూపిస్తామని అన్నారు. మరి ఇప్పటికి 40 నెలలు అయినా ఎందుకు ఫలితం కనపడలేదు. ఇంకా అనుమతుల కోసమే తిరుగుతున్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు మరియు ఇతర ప్రాజెక్టుల విషయంలో ఎందుకు ఆలస్యం జరిగిందంటే కోర్టుల్లో కేసులు వేయడం వల్ల అన్నారు. అప్పుడు కూడా వీరు కోర్టులకు వెళ్లారు. వారేమో బ్లేమ్ చేస్తున్నారు. మేము బ్లేమ్ చేయలేదు. అప్పుడు కూడా అటవీశాఖకు సంబంధించిన సమస్యలు, ఎన్విరాన్‌మెంట్ సమస్యలు వచ్చాయి. చట్టాలు ఉంటాయి కాబట్టి చట్టాన్ని బట్టి ఎవరో ఒకరు వెళుతూనే ఉంటారు. వారేమో బ్లేమ్ గేమ్ ఆడి కాంగ్రెస్‌వారు ఆపుతున్నారన్నారు. నేను అనేదేమంటే ఏ ప్రాజెక్టులను ప్రారంభించినా కొన్ని సమస్యలు ఉంటాయి.

మంత్రివర్యులు చాలా హుషారుగా తన స్పీడ్ అంతా కౌన్సిల్‌లో చూపించారు. వారు ఇచ్చిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నాను. నేను ఏమన్నానంటే ప్రభుత్వాలు ఉన్నప్పుడు

చట్టాలు కూడా ఉంటాయి. ఆ చట్టాల ప్రకారం ఎవరో ఒకరు కోర్టుకు వెళుతూ ఉంటారు. మా హయాంలో కూడా వెళ్లారు. అప్పుడు టిఆర్ఎస్ పార్టీ పుట్టనేలేదు. టిఆర్ఎస్ గురించి నేను ఎందుకు మాట్లాడతాను. నేను మంత్రిగా ఉన్నప్పుడు 1989లో మంత్రిగా ఉన్నాను. అప్పుడు టిఆర్ఎస్పార్టీ ఉన్నదా? వారు బయట తప్పుగా వినివచ్చి గంటసేపు ఉపన్యసించారు.

రాజీనామా చేస్తానని ఆయన ఛాలెంజ్ చేశాడు. నేను కూడా వారికి ఛాలెంజ్ చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు భద్రాద్రికి సంబంధించిన కరెంటు విషయంలో 1080 మెగావాట్ల కరెంటును 18 నెలల్లో ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలోనే అన్నారు. అదేవిధంగా భద్రాద్రికి సంబంధించి మూడు సంవత్సరాల్లో 4,000 మెగావాట్ల కరెంటును కూడా తీసుకొస్తామని అన్నారు. దానికి సంబంధించి మేము ఏమన్నా కోర్టుకు వెళ్ళామా? ఈ రెండు ప్రాజెక్టులు ఎందుకు ప్రారంభం కాలేదో చెప్పండి. ఈరోజు కరెంట్ గురించి మాట్లాడుతున్నారు? ముఖ్యమంత్రి గారు ఆమాట అనలేదని అంటే నేను రాజీనామా చేయడానికి రెడీగా ఉన్నాను. ఆ పని చేయలేదు కాబట్టి ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా? అని అడుగుతున్నాను.

నేను శ్రీ హరీష్‌రావు గారికి చెప్పాను. బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుమీద ప్రాజెక్టు ఉంది. ప్రాజెక్టు అయిపోయిన తరువాత పేరు మార్చుకుంటే ఏం కాదు. పేరు మార్చడం వలన ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు వారు మాటిమాటికీ కొత్తదా, పాతదా, రీడిజైనింగా, రీ-ఇంజనీరింగా అని అడుగుతున్నారు. అప్పుడు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు పోచంపాడు అని పేరు పెట్టారు. ఆ తరువాత శ్రీరాంసాగర్ అని మార్చుకున్నారు. పేరు మార్చుకుంటే ఎవరు వద్దంటున్నారు. ఇప్పటికి పని పూర్తికాక మూడు సంవత్సరాలు ఆలస్యం జరిగింది. ఈ విషయాలను ఇదే సభలో శ్రీ టి.హరీష్‌రావు గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. గతంలో వారు ఇరిగేషన్ ప్రాజెక్టులను అడ్డుకున్నారని చెప్పాను.

అప్పటినుంచి నేను గమ్మున కూర్చున్నాను. సాహబ్! ఇవ్వాళ చెబుతున్నాను నేను. మీరే చెప్పారు టిఆర్ఎస్ పేరు, అయినా నేను తీసుకొనే లేదు. ఛైర్మన్ గారు!

తేది: 03.11.2017

# విద్యుత్తు ఉత్పత్తి కాంగ్రెస్ ముందుచూపే

అధ్యక్షా, భూపాలపల్లి 1200 మెగావాట్ల ప్రాజెక్టు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే. మంచిర్యాల ప్రాజెక్టుని మేము మొదలుపెడితే, అది ఈ రోజున పూర్తయింది. అక్కడ 200 మెగావాట్లు రావడానికి వారి కృషి కాదు. అదంతా కంటిన్యూస్ ప్రాసెస్. ఈరోజు వీరు యాదాద్రి – భద్రాద్రి ప్రాజెక్టు మొదలుపెట్టారు. అది మొదలయ్యేసరికి 2018లో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటుందో తెలియదు. దీనిని టిఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టింది అని అప్పుడు ఆ ప్రభుత్వం చెబుతుంది. భూపాలపల్లిలో 1200 మెగావాట్లు, కొత్తగూడెంలో 500 మెగావాట్లు, మంచిర్యాలలో 1200 మెగావాట్లకి సంబంధించిన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టారని హరీష్‌రావుగారు చెబుతారని నేను ఆశించాను.

వారు కరెంటు గురించి మాట్లాడారు కాబట్టి నేను ఇదంతా చెబుతున్నాను.

ఒకవేళ వారు రిజైన్ చేస్తే, నేను రిజైన్ చేసేస్తాను.

తేది: 03.11.2017

# రైతుల ఆత్మహత్యలు ఆపాలి

అధ్యక్షా, ఇంత సౌలత్ ఇచ్చిన తరువాత కూడా రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అందరమూ ఇందుకు బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నా కూడా రైతులకు ఆ సమాచారం అందడం లేదు. భారతదేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల విషయంలో మన తెలంగాణ రెండవ స్థానంలో ఎందుకు ఉన్నది? ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు ఎందుకు వేశారు? ఎందుకు వారిని జైలులో పెట్టారు? నిజామాబాద్‌లో పత్తి రైతు తనపంట మీదనే కుప్పకూలిపోయి, ఎందుకు ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది? నా దగ్గర year-wise record ఉంది. (దగ్గర ఉన్న కాగితాలు చూపుతూ)

నర్సింహారెడ్డిగారు, హోంమంత్రి గారు, నా వద్ద ప్రతినెలా రికార్డు ఉంది. ఇది మేము చెప్పింది కాదు, ఇది రాజ్యసభలో Government of India యొక్క సమాధానం. ఇది నా సమాధానం, మీ సమాధానం కాదు. రాజ్యసభలో Government of India యొక్క సమాధానం. అందుకోసమే...

నేను మనవి చేసేది ఏమిటంటే రైతుల సమస్యలు చాలా ముఖ్యమైన అంశంగా మనం గుర్తించాలి. కాబట్టి రైతులకు ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ వంటి కీలకమైన శాఖలు సపోర్ట్ చేసి, సహకరించవలసిందిగా ఉంది. అప్పుడే రైతు సంతోషంగా ఉండగలుగుతాడు. తెలంగాణలో వ్యవసాయం ఎక్కువగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంది. గత సంవత్సరం

మన వ్యవసాయ శాఖ మంత్రిగారు రైతులకు ఏం చెప్పారు? పత్తి వేయకండి, సోయా పంటను వేయమని చెప్పారు. అప్పుడు అందరు రైతులు పత్తిని వదిలి, సోయామీద పడ్డారు. ఆయన బాన్సువాడ సంగతే చెబుతున్నాను. నేను స్వయంగా అక్కడ కొన్ని గ్రామాలు చూశాను. సోయాపంట చాలా బ్రహ్మాండంగా వచ్చింది. కానీ గిట్టుబాటు ధర ఎవరూ ఇవ్వలేదు. దానివల్ల రైతులు చాలా నష్టపోయారు.

ఈ సంవత్సరం పరిస్థితి ఉల్టా అయిపోయింది. సోయాబీన్ వదిలి, పత్తిమీద పడ్డారు. మా కామారెడ్డిలో పత్తి గురించి తెలియదు. బాన్సువాడలో పత్తి పండిస్తారు. అక్కడ జిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. ఈ రోజు సోయాబీన్‌కి ధర ఉంది. పత్తికి ధర లేదు. మరి ఇలాంటి సమయంలో రైతులకి కాన్ఫిడెన్స్ కలిగించాలి. కొనుగోలు కేంద్రాలు చాలినన్ని లేవు. ఎంత కొనాలో అంత కొనరు, టార్గెట్ కంప్లీట్ చేయరు. కాబట్టి దీనిని రాజకీయం చేయకుండా తక్షణమే పత్తిగాని, మక్కలుగాని, రేపు వరిపంట రాబోతున్నది. వర్షాలు బాగా కురవడంతో వరిపంట బాగా వస్తుంది. కాని కేంద్రప్రభుత్వం లేవీ బంద్ చేయడంవల్ల ఆ ఇబ్బంది ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుంది.

దీనిని ఎలా పరిష్కరిద్దాం. ప్రభుత్వం సరుకులు కొంటుంది ఎందుకంటే... ప్రభుత్వం సరుకులు కొంటుంది, గోదాములు ఉన్నప్పటికినీ, కాని ఎంతవరకు కొంటుంది? దీనిని ఎలా మరింత తగ్గిస్తారు? మీతో నేను ఆశిస్తున్నానేమంటే, ఇది చాలా పెద్దదైన burning issue కాని మావద్ద ఇంత పెద్ద పంట వచ్చేది ఉంది. దీనికోసం ఒకవేళ కేంద్రప్రభుత్వం తీసుకోదు మరియు రైస్ మిల్లులు కొనుగోలు చేయకపోతే, పెద్ద issue కావచ్చు. ఎందుకంటే already ముఖ్యమంత్రిగారు చెప్పేశారు. ఏమంటే నేను మరోసారి request చేయుచున్నాను

కాబట్టి ఈ విషయాన్ని మరొకసారి పరిశీలించండి. రైతులకు నాలుగు కిస్తీలు అందినా, నేను పక్క రాష్ట్రం అని ఎందుకు అంటున్నాను అంటే మొన్ననే మనం విడిపోయాము. మన పక్క రాష్ట్రం అంటే ఆంధ్రప్రదేశ్ అనే అంటారు.

ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు మూడుసార్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతిలో ఎవరన్నా మంచిపని చేస్తే దానిని అభినందించే అలవాటు మాకు ఉన్నది. తెలంగాణ సిద్ధించడానికి సోనియాగాంధి గారి కృషి చాలా ఉంది. తెలంగాణ రావడానికి ఆమె ముఖ్యమైన పాత్ర పోషించారు అని స్వయంగా ముఖ్యమంత్రి గారే ఈ సభలో చెబితే, మేము ఏమీ ఇవ్వలేదు అనడం కరెక్టు కాదు. మేము ఇవ్వకపోతే వారు పదవిలోకి వచ్చేవారే

కాదు. ఎప్పుడూ మేము పదవిలో ఉండేవాళ్లం కాబట్టి మా త్యాగాన్ని కూడా దయచేసి గుర్తించండి. రైతులను ఆదుకోండి. రైతుల గురించి రాజకీయం వద్దు.

నిన్నటివరకు మా సోదరుడే ఉండే, మాతో తప్పిపోయాడు. అయితే అక్కడున్నాడు. అతను 10% announce చేసేశారు. యాభైవేలకు చేరిన తర్వాత, ఎంతమందికైతే మిగిలిపోయిందో, వారికి 10% వడ్డీతో సహా ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే ఏముంది చూడండి, సాహబ్! యాభైవేలతో చిన్న రైతు అయితే జరిగిపోయాడు. ఇప్పుడు పెద్ద రైతు ఇరిక్కిపోయాడు. రానివ్వండి లేదా రాకపోనివ్వండి. కాని అతనికి అంత చింత లేదు. ఒక ఇన్‌స్టాల్‌మెంట్ యాభైవేలు ఒకవేళ చేసి ఉంటే, మీ యొక్క చిన్నరైతులు వెంటనే జరిగిపోయేవారు. పెద్ద రైతులు ఎవరైతే వారికి పట్టింపు లేదో, అతనికి ఈరోజు కాకపోతే రేపు ఇవ్వండి. అయితే అది మీరు కూడా 10% మరియు 8%, 12% ఏదైతే వడ్డీ ఇవ్వాల్సి ఉంటుందో ఒక announcement చేసి, ఏదైతే నేను మీకు చూపిస్తున్నానో ఇది ఉంది, ఈవిధంగా announce చేసి, వారి వడ్డీ మాఫీ చేసి రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు బలవంతం చేయకూడదు. ఏవిధంగానైతే రైతులను పార్టీతో బలోపేతం చేస్తే, పార్టీ కోసం ఇప్పుడు వారు ఆలోచిస్తారు. ఎందుకంటే, మన రైతులు బాగుంటే మన రాష్ట్రం బాగుంటుంది. రైతుల ఆనందమే మన ఆనందం. ప్రతీ ఐదేళ్లలో ఎన్నికలు వస్తూ ఉంటుంది. మేము ఓటు కోసం కొట్లాడుతూ ఉంటాం. ఇక్కడి వాళ్లు అక్కడికి పోతారు, అక్కడి వాళ్లు ఇక్కడికి వస్తారు. మేము ఒకవేళ తెలంగాణ ఇవ్వకపోయి ఉంటే, మీరు మంత్రే అయ్యేవారు కారు. కాంగ్రెస్ ఏమీ చేయలేకపోతే తెలంగాణ అయితే ఇచ్చింది. మీ దృష్టిలో కాంగ్రెస్ ఏమైనా చేసి ఉంటే, తెలంగాణ అయితే ఇచ్చింది. ఈ సీఎంగారే చెప్పారు, ఏమంటే, సోనియా గాంధీజీ ప్రశంసించకపోతే, అది తెలంగాణ యొక్క సంస్కృతికాదు. అది ఖచ్చితంగా ఆ అమ్మనే తెలంగాణ ఇవ్వడంలో భారీగా మద్దతు ఇవ్వడం జరిగింది.

అందుచేత రైతులకు అన్నీ ఎంఎస్‌పి (MSP) హక్కులను కల్పించండి, ఏదైతే కఠినతరంగా ఉందో, ఋణాల హక్కులు ఇవ్వండి.

గిట్టుబాటు ధరతోపాటు రైతులకు బోనస్ కూడా ఇచ్చి తక్షణమే వారి సరుకును కొనుగోలు చేయవలసిందిగా ఋణమాఫీలో అవకతవకలు జరిగాయి. పూర్తిగా ఋణమాఫీ చెయ్యాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తేది: 06.11.2017

# విద్యుత్‌పై చర్చ

అధ్యక్షా, రాష్ట్ర విద్యుత్ పరిస్థితిపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. అధ్యక్షా ఇప్పుడే విద్యుత్ మంత్రివర్యులు స్టేట్‌మెంట్‌ని ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోని 24 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ట్రయల్ బేసిన్‌లో విద్యుత్‌ను అందిస్తామని ప్రభుత్వం తెలియజేస్తున్నట్లుగా ఈరోజు అన్ని వార్తాపత్రికల్లో వచ్చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి మా పార్టీ తరపున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇది మంచి నిర్ణయం.

ఎందుకంటే గతం గతం అని చెబుతుంటారు. అందుకనే 2004 కంటే ముందు గిట్టుబాటు ధర రాకపోవడంతో చాలా పెద్ద ఎత్తున రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటగా రైతులకు 7 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తామనే ఫైలు మీద ఆనాటి గౌరవ ముఖ్యమంత్రిగారు సంతకం చేయడం జరిగింది. ఇప్పటివరకు కూడా ఆ పథకం కంటిన్యూ అవుతుంది. ఆ నిర్ణయాన్ని తీసుకున్నప్పుడు ఉన్నటువంటి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారిని మరియు కాంగ్రెస్ పార్టీని అభినందిస్తున్నాను. దాని తరువాత రూ. 1,200 కోట్లు బకాయిలు ఉంటే, బకాయిలు పడ్డటువంటి రైతులను అంతకుముందున్న ప్రభుత్వాలు జైళ్లకు పంపిస్తే ఆ బకాయిలుగా ఉన్నటువంటి రూ. 1,200 కోట్లు మాఫీ చేస్తున్నట్లుగా రెండవ సంతకం కూడా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

7 గంటల ఉచిత విద్యుత్‌ను కంటిన్యూ చేస్తూ ఈరోజు 24 గంటల విద్యుత్‌ను అందించేందుకు ఇప్పుడున్న ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. చాలా మంచి నిర్ణయమే. కానీ నాకు కొన్ని అనుమానాలున్నాయి. ఎందుకంటే మాకున్న అనుభవాలను మీతో పంచుకుంటే వాటిని ప్రభుత్వం పరిశీలించి ఇంకా మెరుగుపరుస్తుందని ఆశిస్తూ నేను ఇచ్చే ఈ సూచనలను పాజిటివ్‌గా తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈరోజు విద్యుత్‌పై చర్చ ఉందని అర్జెంట్‌గా ఐదురోజులు ట్రయల్‌రన్ మీద 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని చెబుతున్నారు. ఇవ్వండి. మంచిదే. ట్రయల్ రన్‌లో భాగంగా సాంకేతికంగా ఏమేమి ఇబ్బందులు ఉంటాయో చూద్దామని అధికారులు ప్రభుత్వానికి చెప్పి ఉండవచ్చు. నేను మంత్రిగా పనిచేసినప్పుడు కూడా శ్రీ డి.ప్రభాకర్ రావు లాంటి సమర్థులైన అధికారులు ఉండేవారు. ఇప్పుడు కూడా వారే ఉన్నారు. గతంలో కూడా నేను వారిని ఇదే సభనుండి అభినందించడం జరిగింది. అలాగే ఇప్పుడు కూడా ఆయనను మరియు వారి క్రింద పనిచేస్తున్న సిబ్బందిని కూడా మరొక్కసారి అభినందిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మనకు 1,559 మెగావాట్ల విద్యుత్ కొరత ఉండింది. అంటే జూన్ 2, 2014 వరకు దాదాపు 1600 మెగావాట్ల విద్యుత్ కొరత ఉండింది. నేను విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భూపాల్‌పల్లిలో 2005లో 600 మెగావాట్ల విద్యుత్‌కి పునాది వేయడం జరిగింది. తరువాత కొత్తగూడెంలో 500 మెగావాట్ల విద్యుత్ కొరకు 2008లో థర్మల్ పవర్ స్టేషన్‌కి పునాది వేయడం జరిగింది. అది 2015లో అందుబాటులోకి వచ్చింది.

అలాగే 2010లో అప్పుడున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.రోశయ్యగారు 600×2 = 1200 మె.వా. కొరకు మంచిర్యాల దగ్గరలోని జయ్పూర్ల వద్ద జెన్‌కో ద్వారా కాకుండా సింగరేణి ద్వారా పునాది వేయడం జరిగింది. అది కూడా 2016–17లో 1200 మె.వా. అందుబాటులోకి రావడం జరిగింది. ఆనాడు మేము వేసిన పునాదికి దాదాపు 90 నుండి 95 శాతం పనులు పూర్తయ్యాయి. ఇది మీ గొప్ప మా గొప్ప అని కాదు. మొత్తంగా చూసుకుంటే 600 మె.వా. భూపాలపల్లిలో, 1200 మె.వా. మంచిర్యాల దగ్గరలోని జయ్పూర్లలో, అలాగే కొత్తగూడెంలో 500 మె.వా. కొరకు పునాది వేసినప్పుడు జెన్‌కో అధికారులు మాకు కోల్ లింకేజి లేదు. ఇది మాకు సాధ్యం కాదని అన్నారు. మళ్లీ ఆ విషయంలో గౌరవసభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, శ్రీమతి రేణుకాచౌదరి అలాగే అధికారులు శ్రీ డి.ప్రభాకర్‌రావు వీరందరితో న్యూఢిల్లీలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం

జరిగింది. ఆ సమావేశం అనంతరం కొత్తగూడెంలో 500 మె.వా. విద్యుత్ కొరకు పునాది వేయడానికి అధికారులు ఒప్పుకోవడం జరిగింది. అలాగే జూరాల నుండి 200 మె.వా. రావడం జరిగింది.

అంటే మొత్తంగా భూపాలపల్లిలోని 500+600 = 1100 మె.వా., మంచిర్యాల దగ్గరలోని 1200 మె.వా., కొత్తగూడెంలోని 500 మె.వా. మరియు జూరాల నుండి 200 మె.వా. అన్నీ కలిపి చూసుకుంటే 1100+1200+ 500+200 = 3000 మె.వా. అంటే మొత్తంగా దాదాపు 3000 మె.వా. విద్యుత్ ఉత్పత్తి కొరకు ప్రణాళికలు రచించగా, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1800+200 = 2000 మె.వా. విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయానికి 1600 మె.వా. కొరత ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే గౌరవ ముఖ్యమంత్రి గారు ధైర్యంచేసి రైతులను, పరిశ్రమలను కాపాడుకునేందుకు విద్యుత్‌కి ఎంత ఖర్చయినా ఫరవాలేదని విద్యుత్‌ని కొనుగోలుచేసి రైతులను, పరిశ్రమలను కాపాడుకోవడం జరిగింది.

అధ్యక్షా, మా ప్రభుత్వంలో 2006-07లో విద్యుత్‌ను కొనుగోలు చేయాలనుకున్నా మాకు అప్పుడు విద్యుత్ ఎక్కడా దొరకలేదు. అప్పుడు ఒక్కొక్క యూనిట్‌కి రూ. 14/-లు పెట్టి కొందామని అనుకున్నా విద్యుత్ అందుబాటులో లేదు. అప్పుడు దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత ఉన్నది. అప్పుడు మన రాష్ట్రానికి 600, 700 మె.వా. అవసరం ఉండేది. కానీ పక్క రాష్ట్రాల్లో ఒకటైన మహారాష్ట్రలో 4,000 మె.వా. కొరత ఉండేది. అప్పుడు కేంద్రంలో ఉన్న యుపిఏ-1 మరియు ప్లానింగ్ కమిషన్ వారు కూర్చొని దేశవ్యాప్తంగా ఈ విద్యుత్ కొరత ఉండకుండా ఒక హైపవర్ కమిటీ సమావేశం ఏర్పాటుచేసుకోవడం జరిగింది. ఆ కమిటీలో నేను కూడా ఒక సభ్యుడిగా ఉండేవాడిని. అందులో దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కొరత గురించి చర్చించి 1,55,000మె.వా. థర్మల్ విద్యుత్‌ని గానీ, హైడ్రో విద్యుత్‌ని గానీ ఉత్పత్తి చేసి దేశంలో నాలుగు దిక్కులా నాలుగు గ్రిడ్స్ ఏర్పాటుచేసి ఆ నాలుగు గ్రిడ్‌లకి ఆ విద్యుత్‌ని అనుసంధానం చేయాలని ఒక గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది.

దానివల్ల యుపిఏ-1 మరియు యుపిఏ-2 వరకు 1,10,000 మె.వా. విద్యుత్ వచ్చింది. కానీ పెరుగుతుందనుకున్న వ్యవసాయ మరియు పరిశ్రమల విద్యుత్ డిమాండ్ కాస్త తగ్గిపోయింది. దానివలన ఇప్పుడు దాదాపు 40,000 మె.వా. విద్యుత్ యూనిట్లు వుంటే ఒకటి బంద్ చేసుకున్నారు. ఒకటి నడిపించుకుంటున్నారు. దాంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ధైర్యంచేసి కొనుగోలు చేద్దామనుకున్న సమయానికి మార్కెట్‌లో విద్యుత్

అందుబాటులో ఉంది. ఇప్పుడు విద్యుత్ రేట్లు షేర్‌మార్కెట్ల లాగా గంటకు ఒక రేటు వస్తుంది. పొద్దున్న ఒక రేటు, సాయంత్రానికి ఒక రేటు, రాత్రికి ఒక రేటు వస్తుంది. ఒక్కొక్కప్పుడు ఒక్కో యూనిట్ రెండు రూపాయలకు కూడా అందుబాటులో ఉంది. ఈవిధంగా భారతదేశం మొత్తంలో విద్యుత్‌పై ఈ పరిస్థితి ఉంది.

అలాగే చత్తీస్‌ఘడ్ నుండి కొనుగోలు చేసే విద్యుత్ విషయంలో ఎంఒయూ ప్రకారం చత్తీస్‌ఘడ్ వారు మనకు విద్యుత్‌ని సరఫరా చేయడంలేదని అనుమానం ఉంది. మామూలుగా మనం ఏ రాష్ట్రం నుండైనా విద్యుత్ కొనుగోలు చేసినప్పుడు ఆ రాష్ట్రం వారు వారి రాష్ట్ర బోర్డర్ వరకు మనకు విద్యుత్‌ను సరఫరా చేయాలి. మన రాష్ట్ర బోర్డర్ నుండి మన గ్రిడ్‌కు వచ్చేవరకు ఆ ఖర్చు మనం చెల్లించుకోవాలి. కానీ ఇక్కడ జరుగుతుంది ఏమంటే వాళ్ళ పవర్ జనరేషన్ స్టేషన్ ఎక్కడుందో అక్కడి నుండి మన గ్రిడ్ వరకు వైర్ లైన్స్‌కి అయ్యే ఖర్చు పూర్తిగా మనమే భరిస్తున్నట్లుగా నాకున్న సమాచారం. అది ఎంతవరకు నిజమనే విషయం తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. వారి ప్రాంతంలో ఏదైనా ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వమైనా భరించాలి లేదంటే గ్రిడ్ వారైనా భరించాలి. కానీ మన రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భారం పడకూడదు. మన రాష్ట్ర బోర్డర్ నుండి మన గ్రిడ్ వరకు మన రాష్ట్రమే భరించాలి. అది ఏ రాష్ట్రమైనా భరించాల్సిందే. కానీ వాళ్ళ రాష్ట్రంలోని పవర్‌ప్లాంట్ నుండి మన రాష్ట్రానికి తీసుకురావడం మంచి పద్ధతి కాదు.

ఉదాహరణకు మనం 2000 మె.వా. విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఒకసారి ఒప్పందం చేసుకున్న తరువాత మన రాష్ట్రంలోని పవర్ స్టేషన్లు మనకు అందుబాటులోకి వచ్చి మన దగ్గర విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై, వారి విద్యుత్‌ని కొనుగోలు చేయకున్ననూ మనం వారితో ఎన్ని సంవత్సరాలకి ఒప్పందం చేసుకున్నామో అన్ని సంవత్సరాలకి వారితో ఒప్పందం చేసుకున్న ప్రకారం అంత అమౌంట్ మనం వారికి చెల్లించాల్సిందే. ఎపిఈఆర్‌సి నియమాల ప్రకారంగా గానీ 2003 కొత్త ఎలక్ట్రిసిటీ చట్టం ప్రకారంగాగానీ మనం రాష్ట్రం వారికి డబ్బులు చెల్లించాల్సిందే. ఆ నియమాలు భారతదేశం మొత్తంగా వర్తిస్తాయి. మనం చెల్లించాల్సిందే, తప్పదు. మనం 2,000 మె.వా.కి ఒప్పందం చేసుకుని 200 మె.వా. తీసుకున్నప్పటికీ మనమీద 200 మరియు మిగతా 1800 కలిపి మొత్తంగా 2000 మె.వా.కి బిల్లు వేస్తారు. అందుగురించి చత్తీస్‌ఘడ్‌తో మాట్లాడి అందులో కొంత రిలాక్సేషన్ తీసుకొని మన రాష్ట్రం మీద భారం పడకుండా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

13,000 మె.వా. విద్యుత్‌ని పెంచేందుకు ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వం చెబుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండనే ఉద్దేశ్యంతో రాష్ట్రవిభజన చట్టంలో విద్యుత్ కొరత ఉండనే ఉద్దేశ్యంతో రాష్ట్రవిభజన చట్టంలో విద్యుత్ షేర్ 56:44 శాతం (తెలంగాణకి 56, ఆంధ్రప్రదేశ్ 44 శాతం)గా క్లిస్టర్ క్లియర్‌గా చెప్పడం జరిగింది. మన జనాభా తక్కువ ఉన్ననూ విద్యుత్ విషయంలో మాత్రం మనకి ఎక్కువ షేర్ కేటాయించడం జరిగింది. అట్లాగే వారికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేసినట్లుగా మనకు ఎన్‌టిపిసి ద్వారా 800×5 = 4,000 మె.వా. విద్యుత్ ప్లాంట్‌ని ఏర్పాటుచేసేందుకు కేంద్రం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోనే చెప్పడం జరిగింది కానీ నాకు తెలిసి కేవలం ఒక్క 800 మె.వా. రెండు యూనిట్లు ప్రారంభించబడ్డాయని అంటున్నారు. కాబట్టి మిగతా యూనిట్లు కూడా ప్రారంభించేందుకు నీరు కూడా చాలా అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మనకు ఆ విద్యుత్ అందుబాటులోకి వస్తే చాలా తక్కువ ధరలో విద్యుత్ వస్తుంది. అక్కడ భద్రాద్రి, యాదాద్రి కంటే తక్కువ ఖర్చులో విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆ 4,000 మె.వా. విద్యుత్ పూర్తిగా మన రాష్ట్రానికే ఉంది. అందులో ఎవరికీ భాగం లేదు. కాబట్టి ఆ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏమైనా సహాయ సహకారాలు అందించేందుకు మేము ముందుకు వస్తామని తెలియజేస్తున్నాము.

అలాగే ఇప్పుడున్న ప్రభుత్వం మణుగూరులో 270×4 = 1080 మె.వా. విద్యుత్ ప్లాంట్ ప్రారంభించారు. దానిని 18 నెలల్లో పూర్తిచేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే హౌజ్ ద్వారా తెలియజేయడం జరిగింది. అప్పుడు థర్మల్ పవర్ స్టేషన్ రావాలంటే కనీసం 4, 5 సంవత్సరాలు పడుతుంది, 18 మాసాల్లో మాత్రం అసలే కాదని నేను మాట్లాడడం జరిగింది. అప్పుడు దానికి మనస్సు ఉంటే, మార్గం ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ మేము చెప్పినట్లుగా ఇప్పటికీ 40 మాసాలు గడిచింది. ఇప్పటికీ ప్రారంభించబడలేదు.

ఈమధ్యనే పర్యావరణ అనుమతులు వచ్చినట్లుగా ఉంది. దానిని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియదు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినాక రెండే రెండింటికి పునాదిరాళ్లు వేయడం జరిగింది. ఒకటేమో భద్రాచలం దగ్గర మణుగూరులో, మరొకటి యాదాద్రి వద్ద, యాదాద్రి పవర్ ప్లాంటేషన్ 800×5 = 4,000 మె.వా. చాలా మంచిది. కానీ ఆలోచన చేసి చేయండి.

ఇంపోర్టెడ్ కోల్‌తో అంటున్నారని అన్నాము. మన దగ్గరున్న కోల్ మరియు ఇంపోర్టెడ్ కోల్‌తో విద్యుత్తు తయారుచేస్తే మనకు ఒక్కో యూనిట్‌కి రూ. 5.20 పైసలు ఖర్చు అవుతుందని చెప్పాము. ఇంత కాస్ట్‌తో మనం విద్యుత్‌ను తయారుచేసి రైతులకు ఇస్తే మన జెన్‌కో, ట్రాన్స్‌కో నష్టాల్లో పడుతుందని చెప్పడం జరిగింది. కానీ ఆ విషయంలో కూడా ప్రభుత్వం వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఏమీ తెలియజేయలేదు.

నేను చెప్పిన విషయాల్లో ఏదైనా డౌట్ వుంటే దయచేసి ప్రభుత్వం కరెక్ట్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాళేశ్వరం లిఫ్టులన్నీ ప్రారంభిస్తే మూడు సంవత్సరాల్లో ఇప్పుడున్న విద్యుత్‌కి అదనంగా 24,000 మె.వా. విద్యుత్ అవసరం అవుతుందని అంటున్నారు. ప్రభుత్వం ప్రారంభించింది కేవలం రెండు ప్రాజెక్టులు మాత్రమే. ఈ 24,000 మె.వా.కి ఎలా రీచ్ అవుతుంది ప్రభుత్వం. ప్రభుత్వం ప్రారంభించింది ఒకటేమో, 1,080 మె.వా., మరొకటేమో విద్యుత్ ప్లాంట్‌లో కేవలం ఒక 800 విద్యుత్ ప్లాంట్ మాత్రమే ప్రారంభించ బడింది. ఈ టార్గెట్ రీచ్ అయ్యేందుకు ప్రభుత్వ రోడ్ మ్యాప్ ఏమిటో తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. ఇప్పుడైతే బయట అందుబాటులో ఉంది కాబట్టి కొనుగోలు చేసుకోగలుగుతున్నాం. రేపు బయట అందుబాటులో లేకపోతే మనం ఇబ్బందిపడే పరిస్థితి వస్తుంది. కాబట్టి మన కాళ్లమీద మనం నిలబడేందుకు ప్రయత్నం చేయాలనా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలో జెన్‌కో ద్వారా జరుగుతున్న ఉత్పత్తి ఎంత? హైడ్రో ద్వారా ఉత్పత్తి చేసేందుకు మనకు అంత స్కోప్ లేదు. ఎంతైనా థర్మల్ ద్వారానే ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. సోలార్ మీద ఎంతవరకు చేయగలుగుతాము. ఈ విషయా లన్నింటినీ ఆలోచించాలని కోరుతున్నాను. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఎంత వేగంగా పోతున్నారో విద్యుత్ ఉత్పత్తి విషయంలో అంత వేగం లేదని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, ఏ థర్మల్ విద్యుత్ ప్లాంట్ నుండి కూడా ఒక్క మెగావాట్ విద్యుత్ కూడా రాలేదు. నా అనుభవం ప్రకారం అవి ప్రొడక్షన్‌లోకి రావాలంటే కనీసం ఇంకా మూడు సంవత్సరాలు పడుతుంది. ఇంకా తొందరగా చేస్తే కనీసం 30 మాసాలు పడుతుంది. లిఫ్టులకి కావాల్సిన 24,000 మె.వా. విద్యుత్‌ని ఎలా రీచ్ కాగలుగుతున్నారనే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేదు. ఏ ఏ ప్రాంతాల్లో ఎంతెంత మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేస్తుందని ఆశిస్తున్నాను.

మంచి పనికి మంచి చేశారని చెప్పుకునే అలవాటు మాకు ఉంది. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాబట్టి ప్రభుత్వం క్లారిఫికేషన్స్ క్లియర్‌గా ఇస్తుందని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు.

నేను కూడా కాదనడం లేదు. నేను ఒకే ఒక ప్రశ్న అడుగుతున్నాను. దాదాపు 24,000 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అవుతుంది రాబోయే రోజుల్లో అని వీరొకర రోడ్ మ్యాప్ ఇచ్చారు. భద్రాద్రి 1030 మె.వా., యాదాద్రి 4000 మె.వా., రామగుండం 800 మె.వా., మంచిర్యాల 800 మె.వా., ఎప్‌టిపిసి 2 యూనిట్లలో 1600 మె.వా. మొత్తం కలిపితే 8,480 మె.వా. అవుతుంది. వీరు 24,000 మె.వా.కు రోడ్ మ్యాప్ ఇచ్చారు. కానీ ఇప్పుడు మీరు ప్రారంభించింది మొత్తం 8,480 మె.వా.కి. ఇంకా 16,000 మె.వా.ను అదనంగా ఎలా తీసుకురాబోతున్నారో దయచేసి మంత్రిగారి దగ్గర వివరాలుంటే ఇవ్వాలని కోరుతున్నాను.

తేది: 07.11.2017

# వైద్యఆరోగ్య సేవలు మరియు కెసీఆర్ కిట్‌పై చర్చ

అధ్యక్షా, నేను ఉపన్యాసం చేయకుండా మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నాను. కెసీఆర్ కిట్ విషయంలో ఎవ్వరికీ అనుమానం లేదు. గ్రామీణ ప్రాంతంలో ఉండేవాళ్లకి మేము గతంలో చాలా బెనిఫిట్స్ ఇచ్చాం. గతంలో కాంగ్రెస్ పార్టీ రాజీవ్ ఆరోగ్యశ్రీ , 108 సర్వీస్, 104 సర్వీసులాంటి స్కీములను ప్రవేశపెడుతూ, దేశంలోనే ఒక నూతన విధానాన్ని ఏర్పాటుచేయడం వల్ల లక్షలాది మంది బెనిఫిట్ పొందారు. గ్రామీణ ప్రాంతాల వాళ్లు, టౌన్లలో ఉన్నవాళ్లంతా బెనిఫిట్లు పొందారు. మీరు చెబుతున్న కెసీఆర్ కిట్‌కి సంబంధించి పబ్లిసిటీ ఎక్కువ ఉంది. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ గ్రామాలకు సుమారుగా 50కి.మీ. దూరంలో ఉంటాయి. దానివల్ల గ్రామీణ మహిళలు చాల ఇబ్బందులు పడుతున్నారు. ఉదా॥ తండా నుంచి ఒక మహిళ మాచారెడ్డి మండలం, అన్నారం గ్రామంలోని పిహెచ్‌సికి పోతే అది తాళంవేసి ఉంది. డాక్టర్లు లేరు. అక్కడ లేబర్ రూము లేదు. ఎలాంటి సదుపాయాలు లేవు. అక్కడవాళ్లు ఏమన్నారంటే, కామారెడ్డికి తీసుకొని పొండమ్మా అని చెప్పారు. కామారెడ్డి ఏరియా హాస్పిటల్‌కి పోకముందే ఆమె చనిపోయింది, పిల్ల చనిపోయింది. అన్ని పత్రికల్లో ఈ విషయం వచ్చింది. అన్నారం టూ కామారెడ్డి 35 కి.మీ. ఉంది. అలాంటివి ఎన్నో కేసులు జరుగుతున్నాయి. ఏదేనా ఒక స్కీమును ప్రారంభించినపుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోండి.

మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో ఏమి చెప్పారంటే – వంద పడకలున్న డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ చేస్తామన్నారు. ఇప్పటివరకు ఒక్కదాన్ని కూడా సూపర్

స్పెషాలిటీ హాస్పిటల్ చేయలేదు. నిజామాబాదే కాదు, ఎక్కడా కాలేదు. హైదరాబాదును వదిలేస్తే గతంలో 9 జిల్లాలుండేవి. ఇప్పుడు 31 జిల్లాలు అయ్యాయి. ఈ 31 జిల్లాల్లో ఎప్పటిలోగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తారు. అందులో మెటర్నిటీ బ్లాకును సెపరేటుగా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను.

ఇక పేట్లబురుజు హాస్పిటల్ విషయానికి వస్తే – మీకు తెలుసు, నేను ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్నపుడు హైకోర్టు వాళ్లు ఆ బిల్డింగు కావాలని అడిగారు. నిజాంకాలంనాటి ఆ బిల్డింగును మాకు ఇవ్వండని హైకోర్టు వాళ్లు ఆ బిల్డింగ్ కావాలని అడగారు. నిజాం కాలంనాటి ఆ బిల్డింగును మాకు ఇవ్వండని హైకోర్దు వాళ్లు అడిగితే దానికి బదులు ప్రక్కనవున్న పోలీసు ల్యాండు వారికి ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నెంబర్‌వన్ హాస్పిటల్‌గా దాన్ని కట్టించాం. గత సమావేశాల్లో కూడా అటెండెన్స్ సంబంధించిన సదుపాయాల గురించి అడగటం జరిగింది. ఆ మెటర్నిటీ హాస్పిటల్‌కి ఎవరు వచ్చినా ఆ పేషెంటుతోపాటు అమ్మనో, అత్తనో, లేక ఒక మగ మనిషొచ్చి ఆమ కాన్పు అయ్యేంత వరకు ఉండవలసి ఉంటుంది. ప్రతి పేషెంటుకి ఇద్దరు లేక ముగ్గురు అటెండెంట్స్ వస్తారు. అక్కడ పేషెంట్స్‌కి సదుపాయాలు బాగా ఉన్నాయి. కానీ అటెండెంట్స్‌కి ఎటువంటి సదుపాయాలు లేవు. ప్రక్కన అలాట్ చేసిన ల్యాండ్‌లో ఒక భవనం నిర్మించి అందులో అటెండెంట్స్‌కి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది. కనీసం బెడ్లు ఇవ్వండి. ఒక్కొక్క బెడ్‌కి రూ.5 లేదా రూ.10 ఛార్జ్ చేయండి. నిత్యకృత్యాలు తీర్చుకోవడానికి లెట్రిన్స్, బాత్‌రూమ్‌లు వంటివి ఏర్పాటుచేయండి. అక్కడ డెలివరీలు పెరిగాయి. బెడ్‌లు లేక డెలివరీ అయిన మహిళలను నేలమీద పడుకోబెడుతున్నారు. చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మీరు కొంచెం ఫాస్టుగా చేయండి. దీనిని మీరు రు.98 కోట్ల బడ్జెట్ పెట్టారు. ఇంత పబ్లిసిటీ చేసి కేవలం రు.98 కోట్లు పెట్టారు. మీరొకసారి కేరళ విజిట్ చేయండి. పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి వాళ్లు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలుస్తుంది. అందాల కేరళ – ఆరోగ్యం భళా! అని పేపర్లలో వచ్చింది. బడ్జెట్‌వైజ్‌గా ఇచ్చారు. హెల్త్ సిస్టమ్ ఎంత బాగుందో తెలుసుకోండి. ప్రత్యేకించి డెలివరీస్‌కి సంబంధించి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ రాష్ట్రంలో ఎంతబాగా జరగుతుందో తెలుసుకోవడానికి ఒకసారి విజిట్ చేసి రండి.

ఉస్మానియా హాస్పిటల్‌ను పరిశీలించండి. అక్కడ శానిటేషన్ ఎలా వుందో చూడండి. దుబ్బాక శాసనసభ్యుని మిస్సెస్ గాంధీ హాస్పిటల్‌కి వెళితే, ట్రాలీ లేకపోతే ఆమే సొంతంగా ట్రాలీ తీసుకెళ్ళిన విషయం మనకి తెలుసు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారు పర్సనల్‌గా గాంధీ హాస్పిటల్‌కి వెళ్ళి

అక్కడ అరేంజ్‌మెంట్స్ / ఫెసిలిటీస్ సరిగా లేవని చెప్పడం జరిగింది. మీరు ఈ హెల్త్ సెక్టార్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లి చూసివచ్చారు. ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇదే హౌజ్‌లో నేను కూడా పర్సనల్‌గా చెప్పాను. పేట్లబురుజు హాస్పిటల్‌లో జరుగుతున్న అవకతవకల గురించి, పేషెంట్లకి జరుగుతున్న అన్యాయం గురించి, అటెండెంట్స్ బాధలు చెప్పాను. ఇది ముఖ్యమైన విషయం కాబట్టి సీరియస్‌గా తీసుకుని అవరసమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కెసీఆర్ కిట్లని చెప్పకుండా ముఖ్యంగా గ్రామీణ మహిళలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోండి. మా ఏరియాలో కామారెడ్డి, నిజామాబాద్ హాస్పిటల్‌కి వస్తారు. ఎల్లారెడ్డిలో పెద్ద హాస్పిటల్ ఉంది. కానీ అక్కడ ఎవరూ లేరు. 30శాతం సిబ్బంది మాత్రమే ఉన్నారు. 70 శాతం ఖాళీ. డెలివరీలు చేయడానకి ఒక్క మహిళా డాక్టరు కూడా లేరు. మత్తుమందు ఇచ్చే డాక్టరు లేరు. ఈ కిట్ గురించే చెప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు డెవలప్ చేయడానికి ప్రయత్నించండి. ఈ కార్యక్రమం బాగానే ఉంది. మేము విమర్శించడం లేదు. ఈ కార్యక్రమంలో ఎన్ని ఇబ్బందులున్నాయో మా సభ్యురాలు శ్రీమతి ఆకుల లలితగారు చెప్పారు. డా॥ భూపతిరెడ్డి గారు కూడా మంచి సలహాలు ఇచ్చారు. ఆ పార్టీ, ఈ పార్టీ అనకుండా మంచి సలహాలు ఇస్తే వాటిని స్వీకరించండి. ఈ కార్యక్రమాన్ని మంచిగా ముందుకు తీసుకెళ్లండి. సిజేరియన్ సెక్షన్లలో ఇండియాలోనే కాదు, ప్రపంచంలోనే మనం నెం.2గా ఉన్నాం. అలాకాకుండా నార్మల్ డెలివరీలు జరగడానికి కొన్ని చర్యలు తీసుకోండి.

మీరు రిక్రూట్ చేసి పోస్టింగ్ ఇచ్చిన డాక్టర్లు గ్రామాలలో ఉండడం లేదు. 30 శాతం వెనక్కి వస్తున్నారు. వాళ్లు ఎందుకు గ్రామాల్లో ఉండకుండా వెనక్కి వస్తున్నారో పరిశీలించండి. ఒక మంచి ప్యాకేజి ఇచ్చి, ఇన్‌సెంటివ్స్ ఇచ్చి ప్రోత్సహించండి. మీరు మూడు సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తే ప్రమోషన్లలో ప్రాధాన్యత ఇస్తామని కానీ, అడిషన్‌గా జీతాలు ఇస్తామనిగానీ చెప్పండి. గవర్నమెంటు మెడికల్ కాలేజీల్లో కోట్లు ఖర్చుపెట్టి మెడిసిన్ చదువుతున్నారు.

పదివేల రూపాయలకు మేము గ్రామీణ ప్రాంతాలకు పోతామా అనే ఆలోచనలో ఉన్నారు. ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోండి. ప్రైవేటు కాలేజీల నుండి డిగ్రీలు తీసుకొని వచ్చిన వాళ్లు గ్రామప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా లేరు. ఇష్యూస్ ఉన్నాయి. ఒక్కరోజులోనే అంతా అవుతుందని నేను అనుకోవడం లేదు. మీరు కూడా డాక్టర్ కాబట్టి దీన్ని సీరియస్‌గా తీసుకొని గ్రామీణ మహిళల ప్రాణాలు కాపాడండి, పసిపిల్లల ప్రాణాలు కాపాడండి.

తేది: 09.11.2017

# మండలి ఛైర్మన్‌కు అభినందనలు

అధ్యక్షా, గౌరవ ఛైర్మన్ గారికి అమెరికన్ యూనివర్శిటీ వారు డాక్టరేట్ ఇచ్చినందుకు, సభ్యుల తరఫునుండి మేము కూడా వారికి అభినందనలు తెలుపుతున్నాము. ఇదేవిధంగా తమరు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత పదవులను అలంకరించాలని కోరుతున్నాను.

తేది: 09.11.2017

# ముస్లింలకు విద్య, ఉద్యోగ అవకాశాలు

ఛైర్మన్‌గారు మీకు చాలా చాలా ధన్యవాదాలు. ఏమంటే మీరు Socially, Educationally, Economically backward Muslimsల కోసం మాట్లాడే అవకాశం ఇచ్చారు. నేను మీకు ధన్యవాదాలు తెలుపుతూ, కానీ, ధన్యవాదాలతో పాటు ఈ ఫిర్యాదు కూడ ఉంది. ఏమంటే, ఇక్కడ ముఖ్యమంత్రి గారి సబ్జెక్ట్ ఉంది. బహుశ, సీఎం గారు ఆ హౌజ్‌లో బిజీగా ఉండవచ్చు. అయితే, ఇక్కడ డిప్యూటీ సీఎం గారు ఎవరైతే ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారో, ఆయన కూడ లేరు. మీద్వారా నేను ఈ విషయాన్ని అపీల్ చేస్తున్నాను. ఏమంటే, కనీసం డిప్యూటీ సీఎం గారినైనా పిలవండి లేదా లేకపోతే లంచ్ తర్వాత కూడ సబ్జెక్ట్ తీసుకోండి. ఎందుకంటే, main opposition మాట్లాడేటప్పుడు, ఒకవేళ వారు ఉంటే మా యొక్క suggestions ను వారు అక్కడి వరకు చేర్చవచ్చు. మరియు సెక్రటరీ స్థాయిలో కూడ ఎవరూ కనిపించడం లేదు. నేను మీతో ఈ విషయాన్ని అప్పీల్ చేస్తున్నాను. ఏమంటే, మీరు వారికి instructions ఇచ్చి, కనీసం డిప్యూటీ సీఎం గారిని, ఒకవేళ పిలిపిస్తే, మేము చాలామంచి suggestions ఇస్తాం. ఈ ప్రభుత్వానికి, ఎందుకంటే దీనివల్ల మన ప్రభుత్వానికి మరియు మన రాష్ట్రానికి చెందిన మైనారిటీ సోదరులకు ప్రయోజనం చేకూర్చాలి. ఛైర్మన్ సాహబ్! ఇంద్రకరణ్‌రెడ్డిగారు ఈ రిపోర్టును చదివారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక 1.0%, 12.40% ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, అందరూ కలిసి 14%, ఈ రాష్ట్రంలో 14% మైనారిటీలు ఉన్నారు. ఇది చాలా important subject ఉంది. నేను ఛైర్మన్‌గారితో కోరుకునేది ఏమిటంటే, బెల్ తొందరగా మోగించకూడదు. కనీసం నాకు 90 ని॥ల సమయం

ఇవ్వబడాలి. ఎందుకంటే నేను వారి రిపోర్టుపై చర్చించే అవకాశం దొరకాలి. ఛైర్మన్ గారు! నేను ప్రారంభించే ముందు ఇది చెప్పాలనుకుంటున్నాను. ఏమంటే, ఎల్లప్పుడూ ప్రతీ మనిషికి ఒక తేదీ ఉంటుంది. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత నిజాం స్టేట్ ఏదైతే ఉండేనో అది పోయింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముస్లింలకు చాలా వరకు అన్యాయాలు జరిగాయి. ఈ విషయం వాస్తవం. దీనిని మేము 1993లో స్పందించాం. మరియు మాకు ఈ విషయంపై కూడ గర్వం ఉంది. ఏమంటే నేను మూడుసార్లు ముఖ్యమంత్రి వద్ద మైనారిటీ సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాను.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు ఎప్పుడైతే మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారో, ఆ సమయంలో వక్ఫ్ మంత్రిగా పిలవబడుతుండేది. మళ్లీ దాని తర్వాత విజయభాస్కరరెడ్డి హయాంలో 1993-94లో మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగా ఏర్పాటు చేయబడింది. తిరిగి రాజశేఖరరెడ్డిగారి హయాంలో, నాకు కూడ మూడుసార్లు ముఖ్యమంత్రులతో కలిసి పనిచేసే అవకాశం లభించింది. కమ్యూనిటీ సర్వీస్ చేయడానికి నాకు అవకాశం దొరికింది, అందుకే నేను దీనిని గౌరవంగా భావిస్తాను. మరియు honor గా భావిస్తాను. ఛైర్మన్‌గారు! చరిత్ర ఇది ఉంది. ఏమంటే, 1993కి ముందు, దీనిని మైనారిటీ వక్ఫ్‌గా పిలువబడుతుండే. వక్ఫ్ మంత్రి అంటే, షేర్వాని తొడగడం, దర్గాహ్ షరీఫ్‌కు వెళ్లడం లేదా తిరిగి ఏదో ముషాయిరా తదితరాల వంటి కార్యక్రమాల మినహా, మా వద్ద ఏ డిపార్ట్‌మెంట్ కూడ లేకుండే, బడ్జెట్ కూడ లేకుండే. ఏమీ లేకుండే. ఏమీ లేదు. ఖాళీ బడ్జెట్ లేకపోతే. వక్ఫ్ మంత్రిగా పిలువబడుతుండే. ఈ విషయాన్ని నేను సీఎం విజయభాస్కరరెడ్డి గారి ముందు ఉంచాను. ఏమంటే, ప్రతీ మంత్రి యొక్క ఒక పోర్ట్‌ఫోలియో ఉంటుంది. కాని, వక్ఫ్ మంత్రికి ఎలాంటి పోర్ట్‌ఫోలియో లేదు. అందుచేతనే లేదు, ఏమంటే, ఏదైతే వక్ఫ్ రెవెన్యూలో ఉండే. ఇది మీకు బాగా తెలుసు. ఈ విధంగానే మైనారిటీ కమిషన్ ఆ జిఐడీలో ఉంది. అది మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండోమెంట్‌లో ఉంది. ఉర్దూ అకాడమీ ఎడ్యుకేషన్‌లో ఉందా లేదా ఎక్కడుంది?

మళ్లీ నేను ఎవరిరైనా సెక్రటరీని పిలిస్తే, ఏ సెక్రటరీ కూడ రావడం లేదు. వక్ఫ్ మంత్రిగా ఇది నాది. అయితే నేను, వారితో చెప్పాను, ఏమంటే నేను ఈ మెసేజ్ ఇస్తున్నాను. ఏమంటే, నువ్వు పిలిచినప్పుడు అందరూ పోవాలి. అయితే వారు ఒకసారివస్తారు. మళ్లీ తర్వాత రారు. మళ్లీ ఏం చేస్తాం? వెళ్తే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్,

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. ఇదే విధంగా మైనారిటీ వెల్ఫేర్ కూడా ఏర్పాటు చేశారు. నేను 1993లో proposal ఇచ్చాము. వారు ఉదార హృదయంతో, అప్పుడు జయభారత్ రెడ్డి గారు చీఫ్ సెక్రటరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నారు. వారు చెప్పారేమంటే, జయభారత్ రెడ్డి look it, తర్వాత ఆయన కూర్చొని 1993లో హిందుస్థాన్‌లో మొట్టమొదటిసారిగా మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ create అయింది. 1993లో ఈ డిపార్ట్‌మెంట్ దేశంలోనూ, కేంద్రంలోనూ, ఏ రాష్ట్రంలోనూ లేదు. ఇదే తొలి రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్‌లో విజయ భాస్కర్‌రెడ్డిగారి హయాంలో మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మరియు మూడుకోట్ల బడ్జెట్‌తో మా శాఖ ప్రారంభమైంది. మా తొలి బడ్జెట్ ఆ మూడుకోట్లతో ప్రారంభమైంది. మూడు కోట్ల నుంచి మేము 12 కోట్ల వరకు చేరుకున్నాము. ఈ విధంగా మెల్లమెల్లగా ఈ శాఖ ఏర్పాటైంది. నేను ఇది చూపించాలనుకుంటున్నాను. ఏమంటే, నాకు ఈ విషయమై కూడా గౌరవం ఉంది. దేశానికి మరియు రాష్ట్రానికి కూడ గౌరవం ఉంది, ఏమంటే, మేమే మొదటిసారిగా మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేశాం. భారతదేశం యొక్క తొలి మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి నేనే, మహ్మద్ అలీ షబ్బీర్ పేరుతో నన్ను గుర్తిస్తారు. మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు కాగానే మేము ముఖ్యమంత్రిగారికి ఒక ప్రపోజల్‌ను పంపించాం. ముస్లింలు, Socially, Educationally & Financially వెనుకబడి ఉన్నారు. వారిని కూడ ఎందుకు బీసీలో కలపకూడదు. ఈ proposals మేమే ఉంచాం. కానీ, మాకు ఇరువురి తరపున, మన ముస్లింల యొక్క ఒక పెద్ద ఆర్గనైజేషన్లకు బహుశ సరైన జ్ఞాన లేకపోవడం మూలంగా, వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఎందుకంటే, ముస్లింలో సమానత్వం ఉంది. ఇస్లాంలో సమానత్వం ఉంది. మీరు రిజర్వేషన్ గురించి ఎందుకు మాట్లాడుతారు? ఇది అవసరం లేదు మాకు. రెండోవైపు విజయభాస్కర రెడ్డిగారి ముందుకు ఈ జీ.ఓ. ఎం.ఎస్. నెం.30, 25-08-1994లో పంపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఈ జీఓ ఇచ్చింది. మరియు ఇచ్చి చెప్పిందేమిటంటే, ముస్లింలకు కూడ backward class లో కలపాలి. అందులో కేవలం ముస్లింలే కాదు, వారితో పాటు కాపు, బలిజ, ఒంతరీ, తెలగ అయితే ఈ విధంగా, ఇంకా 14 కమ్యూనిటీలను backward class లో కలపడానికి జీ.ఓ.ఎం.ఎస్. నెం. 30ను 1994లో తయారు చేశాం. కొంత మంది దీనిని ఛాలేంజి చేస్తున్నారు. ఏమంటే మేము చేశాము, మేము చేశాము. అప్పుడు వారు అసెంబ్లీలో లేరు, మరియు జీ.ఓ.ఎం.ఎస్. నెం. 30 అప్పుడు తీసుకురాబడలేదు. 1993-94లో కూడ వారు లేకుండే. దాని తర్వాత ఒక జీ.ఓ. వస్తే,

వారు సీఎం. విజయభాస్కరరెడ్డి గారితో చెప్పారేమంటే, దీనిని ఎలా మరియు ఎంత శాతం ఇవ్వాల్సిఉంటుంది? వారి యొక్క backward class ఏముంది? దీని కోసం కమిషన్ కావాల్సి ఉంది. పుట్టుస్వామి కమిషన్‌ను 30–08–1994లో బీసీ కమిషన్ ఏర్పాటుచేయబడింది. వారు బీసీ కమిషన్ యొక్క ఛార్జ్ తీసుకున్న తర్వాత మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఓడిపోయింది. మరియు 1994 యొక్క చివరలో, డిసెంబర్ 12వ తేదీ నుంచి ఎన్.టి. రామారావుగారు నూతన ప్రభుత్వం యొక్క ముఖ్యమంత్రి అయ్యారు మరియు ఆ ప్రభుత్వం వచ్చేసింది. దీని తర్వాత తొమ్మిదేళ్లు ఎనిమిది నెలల వరకు ఎన్.టి. రామారావుగారు ఉన్నారు.

దాని తర్వాత చంద్రబాబు నాయుడుగారు ఉన్నారు. కాని పూర్తిగా ఈ తొమ్మిదేళ్లలో పుట్టుస్వామి కమిషన్‌కు కేవలం ఒక తేది దొరికింది మరియు ఆరుసార్లు అతనికి extension దొరికింది. మూడేళ్లు, రెండేళ్లు, రెండేళ్లు, ఒక సంవత్సరం, ఒక సంవత్సరం ఈ విధంగా తొమ్మిదేళ్లు extension దొరికింది. కాని వారు చేయలేదు. ఎప్పుడైతే 2003లో కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో తయారుచేస్తుండగా, అందులో కాంగ్రెస్ చెప్పిందేమిటంటే, అక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, మేము 5% Socially, Educationally & Economally backward ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తాం. సామాజికంగా వెనుకబడిన తరగతులకు ఈ రిజర్వేషన్ ఇస్తామని మేము హామీ ఇచ్చాము. ప్రజలు మాకు ఆహ్వానించారు. కాంగ్రెస్ 2004లో భారీ మెజారిటీతో విజయం సాధించింది. విజయం సాధించిన తర్వాత మేము డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో కేవలం 56 రోజుల్లోనే మేము 5% ముస్లిం రిజర్వేషన్లు జీ.ఓ.ఎం.ఎస్. నెం. 33 జూన్ నెలలో, 2004లో జీ.ఓ. ఇచ్చాం మరియు అమలు చేయడం ప్రారంభించాం. దీంతో మెడికల్, ఇంజనీరింగ్ మరియు అన్ని కళాశాలల్లో 2004లో ఈ రిజర్వేషన్ ప్రారంభమైంది. కానీ ఈ జీ.ఓ. ఛాలెంజ్ చేయబడింది. ఛాలెంజ్‌కు అప్పుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డి బెంచ్ కూర్చుంది. దీంతోపాటు ఐదుగురు జడ్జిలు మరియు వారితో పాటు 4గురు అంటే, ఐదుగురు జడ్జీల constitutional bench హైకోర్టులో constitute అయ్యింది మరియు మా యొక్క మాట విన్న తర్వాత వారు చెప్పారేమంటే, మీరు 5% రిజర్వేషన్లు ఏ లెక్కన ఇచ్చారు?

వారు చెప్పారేమంటే, నేను ఈ జీ.ఓ.ను రద్దు చేసేస్తున్నాను. దీనికి మూడు పెద్ద పాయింట్లను వారు లేవనెత్తారు. మొదటి పాయింట్ ఇది ఉండే, ఏమంటే మీ యొక్క

Socially, Educationally & Economally backward కాకుండా, మతం పేరుతో ముస్లింలందరికీ 5% చూపించారు. ఏదైతే అది anti-constitution ఉంది. మీరు identify చేయలేదు, ఏమంటే ఏ backward communities ఉన్నాయి మరియు ఇంకా ఎవరు socially backward లు ఉన్నాయి. వాటిని మీరు చెప్పలేదు, ఇది ఒకటి, మరియు రెండోది, మీరు సుప్రీంకోర్టు యొక్క ఆర్డర్ ఇంద్ర సాహ్వనీలో చాలా పెద్దదైన జడ్జిమెంట్ ఉంది. మరియు ఎవరైతే ఆంధ్రప్రదేశ్‌తో సంబంధం కలిగి ఉన్నవారు కూడ నా constituency కి చెందినవారే. ఏవిధంగానైతే జయరెడ్డి గారి అధ్యక్షతన సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. ఏమంటే, దేశంలో 50% కంటే ఎక్కువ రిజర్వేషన్ పెంచకూడదు. మరియు వారు ఈ strike పెట్టేశారు. యావద్భారత దేశంలో వారు చెప్పారేమంటే ఇది జస్టిస్ ఇంద్ర సాహ్వనీ యొక్క జడ్జిమెంట్ ఉంది. ఇది 50% కంటే ఎక్కువగా పెరగకూడదు. మరియు ఇప్పుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో 46% ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ను కలుపుకుని మీరు 5 ఇవ్వడంతో 51% అయిపోయింది. 1% మీరు అదనంలోకి వెళ్లిపోయారు. ఏదైతే సుప్రీంకోర్టు యొక్క sealing కు వ్యతిరేకంగా పోతుంది. అతని రూలింగ్‌కు వ్యతిరేకంగా ఉంది. మూడవ పాయింట్ ఇది ఉంది. ఏమంటే, మీరు ఏదైనా కమిషన్ యొక్క రికమండేషన్ లేకుండా మైనారిటీ కమిషన్ మరియు ఉస్మానియా యూనివర్శిటీ యొక్క స్టడీ కమిషన్ రిపోర్టు ఆధారంగా మీరు రిజర్వేషన్ ఇచ్చారు. అది కూడ తప్పుగా ఉంది. దానిని rectify చేసిన తర్వాత రండి. అప్పటి వరకు ఏదైతే అడ్మిషన్లు అయిపోయాయో, ఈ సంవత్సరం వాటిని ఇచ్చేయండి. ఎందుకంటే తర్వాత ఇవ్వలేకపోతారు. మీరు నూతన తరహాలో రండి. దీనిని జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారు very clarity తో పాటు ఇచ్చారు. దీని యొక్క సమాధానం మేము ఇది ఇచ్చాం ఏమంటే, బీసీ కమిషన్‌ను మేము ఏర్పాటు చేశాం. జస్టిస్ పుట్టస్వామి గారు తొమ్మిదేళ్లు ఉన్నారు.

తిరిగి కొత్త కమిషన్‌ను ఏర్పాటుచేస్తాం. అయితే, మేము తిరిగి ఐదేళ్ల కోసమే ఎలక్ట్ అయి వచ్చాం. ఈ ప్రభుత్వం యొక్క హామీ కేవలం ఐదేళ్ల కోసమే. వారు మీకు ఈ జడ్జిమెంట్ ఇచ్చారు. మీ ద్వారా identify చేసిన తర్వాత రండి. ఐదుకు బదులు నాలుగు చేయండి. ఎందుకంటే మీరు సుప్రీంకోర్టులో ఫీ కొనకండి. మరియు బీసీ కమిషన్ యొక్క రిపోర్టుతో పాటు రండి. మరియు ముస్లిం ఎవరూ కూడ avoid కాకూడదు. సామాజికంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల పేరుతో ముగ్గురిని rectify చేసి 51ని 50 అంటే

ఐదును నాలుగు చేసిన తర్వాత, మేము రిజర్వేషన్ ప్రారంభించాం. మళ్లీ ఛాలెంజ్ అయింది. మళ్లీ ఏడుగురు జడ్జీలు కూర్చున్నారు, మరియు అనిల్ ధావే యొక్క జడ్జిమెంట్ అయింది. అందులో నలుగురు జడ్జీలు మాకు వ్యతిరేకంగా ఇచ్చారు. మరియు ముగ్గురు జడ్జీలు మాకు favour లో ఇచ్చారు. మళ్ళీ అక్కడినుంచి సుప్రీంకోర్టుకు వెళ్లాం. 2010లో సుప్రీంకోర్టులో జస్టిస్ బాలకృష్ణ యొక్క జడ్జిమెంట్‌లో ఆయన చెప్పారేమంటే, ఎవరైతే, backwardly or socially ముస్లింలు ఉన్నారో, వారికి ఇవ్వవచ్చు. మరియు వారికి ఇవ్వాలి. దాని తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఇది continuation లో కొనసాగుతుంది, ఇది ఉండే రిపోర్టు. దాని తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో చెప్పిందేమంటే, "మేము కూడా అధికారంలోకి వస్తాం" తెలంగాణ ఏర్పాటయ్యాక ఇందులో ముస్లిం కార్పొరేషన్ పెరిగిపోయింది. అప్పుడు ఏమంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 9.2% ఉంది. కాని తెలంగాణలో మైనారిటీలు ఉన్నారు. అందులో ముస్లింలు 12.4% ఉన్నారు. కాబట్టి 12 శాతం రిజర్వేషన్ ఇస్తాం. ఇది మీ యొక్క మేనిఫెస్టోలో కూడ ఉంది. మరియు ముఖ్యమంత్రి కాక ముందు ఆయన మీటింగ్‌లో వాగ్దానం కూడ చేశారు. మరియు దీని తర్వాత రెండున్నరేళ్ల వరకు గమ్మున ఉన్నారు. దీని తర్వాత ఆయన సుధీర్ కమిషన్‌ను నియమించారు. ఎప్పుడైతే మేము oppose చేశామో, అప్పుడు ఇదే హౌజ్‌లో, మేము సీఎం గారితో ఇది అడిగాం, ఏమంటే, సుధీర్ కమిటీ ఒక కమిటీ కాని కమిషన్ కాదు. Act of Commission ద్వారా మీరు ఒకవేళ కమిషన్‌ను ఏర్పాటుచేస్తే, ఇవి Jurisdictional Powers అవుతాయి. మరియు ఒకవేళ ఎంక్వైరీ యాక్ట్ ద్వారా కమిటీని నియమిస్తే, అది కమిటీ అవుతుంది మరియు తిరిగి ఈ కమిటీకి ఎలాంటి హక్కులు ఉండవచ్చు. కాదు! కాదు! స్టడీ కమిటీయే రిపోర్ట్ ఇచ్చింది సాహబ్! నేను...

ఛైర్మన్ గారితో నా మనవి ఏమనగా, నేను ఎలాగైతే చెప్పారో అలాగే ఆయన రిపోర్టు ఇచ్చారు. ఏమంటే, 9% వరకు ఇవ్వవచ్చు. ఇది సుధీర్ కమిటీ యొక్క రిపోర్టు ఉంది. దీని తర్వాత అతను చేసిన అధ్యయనం మీద సీఎం గారు Rights ను సమానం చేశారు. ఏదైతే ముందే చేయాల్సి ఉండే. రాములుగారు స్టేట్ బీసీ కమిషన్‌లో ఛైర్మన్ మరియు కమిటీని కూడ నియమించారు. సెంట్రల్ బీసీ కమిషన్ ఈ రిపోర్టును ఇచ్చింది. ఏమంటే, సంపూర్ణ స్టడీ చేసిన తర్వాత సుధీర్ కమిషన్ మరియు ఇతరుల representations అనంతరం decision ఇవ్వబడింది. ఇవన్నీ చదివే బదులు, నేను ఈ చివరి ఒక్క

పేజి చదివి వినిపిస్తాను. ఇవన్నీ చదివే బదులు. జస్టిస్ ఛైర్మన్ రాములుగారు, కృష్ణమోహన్ గారు, అంజిని మేడమ్ గారు, మీరందరికి వినిపిస్తున్నాను. ఎందుకంటే సమయం తక్కువగా ఉన్నందున, "This commission therefore strongly recommends to provide additional 6% of reservation for the BC-E Group Committee not to Exceed" చెబుతున్నారు. అంటే ఇప్పుడు 4% ఏదైతే నడుస్తుందో, existing ఇందులో ఇంకా అదనంగా 6% ఇచ్చి, "Not to exceed 10% Reservation" ఇది తెలంగాణ స్టేట్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ కమిషన్ యొక్క పుస్తకం. ఏదైతే, హౌజ్‌లో మాకివ్వబడింది. Full Bench Commission దీనిని రికమండ్ చేస్తున్నది. unanimously ఏమంటే, మీరు 10% నుంచి పెరగకండి. ఎందుకంటే ఇక్కడ జనాభా 12.4% ఉంది. అయితే మేము 10% ఇస్తాం. కాని అకస్మాత్తుగా తెలంగాణ ప్రభుత్వం దీనిని 12% ఇచ్చేసింది. మేము వెల్‌కమ్ చేస్తాం. మరియు ఇక్కడే సీఎం గారు ఉన్నారు. సుధాకర్‌రెడ్డిగారు ఉన్నారు. ఏదైతే వెనుకనే కూర్చొని ఉన్నారు. మేము objection చేశాం, ఎందుకంటే ఇది technically possible లేదు. కానీ మీరు willpowerతో చెబుతున్నారు. ఏమంటే నేను తెస్తాను, మరియు భారతీయ జనతాపార్టీ యొక్క ఎజెండా, మా పక్కనే రాంచంద్రరావుగారు కూడ ఉన్నారు. వారు ఇది చెబుతున్నారు.

ఏమంటే, ముస్లింలకు రిజర్వేషన్లు అవసరం లేదు. మా ఎజెండా అయితే రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఉంది. అందుచేత మేము constitutional amendment చేస్తే, 9వ షెడ్యూల్ యొక్క విషయం మాట్లాడుతున్నాము. ఏమంటే 9వ షెడ్యూల్‌లో తీసుకుని వచ్చి దీనిని ఏర్పాటు చేస్తాం. అప్పుడు ఏమంటే నేను మీకు ఒక విషయాన్ని చూపిస్తాను, ఏమంటే, మన రాంచందర్‌రావు గారు లాయర్ కూడ ఉన్నారు. సుప్రీంకోర్టు, మన జడ్జిమెంట్‌లో ఇది చెప్పింది, ఏమంటే, ఏదైతే 9వ షెడ్యూల్ తమిళనాడులో నడుస్తుంది, దానిని కూడ మనం రివ్యూ చేస్దాం. మరియు చీఫ్ సెక్రటరీ యొక్క ఏడు నోట్స్ కూడా ఇవ్వబడ్డాయి. ఏమంటే, అప్పుడు కూడ constitution లో సుప్రీంకోర్టు కూర్చుంటే, 4% మన ఆంధ్ర యొక్క కూడ discuss చేయవచ్చు. తమిళనాడు యొక్క కూడ, 9వ షెడ్యూల్‌పై కూడ discuss చేయవచ్చు. ఇది సుప్రీంకోర్టు యొక్క మరియు ఇప్పుడు అది కూడ ప్రమాదంలో ఉంది. వారి మెడపై కత్తి వేలాడుతుంది. సుప్రీం కోర్టు మన జడ్జిమెంట్‌లో వచ్చింది 2010లో, ఏదైతే విషయాన్ని మేము చూపించామో, అది కూడ సురక్షితంగా లేదు. 9వ షెడ్యూల్ కావాలని ఎప్పటివరకైతే బిజేపి వాళ్లు లోక్‌సభలో పాస్ చేయరో, అప్పటి వరకు అది పాస్

కాదు. మీ యొక్క మెజారిటీ లోక్‌సభలో ఉంది. మీరు చెప్పారు ఏమంటే, మేము మాట్లాడం. మంచిది! మీరు 12% పంపించారు. అందుచేత హౌజ్‌లో మేము ఏప్రిల్ 15 నాడు ఆ సదనం మరియు 16 ఏప్రిల్ నాడు ఈ సదనంలో బిల్లు ఏదైతే పాస్ చేశారో, unanimous చేశారు. ఎగిరే మాటలవుతున్నాయి. కాని 50కి కూడ రావడం లేదు. మొదటి సంవత్సరం 25 కాలేదు. రెండో...

Without any controversy సీఎం గారి యొక్క నమ్మకం మీద "నేను ఢిల్లీ నుంచి తీసుకువస్తాను" మేము చెప్పాము మంచిది, తీసుకుని రడి. మేము పాస్ చేశాం. అవి ఆరు, ఏడు నెలలు అయిపోయాయి. ఏడు నెలల్లో అది ఎక్కడ ఆగిపోయి ఉందో, దానిని చూపించండి నన్ను? మరియు నేను ఛైర్మన్ గారితో మనవి చేస్తున్నాను వస్తున్న మంత్రి గారితో ఇది నా యొక్క ముఖ్యమైన ప్రశ్న. ఇప్పటివరకు నేను తేదిని ఉంచాను. కాని ఇప్పుడు నా ప్రశ్న ఇది ఉంది, ఏమంటే, ఇది ఎక్కడ ఆగి ఉంది? ప్రధాని వద్ద ఆగి ఉందా? లేదా లా డిపార్ట్‌మెంట్ వద్ద ఆగి ఉందా? ఎవరి వద్ద ఆగి ఉంది? మరియు ఎక్కడ ఆగి ఉంది? మరియు ఎప్పుడు దీని సమాధానం రావచ్చు? ఎందుకంటే ఏదైనా బిల్లు పోతుంది, ఇక్కడి నుంచి, అది పదిహేను రోజుల నుంచి నెల వరకు scrutiny అయిన తర్వాత, దాని సమాధానం ఇక్కడి వరకు వస్తుంది. కాని ఆరు నెలల నుంచి ఇది ఆగి ఉంది. ఇవ్వాళ దీని యొక్క సరైన, సరైన జవాబు రావాలి. కేంద్ర ప్రభుత్వ దీనిని ఎంత వరకు 9వ షెడ్యూల్‌లో accept చేస్తుంది. ఒకవేళ accept చేస్తే, ఎప్పుడు చేస్తారు? లేకుంటే, ఒక మార్గం ఉంది. ఏమంటే జీ.ఓ. ఎం.ఎస్. నెం.30 ద్వారా ఏదైతే ఇచ్చి ఉన్నారో, కోర్టు దీనిని కొట్టివేసింది. మేము అమెండ్‌మెంట్ చేశాం. ఆర్డినెన్స్‌లో తీసుకుని వచ్చాం. తిరిగి బిల్ చూపించాం. మీరైతే బిల్లునే తయారుచేశారు direct. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందే లేదు మీకు ఆపడానికి, అయితే ఇప్పుడు ఆ 12%ను అమలు ప్రారంభం చేసేయండి. మీరు దీని యొక్క ఆర్డర్ ఇచ్చేసేయండి అన్ని డిపార్ట్‌మెంట్లకు, మరియు అన్నింటిలో ఎక్కడైతే vacancies ఇప్పుడు create అయి ఉన్నాయి. All TSC Public Service Commission కు ఏవైతే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏజెన్సీస్, అన్ని ఎడ్యుకేషనల్, కాలేజీలకు మీరు ప్రకటన చేసేయండి 12%. రాష్ట్రప్రభుత్వం యొక్క అమలును ప్రారంభం చేసేయండి. కోర్టు వెళ్లే వారిని వెళ్లనివ్వండి. ఒకవేళ ఛాలెంజ్ అవుతే దాని మీద, మళ్లీ మనం చూసుకుందాం. ఏమంటే ఛాలెంజ్ అవుతుందా? లేదా కాదా? పెళ్లి కాకముందే

మేము పిల్లోడి కోసం ఆలోచిస్తున్నాం. మీరు దీని అమలును ప్రారంభింప చేయండి. 12% ఇదొక ముఖ్యమైన అంశం.

ఏమంటే, ఎంతైతే మనిషికి గాలి మరియు నీరు అవసరమో, నేడు Socially, Educationally, backward ముస్లింలు కూడా ఈ విధంగా చూస్తున్నారు. ఏమంటే, మా యొక్క 12% రిజర్వేషన్ ఎప్పుడు వస్తుంది? ఎప్పుడు మా పేదరికం తొలుగుతుంది. మేము కూడ ఎప్పుడు ఇతరులతో పాటు కలిసి సమానంగా నిలబడతాం? ఎప్పుడు ఒకే వరుసలో మేము నిలబడతాం? వారు ఈ ఆశతో ఎదురుచూస్తూ, కూర్చున్నారు. ఇది నా ఆశయం ఏమంటే, దీనిని పొలిటికల్ చేయకుండా technically అమలులోకి తీసుకుని రావాలి. నేను ఇది అడుగుతున్నాను. ఏమంటే, ప్రభుత్వంలో ఎంతవరకైతే నాకు తెలుసో, ఇందులో మీరు నేరుగా అమలు చేసే అధికారం ఉంది. మీరు ప్రారంభించండి మరియు ఇవ్వాళ్లే ఆర్డరు తీయండి. ఆర్డరు తీసి, ఇరు ప్రభుత్వాలతో రెండు బిల్లులు పాస్ కావచ్చు ఇందులో., ఇప్పుడు గవర్నర్ గారి వద్దకు వెళ్లే అవసరం లేదు. మరియు పార్లమెంట్‌లోకి వెళ్లే అవసరం లేదు. మీరు బిల్‌ను ప్రారంభించి, అమలు చేయండి. డిమాండ్ చేస్తూ, నేను ఈ రెండో విషయాన్ని ఉంచుతున్నాను. ఏమంటే, ప్రతీ విషయంలో చెబుతున్నారేమంటే, We are in the No.1 ఇప్పుడు ఒక్కసారి బడ్జెట్‌ను ఎడ్యుకేషన్‌లో చూస్తాం. ఏమంటే, మన బడ్జెట్ 2015-16లో మొదట ఒక వెయ్యి ముప్పై కోట్లు ఉండే. దానిని bifurcation తర్వాత ఒక వెయ్యి ముప్పై కోట్లు చేయడం, ఎన్నో అభినందనలకు అర్హత కలిగి ఉంది. కాని అమలు కూడా జరగాల్సి ఉంది. అమలులో ఏమి, ఎలా మీరు release only 233 crores అంటే 23.99% మీరు ఈ పర్సంటేజి ఇచ్చారు. 23%, 25% కూడ కాలేదు. తిరిగి చెప్పారేమంటే కొత్త ప్రభుత్వం ఉంది. ఆఫీసర్లు లేరు. కొంచెం ప్రాబ్లమ్ ఉంది. 2వ సంవత్సరం వచ్చేసింది. పదిహేను మరియు పదహారులో బడ్జెట్ ఒక వెయ్యి నూట ముప్పై కోట్లు, మళ్లీ వంద కోట్లు పెంచారు. చాలా మంచి విషయం. Expenditure 499 crores ఇక్కడ వచ్చి కేలం 43% అయింది. 2015-16లో కేవలం ఇక్కడ కూడ ఖతం! పెద్ద పెద్ద ఆ ఛాలెంజ్‌లు అవుతున్నాయి.

యాభై ఏళ్లు కూడా లేవు. ఇప్పుడు మూడో వార్షిక బడ్జెట్ 2016-17లో 1204 కోట్లు ఇచ్చారు మరియు ఇందులో 70 కోట్లు, 74 కోట్లు పెరిగాయి. కాని ఖర్చేమైంది? ఇక్కడ కనీసం 70% డబ్బు ఖర్చయింది. 30% కాలేదు 2016-17లో. ఇప్పుడు ఇక్కడ

2017-18లో Today's expenditure 338 crorres కేవలం 27% మాత్రమే ఖర్చయింది. కాని ఇప్పుడు మిగిలి ఉన్న మూడు నెలల్లో నవంబర్, డిసెంబర్, జనవరిల్లో మొత్తం ట్రెజరీస్‌లో sealing of power వచ్చేస్తుంది. మీరు చేయించండి సర్, మేము మీకు అభినందిస్తాం. మీరు చేయించండి సాహబ్! నేను మీకు ఎప్పుడు వద్దన్నాను? మీరు చేయించండి, పూర్తిగా చేయించండి. దయ అవుతుంది. నేను మీకు అభినందనలు తెలుపుతాను. వీలైతే గులాబీ పువ్వులు తెచ్చి దండ వేస్తాను. మీరు చెప్పారు సాహబ్! చెప్పడానికే ప్రజాస్వామ్యం ఉంది. చెప్పడానికే అసెంబ్లీ ఉంది. చెప్పడానికే కౌన్సిల్ ఉంది. మీకు చెయ్యి మీద చెయ్యి వేసి కూర్చోమని ఎవరు కూడ చెప్పలేదు. మీరు చెప్పండి! మీరు మాట్లాడాలి. ప్రజాస్వామ్యంలో హక్కు ఉంది ఇది...

అధ్యక్షా, ప్రభుత్వ చీఫ్ విప్‌గారు మాట్లాడుతూ, గతంలో గణాంకాల గురించి చెప్పమన్నారు. మమ్మల్ని గణాంకాల గురించి ప్రభుత్వ తరఫున అడుగుతారని మేము ఊహించలేదు. నేను ఊహించినట్లయితే, తప్పకుండా ఆ గణాంకాలను తీసుకువచ్చి సభలో చెప్పేవాడిని. కానీ తమరు మళ్లీ సమయం ఇచ్చినట్లయితే, గతంలో ఖర్చుచేసిన గణాంకాలను తీసుకువచ్చి, గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డిగారికి వ్యక్తిగతంగా కాపీని ఇవ్వడమే కాకుండా తమరు అనుమతినిస్తే సభలో కూడా చెప్తాను.

ఛైర్మన్‌గారు! ఈ విధంగా బడ్జెట్‌లో మాకు అన్యాయం జరిగింది. నేను ఆశిస్తున్నానేమంటే carry forward పేరు మీద కనీసం ఇది ఏదైతే తక్కువ బడ్జెట్ మిగిలి ఉందో, దానిని కొంచెం speed-up చేయించండి. నేను ఇది చెప్పడం లేదు, ఏమంటే ప్రభుత్వం చేయించదని, మరియు నాలుగు నెలలు, మూడు నెలల్లో మీరు నెం.1గా చూపించండి. ఏమేం issues ఉన్నాయి. ఉదాహరణకు మేము చెప్పాం ఏమంటే, మేము నెం.1గా ఉన్నాం. ఎందులో నెం.1గా ఉన్నాం. మస్జిద్‌ల ఇమాంలలో మేము నెం.1గా ఉన్నాం. నేను మీ ద్వారా ప్రభుత్వంలో ఈ విషయాన్ని తీసుకురావాలనుకుంటున్నాను. ఏమంటే, మా ప్రభుత్వం surplus fund యొక్క ప్రభుత్వం ఉండే. అప్పుడు వెరిఫికేషన్‌లో ఏడు వేలకోట్ల supply తో పాటు మేము ఛార్జ్ తీసుకున్నాం అక్కడ మైనస్‌లో తీసుకున్నారు వాళ్లు, కాని ఇప్పుడు మన టిఆర్ఎస్ ప్రభుత్వంలో, ఒక ఇమాంకు తొలుత ఒక వెయ్యి రూపాయలు ఉండే, ఇప్పుడే పదిహేనువందల రూపాయలు చేశారు. మరియు ఈ విధంగా వారికి వెయ్యి నుంచి రెండువేల ఐదు వందలు ప్రతీనెల ఒక మస్జిద్‌కు ఇస్తున్నారు. మరియు

మేము ఇస్తున్నాం రెండున్నర వేలు, వాళ్లు ఇస్తున్నారు ఎనిమిది వేలు. దీని తర్వాత కూడ మనం చెబుతున్నామేమంటే, మేము నెం.1. మేము నెం.1. దీంతోపాటు మీకు ఈ పేపర్ ఇస్తున్నాను. మరియు మీ ద్వారా మన ముఖ్యమంత్రి గారికి మరియు మంత్రిగారికి కూడ పంపిస్తున్నాను. అయితే అక్కడ కూడ ఐదువేల మస్జిద్‌లకు ఇస్తున్నారు మరియు ఇక్కడ కూడ ఐదువేల మస్జిద్‌లకు ఇస్తున్నారు. నేను అభినందించాలనుకుంటున్నాను. ఏమంటే ఆంధ్రాలో ఈరోజు చీఫ్ సీఓతో మాట్లాడి వస్తున్నారు. ఆయన ఇప్పుడే ఇది చెప్పడం జరిగింది. ఏమంటే, ఒక వెయ్యి మస్జిద్‌ల వారు చెప్పారు. ఏమంటే ప్రభుత్వపు మద్దతు మాకు అవసరం లేదు. ఈ ఎనిమిదివేల రూపాయలు మేము వాపస్ ఇచ్చేస్తున్నాం. మా వద్ద ఏదైతే ఉందో, మా ఆదాయం తరపు నుంచి, మా యొక్క చందాలతో, మేము నడిపించుకుంటాం. ఒక వెయ్యి మస్జిద్‌ల సహాయక కమిటీలు లేదా ముతవల్లీలు ఈ డబ్బును తిరిగి ఇచ్చేశారు మరియు చెప్పారేమంటే, ఇది మాకు అవసరం లేదు.

ఈ విధంగా వారు కూడా ముందున్నారు. కొంతమంది కూడ చెబుతున్నారు, ఏమంటే ప్రభుత్వపు మద్దతు ఎందుకు ఈ మతపరమైన విషయాల్లో, మేమే స్వయంగా చేసుకుంటాం. మాకు కూడ ప్రతిఫలం దొరకాలి. ఈ విధంగా కూడ ఆలోచించే వారు ఉన్నారు. అయితే ఈ విధంగా అక్కడ జరిగింది. ఎనిమిది వేలు ఇచ్చి అక్కడ ఎలాంటి శబ్దం లేదు మరియు ఇక్కడ కేవలం రెండు వేలే, అది కూడ ఆరు నెలలు, ఎనిమిది నెలలకు ఒకసారి ఇస్తున్నారు. మరియు ఇది చెబుతున్నారు, ఏమంటే మేము నెం.1 చెబుతూ పొండి, మేము నెం.1, నెం.1. ఈ విధంగానే హజ్ హౌజ్‌లో మస్జిద్ ఉంది. అక్కడ ఇస్హాఖ్ మన్జిల్ ఉండేది, నా హయాంలో. నేనే దీనిని handover చేశాను. కాని చంద్రబాబు నాయుడు కూడ ఒక ప్రతిష్టాత్మకమైన పని చేశారు. ఎవరైతే మంచి పని చేశారో, వారి పేరు తీసుకోవడం చాల అవసరం. ఆయన ప్రభుత్వం హజ్ హౌజ్ భవనాన్ని మరియు విశాఖపట్నంలోని ఇస్‌హాఖ్ మదని దర్గా షరీఫ్‌కు ఐదు కోట్ల రూపాయల నిధులను తీసుకు వచ్చారు. ఆ డబ్బులు ఎలా వచ్చాయి? ఇక్కడ ఆయన వచ్చాయి? ఇక్కడ ఆయన ఎటిపిసికి వెళ్లి చందాలు ద్వారా సాధించారు. ఇదేవిధంగా ఆక్కడ రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలకు ఒక ఎకరం అమ్మబడింది మరియు దీని యొక్క ఏదైతే ఆదాయం వచ్చిందో, దానిని ప్రభుత్వంలో యాభై లక్షలు మరియు కేంద్ర ప్రభుత్వంలో ఒక  కోటి రూపాయలు, అప్పుడు పోయి ఒక విశాలమైన హజ్ హౌజ్ నిర్మింబచడింది. దీని తర్వాత నా హయాంలో ఫరీదుద్దీన్ గారు అప్పుడు మంత్రిగా ఉన్నారు. అయితే అతను దానిని...

స్థలాన్ని ఇరవైరెండు కోట్లకు కాంగ్రెస్ హయాంలో కొనుగోలు చేశాం. హజ్ హౌజ్ కోసం ఇరుపక్కలా చాల పెద్దదైన స్థలం ఉంది. అది తర్వాత దొరకదు. ఎందుకంటే ఇది వంద, రెండు వందలు, మూడు వందల ఏళ్ల వరకు నడవాలి. ఇందుకోసం మేము ఉండం, కాని జనాలైతే ఉంటారు. ఇది మా యొక్క జ్ఞాపకార్థంగా అయితే ఉంటుంది. అయితే ఆయన 22 కోట్లతో కొనుగోలు చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా, నేను land aquisition చేసి, అక్కడ పక్కనే, మీరందరికీ తెలుసు ఏమంటే, అక్కడ దక్కన్ మోటార్స్ ఉండే. అయితే ఆ మోటార్స్‌కు మేము కేవలం 7 కోట్లలో accquire చేశాం. ఇప్పుడు హజ్ హౌజ్‌కు కుడిప్రక్క మరియ ఎడమప్రక్క అక్కడ ఒక ఎకరం ఖాళీగా ఉంది. రాజశేఖరరెడ్డి గారు అక్కడ పునాదులు వేశారు. బహుళ అంతస్థుల భవనం నిర్మించడం వల్ల మూడున్నరేళ్ల ముందు ఏవైతే betterment charges ఉండెనో, వారు మూడేళ్ల వరకు మాఫీ చేయలేదు. మళ్లీ బిల్డింగ్ పూర్తయింది కాని, అది పూర్తి కాలేదు. దీనికి ఏం decision తీసుకుందాం? ముఖ్యంత్రి గారు దీనిని announce చేశారు ఏమంటే, అక్కడ కేవలం ప్రభుత్వ కార్యాలయాలే ఏర్పాటు కావాలి. కాని, అప్పుడు మనం చూద్దాం, ఏమంటే దీనిని ఓపెన్ వేలం చేయనున్నారా. లేదా ఏం చేయాలనుకుంటున్నారు. దీనిని ప్రభుత్వం చూపించాల్సి ఉంది. ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పారో, దానిపై అమలు చేస్తున్నారా? లేదా దీనిపై ఏదైనా action తీసుకుంటున్నారా? దీనిని ఏ లెవెల్‌లో చేస్తున్నారు. కొంచెమైనా అమలులోకి తీసుకురండి. ఖాళీగా ఉండే బదులు, దీని వల్ల ముస్లిం కమ్యూనిటీకి benefit కావాల్సి ఉంది. కోట్లాది రూపాయలు దీని వల్ల benefit ముస్లింకు కావాల్సి ఉంది. దీనిని మేము నమ్ముతాం. ఇరువైపుల మేము స్థలం కొన్నాం. ఇటీవల కొత్తగా హజ్ హౌజ్ నిర్మించేందుకు మాట్లాడారు. అది ఎక్కడ నిర్మించబడుతుంది, ఎలా నిర్మించబడుతుంది, ఏమి దాని అవసరం ఉందా? దాని గురించి వివరించండి. నేను ఇప్పుడు వక్ఫ్ బోర్డుకు వస్తాను. ఏదైతే, అది ఎంతో ముఖ్యమైన సబ్జెక్ట్ ఉంది. నేను ఈరోజు ముఖ్యమంత్రి గారికి అభినందనలు కూడా తెలుపుతాను. ఏమంటే, వారు మొన్న రాత్రి వక్ఫ్‌బోర్డు బిల్డింగ్ మరియు అన్ని ఫైల్స్ సీల్ చేసేశారు. మరియు అన్ని పత్రికల హెడ్‌లైన్స్‌లో వచ్చిందేమంటే, అక్కడ ఏదో తప్పు పని జరుగుతుంది. జరుగుతుందా లేదా జరగడం లేదా మాకు తెలియదు. కాని నాకు ఇది తెలుసు ఏమంటే, వాస్తవానికి ఒకవేళ అక్కడ అవకతవకలు జరిగి ఉంటే, దీనిని సిఐడికి అప్పగించి ఎంక్వైరీ చేయించాలి. ఇది కూడా అలాంటిదే ఉంది ఏదైతే పెద్ద పని కాగానే, దాని యొక్క అంత పబ్లిసిటీ జరగాలి.

ఉదాహరణకు "మియాపూర్ ల్యాండ్, మియాపూర్ ల్యాండ్, ఇది దొరికింది, అది దొరికింది". చివరకు కొండను తవ్వితే ఎలుక దొరికింది. ఏమి కూడ లేదు. బర్‌ఖాస్త్! నయీం యొక్క ఎన్‌కౌంటర్, నయీం యొక్క ఎన్‌కౌంటర్, ఇన్ని కోట్లు, అంత డైరీ, ఇది దొరికింది. అది దొరికింది. ఏమీ లేదు జీరో. డ్రగ్స్ విషయంలో ఇది దొరికింది, ఆ హెరాయిన్ దొరికింది. ఛైర్మన్ గారు! మైనారిటీ వెల్ఫేర్ విషయంలో నేను ఇది కోరుకుంటున్నాను ఏమంటే, ఇది కూడ కేవలం పబ్లిసిటీ కాకూడదు. ఊ అంటే సీల్ పడింది మరియు తిరిగి సీల్ ఓపెన్ అయింది ఏమంటే ఏమీ లేదు ఇలా కాకూడదు. ఇది నేను చెప్పడం లేదు, ఏమంటే ప్రస్తుత సభ్యులు సలీంగారు కూడ involve ఉన్నారు. పాపం ఆయన ఎవరి టీ కూడా తాగరు. నీళ్లు కూడ తాగరు. మరియు వారు పని కూడ చేస్తున్నారు. నాకు ఆయన వ్యక్తిగతంగా గత కొన్ని సంవత్సరాలుగా బాగా తెలుసు. ఆయన తెలుగుదేశం హయాంలో వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్నారు మరియు ఇంకా ఉన్నారు. కాని వ్యవస్థ, ఇన్‌స్టిట్యూషన్‌లో, ఎక్కడైతే తప్పు జరుగుతుందో, అక్కడ హెడ్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్ మీదకే వస్తుంది. లాల్ బహదూర్ శాస్త్రిగారు మంత్రిగా ఉండే. జనగాంలో రైలు పడిపోతే ఆయన రాజీనామా చేశారు. ఏవైతే పాత values ఉండెనో, ఇప్పుడు ఆ values లేవు. ఇది అర్థం చేసుకోండి. నేను పాత values చూపిస్తున్నాను. ఎప్పుడే ఆ values ఉండేనో, నేడు మన వద్ద లేవు.

ఖచ్చితంగా! ప్రజాస్వామ్యం ఏదైతే ఆ సమయంలో ఉండేనో, నేడు మనం ఆనాటి వాళ్లం కాము. ట్రైన్ జనగాంలో పడింది. ఆయన రాజీనామా చేశారు. దీనికి ఏ అర్థమే లేకుండే. కాని Head of the Institution ఉండే, రైల్వే శాఖ మంత్రిగా ఉన్నందున చేశారు. ఇదే విధంగానే రెడ్డిగారు చేశారు. ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అయితే ఎన్నో ఉదాహరణలున్నాయి. ఈరోజు కూడా ఎప్పుడైనా ఏదైనా జరిగితే ఇన్‌స్టిట్యూషన్‌లో, అయితే automatic Head of the Institution అగ్రస్థాయిలోనే ఉంటుంది. సీఎం గారికి తెలవనే తెలవదు. కాని ఆరోపణలు మాత్రం సీఎం గారి మీదనే వస్తాయి. ఎందుకంటే సీఎం responsible ఉన్నారని చెప్పి. ఈ డ్రగ్స్ తదితరాల పేరుతో over publicity చేశారు. దీంతో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చింది. కాని ఏమీ దొరకలేదు. ఒక్కరు కూడ జైలుకు వెళ్లలేదు. మరియు ఆ మందు వచ్చింది ఎక్కడి నుంచి వచ్చింది? దీని అడ్రస్ కూడ దొరకలేదు. ఎక్కడ కూడ జరగకూడదు. వక్ఫ్, వక్ఫ్ చెప్పడం వల్ల వారు బదనామ్ అయిపోతారు. మేము ఇది చెబుతున్నాం. నేరస్తులను పట్టించి, అందులో ఎవరైతే సభ్యులున్నారో వారు మూడు, మూడు పర్యాయాల నుంచి వస్తున్నారు. ఒకవేళ వాస్తవానికి వారే అయి

ఉంటే, మళ్లీ వారికి శిక్ష ఇవ్వండి మరియు వారిమీద ఏదైతే సిబిసిఐడి ఎంక్వైరీ నడుస్తుందో, దానిని కూడ పూర్తి చేయండి మరియు దానితోపాటు, నేను ఇది అడగాలనుకుంటున్నాను ఏమంటే గత ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగాయి, ఇలా మీరు చెబుతున్నారు. కాని సీఎం గారు ఆయన మేనిఫెస్టోలో చెప్పారు ఏమంటే వక్ఫ్ ఆస్తులు, ఏవైతే ప్రభుత్వంలో ఉండేనో, తెలుగుదేశం హయాంలో, ఆ మూడున్నరేళ్లు గడిచిపోయాయి. ఒక్క ఎకరం కూడ ఇప్పటివరకు తిరిగి రాలేదు.

ఉదాహరణకు దర్గాహ్ హుస్సేన్ షా వలీ, దీని యొక్క ఏదైతే 1656 ఎకరాల్లో ఉందో, వక్ఫ్ బోర్డు చెబుతుందేమిటంటే, ఇది మాదే. ప్రభుత్వం చెబుతుంది ఇది మాదే. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఇప్పుడే హోంమంత్రి మరియు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమూద్ అలీ గారు కూడ ఉన్నారు. ఆయన ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారే, ఇప్పటికీ కూడ సుప్రీంకోర్టులో పోరాడుతున్నారు. మరియు అడ్వకేట్ జనరల్ కూడ పోరాడుతున్నారు. ఏమంటే ఈ భూమి మాది. అయితే మీరు ఒకవేళ కోరుకుంటున్నారేమంటే ఈ భూమి మీదని, ఇందులో కొంతమంది ఈ సలహా కూడా ఇచ్చారు ఏమంటే ఏదైతే భూమి కేసులో ఉందో, కేసులో ఉండనివ్వండి. ఇంకా 800ల ఎకరాలు ఖాళీగా ఉంది దర్గాహ్ హుస్సేన్ షా వలీది, దీనినైతే తిరిగి ఇచ్చేసేయండి. ఒక్క ఇంచ్ కూడ ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. నేను మన సభ్యులతో కూడా అప్పీల్ చేస్తున్నాను, ఏమంటే మీరు కూడ చెప్పండి, ఏమంటే ఏదైతే భూమి ఖాళీగా ఉందో దానిని ఇచ్చేసేయండి. కోర్టు మరియు సుప్రీంకోర్టులో ఏదైతే పోరాడేది ఉందో అది అయితే ఉంది. ఇంకా నా యొక్క రెండో సలహా ఏముందంటే అదేమి ఎక్కువగా లేదు. మూడు సెంటర్ల యొక్క ఏదైతే స్థలం ఉందో, వాటికి Government of Telangana ఇది అర్థం చేసుకుంటుందేమంటే ఈ భూమి వక్ఫ్‌ది ఉంది. అందుకోసం, ఏవైతే ప్రభుత్వాలు విక్రయించాయో, మరియు ఏమంటే మేము అఫిడవిట్ కూడ ఇచ్చాం. 2007లో జస్టిస్ హైకోర్టులో. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ద్వారా చెప్పారేమంటే, ఒకవేళ ఇది వక్ఫ్ భూమి అయితే, అన్ని transactions వాపసు చేయబడతాయి. మరియు భూమికి బదులు భూమి ఇవ్వబడుతుంది. అసెంబ్లీలో రాజశేఖర రెడ్డిగారి యొక్క ఈ announcement ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీతో మరియు మీతో నా మనవి ఏమనగా, ఏదైతే భూమిని తిరిగి వాపసు చేస్తామన్నారో మీరు, దానిని కూడా ఇప్పించేసేయండి. ఇంకా ఏదైతే ఖాళీ భూమి ఉందో, కనీసం దానినైనా ఇచ్చేసేయండి.

అద్దైతే మీ చేతుల్లోనే ఉంది. ఏ కోర్టులోనూ లేదు. ఇదే విధంగా 800 ఎకరాల భూమి ఖాళీగా పడి ఉంది. ఇంకా ఎక్కడైనా కూడా కబ్జాలకు గురైనా మీరు clear చేయండి.

పాతబస్తీలో చెబుతున్నారేమంటే, అవన్నీ అయిపోయాయి. పాతబస్తీలో ముస్లిం సంస్థలకు సంబంధించి ఎవరైతే ఉన్నారో, 52 ఏళ్ళ నుంచి వారే ఉన్నారు. వారు ఎప్పుడైతే కబ్జాలవుతుండగా అప్పుడు వారేం చేస్తున్నారు. కబ్జాలు ఎవరైతే చేశారో వారిని ఆట పట్టించండి మరియు వారిని తిరిగి వాపస్ పంపించేసి, భూమిని వక్ఫ్ బోర్డుకు అప్పగించండి. దీనికోసం ఎవరైతే వస్తున్నారో, మేము వారిని welcome చేస్తున్నాం. మరియు బాగుంది, మా ప్రభుత్వం చేయలేదని చెప్పి, మీరు ఆరోపణలు చేస్తున్నారు. మీ ప్రభుత్వంలో చేసి చూపించండి. ఇది చాలా పెద్ద సబ్జెక్ట్ ఉంది. నా యొక్క 20 నిమిషాల్లో 10 నిమిషాలైతే వారే తినేశారు. నేనేతై 90 నిమిషాలు కోరాను. సాహబ్! నేను ఐదు నుంచి ఏడు నిమిషాల్లో conclude చేసేస్తాను. ఇప్పుడుంది ఉర్దూ అకాడమీ మరియు ఉర్దూ భాష, నేను మీతో ఈ మనవి చేయుచున్నాను ఏమంటే, అకాడమీ, ఉర్దూ భాష సాహబ్! మీతో ఈ విషయం చెప్పాల్సి ఉంది సాహబ్! ఏమంటే Urdu is the second language అని వీళ్లందరూ ఒప్పుకున్నారు. చీఫ్ విప్‌గారు! వినండి.

ఉర్దూ ఏదైతే మా యొక్క రెండోభాష ఉంది, అప్పుడు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో 16 జిల్లాల్లో Urdu is the second language ఇది నడుస్తుంది ముందు నుంచే. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చి మూడున్నర ఏళ్లు అయిపోయింది. ఆ ఖమ్మంలో రెండో భాషగా ఉర్దూను ఇప్పటివరకు డిక్లేర్ చేయలేదు. 9 జిల్లాలు పోయి 31 జిల్లాలు అయిపోయాయి. మిగతా జిల్లాల జీ.ఓ. ఇప్పటివరకు ప్రభుత్వం తరఫు నుంచి రాలేదు. దీని యొక్క bifurcation మూడున్నరేళ్లు నుంచి ఇప్పటి వరకు కాలేదు. ఇందుకోసం మీ ద్వారా సీఎం గారితో ఈ అభ్యర్థన ఉంది, ఏమంటే వెనువెంటనే 31 జిల్లాల్లో ఉర్దూను డిక్లేర్ చేయండి. మరియు దీనిని ఉన్నతస్థాయికి పెంచడానికి ఏదో చేయండి. మీరు ఇది చెప్పారు ఏమంటే ఆంధ్రప్రదేశ్‌లో 43 కంప్యూటర్ సెంటర్లు ఉన్నాయి. అవి పిల్లలకు ఉర్దూ నేర్పించడానికి ఉన్నాయి. 43 కంప్యూటర్ సెంటర్లు 2014 కంటే ముందు ఉన్నాయి. మరియు 33 ఉర్దూ లైబ్రరీలు కూడ ఉన్నాయి. అయితే 33 మరియు 43 మొత్తం 76 ఉన్నాయి. కాని ఈ మూడున్నరేళ్లలో ఆ కంప్యూటర్ సెంటర్లు మొత్తం మూతపడ్డాయి. ఉర్దూ లైబ్రరీలు మూతపడ్డాయి. దీనికి కారణం ఇది ఉంది ఏమంటే వీటిని అప్‌డేట్ చేయలేదు, వాళ్లకు

అద్దె ఇవ్వలేదు మరియు వారికి జీతాలు దొరకలేవు. ఈవిధంగా విద్యుత్ బిల్లులు కట్టలేరు, అందుకోసం అన్నీ మూతపడ్డాయి. అప్పుడైతే గత సంవత్సరం మీ యొక్క intervention తర్వాత ఆర్థికశాఖ మంత్రి చెప్పారేమంటే నేను ఇదే హౌజ్‌లో మూడు రోజుల్లోనే దీనిని resolve చేస్తాను. ఈ assurance ఇచ్చారు మీ యొక్క ఫైనాన్స్ మినిస్టర్. కాని ఆయన assurance కూడ నేడు పనికి రాలేదు. ఫైనాన్స్ మంత్రిగారు ఇప్పటివరకు జీతాల కోసం తిరుగుతున్నారు.

43 అప్పుడైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వారివద్ద 33 బ్యాచ్‌లు ఉన్నాయి. అందులో 13 బ్యాచ్‌లు నడుస్తున్నాయి. ఆయన కొత్త కంప్యూటర్లను తయారు చేయించారు. స్కానర్లు, జిరాక్స్ సెంటర్లు మరియు ఇంటర్నెట్ పెట్టేశారు. ఈ విధంగా అక్కడ 33 కంప్యూటర్ సెంటర్లు అప్‌డేట్ అయిపోయాయి. మరియు మీ వద్ద 43 మూతపడి ఉన్నాయి. ఇది ఉర్దూతో స్నేహం ఉంది మరియు ఇది చెబుతున్నారు ఏమంటే మేము నెం.1 ఉన్నాం, మేము నెం.1 ఉన్నాం. అవును! ఉర్దూ సెంటర్లను మూసివేయించడంలో నెం.1 ఉన్నాం. ఈ విషయం మాకు కూడ తెలుసు. ఈవిధంగా షాదీ ముబారక్ యొక్క విషయాన్ని మాట్లాడండి. చాలా మంచి స్కీం ఉంది. మేము కూడా చెప్పాం. ఏమంటే మీరు మా యొక్క 25ను 50 చేశారు. మళ్లీ ఇప్పుడు 75 చేశారు. కాని ఈరోజు పదివేల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీనిని speed-up చేయండి. రేపు discuss అయిన తర్వాత పేరు చెప్పకుండా, ఎందుకంటే, మన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అది ఇప్పుడు ఒకటి లేదా రెండు నెలల వరకు, జనవరి వరకు వాళ్లు భూమి యొక్క సర్వేలో నిమగ్నమై ఉన్నారు. నేను ఇది కోరుకుంటున్నాను ఏమంటే, వారు దీనికి కొంత సమయం ఇచ్చి, ఈ నిరుపేద వారికి మరియు ముస్లింలే కాకుండా, కాని ఇందులో కళ్యాణలక్ష్మి, దళితులు, బీసీ, ఎస్టీలు కూడ ఉన్నారు. వారందరివీ కలిపి 48వేల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

అధ్యక్షా, వారు (శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి) తప్పు చెబుతున్నారు. మంత్రివర్యులు వ్రాతపూర్వకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే 48,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

ఛైర్మన్ గారు! దీంతోపాటు మన యొక్క సర్వే వక్ఫ్ కమిషన్ మీకు రిపోర్టు ఇచ్చింది. ఈ రిపోర్టు ఆధారంగా అందులో చాలా వరకు అంశాలు ఈ విధంగానే ఉన్నాయి.

ఎలాగైతే మీరే స్వయంగా చెప్పారు. మరియు కృతజ్ఞతలు. మన మంత్రిగారి యొక్క, ఏమంటే ఈ రిపోర్టులో 206 రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నారు. ఇది మంచి స్కీం, ఇందులో మన పిల్లలు ఐదవ తరగతి నుంచి అగ్రస్థానంలో రానే లేదు, కాని మా యొక్క కొంతమంది స్నేహితులు ఎప్పుడూ ఇది చెబుతున్నారు ఏమంటే...

గతంలో 12, పోయిన సంవత్సరం 71, ప్రస్తుత సంవత్సరానికి 121 సేమ్ ప్యాటర్న్ కాలేజీలకు ఇచ్చామని ప్రభుత్వం అందించిన స్టేట్‌మెంట్‌లోనే చెబుతున్నారు. గతం, గతం అని చెప్పవద్దని తెలియజేస్తున్నాను. నేను కూడా ప్రభుత్వం చేసిన మంచి పనులను అభినందిస్తున్నాను.

నేను మీకు మొగ్గు చూపుతున్నాను ఎందుకంటే మీరు, ఇదొక విప్లవాత్మకమైన పని చేశారు. మరియు దీని కోసం నేను మీకు అభినందనలు కూడ తెలుపుతున్నాను. దీని తర్వాత కామారెడ్డి కలెక్టర్ ఆఫీసు యొక్క బిల్డింగ్‌ను మేము నిర్మించాం. మరియు ఫరీద్ గారు అక్కడ జహీరాబాద్‌లో నిర్మించారు, ఇంకా వరంగల్‌లో నిర్మించారు. పదమూడు, పదమూడు కోట్ల రూపాయల వ్యయంతో, మేము ఈ బిల్డింగ్‌ను నిర్మించాం. కాని యాదృచ్ఛికంగా ఆ బిల్డింగ్‌లు, అన్ని కలెక్టర్ ఆఫీసులు నిర్మించబడ్డాయి. ఇంకా కొన్ని నిర్మించబడాల్సి ఉంది. ఎక్కడైతే రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించాల్సి ఉండెనో, అవి అక్కడ నిర్మించబడటం లేవు. నేను మీతో ఇది మాట్లాడాలని కోరుకుంటున్నాను ఏమంటే, ఇది socially backward Muslim పిల్లల హక్కును కాలరాసి ఎందుకు నిర్మిస్తున్నారు? రెండో బిల్డింగును అద్దెకు తీసుకుని నిర్మించండి. ఇవే దొరికాయా మీకు? మరియు ఇప్పుడు మిగిలి ఉంది క్రిస్టియన్ భవన్.

సికింద్రాబాద్‌లో క్రిస్టియన్ భవన్‌కి ఫౌండేషన్ వేసి మూడు సంవత్సరాలు అయింది. అక్కడ చెట్లు నాటుతున్నారు. కాని అక్కడ ఇప్పటిరవకు క్రిస్టియన్ భవన్‌ను పూర్తిచేయండి. మేము ఈ డిమాండ్ చేస్తున్నాం మరియు మేము ఇది కోరుకుంటున్నామేమంటే క్రిస్టియన్లకు క్రిస్టియన్ల రోజు, ముస్లిం యొక్క దావతే ఇఫ్తార్, కంటే ఎక్కువగా ముస్లింలు ఇది కోరుకుంటారు ఏమంటే మాకు కలం ఇవ్వండి, మాకు రిజర్వేషన్ ఇవ్వండి, మాకు చదువు ఇవ్వండి, ఇది వారి డిమాండ్. నేను మీ ద్వారా, ప్రభుత్వం మరియు సీఎం గారితో కోరుకునేది ఏమిటంటే, ఈ విధంగా సిఖ్ భవన్ యొక్క కేవలం అనౌన్స్‌మెంట్ ఉంది. క్రస్టియన్ భవన్ అయితే

మూడేళ్ల నుంచి ఏమీ కాలేదు మరియు ఇస్లామిక్ సెంటర్ గురించి చెప్పారు ఏమంటే ఇంటిగ్రేటెడ్ ఇస్లామిక్ సెంటర్ అయితే, ఇది very good concept ఉంది. కాని రెండేళ్లు అయిపోయాయి, ముందు రెండెకరాలు ఉండే, సీఎం గారు ఎనిమిది ఎకరాలు ఉన్నాయని చెబుతున్నారు. చాలా ఆనందదాయకమైన విషయం, కాని ఎక్కడ ఉన్నాయవీ? ఎప్పుడు ప్రారంభమవుతుంది? దీని అడ్రస్ ఎక్కడ? భూమి ఎక్కడిది? దీనిని కూడ వెంటనే ముందుకు తీసుకువెళ్లండి. నేను ఇది చెప్పడం లేదు, ఏమంటే ఇది బాగా లేదు. చాలా మంచి పని ఉండే. దీనిని మీరు సాధ్యమైనంత త్వరగా చేయడానికి, ఏమైనా చేయండి. ఇదే విధంగా మక్కా మస్జిద్ విషయంలో చెప్పారేమంటే, మక్కా మస్జిద్, షాహి మస్జిద్‌ను ఈ మస్జిద్ కాదు సాహబ్! ఒక చాలా మంచి concept ఉండే, నిజాం సాహబ్ కాలంలో వారు, చెబుతూ నా ప్రసంగాన్ని conclude చేస్తున్నాను. ఏమంటే ఏదైతే భద్రాచలం ఉందో, మనది అది ఉండే నిజాం ట్రస్ట్‌లో, ఎప్పుడైన కూడ భద్రాచలం యొక్క కళ్యాణం వస్తే, ఆరోజు నిజాం ట్రస్ట్ నుంచి డబ్బులు పోతుండే మరియు ఇప్పుడు కూడ అదే ఆనవాయితీ ఉంది, symbol of secularism ఉంది. ఏమంటే గుడి లోపల మొదట పాలాభిషేకం తర్వాత, అప్పుడు తానాషాహ్ యొక్క జ్యుయెలరీని, అంటే అప్పటినుంచి నడుస్తూ వస్తుంది. తానాషాహ్ తర్వాత నిజాం వద్దకు వస్తే ఆయన జ్యుయెలరీ అవుతుంది. దాని తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికది, మళ్లీ తెలంగాణ ప్రభుత్వం యొక్క సీఎం గారి తరఫు నుంచి పంపినట్లవుతుంది. ఎందుకంటే ఇక్కడ ఎండోమెంట్ మినిస్టర్ కూడ ఉన్నారు. దాని సమర్పణ ఈరోజు కూడ జరుగుతుంది. అయితే ఇది నిజాం ట్రస్ట్ నుంచి ఇప్పటి వరకు నడుస్తుంది. ఇదేవిధంగా సాహబ్!

మక్కా మస్జిద్ లేదా మా యొక్క షాహి మస్జిద్ ఏదైతే బాగేయాంలో ఉందో, ఆ రెండిటి expenditure, ఇమాంల జీతాలను ఎవరు ఇస్తారు. హిందూ ఎండోమెంట్ ఇచ్చేది ఇతర ఖర్చులు, ఇమాంల జీతాలు. ఎవరు ఇచ్చేవారు? హిందూ ఎండోమెంట్ ఇచ్చేది. 1993 వరకు ఎండోమెంట్ మినిస్టర్ నేను ఉన్నాను. ఎండోమెంట్ మినిస్టర్ చేసేది. అయితే చూడండి. సెక్యులరిజమ్ ఎలా ఉండేదో, ఏమంటే ఇక్కడ మన హిందూ సోదరులతో మేము ఎలా కలసి మెలసి ఉన్నాం. నమాజ్ కోసం ఏర్పాట్లు చేస్తుండేది హిందూ ఎండోమెంట్. కాని మా కోసం మైనారిటీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన తర్వాత, మేము మా యొక్క రెండు మస్జిద్‌లను తీసుకున్నాం. మరియు దేవాలయాలను, భద్రాచలంను అక్కడ ఎండోమెంట్‌లో

ఇచ్చేయడం జరిగింది. ఈవిధంగా మాయొక్క చాలా ఘనకార్యాలు ఉన్నాయి. ఎందుకంటే నేను మూడు పర్యాయాలు ఉన్నందువల్ల, ఇది నా యొక్క అనుభవం, అది మీకు చూపిస్తున్నాను ఈ మక్కా మస్జిద్ యొక్క డెవలప్‌మెంట్ కోసం నేడు చాలా వరకు చేయబడింది. నాహయాంలో రెండుసార్లు కార్పొరేట్ అయింది. అక్కడ లైబ్రరీ రూం నిర్మించబడింది. అయితే సరిపోయింది. కాని ఏవైతే ప్రభుత్వాలు వస్తుంటాయో, అదొక రొటీన్ పనే. లేదా ఏదైతే ప్రభుత్వం వస్తుందో అప్పుడు మేము పదివేల రూపాయలు, ఇప్పుడు అది ఒక లక్ష రూపాయలకు సమానమైపోయింది. అప్పుడు ఒక కోటి రూపాయలు ఇస్తే ఈరోజు అవి వందకోట్ల రూపాయలతో సమానంగా అయిపోయాయి. అయితే ఈ విధంగానే ఈ ప్రభుత్వాలు వస్తుంటాయి మరియు వారు పని చేస్తూ ఉంటారు.

ఎందుకంటే మాటిమాటికి నన్ను As a L.O.P. చెప్పడం మరియు మీయొక్క ఛైర్‌ను respect ఇస్తూ, ఎక్కువ సమయం తీసుకోకుండా, ఏమంటే నా యొక్క ఈ భావనతో నడవాల్సి ఉంది, ఏమంటే ప్రభుత్వం ఏదైతే assurance ఇచ్చింది. ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇప్పటివరకు దొరకలేదు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో, మా యొక్క మైనారిటీల 56 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండే. నేడు అవి కేవలం 9 అయిపోయినాయి. 56 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండే, 56 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండే. 56 మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాలలు పోయి నేడు 9 అయిపోయాయి. 9లో 20 వేల సీట్లు ఉండే, మైనారిటీలు మరియు ప్రభుత్వం యొక్క సీట్లు కలిపి, నేడు అవి కేవలం 1600 సీట్లు అయిపోయాయి. ఈవిధంగా మన ఇంజనీరింగ్, ఎంబిఏ మరియు ఎంసిఏలలో కూడా సీట్లు తగ్గిపోతున్నాయి. స్కాలర్‌షిప్‌లలో ఒకవేళ చూస్తే, 2014లో ఎంత ఉండే మరియు ఇప్పుడు 2017లో ఎంత వరకు తగ్గిపోయింది? స్టూడెంట్లు తక్కువ కావడంతో స్కాలర్‌షిప్ కూడ తక్కువ అయిపోతుంది. అయితే ప్రభుత్వం assurance ఇచ్చింది మరియు ఒకవేళ ప్రభుత్వం నిజాయితీగా ఉందనుకుంటే, ఆ బడ్జెట్‌ను పూర్తిగా రిలీజ్ చేయండి. నేను ఏవైతే suggestion ఇచ్చానో, వాటిపై ప్రభుత్వం ఒకవేళ 100% reply ఇస్తుందా? మరియు ఏవైతే మంచి పనులు చేశారో, దానిని మేము అభినందించాం. మరియు మేము అభినందించడంలో తక్కువేమీ చేయలేము. ఏదైతే మంచి పని ఉంటుందో, మేము తప్పకుండా దానిని అభినందిస్తాం. కాని ఏ పని అయితే అసంపూర్ణంగా ఉంటుందో, వాటిని పూర్తి చేసేందుకు నేను మీ ద్వారా ప్రభుత్వానికి అపీల్ చేస్తున్నాను, మరియు మీరు, నాకు ఇంత సమయం ఇచ్చారు దీనికోసం. చాలా చాలా కృతజ్ఞతలు.

మీరు ఆ విషయాలను నాకు చూపించండి. సచ్చర్ కమిటీ 2005లో ఆంధ్రప్రదేశ్‌లో 5% ముస్లిం రిజర్వేషన్ 17.06.2004 నాడు ప్రారంభమైంది. జూన్ 17, 2004 నాడు సచ్చర్ కమిటీ ఏర్పాటైంది. మరియు 2005లో అయితే, అందుకోసమే, సచ్చర్ కమిటీ చెప్పడంతో, మొదట మన వద్ద రిజర్వేషన్ ప్రారంభమైంది. నెం.1 దీని తర్వాత మీరే చెప్పారు ఏమంటే, మస్జిద్‌లకు చెందిన ఈ స్కీం షబ్బీర్ గారికి ఎందుకు అర్థంకాలేదు, అప్పుడైతే ఆయన నాతో పాటు కలిసి ఉండే. కావున మేమిద్దరం కూడ కలిసి ఆలోచించాల్సి ఉండే. కాని మీకు కూడ తెలుసు మరియు నాకు కూడ తెలుసు. ఏమంటే ఉల్లేమాలు మాతో చెప్పారేమంటే, ఈరోజు ఆంధ్ర యొక్క వెయ్యి మస్జిద్‌లు వాపస్ చేసేశాయి. ప్రభుత్వపు డబ్బులు మాకవసరం లేదు.

అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలి. సాహబ్! నా speech లో మీరు రికార్డ్ చెక్ చేయవచ్చు. నేను ఎవరి మీద ఆరోపణలు చేయడం లేదు. మరియు ఇందుకోసమే చెప్పాను, ఏమంటే ఈ విధంగా మీరు స్వయంగా ఛైర్ మీద కూర్చొని ఉన్నారు. వారు చెప్పారేమంటే, నేనే హజ్ హౌజ్ పక్కన గల స్థలాన్ని 22 కోట్లతో కొనుగోలు చేశాను. అయితే కాంగ్రెస్ పార్టీ తన హయాంలో ఆ రెండు భూములను acquire చేసింది. మంచి పని చేశాము లేదా చెడ్డ పని చఏశాము, నేను ఇలా చెప్పలేను. కాని సీఎం గారికి తెలియకుండానే, ఈ విషయాన్ని మీరే చెబుతున్నారు. మీరు షబ్బీర్ గారు, నన్ను తొలగింప చేశారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. ముఖ్యమంత్రిని అవినీతి ఆరోపణలో, మీరు వక్ఫ్ స్థలాలపై అవినీతికి  పాల్పడ్డారు. ఏ కారణంతోనైతే వక్ఫ్ మంత్రి నుంచి మమ్మల్ని తొలగించారు. దాని తర్వాత ఆ పోర్ట్‌ఫోలియో నాకిచ్చారు. మీకు అవినీతి పేరుతో తొలిగించారు. దీని కోసమే మీరు ఈ పార్టీ నుంచి ఆ పార్టీలో ఉన్నారు.

రికార్డును సీల్ చేయించారు. Tampering అయిందని చెప్పి పత్రికల్లో చదివాం. సీఎం గారు చెప్పారేమంటే, సిఐడి యొక్క అవసరమైతే చేయిస్తాను. మేము మీతో ఇదే అడుగుతున్నామంటే, సీఎంగారు! ఏం నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం మాకు వినిపించండి. ఒకవేళ చీఫ్ సెక్రటరీ మరియు సిబిసిఐడి?

నా పేరు తీసుకున్నారు. వివరణ ఇచ్చే హక్కు నాకుంది. మధ్యలో మైకు తీసుకుని విప్‌గారు నా పేరు ప్రస్తావించారు. మైనారిటీ కాలేజీల గురించి చెప్పారు. ఉన్నవాటిని

ఇంటిగ్రేట్ చేసుకొని బలోపేతం చేసుకున్నారన్నారు. నేను దానికి వ్యతిరేకం కాదు. డిప్యూటీ సీఎం గారు మాట్లాడుతూ, గతంలో 418 ఇంజనీరింగ్ కాలేజీలుంటే 212కి తగ్గించామన్నారు. సీట్లు కూడా ఆటోమేటిక్‌గా తగ్గిపోతాయి. కన్వీనర్ కోటాలో 97వేల సీట్లున్నాయని అంటున్నారు.

1400ల ఏళ్ల నుంచి ఇస్లాంలో ఇఫ్తార్ ఉంది. ప్రతీ సంవత్సరం రమదాన్ మాసం వస్తుంది మరియు ఇఫ్తార్ చేయిస్తారు. జకాత్ ఇస్తున్నారు. ఎవరి వద్దనైతే డబ్బులు ఉంటాయో, వారు చీరలు ఇస్తారు. ఇది మా కోసం కొత్త విషయమేమీకాదు. ఇదేవిధంగా ప్రభుత్వం ఒకవేళ ఇస్తుంది. అయితే క్వాలిటీతో ఇవ్వాల్సి ఉంటుంది. ఎలాగైతే బతుకమ్మలో చీరలు ఇచ్చారు. ఆ చీరల క్వాలిటీగా లేదని చెబుతూ, జనాలందరూ చీరలను తగులబెట్టారు, అది నిజమే.

తేది: 13.11.2017

# 12 బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్లను ఆదుకోవాలి

అధ్యక్షా, ధన్యవాదాలు, ఇంతకుముందు మా సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారు, రామచంద్రరావు గారు మరియు కర్నె ప్రభాకర్ గారు చాలా విషయాలు చెప్పడం జరిగింది. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తే, అందుకు మేము అభినందిస్తాము. అందులో ఎప్పుడు వెనుకడుగు వేయము. ప్రభుత్వం గొర్రెల పెంపకం పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ అందులో రీసైక్లింగ్ జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. అందుకు గౌరవమంత్రిగారు సమాధానం ఇస్తారని అనుకుంటున్నాను. నేను అడిగే ప్రశ్న ఏమిటంటే, ఎన్నో సంవత్సరాల నుంచి 12 బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్లు ఉన్నాయి. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మూడున్నర సంవత్సరాల నుండి 12 ఫెడరేషన్లలో రజకుల ఫెడరేషన్ ఉన్నదా? లేదా? ఉన్నట్లయితే వారికి ప్రతి సంవత్సరం నిధులు మంజూరు చేస్తే బాగుంటుంది. అలాగే వారికి లైసెన్స్ ఇచ్చారా? సమాయానికి సంబంధిత మంత్రిగారు ఇక్కడే ఉన్నారు.

అధ్యక్షా, ఫిషరీస్ ఫెడరేషన్ గురించి చెబుతుంటే వారు మాట్లాడనీయడం లేదు. మరి, దేని గురించి మాట్లాడాలి అధ్యక్షా. మొత్తం 12 ఫెడరేషన్లు ఉన్నాయి. ఆ ఫెడరేషన్ల గురించి మాట్లాడాలంటే వారి అనుమతి తీసుకోవాలా? నేను కూడా 1989 నుండి ఉభయసభల్లో ఉన్నాను. కాబట్టి వారు నాకు డైరెక్షన్స్ ఇస్తే బాగుండదు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల గురించి నేను ఏది మాట్లాడినా వారు అడ్డుపడుతుంటారు.

ఫిషర్‌మెన్ ఫెడరేషన్లలో రజక, మంగి, ఉప్పర, కుమ్మరి, కమ్మరి, ముదిరాజ్, వడ్డెర, షాలివాహన, భట్రజు, కృష్ణబలిజ, వాల్మీకిబోయ, కల్లుగీత కార్మికుల ఫెడరేషన్లు గత

ప్రభుత్వాల హయాంలో ఉన్నాయి. ఇందులో బీసీలకు సంబంధించిన ఫెడరేషన్లు ఉన్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ 12 ఫెడరేషన్లకి ఎన్ని నిధులు కేటాయించారు? ఎటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు? అలాగే ప్రభుత్వం డెయిరీ, చేపల పెంపకం వంటి మంచి కార్యక్రమాలు చేస్తోంది. అందుకు మేము కాదని అనడం లేదు. నేను చెప్పేది, ఈ 12 ఫెడరేషన్లలో బీసీ కులాలవారు కూడా వెనుకబడి ఉన్నారు. వచ్చే సంవత్సరంలోనైనా ఈ ఫెడరేషన్ల కొరకు నిధులు కేటాయించి, వాటి ద్వారా వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేయవలసిన అవసరముందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డిప్యూటీ ఛైర్మన్ సాబ్, మా పాతమిత్రులు, సోదరులు శ్రీ శ్రీనివాస యాదవ్‌గారు బలహీన వర్గాల గురించి చాలా బాగా చెప్పారు. గొర్రెలు, చేపలు, పాడి పరిశ్రమ గురించి సమాధానం చెబుతూ అభివృద్ధి బాగా చేస్తామన్నారు. చెయ్యమనండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మా సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డిగారు, మరికొందరు కొన్ని సూచనలు చేశారు. అలాగే కొన్ని అవకతవకలు గురించి కూడా చెప్పినారు. తమరు కూడా ఒప్పుకున్నారు. వారు గత ప్రభుత్వాలు, గత ప్రభుత్వాలు అన్నారు. వారు మాట్లాడుతూనే రాజకీయంలోకి వెళ్లిపోయారు. ఈరోజు మన తెలంగాణ ప్రభుత్వంలో మంత్రుల సంఖ్య ముఖ్యమంత్రిగారిలో కలిపి మొత్తం 19. మన ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు మన తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పాపులేషన్ మొత్తం 91 శాతం ఉంటుందని.

వారు మధ్యలో అడ్డుతగలడం మంచిది కాదు. ఎందుకు భయపడుతున్నారు? చర్చకు ఎందుకు పారిపోతున్నారు? బ్యాక్‌వర్డ్ క్లాస్ అనగానే ఎందుకు లేస్తున్నారు? Always you disturb me. ఇది అన్యాయం. మాకు మాట్లాడే హక్కులేదా? ఏదన్నా ఉంటే మంత్రిగారు సమాధానం చెబుతారు.

మనకు 18 మంది మంత్రులు ఉన్నారు. వారిలో 4 బీసీలు, 11 మంది ఫార్వర్డ్ క్లాస్ వాళ్లు ఉన్నారు. ఒక ఎస్సీ, ఒక ఎస్టీ, ఒక మైనారిటీ, అంతే. 95 శాతం జనాభా ఉన్న వర్గానికి దక్కింది. కేవలం ఏడు మంత్రి పదవులే. 9 శాతం జనాభా ఉన్న వర్గాలకు దక్కినవి 11 మంత్రి పదవులు. బీసీలకు స్వతంత్ర్యం ఇప్పుడు వచ్చిందని వారు చెబుతున్నారు.

తేది: 16.11.2017

# రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు మరియు కళాశాలలపై లఘు చర్చ

అధ్యక్షా, ఈరోజు లఘుచర్చలో గురకుల పాఠశాలల మీద మాట్లాడేందుకు నాకు అనుమతిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన నివేదికలో 5వ, 6వ, 7వ తరగతులకు పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను ఇంగ్లీష మీడియంలో ఏర్పాటు చేయాలనే ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని మరియు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఏ వస్తువైతే మంచిదో, దానిని మంచిగా ఉందని చెప్పే అలవాటు మాకుంది. ఎందుకంటే 1989లో 28 ఏళ్ల క్రితం మేము మంత్రిగా పనిచేశాం. కాబట్టి మాకు అలవాటు ఉంది. మీరు నా మాట మీద సంతోషించారు. ఇది నా కోసం ఆనందదాయకం.

అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం గతంలో ఎస్సీలకు సంబంధించి 134 గురుకుల పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వంఏర్పడిన తర్వాత మరో 104 కొత్తగా మంజూరు చేయగా ప్రస్తుతం మొత్తం 238 ఉన్నాయి. గతంలో ఎస్టీలకు సంబంధించి 94 గురుకుల పాఠశాలలుఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా మరో 53 మంజూరు చేయగా, ప్రస్తుతం మొత్తం 147 ఉన్నాయి. గతంలో మైనారిటీలకు సంబంధించి 12 గురుకుల పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరో 194 కొత్తగా మంజూరు చేయగా ప్రస్తుతం మొత్తం 206 ఉన్నాయి.

అధ్యక్షా, వారు టీచర్‌గా పనిచేశారు. అంత అనుభవం ఉన్నవారికి ఓపిక లేకపోతే ఎలాగండి? ఎలా చదువు చెబుతారు?

అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు మధ్యలో వారు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు.

అధ్యక్షా, నేను విత్‌డ్రా చేసే సమస్యే లేదు. నేను అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడలేదు. నేను రన్నింగ్ కామెంటరీ వద్దని అన్నాను. ఒక లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడేటప్పుడు, వారికి ఎలాంటి హక్కు లేదు. మాకు ఛైర్ అనుమతి ఇచ్చింది కాబట్టి నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఈ లఘుచర్చలో కొంత సమాచారం ప్రభుత్వం ఇచ్చింది. కాబట్టి బీదవారైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ చర్చను మొదలుపెట్టాను. అది కూడా వారికి వినే ఓపిక లేకపోతే strategic గా మమ్ములను బయటికి పంపాలనే ఉద్దేశ్యం ఉంటే మేము ఏమీ చెప్పలేము.

అధ్యక్షా, గతంలో బీసీలకు సంబంధించి 19 గురుకుల పాఠశాలలు ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరో 142 కొత్తగా మంజూరు చేయగా ప్రస్తుతం మొత్తం 161 పాఠశాలలు ఉన్నాయి. గతంలో మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పాఠశాలలు 2014వ సంవత్సరం వరకు 296 పాఠశాలుల ఉంటే, తెలంగాణ ప్రభుత్వం అదనంగా ఏర్పాటుచేసిన మొత్తం పాఠశాలలు 493. పాతవి, కొత్తవి కలిపి మొత్తం 789 పాఠశాలలు ఉన్నాయి.

నేను చెప్పేది ఏమిటంటే, 5వ తరగతి నుండి క్రిందిస్థాయిలో చదువుకుంటున్న పిల్లల సంగతి ఏమిటి? There is no proper facilities at primary and secondary level. 7వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతారు. తరువాత వారిపై చదువుల కోసం తీసుకున్న చర్యలు ఏమిటి? ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న కేజి టు పీజీలో భాగంగానే ఈ పాఠశాలలు ఏర్పాటుచేశామని చెప్పారు. కేజి టు పీజీ వరకు మొత్తం 60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ 50,000 మంది విద్యార్థులకు మాత్రమే ఈ గురుకుల పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తోంది.

నేను చెప్పేది ఏమిటంటే గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రారంభించి గురుకుల పాఠశాలలు విషయమై విద్యాశాఖకు సంబంధించిన ఉపముఖ్యమంత్రిగారు ఇదే సభలో మాట్లాడుతూ ఈ అకడమిక్ ఇయర్ పూర్తికాక ముందే గురుకుల పాఠశాలల్లో కొంతమంది టీచర్లను వెంటనే రిక్రూట్ చేస్తామని అన్నారు. మళ్లీ కొన్ని రోజుల తరువాత "హడావిడిగా కాదు, ఈ విద్యాసంవత్సరం మధ్యలో చేస్తాం" అని మరొక స్టేట్‌మెంట్

వచ్చింది. ఏమైనా గత మూడు సంవత్సరాలుగా ఈ గురుకుల పాఠశాలలకు సంబంధించిన టీచర్ల రిక్రూట్ జరగలేదు.

కానీ రిటైర్డ్ అయినవాళ్లనీ, అన్–క్వాలిఫైడ్ వాళ్లనీ టీచర్లుగా తీసుకుంటున్నారు గురుకుల పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉద్దేశ్యం మంచిదే. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పిస్తున్నారు. కానీ టీచర్లు మంచిగా చదువు చెప్పలేకపోతే తల్లిదండ్రులకు పిల్లలకు ఈ పాఠశాలల మీద నమ్మకం పోతుంది. మళ్లీ నమ్మకం రావాలంటే కష్టం. ఎందుకంటే నారాయణ, గౌతమివంటి ప్రైవేటు కాలేజీల కంటే కూడా మన ప్రభుత్వ కాలేజీల్లో టీచర్లకు ఇచ్చే జీతాలు, మౌలిక సదుపాయాలు, గ్రౌండ్ ఫెసిలిటీస్ మెరుగ్గా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల మీద ప్రజలకు నమ్మకం ఉండటం లేదు. ఆ గవర్నమెంట్, ఈ గవర్నమెంట్ అని లేదు. అది ప్రజల్లో ఆనవాయితీగా వస్తోంది. ప్రైవేటు కాలేజీలోల ఎటువంటి గవర్నమెంటు అని లేదు. అది ప్రజల్లో ఆనవాయితీగా వస్తోంది. ప్రైవేటు కాలేజీలలో ఎటువంటి సదుపాయాలు లేకున్నా వారి కాలేజీ గురించి బాగా పబ్లిసిటీ చేయడం జరుగుతోంది.

ఎవరు చెప్పారు! మంచిది బాగుంది, సాహబ్, వారే చెప్పారు...

మా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలి అనేటటువంటి ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు కాలేజీలలో చేరుస్తున్నారు.

గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో ఉన్న గజ్వేల్‌లోని గురుకుల బాలికల పాఠశాలలో నీటివసతి లేదు. అందులో చదువుకుంటున్న బాలికల తల్లిదండ్రులు వెళ్లి చూసివచ్చారు. అక్కడ డాక్టర్లు లేరు. ఆసుపత్రి లేదు, మౌలిక సదుపాయాలు లేవు అని అక్కడి విషయాలను తెలుపుతూ నాకు లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖను తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి పంపిస్తున్నాను (లేఖను మంత్రిగారికి పంపారు). అంటే గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో కొత్తగా ప్రారంభించిన పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాలు లేవు. ఒక సంవత్సరంలోనే రాత్రికి రాత్రి భవనాన్ని నిర్మించాలంటే ఎలా వీలుపడుతుంది? అంటే అది నిజమే. అలా సాధ్యం కాదు. కానీ ప్లానింగ్ చేసేటప్పుడు అన్ని విషయాలనూ చూడాలి.

నేను గత కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు మొత్తం 12 పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలకు రూ.11 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.

ఇవ్వాళ కామారెడ్డిలో కలెక్టర్ ఆఫీసుకు గానీ, మంత్రిగారి జిల్లా వరంగల్‌లో గానీ, జహీరాబాద్‌లో గానీ చాలా పెద్ద ఎత్తున మోడల్ భవనాలను నిర్మించడం జరిగింది. గౌరవ సభ్యులు ఆ భవనాలను చూసినట్లయితే మెచ్చుకుంటారు. చాలా మంచి ప్లాన్‌తో ఆ భవనాలను నిర్మించడం జరిగింది.

నేను చెప్పేది ఏమిటంటే, ఆ పాఠశాలలకు అవసరమైన ఎలాంటి రిక్రూట్‌మెంట్ చేయకుండా సరైన భవనాలు నిర్మించకుండా ఆ గురుకుల పాఠశాలలను ప్రారంభించాలని సడెన్‌గా నిర్ణయం తీసుకున్నారు.

ప్రైవేటు కాలేజీలలో సరైన స్థలం లేదు. మౌలిక సదుపాయాలు లేవు. హాస్టల్స్ లేవని అంటూ ఉన్న మనం కూడా అదే పని చేస్తున్నాం. పాఠశాలలు ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఎక్కడపడితే అక్కడ బిల్డింగులను తీసుకున్నాం సరైన ఆలోచన లేకుండా, గ్రౌండ్‌గాని, గదులు గాని లేకుండా, నీటివసతి లేకుండా, అక్కడ దొరికేది స్వచ్ఛమైన నీరా లేదా కలుషితమైన నీరా అనేది చూడకుండా పాఠశాలలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారు.

ఒక సామెతలో "Operation successful patient die" ఈ విధంగా మీ మనస్సు బాగుంది. మీరు దీనిని exercise చాలా బాగా చేశారు. కానీ infrastructure లేదు. అక్కడ స్కూల్స్ భవనం లేకపోతే మీరు gratuity పెంచాల్సి ఉండే. యాభై యాభై అరవై అరవై ఒకవేళ ఈ విధంగా పెంచండి. Infrastructure తోపాటు కూడ మీరు ఇలా చేస్తే, మళ్లీ, ఇదొక చాలా మంచి successful scheme. భవిష్యత్తులో కూడ...

కాబట్టి ఈ పాఠశాలలను ఏర్పాటు చేసే పథకాన్ని ప్రాధాన్యతా క్రమంలో తీసుకొని త్వరత్వరగా పాఠశాలల కొరకు స్థలాన్ని కేటాయించాలి.

మీకు కూడ తెలుసు, నాకు కూడ తెలుసు. వరంగల్‌లో మేము మూడుసార్లు స్థలం మార్చాం. ఉదాహరణకు ఒకచోట వారు, ఇంకోచోట టెంకాయ కొట్టారు, మరోచోట భవనం కట్టారు. ఈ విధంగా ఎక్కడికి వెళ్లినా ఎవరో కోర్టు stay తీసుకువస్తారు. మరియు ఎవరో ఒకరు చెప్తారు దీనికి పట్టా ఉంది, లేకపోతే అది assigned land ఉంది. లేదా తిరిగి ఏదోవిధంగా ఎలాగైనా సమస్య తలెత్తుతుంది. ప్రభుత్వ భూములు available లేకపోతే మీరు సత్వరగా నిర్మించడానికి ప్రయత్నం చేయండి. ఇందుకోసం మీతో నా యొక్క అభ్యర్థన ఏమిటంటే, మీరు ఈ విషయంలో ఎక్కువగానే...

ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా, వాటిని సక్రమంగా నిర్వహించాలని కోరుతూ మరికొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

ఉదాహరణకు ప్రైమరీ సెంటర్లకు అనుమతులు లేకపోవడం వలన ఎన్ని స్కూల్స్ మూతపడ్డాయో తెలిసిన విషయమే. 60 లక్షలమంది విద్యార్థులలో 4 లక్షలమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చాము. మరి మిగిలిని పిల్లల పరిస్థితి ఏమిటి? తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల నుండి టీచర్ల రిక్రూట్‌మెంట్ జరగలేదు. ప్రతి సంవత్సరం డిఎస్సీ వేస్తామంటున్నారు వేయడం లేదు. సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి గారు ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్నారు.

ఇది చెవికి మంచిదనిపిస్తుంది. ఈ విధంగా ఇప్పుడు డిఎస్సీ ఈ సంవత్సరంలో రానున్నది. అయితే పాపం ఈ టీచర్లు ఇక ఆశతో చెబుతున్నారు. ఇప్పుడు వస్తుంది, ఇప్పుడు వస్తుంది. దోమకొండలో ఒక మీటింగుకు వెళ్లినప్పుడు ఒక అమ్మాయి చాలా బాగా మాట్లాడింది. ఆ అమ్మాయిని పిలిచి డిఎస్సీ మీద, టీచర్ల మీద ఇంత అవగాహన ఎలా వచ్చిందని అడిగితే అందుకు ఆ అమ్మాయి మూడున్నరేళ్ల నుంచి నేను నిరీక్షణలో కూర్చొని ఉన్నాను, సాహబ్! రోజూ ఉదయం నుండి ఈ సబ్జెక్ట్ గురించే ఆలోచిస్తుందని ఎప్పుడు డిఎస్సీ పడుతుంది, ఎప్పుడు టీచర్‌ని అవుతా అనే విషయాలను గురించి ఆలోచించడం వలన నాకు ఇంత అవగాహన వచ్చిందని వివరించింది. కొంతమంది డిఎస్సీ గురించి ఎదురుచూసి వారి అర్హత వయస్సు కూడా దాటిపోతుంది.

కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తారా? చేయరా? ప్రభుత్వ స్కూళ్లలో ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఉన్నది. 11 పాత విశ్వవిద్యాలయాలు ఉన్నాయి మరియు కొత్త విశ్వవిద్యాలయం ఒకటి ఉంది. దానిలో సిబ్బందిని నియమించలేదు. ఆ విశ్వవిద్యాలయాల్లో 60% ఖాళీలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్శిటీలో టైమ్ దాటితే రూములకు తాళాలు వేసి పిల్లలను బయటకు పంపిస్తున్నారు. తెలంగాణ పిల్లలు కదా!

పేదవాళ్ల పిల్లలు ఉన్నారు. ఒకవేళ వీరు నెలరోజులు తింటే ఏంపోతుంది. దీనివల్ల ప్రభుత్వం ఏం పెద్దగా కోల్పోతుంది. ఒకవేళ ఉద్యోగాలను ఒక నెల వెతకడానికి... మరొక కోర్సులో జాయిన్ అవడానికి ఒక నెలరోజులు ఉండే ఉండనివ్వకుండా తాళాలు వేస్తున్నారు. ఇండో-పాక్ బోర్డర్‌లో ఉన్నట్లుగా చేస్తున్నారు. గతంలో మూడు సంవత్సరాలు కూడా ఉండేవారు. క్రమశిక్షణతో ఉంచాలంటే ఉంచండి కానీ వారికి కనీసం రెండు నెలలు అయినా సమయం ఇవ్వండి.

ఒకటి, రెండు మరియు మూడు నెలల grace period ఇవ్వాల్సిన అవసరం ఉంది, ఈ పిల్లలకు. వారు ఎక్కడ ఇంటికి వెళ్తారు. ఎక్కడో సుదూరంగా జిల్లాల్లో ఉండేవారు, remote area లో ఉండేవారు, అక్కడ వెళ్లి, మళ్లీ ఒకవేళ ఇక్కడ డిఎస్సీ పడితే, ప్రిపరేషన్ చేసేందుకు పిల్లల వద్ద సమయం ఉండాల్సి ఉంటుంది.

నా ఉద్దేశ్యం ఏమిటంటే, వెనుకబడిన తరగతుల వారిని, ఎస్సీ, ఎస్టీలను చిన్నచూపు చూడకుండా 80 శాతం మంది వారే ఉంటారు. కాబట్టి స్కూళ్లను బలోపేతం చేయాలని కోరుతున్నాను. concept బాగుంది. కానీ operation success but patient died అన్నట్లుగా ఉంది.

"Operation success patient die" ఈవిధంగా చేయకుండా మీరు ఒకవేళ దీనిని strength చేయడానికి నిర్మించండి. మరియు ఇవి కేజీ టు పీజీ ఉన్నాయా లేదా లేవా? ఎందుకంటే దీనికోసం ప్రైమరీ స్థాయి పూర్తిగా మూతపడుతుంది. నాలుగువేల పాఠశాలల్లో అడ్మిషన్లు పూర్తిగా జీరో అయ్యాయి. పాఠశాలలు అన్నీ మూతపడుతున్నాయి. Rationalism చెప్పి, టీచర్లకు schools merger చేస్తున్నారు. ఆ విలీనం కూడా పూర్తిగా అవుతున్నదా లేదా కావడం లేదా?

గవర్నమెంట్ పాలసీ కరెక్ట్‌గా లేదు, అదేవిధంగా ఫీజు రీఎంబర్స్‌మెంట్ విషయంలో నిన్నటి సభలో చర్చలు జరిగాయి. ఈ విషయాలలో పిల్లలు అయోమయంలో ఉన్నారు.

ఇది ఎక్కువగా neglect చేయబడింది. నేను మీ ద్వారా డిప్యూటీ సీఎం సాహబ్! ఖచ్చితంగా మీరు మా యొక్క సోషల్ వెల్ఫేర్‌ను చూసుకునే మంత్రి, ఒకవేళ మీరు correct brief చేస్తే, మరియు మీరు కూడ ఇందులో down to end backward class అయి, మీ యొక్క అనుభవంతో, ఇంకను involve అంటే దళితులతో సత్సంబంధాలు పెట్టుకున్న వాళ్లవుతారు. వారి పిల్లలకు నాణ్యత కలిగిన చదువులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఏదైతే చేస్తుందో, దానిని విజయవంతం చేయడానికి మా తరఫున మేము పూర్తిగా ప్రయత్నం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ స్కీములు లేవు. వాటిని భారీ ప్రమాణాలతో తెరవండి, మరియు దీంట్లో assistant చేయడానికి, మీ ద్వారా నేను ప్రభుత్వంతో ఈ అప్పీలు చేయుచున్నాను.

తేది: 20.01.2019

# గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు

థాంక్యూ అధ్యక్షా. మీకు, మీతోబాటు సభ్యులందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమరు ఇప్పుడే గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించి చర్చను మొదలుపెట్టడానికి అనుమతినిచ్చారు. నాది ఒక చిన్న సజెషన్. ఇక్కడ హోమ్ మినిస్టర్ గారు ఒకరే ఉన్నారు. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తారు. ఇక్కడ ఎవరు ఇస్తారు? చర్చకు ఒక రోజును మాత్రమే సమయం కేటాయించారు కాబట్టి రేపు కూడా సభను కొనసాగించాలని, ముఖ్యమంత్రిగారు రేపు ఈ సభకు వచ్చి రిప్లై ఇస్తే పెద్దల సభకు గౌరవంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. నెక్ట్స్ సమావేశానికి చాలామంది సభ్యులు రిటైర్డ్ అవుతున్నారు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చి రిప్లై ఇస్తే బాగుంటుంది. చాలా భారీ మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇక్కడ కూడా ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చెబితే బాగుంటుందని మా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర రెండో శాసనసభ సమావేశాల సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి గౌరవనీయులైన గవర్నర్‌గారు ఈ నెల పందొమ్మిదవ తేదీన చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగంలో గతంలో ప్రభుత్వం చేసిన వాగ్దానాల గురించి గానీ, 2018వ సంవత్సరంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను గురించి గానీ మాట్లాడిన విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాల్లో గవర్నర్ గారు చేసిన ప్రసంగం కాపీ పేస్ట్ చేసి, మక్కి టూ మక్కీగా స్పీచ్ ఇవ్వడం జరిగింది. మరొకసారి కొత్త ప్రభుత్వం ఫార్మ్ అయింది కాబట్టి కొత్త కొత్త స్కీమ్‌ల గురించి ప్రకటిస్తారని ఆశించాము. కానీ, గతంలో ప్రవేశపెట్టిన స్కీముల గురించి మాత్రమే వివరించడం జరిగింది. గతంలో తమరు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ పార్టీ అని తరతమ బేధాలు చూడకుండా ప్రసంగం చేసేటప్పుడు గవర్నర్ గారు చాలా జాగ్రత్తపడాలి. ఎందుకంటే గవర్నర్ గారి ప్రసంగం అనేది తరతరాలుగా రికార్డ్‌లలో ఉండిపోతుంది. కేవలం ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గవర్నర్ గారు ప్రసంగించడం జరిగింది. 1969వ సంవత్సరంలోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అప్పటినుండి జరుగుతున్న ఉద్యమంలో పాల్గొన్న నాయకుల గురించి గాని, ఉద్యమంలో మరణించిన అమరవీరుల గురించి గాని ఎక్కడా ప్రస్తావించలేదు. గతంలో ఉద్యమంలో పాల్గొన్న వారిలో గౌరవ సభ్యులు నాయిని నర్సింహారెడ్డి గారు మరియు తమరు కూడా ఉన్నారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమంలో కామారెడ్డిలో జరిగిన ఫైరింగ్‌లో మరణించిన వారున్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభలో కెమెరాలు బంద్ చేసి, తలుపులు మూయించి బిల్ పాస్ చేసిందనే ఆరోపణలు ఎన్నోసార్లు వచ్చాయి. 1969వ సంవత్సరం నుండి ఉద్యమ పోరాటంలో పాల్గొన్న వారి పేర్లు పెట్టకున్నా, కనీసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరవీరులైన వారి గురించైనా మాట్లాడి ఉంటే బాగుండేది. ఎవరి గురించి మాట్లాడకుండా ఒక్క కేసీఆర్ కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, రికార్డ్ సరిచేసుకుని వారి యొక్క పేర్లను ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందని, తమరి ద్వారా గవర్నర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడైనా కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాల గురించి మాట్లాడితే బాగుండేది.

వెల్ఫేర్ విషయానికివస్తే, ప్రతి సంవత్సరం బ్రహ్మాండమైన బడ్జెట్ కేటాయిస్తున్నారు. కానీ ఏ సంవత్సరమైనా కేటాయించిన పూర్తి బడ్జెట్‌ను ఖర్చు పెట్టలేదు. మొదటి సంవత్సరం 34 శాతం బడ్జెట్ కేటాయించి ఇది మొదటి సంవత్సరం అన్నారు. ఆ తరువాత మూడు, నాలుగు, ఐదవ బడ్జెట్‌లో కేటాయించలేదు. 2018వ సంవత్సరం మార్చి బడ్జెట్‌లో ఎస్సీలకు,

బీసీలకు కేటాయించిన బడ్జెట్‌లో యాభై శాతం మరియు మైనారిటీ వర్గాలకు ముప్పై శాతం వరకు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పటికీ ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలాయి. మిగిలిన డెబ్బై శాతం బడ్జెట్‌ను ఏవిధంగా ఖర్చు చేస్తారనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు మండలికి కూడా వచ్చి రిప్లైలో వివరిస్తే బాగుండేది.

మైనారిటీ వెల్ఫేర్ విషయానికి వస్తే, అన్ని వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఎవరెవరికి ఎంతెంత బడ్జెట్‌ను కేటాయించారనే వివరాలు ఉన్నాయి. ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మైనారిటీ వర్గాల కోసం రెండువేల కోట్ల రూపాయలను కేటాయించారు. కేటాయించిన రెండువేల కోట్ల రూపాయలలో ఇప్పటి వరకు 989 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. దీనిలో, 509 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు పెట్టారు. లెస్‌ద్యాన్ థర్టీ పర్సెంట్ బడ్జెట్‌ను మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన బడ్జెట్‌ను ఎప్పుడు కేటాయిస్తారు? ఏ డిపార్ట్‌మెంట్‌కు ఎంతెంత బడ్జెట్‌ను కేటాయించారనే విషయం తెలియాలి. ఎంతెంత బడ్జెట్‌ను కేటాయించారనే కాపీ కూడా నా దగ్గర ఉంది. మాట్లాడడం పూర్తి అయిన తరువాత హోంమంత్రి గారికి ఒక కాపీని అందజేస్తాను. ఎస్సీ, బీసీ, ఓబీసీలకు తక్కువ బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. దయచేసి మాకు ఒక హామీ ఇవ్వండి. గతంలో ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ, బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించే బడ్జెట్‌ను ఖచ్చితంగా వందకు వంద శాతం ఖర్చు పెడతామని, ఒకవేళ ఖర్చు పెట్టకపోతే క్యారీఫార్వర్డ్ చేస్తామని చెప్పడం జరిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్‌ను కూడా ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేస్తామని అన్నారు. ఇలాంటి వాగ్ధానాలు ఇచ్చినప్పటికీ బడ్జెట్‌లో నలభై శాతం మాత్రమే కేటాయించారు.

అదేవిధంగా అగ్రికల్చర్ విషయానికి వస్తే, తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్ గ్రోత్ ఎంత అభివృద్ధి చెందాలో అంత అభివృద్ధి చెందలేదు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. ప్రజలు మీకు ఓటేశారు కాబట్టి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మేము ఏం చెప్పినా ప్రజలకు గాని, అధికారంలో ఉన్న మీరు గాని ఏమి పట్టించుకోనప్పటికీ అపోజిషన్‌గా ఎక్కడ తప్పు జరుగుతుందో చెప్పే బాధ్యత మా మీద ఉంటుంది. చేయడం చేయకపోవడం అనేది అధికారంలో ఉన్న వారి ఇష్టం. ఈనాడు మీరు భారీ మెజారిటీతో గెలుపొందారు కాబట్టి మీరు చేసిందే కరెక్ట్ అని అనుకుంటున్నారు. కానీ, కొన్ని రోజుల తర్వాత మీరు కేటాయించిన బడ్జెట్ ఏమైపోయిందని రాబోయే రోజుల్లో ప్రజలే మిమ్మల్ని ప్రశ్నిస్తారు.

గౌరవ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డిగారు ఇరవై నాలుగు గంటల పాటు ఉచిత కరెంట్ ఇస్తున్నామని మాట్లాడడం జరిగింది. నిజంగానే ఇరవై నాలుగు గంటలపాటు ఉచిత కరెంటు ఇస్తున్నందుకు మేము కాదనడం లేదు. కానీ మీరిచ్చిన ఫిగర్స్‌కి 16,000 మెగావాట్ల కరెంటును జనరేట్ చేస్తున్నామని అన్నారు. అంత కరెంటును సప్లై చేస్తున్నారనుకోండి. సప్లై అండ్ జనరేషన్ ఇంకా 28వేల మెగావాట్ల వరకు మా పొసెషన్‌లో ఉందని కూడా అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే ముందు 7,500 మెగావాట్ల కరెంట్ వుందనే విషయ వాస్తవం. కాంగ్రెస్ పార్టీ హయాంలో మంచిర్యాల 6×2=12,000 మెగావాట్ల కరెంట్ గాని, కాకతీయాలో 500 మెగావాట్లు కాని, భూపాల్‌పల్లిలో 600 మెగావాట్లకు నేనే పవర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఫౌండేషన్ వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాలుగున్నర సంవత్సరాల్లో 800 మెగావాట్ల పవర్ ఇస్తామని అన్నారు. మిషన్ కాకతీయలో 800 మెగావాట్ల కరెంటు మాత్రమే వచ్చింది. 3,500 మెగావాట్ల ప్రైవేట్ సోలార్ విద్యుత్ వచ్చింది. ఇప్పటివరకు మీరు వేసిన రెండు ఫౌండేషన్లలో భద్రాద్రి, యాదాద్రి రాలేదు. భద్రాద్రి నుండి 1018 మెగావాట్ల కరెంటు వస్తుందని అంటున్నారు. అది త్వరగా రావాలని అనుకుంటున్నాము. కానీ, కొన్ని పవర్ ప్లాంట్లను బంద్ చేసుకుంటున్నారు. రెండు యూనిట్లు ఉంటే ఒక యూనిట్ బంద్ చేసుకుంటున్నారు. ఎందుకంటే, మనం అగ్రిమెంట్ చేసుకున్నా పవర్ ఎంత అవేలబిలిటీ వుందో బజార్లో వింటే...

అధ్యక్షా, డైరెక్షన్ మీరివ్వాలా? వారివ్వాలా? వారు చెప్పినట్లే కూర్చోమంటే కూర్చుంటాను. మీకు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారు. ఇందుకు మీకు సంయమనం పాటించాలి. ఇంత పొగరు పనికిరాదు. ఒకరినే అనడం లేదు. పొగరు పెరగడం పనికిరాదు అని అంటున్నాను. ఒక వ్యక్తిని గానీ, ప్రభుత్వాన్ని గానీ దూషించలేదు కాబట్టి, మీకే వదిలేస్తున్నాను.

(కొంతమంది సభ్యులు "ఫకర్ అనే పదాన్ని మా మీద వదిలేయడం ఏమిటి" అని అభ్యంతరం వ్యక్తం చేశారు.)

రూరల్ ఎకానమీ విషయంలో మోస్ట్ బ్యాక్‌వర్డ్‌కు 1,000 కోటి అన్నారు. మోస్ట్ బ్యాక్‌వర్డ్ అంటే ఎవరని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సుమారు వందల సంఖ్యలో లిస్ట్ ఉంది. మోస్ట్ బ్యాక్‌వర్డ్ లిస్ట్ ఫలానా అని ఉంది కాని ప్రభుత్వం ఇప్పటి వరకు గుర్తించలేదు. బ్యాక్‌వర్డ్ లిస్ట్‌లో ఎవరెవరున్నారో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా గుర్తిస్తే బాగుంటుందని తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

గ్రామ పంచాయతీ విషయంలో 2018వ సంవత్సరం ఆర్డినెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ యాభై శాతం కోటా ఏదైతే ఉందో దానికి సంబంధించి సుప్రీంకోర్టులో మేము వేసిన పిటిషన్ మొన్న డిస్పోజ్ అయింది.

రాష్ట్రంలో బీసీ జనాభా 54% ఉంది కాబట్టి 34% రిజర్వేషన్‌ను బీసీలకు కల్పించాలని, తద్వారా 50 శాతం రిజర్వేషన్లు కాకుండా మొత్తం 61.8 శాతం రిజర్వేషన్లు కల్పించమని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్‌ను వేయడం జరిగింది. దానికి సుప్రీంకోర్టు అనుమతిని కూడా ఇచ్చింది. 2013-14వ సంవత్సరంలో జరిగిన లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్ళాం. మేము విజయం సాధించాం.

కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం 50 శాతం లోపే కన్‌ఫైన్ అయి బీసీలకు 34 శాతం కాకుండా కేవలం 22.68 శాతానికి మాత్రమే అంగీకరిస్తూ పంచాయతీ ఎన్నికలకు వెళ్ళడం జరుగుతోంది. ఈరోజుకి నామినేషన్స్ ప్రక్రియ కూడా పూర్తయిపోయింది. దానివల్ల బీసీలకు చాలా నష్టం జరిగింది. మరలా రివ్యూకి వెళ్ళకుండా ఆర్డినెన్స్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకున్నందువల్ల బీసీలకు నష్టం జరిగిందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కనీసం భవిష్యత్తులోనైనా గవర్నరు గారి ప్రసంగంలో చెప్పిన విధంగా బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుకుంటున్నాను. 50 శాతం రిజర్వేషన్‌కు కన్‌ఫైన్ అయ్యామని ఆర్డినెన్స్‌ను ఇచ్చిన ప్రభుత్వం, 34 శాతంగా ఉన్న రిజర్వేషన్ కాదని 22 శాతం ఇస్తున్నారు. మరొకవైపు బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తామని చెబుతున్నారు. ఇదంతా అయోమయంగా ఉంది. గవర్నరు గారి ప్రసంగంలో ఒకటి, మేనిఫెస్టోలో మరొకటి ఉంది. ఈ విషయంలో ప్రజలకు స్పష్టతనివ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

మనం అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని అందరూ అంటున్నారు. ఎడ్యుకేషన్ విషయానికివస్తే, నేషనల్ లిటరసీ 73 శాతంగా ఉంటే, మన రాష్ట్ర లిటరసీ మాత్రం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి 66.54 శాతంగానే ఉంది. కనీసం ఒక్క శాతం కూడా పెంచలేకపోయాము. ఆరోగ్యం విషయానికి వస్తే, ఐసియులో పేషెంట్స్‌ను ప్రైవేట్ ఆసుపత్రులు లూటీ చేస్తున్నాయని గవర్నర్ గారు స్వయంగా చెప్పి క్రిటిసైజ్ చేసిన విషయాన్ని మేము దినపత్రికల్లో చదివాము. ఈ సందర్భంగా దాన్ని గుర్తుచేస్తున్నాను.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ గురించి ప్రభుత్వం ఎన్నోసార్లు మాట్లాడింది. గవర్నర్ గారి ప్రసంగంలో కూడా 2 లక్షల 72వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

కానీ, మాకున్న సమాచారం ప్రకారం 2 లక్షల 61వేల గృహాలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వగా, వాటిలో 2 లక్షల 37వేల గృహాల నిర్మాణం కోసం మాత్రమే టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. కానీ, ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు కేవలం 5 శాతం అంటే 17,000 గృహాలు మాత్రమే పూర్తయినాయి.

మీరు కడుతున్న డబుల్ బెడ్‌రూమ్ గృహాలు కేవలం 17,550 పూర్తయినాయి. మీరు కూడా సమాచారం సేకరించండి. ఈ సమాచారం ప్రభుత్వం ఇచ్చిందే.

అధ్యక్షా, ఇండస్ట్రీస్ విషయానికొస్తే, గవర్నర్ గారి ప్రసంగంలో సిక్ ఇండస్ట్రీస్ అయిన సిర్పూర్-కాగజ్‌నగర్ మరియు రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలను రివైవ్ చేస్తామని తెలిపారు. కానీ, అందులో నిజాం షుగర్ ఫ్యాక్టరీ రివైవల్ విషయం మిస్సయ్యింది. మనకు స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉన్న ఈ ఫ్యాక్టరీ మూడు జిల్లాల రైతులకు ఉపయోగపడుతోంది కాబట్టి దయచేసి నిజాం షుగర్ ఫ్యాక్టరీని కూడా సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ లిస్టులో పెట్టాలని సభలో ఉన్న హోమ్ మినిస్టర్ గారిని మరియు తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

అలాగే ఆసరా పింఛన్ విషయానికి వస్తే, రూ. 1,000 నుంచి రూ. 2,016కు, వికలాంగులకు రూ. 1,500ల నుంచి రూ. 3,106లకు, వృద్ధాప్య ఫించన్ 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గిస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ. 3,000లు చెల్లిస్తామని గవర్నర్ గారు చెప్పారు కానీ, ఆ ప్రసంగంలో ఎక్కడా సదరు పథకాలను ఎప్పుడు మొదలుపెడతారనే విషయాన్ని తెలుపలేదు.

(అధికారపక్ష సభ్యులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి పథకాలు మొదలుపెడతారు అని అనడం వినిపించింది)

ఏప్రిల్ 1వ తేదీ, 2019 నుంచి మొదలుపెడతామని ఆన్ రికార్డు ఉందా? ఉంటే, సభ ద్వారా ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాను. గౌరవ చీఫ్ విప్ గారో లేక డిప్యూటీ సీ.ఎం. గారో ఏప్రిల్ ఫస్ట్, 2019 నుంచి ఈ పథకాలు అమలులోకి వస్తాయని అన్నారు. అన్ రికార్డు ఇది కరెక్టు అయితే, ఈ పథకాలన్నీ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి ఇంప్లిమెంట్ అవుతాయని ఈ సభ ద్వారా అనౌన్స్ చేయాలని కోరుతున్నాను. ఆ విషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సంవత్సరంలో ఏ నెల నుంచి ఈ

పథకాలకు ఎంతెంత బడ్జెట్ కేటాయిస్తారో చెప్పాలని కోరుతున్నాను. పక్క రాష్ట్రంలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడుగారు ఈ సంవత్సరం ఫిబ్రవరి ఒకటి నుండి వృద్ధులకు రూ.2000లు పింఛన్ ఇస్తామని ప్రకటించారు. అలాగే ఒక నిర్దిష్టమైన తేదీ ప్రకటించాలని తమరి ద్వారా మన ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నాను. అదేవిధంగా ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు వెళ్లుతుందా లేక ఫుల్ బడ్జెట్‌కు వెళ్లుతుందా అనే విషయాన్ని కూడా తెలియజేయాలి.

గవర్నర్ గారి ప్రసంగంలో 10 శాతం ఎస్టీలకు, 12 శాతం మైనారిటీలకు రిజర్వేషన్ కల్పిస్తామని అన్నారు. 16 ఏప్రిల్, 2017వ సంవత్సరంలో 10 శాతం ఎస్టీలకు మరియు 12 శాతం ముస్లిం రిజర్వేషన్ కోటా కల్పిస్తున్నట్లు బిల్లు పాస్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారు. ఈ విషయంలో క్లారిటీ కావాలి. ఇక్కడ ప్రింటింగ్ మిస్టేక్ ఉందా లేదా ప్రభుత్వ ఆలోచన మారిపోయిందా అనే విషయంలో స్పష్టత లేదు. గవర్నరు గారి ప్రసంగంలో 17వ పేజీలో 'మైనారిటీ' అనే పదాన్ని ఉపయోగించారు. 'మైనారిటీ' అంటే దాని కాన్సెప్ట్ పూర్తిగా మారిపోతుంది. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, పార్సీలు, జైనులు మరియు బుద్ధిస్టులు... ఇలా 6 కమ్యూనిటీలకు చెందినవారు నేషనల్ లెవెల్‌లో గానీ, రాజ్యాంగపరంగా గానీ చూసినప్పుడు మైనారిటీ కిందకు వస్తారు. ఈ ప్రకారం చేస్తూ రిజర్వేషన్ మారిపోయింది. టిఆర్ఎస్ మేనిఫెస్టోలో 10వ పాయింటులో ఎస్టీలకు 12 శాతం, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ రిజర్వేషన్లు అమలు చేయడం కొరకు కేంద్రంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. అంటే 12 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అనే కాన్సెప్టనే మార్చేశారా? ముస్లిం అనే పదం పోయి మైనారిటీ అనే పదం వచ్చింది.

నేను గౌరవ మంత్రిగారితో అడుగుతున్నా. గతంలో ముస్లిం అనే పదాన్ని మైనారిటీలుగా మార్చడం, అదే పదాన్ని గవర్నర్ గారు చదవడం వలన, దీని పూర్తి అర్థం మారిపోతోంది.

అలాగే మేనిఫెస్టోలో పొందుపరచిన బీడీ కార్మికుల పి.ఎఫ్. కటాఫ్ తేదీ గురించి కానీ, ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కాలం 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకి పెంచుతామని చెప్పిన విషయం గానీ, బయ్యారం స్టీల్ ప్లాంట్ విషయం గానీ, గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. అదేవిధంగా పెన్షన్‌దారుల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు,

ఉద్యోగుల పిఆర్‌సి మొదలైన అంశాలు ఎప్పటినుంచి అమలుచేస్తారనే విషయాన్ని తమరి ప్రసంగంలో చెప్పి ప్రజలకు అనుమానాలు పోగొట్టాలని కోరుతున్నాను.

అలాగే సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నిజం చేస్తామని అన్న విషయాన్ని తెలియజేస్తూ, ఈ పథకాలను ఏ తేది నుంచి అమలుచేస్తారో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

కోర్టుకు వెళ్ళవద్దు అని గౌరవసభ్యులు డి. రాజేశ్వరరావు గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు చెప్తున్నారు. సరే మేము కోర్టుకు వెళ్ళం. మాకు న్యాయం చేయండి. 134 సంవత్సరాల నేషనల్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మా నలుగురు సభ్యులు తీర్మానం చేసుకున్నారట. సి.ఎల్.పి. అయిపోయిందట. వాళ్ళని టిఆర్ఎస్‌లో మెర్జ్ చేసేశారు. వాళ్ళేమో ఇవ్వాళ్టి నుండి టిఆర్ఎస్., కాంగ్రెస్ పార్టీ ఖతం. మేము కోర్టుకు పోకుండా ఇంకెక్కడికి పోవాలి? మాకు న్యాయం ఎక్కడ జరగాలి?

గవర్నర్ ప్రసంగంలోనే ఈ విషయాలు మాట్లాడానికి ఉంటుంది, ఛైర్మన్ గారికి ఈ విషయం తెలుసు. జీవితమును మార్చుకో, ఇంకా సమయం ఉంది మార్చుకోవడానికి. ఒకరిపై ఇంకొకరు ద్వేషాలు చేయకూడదు. గతంలో రాజులు, ప్రభుత్వాలు మారాయి. ఇంకా సమయం ఉంది, తమకు తాము మార్చుకోడానికి.

మీరు గెలిచినందుకు సంబరపడవలసిన అవసరం లేదు. గతంలో బిజెపికి కేవలం ఇద్దరు ఎంపీలు ఉంటే, ప్రస్తుతం వారి ప్రభుత్వం ఉంది. మేము కూడా 1994లో కేవలం 26 మంది ఎమ్మెల్యేలు ఉండగా, 2004లో ప్రభుత్వము ఏర్పాటు చేయడం జరిగింది.

తేది: 22.02.2019

# ఉగ్రవాద దాడికి తీవ్ర ఖండన

ఛైర్మన్ సార్, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గౌరవ మంత్రివర్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు ఈ సభ తరఫున 'పుల్వామాలో జరిగిన సంఘటన'పై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు తెలుపుతున్నాను.

తీవ్రవాదం ఏ మతానికి సంబంధించిన అంశం కాదు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తీర్మానాన్ని మేము సపోర్ట్ చేస్తున్నాం. ఇటీవల తీవ్రవాద దాడులలో చనిపోయిన 40మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లకు మేము శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసహాయాన్ని సమర్థిస్తున్నాము. తీవ్రవాద సమస్య ఒక దేశానికి, లేక ఒక కులానికి సంబంధించినది కాదు. కావున తీవ్రవాదం ఒక మతానికి అంటగట్టడం సరైనది కాదు. కశ్మీర్ యువకులకు అనేక అంశాలలో వారికి తీవ్ర సంక్షోభానికి గురిచేస్తున్నారు. వారిపట్ల సరైన అవగాహన చేయాల్సిన అవసరముంది. మన ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌ని కూడా అలర్ట్ చేయాలి. ఇటువంటి సంఘటనలు జరగకుండా సరైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

తేది: 23.02.2019

# 2019-2020 బడ్జెట్‌పై ప్రసంగం

అధ్యక్షా, 2019-2020వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పూర్తిస్థాయి బడ్జెట్ కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ని ప్రవేశపెట్టడానికి గల కారణాలు ఏమిటని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించారు. భారీ మెజారిటీతో గెలిచిన తరువాత ప్రభుత్వం ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలకు మరియు ఈ రాష్ట్ర ప్రగతికి ఆదర్శవంతమైన బడ్జెట్‌గా ఉంటుందని ఆశించాము. కానీ, దురదృష్టం ఏమిటంటే, ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్ పెట్టింది కాబట్టి మేము కూడా ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్ పెడుతున్నామనే కారణాన్ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో ఎన్నికలు జరగవలసి ఉంది కాబట్టి ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్‌ను పెట్టారు. వచ్చే మే నెల తరువాత కేంద్రంలో ఏ ప్రభుత్వం వస్తుందో ప్రజల నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. కానీ, మన రాష్ట్రంలో ప్రజలు నిర్ణయం తీసుకున్నారు. ఐదు సంవత్సరాలకు గాను కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. అయినా కేంద్ర ప్రభుత్వం మీద నెపం పెట్టి తప్పించుకోవడం, ఇచ్చిన వాగ్ధానాలను ఎవరూ అడగకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ ప్రజల్ని మభ్యపెట్టి గెలుపొందటానికే ఈ ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్ కమ్ పార్లమెంట్ ఎన్నికల బడ్జెట్‌ని మేము భావిస్తున్నాము.

ఈ బడ్జెట్ ఎస్సీ, ఎస్టీ, బీసి మరియు మైనారిటీ సంక్షేమ వర్గాలకు అనుకూలంగా ఉంటుందని ఆశించాము. నాకు గత నాలుగు బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడే అవకాశం కల్పించారు, ఐదవసారి కూడా శాసన పరిషత్తు బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడే అవకాశమిచ్చారు. 2014-2015వ ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర మొదటి బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయలు పెట్టినప్పుడు, అంత సొమ్ము ఖర్చుపెట్టడం సాధ్యం కాదంటే సాధ్యమవుతుందని అన్నారు. అప్పుడు యాభై శాతం ఖర్చు దాటకుండా ఉంటే కొత్త రాష్ట్రం కదా అని సరే అనుకున్నాము. 2015-2016వ ఆర్థిక సంవత్సరానికి లక్షా పదిహేను వేల కోట్ల బడ్జెట్ పెట్టారు, కానీ ఖర్చు మాత్రం ఎంతైందనే విషయం తమరికి తెలుసు. ఎప్పుడు కూడా 60 శాతానికి మించి ఖర్చు కాలేదు. ప్రస్తుతం ఉన్న వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రిగారు, గత ఐదు సంవత్సరాలు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నారు. ఏ ఒక్క సంవత్సరం కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ఖర్చుకాలేదు. ఉదాహరణకు 2018-2019వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1,74,453 కోట్లు బడ్జెట్ పెట్టారు. మాకెవరికీ తెలపకుండానే రివైజ్డ్ బడ్జెట్ కూడా పెట్టారు. అప్పుడు ఇవి కాకి లెక్కలని మేము తెలిపాము. బడ్జెట్‌లో చూపించినంత ఆదాయం రాదు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెట్రోలు, డీజిల్ మరియు సెంట్రల్ ట్యాక్స్ నుండి వచ్చే భాగం తప్ప వేరే గ్రాంట్ రాదని తెలిసిన తరువాత కూడా, మేము చేసి చూపిస్తామని అన్నారు. ఎవరికీ తెలపకుండా బడ్జెట్‌కి రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేసి రూ. 12,500 కోట్ల రూపాయలు తగ్గించి బడ్జెట్‌ను రూ. 1,74,453 కోట్ల రూపాయల నుండి రూ. 1,61,856 కోట్లకు తగ్గించారు. ప్రస్తుతం 2019-2020వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1,82,000 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత సంవత్సరం జరిగిన మాదిరిగానే ప్రస్తుత సంవత్సరం కూడా జరగబోతుంది. మన లెక్కలు కాగితం మీదనే ఉంటాయి గానీ, అమలులో జరుగవు. ప్రస్తుత బడ్జెట్‌లో కూడా 60 శాతం నుంచి 65 శాతం కంటే ఎక్కువ ఖర్చు కాదని ఆన్ రికార్డ్ తెలియజేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాల నుంచి బడ్జెట్ స్పీచ్‌లను తమరు చూసినట్లయితే, ప్రతిసారి మేము అభ్యంతరం తెలిపినట్లుగానే ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు మరియు ఖర్చుకు చాలా తేడా ఉన్నదనే విషయం తమరికే తెలుస్తుంది.

ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని అంటున్నారు. మరొకవైపు చూస్తే అప్పుల మీద అప్పులు చేస్తూనే ఉన్నారు. మరి ఆదాయం ఎటుపోతున్నది, ఎందుకు అన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పులు అవుతున్నాయి? బడ్జెట్ మీద మాజీ ఆర్థికశాఖామంత్రి,

ప్రస్తుత వైద్య మరియు ఆరోగ్యశాఖామంత్రి గారు సమాధానం ఇవ్వబోతున్నారని అన్నారు. చాలా సంతోషం. ఈ విషయమైకూడా వారు సమాధానం ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మీ flagship programme లలో ఆసరా పింఛన్ పథకం ఒకటి. మా ప్రభుత్వ హయాంలో ఆసరా పింఛన్ రూ. 200 ఇచ్చిన మాట వాస్తవమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వెయ్యి రూపాయలు వరకు అందజేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రూ. 2,000 ఇస్తామని చెబితే ఇది సాధ్యం కాదని టిఆర్ఎస్ పార్టీ వారన్నారు. ఇప్పుడు ఆసరా పింఛన్ను టిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 2,016 కట్నం ఇస్తున్నట్లుగా ఇస్తున్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేశారు. కానీ, బడ్జెట్లో చూస్తే గత సంవత్సరం మాదిరిగానే రూ. 5,500 కోట్లు పెట్టారు. ప్రస్తుతం పింఛన్ తీసుకునే వారి వయస్సు 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించారు. కాబట్టి, పింఛన్ తీసుకునే వారిసంఖ్య పెరుగుతుంది కనుక పెట్టిన బడ్జెట్ సరిపోదని తమరికి తెలియజేస్తున్నాను.

అలాగే, 'కళ్యాణలక్ష్మి' మరియు 'షాదీ ముబారక్' వంటి పథకాలు చాలా పేరొందిన పథకాలు. ఈ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేము కూడా ఇచ్చాము కానీ, అప్పట్లో ఈ పథకానికి రూ. 25,000 ఉండేది. దానినే పేరు మార్చి షాదీ ముబారక్ అంటున్నారు. అప్పుడు దానికి వేరే పేరు ఉండేది. కానీ, కళ్యాణలక్ష్మి మాత్రం అదే పేరుతో ఉండేది. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి పథకాలను అందించడం సంతోషించవలసిన విషయమే. కాదని అనను. కానీ, గత సంవత్సరం ఎంత బడ్జెట్ పెట్టారో ఇప్పుడు కూడా అంతే బడ్జెట్ పెట్టారు. 218-2019 ఆర్థిక సంవత్సరానికి రూ. 14,450 కోట్లు పెడితే, ప్రస్తుత బడ్జెట్లో కూడా అదే మొత్తాన్ని పెట్టారు. ప్రభుత్వానికి ప్రజాదరణ రావడానికి ఈ పథకం కూడా ఒక ముఖ్యమైన కారణం. ఈ పథకానికి వేల, లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. పెళ్లి అయిపోయి సంవత్సరం అయినా కూడా ఎమ్మార్వో నుంచి గ్రామాలకు అక్కడి నుంచి ఎమ్మెల్యే వరకు ఫైల్ తిరుగుతూనే ఉన్నది, వీటిలో చాలా జాప్యం జరుగుతున్నది. అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వాన్ని సూచించేదేమంటే దీనిలో కొంచెం సులభ పద్ధతి ప్రవేశపెట్టి నిజంగా మీరు పేదవారికి ఆర్థిక సహాయం చేయాలనుకున్నప్పుడు జాప్యం లేకుండా చూడాలి. ఎన్నికల సమయంలో రూ. 1,00,80,000 పథకానికి విడుదల చేశారు. ఎన్నికలై నాలుగు నెలలు గడిచిన తరువాత కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలతో పాటు ఏ సంక్షేమ పథకానికి నేటివరకు ఒక్క

రూపాయి కూడా విడుదల చేయలేదు. ప్రతి సంవత్సరం, గత సంవత్సరంలో ఎంత సొమ్ము విడుదల అయిందనే విషయం మాకు తెలిసేది. ఇప్పుడు మాత్రం అధికారికంగా ఈ బడ్జెట్‌లో ఎంత విడుదల అయ్యిందో మాకు చూపించలేదు. గత సంవత్సరంలో ఎంత జాప్యం జరిగింది, ఎంత ఖర్చు అయింది ఆ వివరాలు చూపించలేదు.

'నిరుద్యోగ భృతి' పథకానికి వస్తే, మా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ భృతి కింద రూ. 3,000 ఇస్తామంటే టిఆర్ఎస్ ప్రభుత్వం కాదని అన్నది. కానీ సప్లిమెంటరీ బడ్జెట్‌లో రూ. 3,016 ఇస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం హామీనిచ్చింది. ఈ బడ్జెట్‌లో రూ. 1,800 కోట్లు కేటాయించారు. అది ఎప్పటినుంచి అమలవుతుందనే విషయం మాత్రం చెప్పలేదు. ఏప్రిల్ నెల నుంచి ఇస్తారా లేక ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అయిన తరువాత ఇస్తారా? బడ్జెట్‌లో నిధులను కేటాయించారే తప్ప దాని యొక్క విధివిధానాలు చెప్పలేదు. అధ్యక్షా, ఎంబిసిలకు (మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్) మూడు సంవత్సరాల కిందటి బడ్జెట్‌లో రూ. 1,000 కోట్లు కేటాయించారు. అసలు గత మూడు సంవత్సరాల నుంచి ఇదే సభలో ఏ ఏ కులాలను ఎంబిసిలలో పెట్టాలని గుర్తించారో చెప్పమని అడుగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేదు. అదే వెయ్యి కోట్ల రూపాయలను మూడు సంవత్సరాల నుంచి అని చూపిస్తున్నారు. ఇది కూడా అలాగే ఉంది. రూ. 1,000 కోట్లని బడ్జెట్‌లో పెట్టారు.

పెళ్ళి తరువాత ఎవరు పుడతారు అని తెలియకుండా బడ్జెట్‌లో పెట్టారు. 1800 ఎలా చేయగలుగుతారు? వారి కనీస వయోపరిమితి ఎంత? ఎంత వరకు చదువుకుని ఉండాలి అనే వివరాలు ఏవీ లేకుండా రూ. 1,800 కోట్లు అన్నారు. ఇది ప్రజలను, యువకులను మోసం చేయడం తప్పితే ఇందులో ఏమి నిజాయితీ లేదు. బిల్లుపై సమాధానం ఇచ్చేటప్పుడు ఏప్రిల్ 1, 2019వ సంవత్సరం నుంచి యువకులకు నిరుద్యోగ భృతి ఇవ్వబోతున్నారా లేదా? అలాగే ఏ కేటగిరీ వారికి ఇవ్వబోతున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకపోతే ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి గురించైతే గంటల తరబడి మాట్లాడుతున్నాం కానీ, అసలు ఏమి అభివృద్ధి జరగడం లేదు. మూడు ఎకరాల భూమిని ఇస్తామన్నారు కానీ, ఈ సంవత్సరం ఆ సబ్జెక్ట్‌నే తీసేశారు. ఎస్సీలకు భూమిని కొనే మంచి పథకం గురించి ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

దేశమంతటా ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేపడుతుంటే మనం ఉన్న కార్యక్రమాల్ని తీసివేయడం జరిగింది. గత సంవత్సరం ఎస్టీ బడ్జెట్‌కు దాదాపు రూ. 9,827 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 9,693 కోట్లను మాత్రమే కేటాయించారు. గూడెంలలో, తండాలలో సర్పంచ్ పదవులు ఇస్తామని వాటిని అభివృద్ధి చేస్తామని చెబుతూనే దాదాపు రూ. 134 కోట్ల బడ్జెట్‌ను తగ్గించడమైనది. ఏ కారణాల వలన ఈ వర్గాల వారికి బడ్జెట్‌ను తగ్గించడమైందో తెలియజేయాలి.

అదేవిధంగా, బడ్జెట్‌లో ఎస్సీలకు కేవలం రూ. 123 కోట్లు మాత్రమే పెంచడం జరిగింది. వారికి కేటాయించిన నిధులను పెంచమని అడిగితే పూర్తిస్థాయి బడ్జెట్‌లో పెంచుతామని చెబుతున్నారు. ఈ సమాధానం అంత సరైనది కాదు. దయచేసి ఎస్సీ, ఎస్టీ కులాలవారికి నిధుల కేటాయింపు విషయంలో న్యాయం చేయాలని కోరుతున్నాను. తగ్గించిన నిధులను అప్రాప్రియేషన్ బిల్లులో పెంచాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో భూకేటాయింపులకు ఎక్కడా ఒక రూపాయి కూడా కేటాయించలేదు. భూములు కొంటామా లేదా, ఈ స్కీమ్ ఉన్నదా లేదా, ఉంటే దీనికి ఎందుకు డబ్బులు కేటాయించలేదు అనే విషయంలో స్పష్టత ఇవ్వాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక మైనారిటీల విషయానికి వస్తే గత సమావేశాలలో హోమ్ మినిస్టర్‌గారు వారికి కేటాయించిన రూ. 2,000 కోట్లకుగాను, కేవలం రూ. 751 కోట్లను విడుదల చేసిన విషయం వాస్తవమేనని, మిగిలిన నిధులను త్వరలోనే విడుదల చేస్తామని హౌజ్‌లో హామీ ఇచ్చారు. కాని గౌరవ గవర్నర్‌గారు సభను అడ్రస్ చేసి ఇప్పటికి ఇరువది రోజులు అయిపోయింది. రూ. 2,000 కోట్లకు గాను రూ. 900 కోట్లు మాత్రమే ప్రస్తుతం విడుదల కావడం జరిగింది. అంటే, కేవలం 45 శాతం నిధులు మాత్రమే విడుదలయ్యాయి. అదేవిధంగా బడ్జెట్‌లో పేరుకే కొన్ని వేల కోట్లు చూపించారు కానీ, ఎస్సీలకు 50 శాతం నిధులు కూడా విడుదల కాలేదు. వెనుకబడిన కులాల వారికి ఎందుకు మోసం చేస్తున్నారు? ఎందుకు చిన్నచూపు చూస్తున్నారు? ఎస్టీలకు, మైనారిటీలకు 45 శాతం నిధులు కూడా విడుదల కాలేదు. ఒక్క సంవత్సరమైనా కనీసం 90 శాతం నిధులను విడుదల చేశారా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉమెన్, మైనారిటీలకు ఎప్పుడన్నా పూర్తి బడ్జెట్ విడుదల చేశారా? ఎప్పుడు కూడా 70 శాతం కంటే ఎక్కువగా నిధులు విడుదల చేయలేదు. ఈ సంవత్సరం అయితే 45 శాతం నిధులు

మాత్రమే విడుదల చేశారు. దయచేసి సంబంధిత మంత్రిగారు నిధుల విడుదల గురించి హామీలు ఇవ్వాలని కోరుతున్నాను.

ఉర్దూ అకాడమీకి కేటాయించిన రూ.18 కోట్లకు గాను సుమారు రూ.2 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఒక్క రెసిడెన్షియల్ పాఠశాలలకు తప్ప మిగిలిన వాటికి నామమాత్రంగానే నిధులను విడుదల చేశారు. ఉర్దూ భాషపై సవతితల్లి ప్రేమ చూపుతున్నారు. ఉర్దూ కంప్యూటర్ సెంటర్లు మూతపడి ఉన్నాయి.

మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉర్దూ అకాడమీకి సంబంధించిన ఉద్యోగులు శ్రీ ఈటెల రాజేందర్ గారి దగ్గరకు వెళితే, వారు లీడర్‌గా ఉండి వారి హక్కుల కోసం ధర్నాలు చేశారు. కానీ నేడు మీరే పరిష్కరించుకోలేకపోయారు. ఇదే హౌజ్‌లో వారు హామీ ఇచ్చి తన ఛాంబర్‌లో తగిన నిర్ణయం కూడా తీసుకుంటామన్నారు. కానీ నేటికీ దాని గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. 43 కంప్యూటర్ సెంటర్లు మూతపడిఉన్నాయి. 5 సం॥లలో ఎటువంటి ప్రగతి లేదు. ఈ విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

అదేవిధంగా, వ్యవసాయ రంగానికి వచ్చినట్లైతే, 2014వ సంవత్సరంలో రైతులకు లక్ష రూపాయల లోనును 4 విడతలలో మాఫీ చేస్తామన్నారు. ఈ సంవత్సరం కూడా రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ ఇస్తామన్నారు కానీ, బడ్జెట్‌లో మాత్రం రూ.6,000 కోట్లు మాత్రమే కేటాయించారు. నేను అడిగేదేమంటే పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఒకేసారి లక్ష రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తారా? లేక నాలుగైదు విడతలలో రుణమాఫీ చేస్తారా? వీటికి సంబంధించి వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారా లేదా అని 54 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. మేనిఫెస్టోలో లక్ష రూపాయలు రైతు రుణమాఫీ అని ఉంది కానీ దాని గురించి క్లారిటీ లేదు. ముఖ్యమంత్రిగారు చాలా చోట్ల బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఒకేసారి రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. దానికి సంబంధించిన రికార్డు కూడా నా దగ్గర ఉంది. ఒకే విడతలో రుణమాఫీ చేస్తారా? లేక నాలుగైదు విడతలలో చేస్తారా అనే విషయమై మాకు క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇది రైతులకు సంబంధించిన చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి, తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

రైతుబంధు పథకంలో రైతులకు పంట పెట్టుబడి కోసం గత సంవత్సరం రూ. 8,000లు అందజేశారు. ఎన్నికలప్పుడు దానిని రూ. 10,000లుగా పెంచుతామన్నారు. ఇప్పుడు బడ్జెట్‌లో రూ. 10,000లు చూపించారు. గత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ. 12,000 కోట్లను కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో కూడా రూ. 12,000 కోట్లను మాత్రమే కేటాయించారు. సంబంధిత పథకంలో రూ. 8,000లను రూ. 10,000లకు పెంచిన తరువాత రూ. 12,000 కోట్లనే కేటాయిస్తే ఏవిధంగా సరిపోతాయి? ప్రస్తుత బడ్జెట్‌లో ఎక్కడా ఈ పథకానికి సంబంధించిన నిధులను పెంచలేదు. అంటే వారు చేసిన మ్యాజిక్ ఏంటో మాకు అర్థం కావడంలేదు. రైతుబంధు పథకం కింద ఖరీఫ్ పంటకు డబ్బులను తీసుకుంటే, రెండవ విడతలో రబీ పంటను వేసేవారు ఖరీఫ్‌లో ఎంత పంట వేశారు, ఆ పంట ఎంత వచ్చింది, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖవారు నిర్ధారించాలని జీ.ఓ.నెం. 231, తేది 04.04.2018 పేరా–7లో దీనికి సంబంధించిన వివరణ ఇచ్చారు. ఉదా: పది ఎకరాల పంటకు డబ్బులు తీసుకున్నారు, పది ఎకరాలలో పంట వేశారు. తరువాత రబీ పంటను ఎన్ని ఎకరాలలో వేస్తారో అంతే డబ్బుకు అర్హులుగా ఉంటారు అనే విధంగా ఉండాలి. అయితే ఆవిధంగా కాకుండా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాతో కలిపి అందరికీ వ్యవసాయశాఖ నుండి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు జమ అయ్యాయనే సమాచారం వచ్చింది. కానీ రోజు వరకు జమ కాలేదు. ఆన్ రికార్డు చెబుతున్నాను కావాలంటే దర్యాప్తు చేయండి. నాకు రామాయం పేటలో 14 ఎకరాలు, నేను పుట్టిన గ్రామమైన మాచారెడ్డిలో 14 ఎకరాలు, కామారెడ్డిలో 14 ఎకరాల పొలాలు ఉన్నాయి. గత సంవత్సరపు ఖరీఫ్ పంట సమయంలో దాదాపు రూ. 1,22,000లు పంట పెట్టుబడి డబ్బులు వచ్చాయి. కానీ రబీ పంటకు సంబంధించిన డబ్బులు ఇప్పటి వరకూ రాలేదు. ఎన్నికల కంటే ముందు సమాచారం మాత్రం వచ్చింది కానీ డబ్బు మాత్రం ఇప్పటి వరకు రాలేదు. ప్రభుత్వ జీ.ఓ.లో దీనికి సంబంధించిన వివరణ సరిగ్గా లేదు. నేను రబీ పంటకు డబ్బు తీసుకోవడానికి అర్హుడిని కాను.

రామాయంపేటలో ఉన్న పొలంలో మూడుబోర్లు పాడైపోవడం వలన, మూడు ఎకరాల్లో పండ్ల తోటలకు సంబంధించిన పంట వేశాను కాబట్టి, మిగిలిన తొమ్మిది ఎకరాల పంట పెట్టుబడి డబ్బులను వాపస్ చేయాలి. ఆ జీ.ఓ.లో క్లారిఫికేషన్ ఇస్తే డబ్బులు వాపస్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వకపోతే శిక్ష పడవచ్చు లేదా

కేసు కూడా కావచ్చు. అందుకు సంబంధించిన జీ.ఓ. ఉంది కాని అమలు గురించి ఎక్కడా లేదు. దీనికి సంబంధించిన ప్రశ్నలు ఎవరైనా అడగవచ్చు. ఇప్పుడు నేను అడుగుతున్నాను. Government should clarify whether it is right or wrong లేకపోతే ఆ జీ.ఓ. నుండి ఆ సబ్జెక్ట్ తీసివేయండి. కాదంటే 'ఖరీఫ్, రబీ పంట ఏదన్నా వేయండి, వేయకపోండి, మీకు పొలం పట్టా ఉంది కదా దాని తాలూకు డబ్బులు తీసుకుపోండి. బీదవాళ్ల డబ్బులు మేము పంచుతం తీసుకుపొండి' అనే విధంగా ఒక జీ.ఓ. ఇవ్వండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల వర్గాలలోనే కాకుండా అన్ని వర్గాల్లో రైతులు ఉంటారు. కాని ధనవంతులైన రైతులకు డబ్బుతో ఏం అవసరం ఉంటుంది?

అధ్యక్షా, వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి, అభ్యంతరం ఉంటే ఆ పదాన్ని తొలగించండి. రైతులకు రూ. 1,000 కోట్లు అప్పు తెచ్చి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నేను కూడ రైతును, నాకు భూమి ఉంది. కాని వ్యవసాయం చేయడం లేదు. డబ్బులు వచ్చాయి. జీ.ఓ. ప్రకారం వ్యవసాయం చేయకుంటే క్రిమినల్ కేసు బుక్ చేస్తామంటున్నారు.

కాబట్టి, నేను హౌజ్‌లో డిక్లేర్ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకుంటే మాత్రం నేను క్రిమినల్‌ను, ఛీటర్‌ని అయిపోతాను. అందుకని రెండవ విడత పంట పెట్టుబడి డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కాగానే వెంటనే వాటిని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వబోతున్నాను. ఎందుకంటే ప్రభుత్వ జీ.ఓ. 231 పేరా–7లో ఉంది. కావాలంటే అధ్యక్షా ఒక కాపీని తమరికి కూడా పంపిస్తాను. ఇది రూ. 12,000 కోట్లకు సంబంధించిన ముఖ్యమైన పథకం.

రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చి రైతులకు ఇచ్చింది. నాకు కెనడా నుండి ఫోను వచ్చింది. నాకు రూ. 2 లక్షలు మంజూరైనాయి. నేను వచ్చి తీసుకోవచ్చా. ప్రపంచంలోనే వ్యవసాయం చేయకుండా డబ్బులు ఇవ్వడం అనేది ఇదే ప్రథమం. ఎల్.బి. నగర్‌లో నాకు తెలిసిన ఒక వ్యక్తికి ఉన్న భూమిలో భవన నిర్మాణం పది సంవత్సరాల క్రితం జరిగింది. ఆయన భూమి ఇంకా వ్యవసాయ భూమిగానే రెవెన్యూ రికార్డులో ఉండడం వలన అతనికి కూడా డబ్బు వచ్చింది.

అమెరికా, కెనడా నుంచి ఫోన్లు వస్తున్నాయి. మీయొక్క అకౌంట్‌లో డబ్బులు వచ్చాయి. తీసుకోవడం లేదని అడుగుతున్నారు. లీగల్‌గా అయితే జీ.ఓ. 243 ప్రకారం నీ భూమి

వ్యవసాయ భూమి కాదు కాబట్టి నీవు ఆ డబ్బులు తీసుకోవడానికి అర్హుడివి కావు. ప్రభుత్వం ఈరోజు కాకపోయినా రేపు అయినా నోటీసు ఇస్తుందని నేను చెప్పాను. ఇప్పుడైతే సంతోషంగా ఉన్నావు. తరువాత కష్టాల్లో పడతావు. డబ్బులు తిరిగి ఇవ్వమని నేను చెప్పడం జరిగింది. ఆ వ్యక్తి డబ్బులు తీసుకున్నాడో లేదో నాకైతే తెలియదు.

కొత్త ఇల్లు కట్టి సంతోషిస్తారు కాని 3 సంవత్సరాల తరువాత సమస్యలు మొదలౌతాయి. కాబట్టి, ప్రభుత్వం ఓట్ల గురించే కాకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలి. కాబట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం న్యాయం చేస్తుందని ప్రజలు అనుకున్నారు, ఈ కార్యక్రమం official voting purchasing ఒక విధానంగా కాకుండా, బీదరైతులకు ఆ డబ్బులు అందాలి. మొన్న వచ్చిన తుఫాను తాకిడికి మామిడి, పత్తి మొదలగు పంటలకు చాలా నష్టం జరిగింది. అలాంటి నష్టం జరిగినప్పుడు నష్టపరిహారం ఇచ్చే విషయంలో ఎక్కడా కూడా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఆ విషయం గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక భూరికార్డుల ప్రక్షాళన విషయానికి వస్తే ధరణి వెబ్‌సైట్ ఏర్పాటు చేశామన్నారు. ఆ వెబ్‌సైట్ పని చేయడం లేదు. అధ్యక్షా, ఛైర్మన్‌గారు అనుమతిస్తే వారి ఛాంబర్ నుంచి తమ భూమి గురించి మరియు నా భూమి గురించి ధరణి వెబ్‌సైట్‌లో వివరాల గురింంచి సెర్చ్ చేస్తే అది ఫెయిలైపోతుంది. ఇప్పటివరకూ ఫేజ్-1లో 60 శాతం మరియు ఫేజ్-2లో 30 శాతం కూడా ఇంకా పూర్తి కాలేదు. కాబట్టి వాటి విషయంలో తప్పనిసరిగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నీటిపారుదల రంగం విషయానికి వస్తే, గత సంవత్సరం రూ. 25,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించగా, ఈ సంవత్సరం రూ. 22,000 కోట్ల బడ్జెట్‌ను మాత్రమే కేటాయించారు. గత సంవత్సరంతో పోల్చి చూస్తే, ఈ సంవత్సరంలో బడ్జెట్‌ను తగ్గించారు. నీటిపారుదల రంగానికి తక్కువ నిధులు కేటాయిస్తే, కోటి ఎకరాలకు సాగునీటిని ఏవిధంగా అందిస్తారనేది తెలియజేయాలి. నీటిపారుదల రంగానికి నిధులు ఎందుకు ఎక్కువగా అవసరమవుతున్నాయంటే,

ఈనాడు నాలుగు, ఐదారు లిఫ్టుల ద్వారా నీరందివ్వడం సంతోషం. నీటిపారుదల రంగానికి రూ. 22,000 కోట్లు కేటాయించామని అంటున్నారు. అంత బడ్జెట్ కేటాయించినట్లు ఎక్కడ కనిపించలేదు. ప్రతి సంవత్సరం రికరింగ్ ఛార్జీలు పెరుగుతూనే ఉన్నాయి. సెంట్రల్ వాటర్ కమిషన్ వారు చెప్పిన లెక్కల ప్రకారం లిఫ్ట్ ద్వారా ఒక ఎకరాకు నీళ్లందించడానికి రూ. 74,000 ఖర్చు అవుతుంది. కానీ, మనకు ఒక ఎకరం భూమి ద్వారా కేవలం రూ. 35,000 ఆదాయం వస్తోంది. అంటే, ఆదాయానికి, ఖర్చుకు వందశాతం వరకు తేడా ఉంది. మనం పంట పండించి అమ్మితే, దాదాపు రూ. 25,000 నుండి రూ. 35,000 వరకు ఆదాయం వస్తోంది. కానీ పంట వేసినా, వేయకపోయిన ఒక ఎకరానికి దాదాపు రూ. 74,000 ఖర్చు వస్తోంది. ఈ లెక్కలన్నీ సెంట్రల్ వాటర్ కమీషన్ వారి నుండి వచ్చినవే. ఇవన్నీ నేను వేసుకున్న లెక్కలు కావు, తమరికి తెలియనిది ఏమిలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా ఎందుకు ప్రకటించలేదు? పోలవరం ప్రాజెక్టుకకు నిధులు పెంచినప్పుడు, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎందుకు నిధులు పెంచలేదు? నాలుగున్నర సంవత్సరాల నుండి రీ-డిజైన్, రీ-ఇంజనీరింగ్ పేరు మీద చేసిన పొరపాట్ల వల్ల, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 90 శాతం గ్రాంటులో ఒక్క రూపాయి కూడా రాలేదు. మన రాష్ట్ర ప్రజలు చెమటోడ్చి సంపాదించిన కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టారు. నీటిపారుల రంగ విషయంలో స్పష్టత ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

సాగునీరు వద్దని అనడంలేదు. వాటికి కేటాయించిన నిధులను పెంచాలని కోరుతున్నాను.

నన్ను సూటిగా అడగడం కాదు. ఛైర్మన్ గారి ద్వారా ప్రశ్నించండి. ఛైర్మన్‌గారు సమాధానం చెప్పమంటే చెబుతాను.

నీటిపారుదల రంగంలో ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించాలని వివరంగా చెప్పాము. ఈ ప్రాజెక్టు రోజురోజుకు ఆచరణలోకి వస్తున్నప్పుడు రికరింగ్ ఛార్జీలైన కరెంటు ఖర్చు, పంపు ఛార్జీలు, జీతాలు మొదలగునవన్నీ పెరుగుతాయి. గతంలో రూ. 25,000 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 22,000 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపుగా రెండున్నరవేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను తగ్గించారు. ప్రతి సంవత్సరం ధరలు పెరుగుతున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ వారు చెప్పిన విషయాన్నే నేను చెబుతున్నాను.

అందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ వారి నుండి ఒక్క రూపాయి కూడా గ్రాంటు రాదని, మొత్తం ఖర్చులకు మన రాష్ట్ర ఖజానా మీద ఆధారపడాల్సిందేనని అంటున్నాము తప్ప, బడ్జెట్ పెంచాలా? తగ్గించాలా? అనేది ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది.

అలాగే, 2017వ సంవత్సరంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీటిని అందిస్తామని అన్నారు. కానీ, 2017, 18వ సంవత్సరాలు పోయి 2019వ సంవత్సరంలోకి వచ్చినా కూడా ఇప్పటివరకు త్రాగునీటికి అందివ్వలేదు. 2019, ఏప్రిల్ మాసం వరకు అందిస్తామని అన్నారు. అప్పటివరకైనా మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటని అందిస్తారా? లేదా? లేకపోతే ఆ తేదీని కూడా మారుస్తారా అనేది తమరి ఇష్టం. అధ్యక్షా, తమరి ద్వారా ఒక స్టడీ కేస్‌ను తీసకొస్తూ, ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను. నాది కామారెడ్డి నియోజకవర్గం అనే విషయం అందరికీ తెలిసినదే. మిషన్ భగీరథ పథకం కింద గోదావరి మూడో లిఫ్ట్ నుండి కామారెడ్డికి నీళ్ళు వస్తున్నాయి. అలాగే, తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిద్ధిపేటలో కూడా ప్రవేశపెట్టిన కొన్ని మంచి పథకాలున్నాయి. శాసన పరిషత్తు నుండి కేటీఆర్ గారు శాసనసభ నుండి గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు. గతంలో ప్రవేశపెట్టిన మంచి పథకాలను ఆదర్శవంతమైన పథకాలుగా రాష్ట్రానికి తీసుకురావాలి.

ఈరోజు వరకు కామారెడ్డి మున్సిపాలిటీకి రూ.4,85,85,000 కరెంటు బిల్లు వచ్చింది. ఇది కేవలం త్రాగునీటికి సంబంధించిన బిల్లు. నల్లాలగుట్ట దగ్గర శ్రీరాంసాగర్ నుండి ఐదు కిలోమీటర్ల వరకు నీటిపారుదల ప్రాజెక్టు ద్వారా నీటిని తోడినందుకు ముప్పై కోట్ల రూపాయల బిల్లు వచ్చింది. దానికి పంచాయతీరాజ్ శాఖ వారు మా దగ్గర నిధులు లేవని అన్నారు. మున్సిపాలిటీ వారు మాకెందుకు ఇంత తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తున్నారని అంటున్నారు. కామారెడ్డి మున్సిపాలిటీకి నాలుగుకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. కానీ వారికి అయ్యే ఖర్చు తొమ్మిది కోట్ల రూపాయలు. అందులో రెగ్యులర్‌గా రెండు కోట్ల రూపాయలు వీధిదీపాలకు, మోటర్ బిల్లులకే ఖర్చు అవుతున్నాయి. ఒక్క రూపాయి కూడా జీతాలకు, సఫాయీలకు లేవు. ఈరోజు రూ.4,85,85,000 కరెంటు బిల్లు బకాయిగా ఉంది. ఈ విధంగా ప్రతి మున్సిపాలిటీ లెక్కచూస్తే, మీరిచ్చిన మొత్తం మూడు వందల మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకీ భవిష్యత్తులో వచ్చే రికరింగ్ ఛార్జీలైన కరెంటు

బిల్లుగానీ, పైపులు పగిలిపోతే రిపేర్లకు గానీ, మీటర్ ఫిక్సింగ్‌కు అయ్యే ఖర్చులకు సరిపోదు. ఇంత తక్కువ బడ్జెట్‌తో ఈ పథకం ఏ విధంగా నడుస్తోంది? మనం ఫిల్టర్ ఇంట్లో పెట్టుకుంటే ప్రతి ఆరు నెలలకొకసారి ఫిల్టర్ యొక్క క్యాండిల్స్‌ను మార్చకపోతే ఆ ఫిల్టర్ పనిచేయదు. అలాంటిది లక్షల రూపాయలు పెడుతున్న ఇంతపెద్ద పథకమైన మిషన్ భగీరథ నిర్వహణకు ఎలాంటి కేటాయింపులు లేవు. ఈ విషయంలో స్పష్టతనివ్వాలని కోరుతున్నాను.

ఉచితంగా నల్లాల ద్వారా త్రాగునీరు అందిస్తామని అన్న తరువాత దీనికి ఎక్కడ నుండి వస్తాయి? ఆకాశం నుండి అయితే రావు కదా! కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వదు. మీరు బడ్జెట్‌లో చూపించలేదు. ప్రజల కోసం చేశారా? మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఎటువంటి రాబడి లేదు. వారు ఎక్కడ నుండి నిధులు తీసుకొచ్చి ఖర్చు పెడతారు? నేను స్టడీ చేస్తే, ఈరోజుకు కామారెడ్డి మున్సిపాలిటీ రూ. 4,85,85,000 విద్యుత్ బిల్లు బకాయి ఉంది. విద్యుత్తు శాఖ వారే విద్యుత్ బిల్లు కట్టాలని నోటీసు పంపించారు. వీధిదీపాలు మరియు మోటార్ బిల్లులకు ప్రతినెలా దాదాపు రూ. 17 నుండి 20 లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తోంది. మిషన్ భగీరథ, కాకతీయ నీటిపారుదల ప్రాజెక్టులు ఫ్లాగ్‌షిప్ ప్రొగ్రామ్‌లు కాబట్టి, ఈ పథకాల మీద ప్రభుత్వం ఎటువంటి స్పష్టతనివ్వడం లేదు. తమరి ద్వారా గౌరవమంత్రులు ఈటెల రాజేందర్‌గారిని కోరుతున్నదేమంటే, రాష్ట్రంలో ఒక మున్సిపాలిటీకి, గ్రామ పంచాయతీకి మరియు కార్పొరేషన్లకు ఎంత ఖర్చు అవుతుందో స్పష్టం చేయలేదు. వీటన్నింటికీ బడ్జెట్ ఎవరు కేటాయిస్తారు?

ఇకపోతే, గొర్రెల పంపిణీ విషయంలో రిసైక్లింగ్ జరుగుతోందని ప్రతిరోజూ వార్తాపత్రికల్లో వస్తోంది. గొర్రెల పంపిణీ విషయంలో రిసైక్లింగ్ ఎందుకు జరుగుతుందో విచారించి, రిసైక్లింగ్ చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు చేపడుతున్నారో తెలియజేయాలని తమరి ద్వారా అడుగుతున్నాను.

అలాగే, యం.బి.సి. కార్పొరేషన్‌కి రూ. 1,000 కోట్లు కేటాయించారని అంటున్నారు. మూడు సంవత్సరాల నుండి యం.బి.సి. కార్పొరేషన్‌కి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదు. ఆ కార్పొరేషన్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పేరుకే యం.బి.సి. అని అంటున్నారు. కానీ, ఈ రోజువరకు విధివిధానాలను నిర్ణయించలేదు. యం.బి.సి. కార్పొరేషన్‌కు ఎందుకు రూల్స్ ఫ్రేమ్ రూపొందించలేదు? వారిని ఎందుకు చిన్నచూపు చూస్తున్నారు? మూడు

సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం రూ. 1,000 కోట్లు కేటాయించామని అంటున్నారు. అసలు రూ. 1,000 కోట్లు అనే పదాన్ని తీసేయండి. లేదంటే ఖర్చు అయినా చేయండి. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా కాగితం మీద చూపించి వేయి కోట్లు ఖర్చు చేసినా ఫలితం లేదు. వారు ఊరిస్తున్నారు. ఇవిగో మామిడిచెట్లు, కాయలు కాస్తాయి అని. అవి ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం విషయానికి వస్తే, గతంలో తెలంగాణ ప్రభుత్వం 2014–2018వ సంవత్సరం వరకు ఒకే హామీ ఇవ్వడం జరిగింది. 2,77,000 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని ఇచ్చిన హామీలో 19,000 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించామని గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పి ఒక వారం రోజుల క్రితం ఇదే సభలో సర్క్యులర్ రూపంలో రాతపూర్వకంగా ప్రభుత్వం ఇచ్చింది. మీరు దానినే పునరావృతం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వడమే కాకుండా, ఎవరికైతే సొంత ఇండ్ల స్థలాలు ఉన్నాయో వారికి ఆరు లక్షల రూపాయలు అందజేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అసలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించకపోతే ఆరు లక్షల రూపాయలు ఎక్కడి నుండి తెచ్చిస్తారనే విషయాన్ని కూడా వివరించలేదు. మొదటి సంవత్సరం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఇంత బడ్జెట్ కేటాయిస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత ఇళ్లు ఉన్న వారికి ఇందిరమ్మ పథకం ద్వారా నిధులను కేటాయిస్తే, వారే ఇళ్లను నిర్మించుకునేవారు. ఆవిధంగానే ఇప్పుడు కూడా సొంత స్థలం ఉన్నవారిని నిధులను కేటాయిస్తే, చిన్న ఇళ్లు అయినా సరే చక్కగా నిర్మించుకోవచ్చు. ఈవిధంగా చేయాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. భూమి ఉన్న వారికి బడ్జెట్‌ను కేటాయిస్తామని ఎక్కడా పొందుపరచలేదు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించుకోవాలంటే సొంత స్థలం లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. వారికి ఎక్కడో ఊరిబయట 12 నుండి 20 ఇళ్లను నిర్మించి వాటిలో లాటరీ తీస్తారు. ఆ లాటరీ ఏ కులాల వారికి తగులుతుందో తెలియదు. సామాజిక న్యాయంలో అందరికీ తెలిసిన విషయం ఏమంటే, ఒక కులం వారంత ఒకే దగ్గర ఉండాలని, పద్మశాలీలంత ఒకచోట, ముస్లింలంతా ఒకచోట, కులాల వారీగా నివసించే అలవాటు ఉంటే వారు ఉండే కాలనీల సమీపంలో మాస్క్, టెంపుల్ ఉంటాయి. వీరు కట్టే ఇళ్లు కూడా అదేవిధంగా కట్టి ఇస్తే బాగుంటుంది.

మచ్చుకు రెండు, మూడు చోట్ల చూసినప్పుడు ఇంట్లో వెళ్లమంటే వెళ్లకుండా బయటికి వచ్చేశారు. నేను చస్తే, నాకు ఆపద వస్తే నాగతి ఏం కావాలి అన్న కాన్సెప్ట్ మన దగ్గరుంది.

అధ్యక్షా, డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో స్పష్టతనివ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇకపోతే, రోడ్లు మరియు భవనాల శాఖ విషయానికి వస్తే, బడ్జెట్‌లో రోడ్ల కోసం ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించనప్పుడు వేల కిలోమీటర్ల వరకు రోడ్లు వేస్తామని ఎలా చెబుతున్నారు? తరువాత అయినా నిధులు కేటాయిస్తారో, లేదో తెలియదు. ఏ కార్పొరేషన్ నుండి ఎంత లోన్ తెస్తారు? రోడ్ల భవనాల శాఖకు ఎంత బడ్జెట్‌ను కేటాయిస్తారనే స్పష్టతనివ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే, విద్యాశాఖకు కూడా బడ్జెట్‌ను తగ్గించారు. గతం సంవత్సరంలో రూ. 13,227 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 12,220 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపు రూ. 1,007 కోట్లు తగ్గించేశారు. ఇప్పటికే విద్యాపరంగా చూస్తే ఇరవై తొమ్మిది రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. ప్రతి సంవత్సరం సుమారు నాలుగువేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. అలాంటి సమయంలో పాఠశాలల సంఖ్యను పెంచే బదులు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించామని అంటున్నారు. ఐదు వందల రెసిడెన్షియల్ పాఠశాలలు, కొన్ని లక్షల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. మా చీఫ్ విప్‌గారి వృత్తి ఉపాధ్యాయ వృత్తే కాబట్టి, ప్రభుత్వ పాఠశాలలు మూడపడిపోతున్న విషయాన్ని వారుకూడా ప్రభుత్వానికి తెలియజేయాలి. ఏమైనా అంటే రెసిడెన్షియల్ పాఠశాలలు లేకపోతే ప్రైవేట్ పాఠశాలలు అంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల వారు ఫీజుల పేరుతో ప్రజలు దోచుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలని ఇదే సభలో చాలాసార్లు చర్చించిన కూడా అమలుకాలేదు. విద్యాపరంగా బడ్జెట్‌ను కేటాయించకుండా తగ్గిస్తున్నారు. విద్యారంగం అతి కీలకం కాని మీరు రూ. 1,000 కోట్లు తగ్గించి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.

అలాగే, వైద్య మరియ ఆరోగ్య రంగం విషయానికి వస్తే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో ప్రజలకు సరైన చికిత్స అందించడం లేదని ప్రతిరోజూ వార్తాపత్రికల్లో చూస్తున్నాము. గౌరవనీయులైన గవర్నర్ గారకి కూడా చెప్పడం జరిగింది. కానీ, దానికి రూ. 2,000 కోట్లు బడ్జెట్ తగ్గించారు. విద్యా మరియు ఆరోగ్య శాఖలో నిధులు పెంచే

బదులు తగ్గిస్తున్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ. 7 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 5 కోట్లు మాత్రమే కేటాయించారు. మాతా, శిశు సంక్షేమం కోసం రూ. 2,900 కోట్లు కేటాయిస్తే, వాటిని రూ. 1,600 కోట్లకు తగ్గించారు. మాతా, శిశు సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ 15% తగ్గించారు. గత సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం విద్యా, వైద్య మరియు మాతా, శిశు సంక్షేమం, రోడ్లు & బి.సి. వెల్ఫేర్‌శాఖలో కూడా బడ్జెట్ తగ్గించారు.

రాష్ట్ర జనాభాలో 52 శాతంగా ఉన్నటువంటి బీసీల సంక్షేమం కోసం గత బడ్జెట్‌లో 5,920 కోట్ల రూపాయలు కేటాయించగా, ప్రస్తుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో 4,528 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. గత సంవత్సరం కంటే ఈ బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి 1,5600 కోట్ల రూపాయలు తగ్గించారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి గత బడ్జెట్‌లో 15,000 కోట్ల రూపాయలు కేటాయించి, ఈ బడ్జెట్‌లో కేవలం 8,000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం వల్ల, పంచాయతీరాజ్ శాఖకు సుమారు 50 శాతం కేటాయింపులు తగ్గాయి. సుమారు 3,000 తాండాలను, గూడేలను గ్రామపంచాయతీలను చేయడం జరిగింది. గ్రామ పంచాయతీలకు వనరులు అందించే విషయంలో 12, 13, 14వ ఆర్థిక సంఘాల నుంచి వచ్చినటువంటి నిధులే తప్ప జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు, గ్రామ పంచాయతీలకు గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రం ఒక్క రూపాయలు కూడా కేటాయించలేదు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధుల్లో నుంచే విద్యుత్ శాఖ కరెంటు బిల్లులను కట్ చేసుకోవడం జరుగుతోంది. వీటికై బడ్జెట్‌లో ఏ ఒక్క రూపాయి కూడా కేటాయించకపోతే గ్రామపంచాయతీలు ఏవిధంగా అభివృద్ధి చెందుతాయి.

చాలా సంతోషం. తాండాలను, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు కానీ వాటికి కావలసిన నిధులను కేటాయించలేదు. మరి వారి నుండి ట్యాక్సులను వసూలు చేస్తారా. ఈ నిధులను ట్యాక్స్‌ల ద్వారా సమకూర్చుకుంటారా లేదా కేంద్రప్రభుత్వం ఇస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రాంట్లు ఏమైనా ఇస్తుందా అనే విషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి 5 సంవత్సరాల కాలానికి 40వేల కోట్ల రూపాయలు గ్రాంటు వస్తుందని సంవత్సరాల వారీగా లెక్క చూపించారు. ఆ నలభైవేల కోట్లకు మరో నలభైవేల కోట్ల రూపాయలని కలిపి రాష్ట్రం, కేంద్రం చెరో 50 శాతం

చొప్పున నిధులను గ్రామాలకు ఇస్తారా? రహదారులకు, గ్రామ పంచాయతీలకు కూడా నిధులను తగ్గించడం జరిగింది. ఇది ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం అని మీరు ఎంతో గొప్పగా చెప్పుకోవడం జరిగింది. నిధులు లేకుండా ఈ గ్రామపంచాయతీలు ఏవిధంగా కొనసాగాలి?

సర్పంచ్‌ల బట్టలు చింపబడతాయి. ఇప్పటివరకు తండాలలో ఎటువంటి ట్యాక్సులు లేవు. సర్పంచులు ఇప్పుడు తీవ్ర ఒత్తిడికి గురౌతారు. కరెంటుబిల్లు, నాలాల పరిశుభ్రత, మోరీల పరిశుభ్రత వంటి అనేక సమస్యలకు నిధులు లేవు. సర్పంచులు తీవ్ర ఒత్తిడికి గురికావలసిన  పరిస్థితి.

తాండాలకు, పాత గ్రామపంచాయతీలకు మరియు కొత్త గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిర్వహణ, సిబ్బంది జీతభత్యాలకు, గ్రామపరిశుభ్రత మొదలైన అంశాలకు ఎంత మేరకు నిధులు కేటాయిస్తున్నారనే విషయాలపై ప్రభుత్వం సవివరమైన సమాధానం ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పరిపాలనను సులభతరంగా చేయడంలో భాగంగా రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా చేశారు. ఏ జిల్లాకు వెళ్లినా కలెక్టర్‌కు పీఏ గాని, ఇతర జిల్లా అధికారులు లేరని నాకు ఫోన్ చేసి చెబుతున్నారు. కార్యనిర్వహణకు సహాయకులు, స్టెనో లేక ఇతర సిబ్బంది లేరు. మీరు జిల్లాలైతే ఏర్పాటు చేశారు. కానీ, సిబ్బంది లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లు చెబుతున్నారు. మంత్రులుగా మీకు కూడా అనే విషయాలు తెలుస్తాయి. పరిపాలన సులభతరం అయ్యేందుకు కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్స్, కొత్త మండలాలు చేసినందుకు, జిల్లాల్లో అవసరమగు సిబ్బందిని త్వరగా నియమించాలని కోరుతున్నాను. కొత్త జిల్లాల్లో సిబ్బందిని తొందరగా నియమించినట్లయితే పనులు వేగవంతంగా జరుగుతాయని తెలియజేస్తున్నాను. గత 6 బడ్జెట్లలో ఒక బడ్జెట్‌పై గౌరవ సభ్యులు డి. శ్రీనివాస్‌గారు మాట్లాడారు. కాగితంపై పెట్టినవి కాకి లెక్కలు, ఇవి అమల్లోకి రావు, అని మిగతా 5 బడ్జెట్‌లలో ఇదే విషయాన్ని చెబుతున్నాను. ఇది కేవలం పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ఓట్ ఆన్ అకౌంట్‌ను మీరు ప్రవేశపెట్టడం జరిగింది.

ఒక సామెత ఉంది. నీ చెవులకు మీరు సంతోషపెడుతున్నారు.

విద్య, వైద్య, పంచాయతీరాజ్, మైనారిటీ, సంక్షేమరంగం మొదలైన అంశాల గురించి రిప్లైలో సవివరమైన సమాచారాన్ని తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నాతో సహా తెలంగాణ ప్రజల అందరిపై అంశాలన్నింటి గురించి సమగ్రంగా, సంతృప్తి కలిగించే సమాధానం ఈ కొత్త ప్రభుత్వం నుండి వస్తుందని ఆశిస్తున్నాను. ధన్యవాదములు.

అధ్యక్షా, క్లారిఫికేషన్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

గతంలో శ్రీ ఈటెల రాజేందర్ గారు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నారు. వారు మొదట శాసనసభలో ప్రసంగించిన తరువాత పరిషత్తులో ఇచ్చేవారు. వారే స్వయంగా వచ్చి ప్రసంగించడం వలన మేము వారిని ప్రశ్నలు వేయగలిగాము. కాని ఇప్పుడు ముఖ్యమంత్రిగారే ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ముఖ్యమంత్రిగారు శాసనసభలో బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇప్పుడు పరిషత్తులో వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న శ్రీ ఈటెల రాజేందర్ గారు ప్రసంగం చేశారు. నేను చెప్పేదేమంటే గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రసంగం శాసపనసభలో అయిపోయింది కాబట్టి, వారు ఒక్క పది నిమిషాలు పరిషత్తుకు వచ్చి సమాధానం ఇచ్చిపోతే ఈ సభకు గౌరవం ఉంటుందని తెలియజేస్తున్నానే తప్ప ఎవరి మీద విమర్శలు చేయడం లేదు.

అన్ని విషయాలలో మీరు గతంలో అని చెబుతున్నారు. ఇది కూడా గతంలో అనే విధంగానే చెప్పాలి. గతంలో శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, శ్రీ కె. రోశయ్యగార్లకు శాసనపరిషత్తు అంటే ఎంతో ఇష్టం. శ్రీ కె.రోశయ్యగారు అయితే శాసన పరిషత్తులోనే వెళ్ళి కూర్చోవాలనిపిస్తుంది షబ్బీర్ అని నాతో అనేవారు. శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు కనీసం మూడు రోజులకు ఒక్కసారైనా ఇక్కడకు వచ్చి కూర్చునేవారు. అదేవిధంగా మన ముఖ్యమంత్రిగారు ఒక్క పది నిమిషాలు వచ్చి కూర్చుంటే మేమంతా సంతోషిస్తాం. అందుకే ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొచ్చాను. ఆర్థికశాఖ మంత్రిగారు వచ్చి సమాధానం ఇస్తే బాగుంటుంది. ఇప్పుడు శ్రీ ఈటెల రాజేందర్ గారిని ఇబ్బంది పెట్టినట్లవుతుంది. శ్రీ ఈటెల రాజేందర్‌గారు అంటే మాకు గౌరవం. కాని ఆయన ఉద్యమకారుడిగా ఉన్నప్పుడు ఎలా మాట్లాడేవారో ఇప్పుడు కూడా ఆవిధంగానే మాట్లాడుతున్నారు. మీరు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారంగా పదవీ విరమణ వయసు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచే విధానాన్ని ఏప్రిల్ నెల నుండి అమలులోకి తీసుకొస్తారా అని అడుగుతున్నాను. రెండు, మూడు నెలల క్రితం చాలా మంది ఉద్యోగులు పెద్ద ఎత్తున పదవీ విరమణ పొందారు.

పదవీ విరమణ తరువాత భవిష్యత్తులో ఏమి చేయాలా అని వారు ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం పదవీ విరమణ వయసును పెంచడం వలన దాని మీద వారు చాలా ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశను నిరాశ చేయకుండా కటాఫ్ డేట్‌ను ప్రకటించాలని కోరుతున్నాను. దీనికి సంబంధించిన క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సి విషయంలో హామీ ఇవ్వడం లేదు. వారు కూడా పీఆర్‌సి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో కూడా కటాఫ్ డేట్ చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, వైద్యరంగం చాలా ముఖ్యమైనది. గతంలో 100 పడకల ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వీటి అమలు 90 శాతం కూడా జరగలేదు. ఈ అప్రాప్రియేషన్ బిల్లులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయడానికి మరియు ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఏమన్నా ఆలోచనలు చేస్తున్నారా? అటువంటి ఆలోచనలు చేయకపోతే చేయాలని కోరుతున్నాను.

హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో గోడలు కూలిపోతున్నాయని ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయి. ఉస్మానియా హాస్పిటల్ పైకప్పు కూలుతోంది. నిజాం నవాబులు ఆ ఆసుపత్రుల నిర్మాణాలు చేశారు కాబట్టి, ఆ పాత భవనాలకు మరమ్మత్తులు చేసి దానిని చారిత్రక కట్టడంగా గుర్తింపు ఇచ్చి మరొకచోట కొత్త భవనాన్ని నిర్మించాలని కోరుతున్నాను.

ఛైర్మన్‌గారు, వారికి సంబంధించినవారు ఉస్మానియా హాస్పిటల్‌కు వెళ్లారు. కాని అక్కడ అవసరమైన నిధులు లేవు. ఇబ్బంది కలుగుతోంది. ఉస్మానియా హాస్పిటల్‌కు ప్రత్యేక నిధులు కేటాయించండి.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేను ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా హైకోర్టు వారితో మాట్లాడి జడ్జ్‌ఖానా ఆసుపత్రిలోని వెటర్నరీ వార్డును హైకోర్టుకు ఇచ్చేసిన తరువాత హైకోర్టు వారు పోలీస్ వారిని ఒప్పించి వారి అనుమతితో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆసుపత్రిని కట్టించడం జరిగింది. ఇప్పుడు ఆ ఆసుపత్రి పరిస్థితి ఎలా ఉందంటే ఒక మహిళ ప్రసవానికి వస్తే ఆమెకు ఇద్దరు

మహిళల అవసరం ఉంటుంది. సహాయం చేయడానికి వచ్చిన వారికి ఎటువంటి సౌకర్యాలు లేవు. కనీసం అక్కడ క్యాంటిన్ కూడా లేదు. వాటిని కట్టిస్తామని డా॥ లక్ష్మారెడ్డిగారు హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైంది గాని...

హౌజ్ అంటే అస్సలు గౌరవం లేదు అధ్యక్షా.

నేను చెప్పే అంకెలు ఒక వ్యక్తికి సంబంధించినవి కావని మాజీ ఆర్థికశాఖ మంత్రి, ప్రస్తుత వైద్యశాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఏ నదిలో ఎన్ని నీళ్లు ఉన్నాయని కేంద్ర జలవనరుల సంఘమే నిర్ధారిస్తుంది. ప్రాజెక్టులకు కావాల్సిన నిధులు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘాన్ని అడిగామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. అలాంటి కమిషన్‌లకు విలువ లేనప్పుడు, ఆ కమిషన్ అంటే ఇష్టం లేనప్పుడు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించాలని ఆర్థిక సంఘం, ఇతర సంఘాలను ఎందుకు అడుగుతున్నారు. ఒక కేంద్ర సంస్థ ఇచ్చిన అంకెలను నేను చెప్పాను. ఆ విషయాలను అమలు చేయాలా లేదా అనేది మీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఒక సంస్థను తక్కువ చేసి మాట్లాడకూడదని చెబుతున్నాను. మీరు మార్వాడి సిస్టమ్ అని అన్నారు. ఆ పదం సరి కాదు. మార్వాడి కమ్యూనిటీ వాళ్లు కేవలం డబ్బు సంపాదించుకునే ఆలోచన చేస్తారంటే, ఆ కమ్యూనిటీపై నేరుగా ఆరోపించడమే అవుతుంది. ఆ కమ్యూనిటీని చిన్నచూపు చూడకూడదని వాళ్ల తరపున నేను మాట్లాడుతున్నాను. ఆ కమ్యూనిటీ గురించి మీరు ఆరోపించిన మాటలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

***